




# మనసులో మాట

KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక








ప్రచురణ:-విశాఖపట్నం:- పబ్లిషర్ కంచర్ల ఉపేంద్ర :- సంపుటి:1 సంచిక:80:- మంగళవారం 4 నవంబర్ 2025:- ఎడిటర్ కంచర్ల అచ్యుతరావు:-పేజీలు25- వెలరూ/ 7-

శ్రీకాకుళం : విజయనగరం : విశాఖపట్నం: తూర్పుగోదావరి : పశ్చిమగోదావరి : కృష్ణా: గుంటూరు : ప్రకాశం : నెల్లూరు : కర్నూలు: కడప: హైదరాబాద్


## పరిశోధనలే
# దేశ భవిష్యత్తు..

భారత్ మండపంలో ఎస్టిక్

2025 సదస్సును ప్రారంభించిన ప్రధాని మోదీ

రూ. లక్ష కోట్ల పరిశోధన, ఆవిష్కరణల నిధికి శ్రీకారం

మహిళల క్రికెట్ జట్టు, ఇస్రో శాస్త్రవేత్తలకు ప్రధాని అభినందనలు

ప్రైవేటు రంగంలోనూ పరిశోధనలను ప్రోత్సహిస్తామన్న మోదీ

మూడు రోజుల పాటు కొనసాగనున్న సైన్స్ అండ్ టెక్నాలజీ సదస్సు



**న్యూఢిల్లీ**నైతిక, మానవ-కేంద్రీకృత కృత్రిమ మేధస్సు (ఎఐ) కోసం ప్రపంచ చట్రాన్ని రూపొందించడంలో భార త్ కీలక పాత్ర పోషిస్తున్నదని ప్రధాని మోడీ అన్నా రు. సోమవారం ఢిల్లీలో జరిగిన ఎమర్జింగ్ సైన్స్, టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్ కాన్‌క్లేవ్ (ఇఎస్ టిఐసి) 2025ను ఉద్దేశించి ఆయన ప్రసంగిం చారు. ఈ సందర్భంగా ఆయన సమాజంలోని ప్రతి వర్గానికి ఎఐ అందుబాటులోకి, ప్రయోజ నకరంగా ఉండేలా

మిగతా 2

# టిప్పర్ బీభత్సం

▶▶ రంగారెడ్డి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం ▶▶ ఆర్టీసీ బస్సును ఢీ కొట్టిన టిప్పర్ లారీ ▶▶ 20 మంది మృతి, మరో 19 మందికి తీవ్ర గాయాలు

▶▶ రోడ్డు ప్రమాదంపై తీవ్ర విచారం వ్యక్తం చేసిన సీఎం రేవంత్ రెడ్డి, కేసీఆర్, ప్రధాని, రాష్ట్రపతి







రంగారెడ్డి ( మనసులో మాట) : తెలంగాణ రాష్ట్రం రంగారెడ్డి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. తాండూరు డిపోకు చెందిన ఆర్టీసీ బస్సును అతివేగంగా వచ్చిన టిప్పర్ లారీ ఢీకొనడంతో అక్కడికక్కడే 19 మంది మృతి చెందారు. బస్సులో ప్రయాణిస్తున్న మరో 19 మంది ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. చికిత్స పొందుతూ మరొకరు మృతి చెందారు. చేవెళ్ల మండలం మీర్జాగూడ సమీపంలో ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో

మిగతా 2

## లండన్‌లో వివిధ
## పారిశ్రామికవేత్తలతో
# సీఎం చంద్రబాబు సమావేశాలు

ఎనర్జీ, ఏవియేషన్, సెమీకండక్టర్ల రంగాల్లో పెట్టుబడులపై చర్చ

విశాఖలో జరగనున్న భాగస్వామ్య సదస్సుకు రావాలని పారిశ్రామిక వేత్తలకు సీఎం ఆహ్వానం

వ్యక్తిగత పర్యటనలోనూ రాష్ట్రంలో పెట్టుబడుల కోసం ముఖ్యమంత్రి వరుస భేటీలు

**లండన్, నవంబర్ 3,(మనసులో మాట):** రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేం దుకు రావాల్సిందిగా ఆహ్వానిస్తూ వివిధ పారిశ్రామిక వేత్తలతో సీఎం చంద్రబాబు సోమవారం లండన్ లో భేటీ అయ్యారు. వ్యక్తిగత పర్యటన నిమిత్తం ముఖ్యమంత్రి లండన్ వెళ్లినా... రాష్ట్రంలో పెట్టుబడులు, విశాఖలో ఈ నెల 14,15 తేదీల్లో జరగనున్న భాగ స్వామ్య సదస్సుకు ఆహ్వానించడం కోసం లండన్ లోని దిగ్గజ సంస్థలకు చెందిన ప్రతినిధులతో సీఎం వరుస భేటీలు నిర్వహించారు. ఈ వరుస సమావేశాల్లో ఏపీలో పెట్టుబడులకు ఉన్న అవకా శాలను ముఖ్యమంత్రి వివరించారు. పరిశ్రమలు స్థాపించడంతో పాటు.. జీసీ సీలు ఏర్పా టు చేయాలని ముఖ్యమంత్రి ఆయా సంస్థల ప్రతినిధులను కోరారు. రాష్ట్రం లో ఏయే ప్రాంతంలో ఏయే రం గాలను అభివృద్ధి చేస్తున్నామనే విష యాన్ని వివరించడంతో పాటు... రాష్ట్రా నికి ఆదా యం సమ కూర్చి పెట్టి ఉపాధి కల్పిం చేలా పరి శ్రమలు స్థాపిస్తే... ఆ మేరకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్స హకాలను ముఖ్యమంత్రి వివరించారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన పారిశ్రామిక పాలసీలను వివరించారు. ఈజ్ ఆఫ్ డూయింగ్



బిజినెస్ స్థానంలో స్పీడ్ డూయింగ్ బిజినెస్ విధానాన్ని అవలంభిస్తున్నామని పారిశ్రామిక వేత్తల దృష్టికి సీఎం చంద్రబాబు తీసుకెళ్లారు. ముఖ్యంగా గ్రీన్ ఎనర్జీ, సెమీ కండక్టర్లు, ఏవియేషన్ వంటి రంగాల్లో పెట్టుబడులు పెట్టే అంశంపై పారిశ్రామిక వేత్తలతో భేటీల్లో ముఖ్యమంత్రి ప్రస్తావించారు.

**జీసీసీలు ఏర్పాటు చేయండి...**

పారిశ్రామిక వేత్తలతో జరిపిన వరుస భేటీల్లో భాగంగా ఆక్టోపస్ ఎనర్జీ ఇంటర్నేషనల్ డైరెక్టర్ క్రిస్ ఫిట్జార్ల్డ తో ముఖ్య మంత్రి భేటీ

మిగతా 2

## పార్ట్‌నర్ షిప్ సమ్మిట్‌లో
## రూ.9.8లక్షల కోట్ల పెట్టుబడులకు
# ఒప్పందాలు

- 45 దేశాల నుంచి 300 మంది ప్రతినిధులు ఇప్పటికే సమాచారమిచ్చారు
- డబుల్ ఇంజన్ బుల్లెట్ సర్కార్ వల్లే రాష్ట్రానికి భారీ పరిశ్రమల రాక
- విద్వేషాలు రెచ్చగొడుతున్న వైసీపీ... అన్నీ ప్రజల ముందు ఉంచుతున్నాం
- నవంబర్ లో ప్రధాన పరిశ్రమలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు
- సీఐఐ పార్ట్‌నర్ షిప్ సమ్మిట్ సన్నాహక చర్యలపై మంత్రి నారా లోకేష్




2

## ఘనంగా స్వర్గీయ కంచర్ల
# యశ్వంత్ బాబు జయంతి వేడుకలు





విశాఖపట్నం (మనసులో మాట) నవంబర్ 03: కంచర్ల గ్రూప్ మీడియా సంస్థల అధినేత ప్రముఖ నిర్మాత డాక్టర్ కంచర్ల అచ్యుతరావు కుమారుడు స్వర్గీయ యశ్వంత్ బాబు జయంతి వేడుకలు సోమవారం విశాఖపట్నంలోని ఎంవీపీ కాలనీ ఉషోదయ కూడలిలో గల కంచర్ల మీడియా సంస్థల ప్రధాన కార్యాలయంలో ఉద్యోగులు, సిబ్బంది ఘనంగా నిర్వహించారు. కంచర్ల మీడియా సంస్థల సీఈవో కే శంకర నాయుడు పర్యవేక్షణలో ఉద్యోగులు యశ్వంత్ బాబు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. స్వర్గ లోకంలో యశ్వంత్ బాబు సంతోషంగా ఉండాలని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతునికి ప్రార్ధనలు చేశారు. యశ్వంత్ బాబు జ్ఞాపకాలను స్మృతికి తెచ్చుకొని అంజలి ఘటించారు. కార్యక్రమంలో మార్కెటింగ్ మేనేజర్ రవీంద్ర, వీడియో ఎడిటర్లు గంగాధర్, కొండబాబు, హర్ష, ఎడిటర్లు క్రాంతి, శివ గణేష్, పిసిఆర్ ఇంచార్జ్ నరేష్, అకౌంటెంట్ సౌజన్య, రిసెప్షనిస్టు రీతు తదితరులు పాల్గొన్నారు. అలాగే కంచర్ల మీడియా గ్రూపు సంస్థల అధినేత డాక్టర్ కంచర్ల అచ్యుతరావు ద్వారా విశాఖ నగరంలో ప్రజలకు అనేక రకాలుగా సేవలందిస్తున్న ఉపకార్ చారిటబుల్ ట్రస్ట్ ఇన్చార్జి సుధీర్ ఆధ్వర్యంలో ఆరిలోవ సమీప ప్రాంతాల ప్రజలకు పండ్లు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల ప్రజలు డాక్టర్ కంచర్ల అచ్యుతరావు సమాజానికి అందిస్తున్న సేవలను గుర్తుచేసుకొని స్వర్గీయ యశ్వంత్ బాబు ఆత్మశాంతికి ప్రార్ధనలు చేశారు. కార్యక్రమంలో రాజు తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు వెన్నుదన్నుగా
# ఆదరణ 3.0

బడ్జెట్లో రూ. 1000 కోట్లు కేటాయింపు

ప్రతి కుటుంబం నుండి ఒకరు ఎంటర్ ప్రెన్యూర్ తయారు కావాలి

బీసీల సంక్షేమమే తమ ప్రభుత్వ ధ్యేయం

-బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవిత



2

వేర్వేరు రోడ్డు ప్రమాదాలలో
# ఆరుగురు దుర్మరణం

పలువురికి గాయాలు

బాపట్ల, అనకాపల్లి

జిల్లాలలో ఘటనలు



2




## లండన్ లో వివిధ పారిశ్రామికవేత్తలతో సీఎం చంద్రబాబు సమావేశాలు

**మొదటి పేజీ తరువాయి**

అయ్యారు. లండన్ లో అతిపెద్ద విద్యుత్ సరఫరాదారు సంస్థగా ఆక్టోపస్ ఎనర్జీ ఇంటర్నేషనల్ సంస్థకు పేరుంది. పునరుత్పాదక విద్యుత్ రంగంలో ఏపీలో పెట్టుబ డులు పెట్టాలని ఆక్టోపస్ ఎనర్జీని సీఎం ఆహ్వానించారు. అమరావతి, విశాఖలలో కొత్త టెక్నాలజీ ద్వారా విద్యుత్ సరఫరా, నియంత్రణ రంగంలో పనిచేసేందుకు అవకాశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు. క్లీన్ ఎనర్జీ, స్మార్ట్ గ్రిడ్, డేటా అనలిటిక్స్ రంగాల్లో ఏపీలో అవకాశాలు ఉన్నాయని ఆక్టోపస్ ఎనర్జీ ప్రతినిధులకు సీఎం వివరించారు. 160 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి చేసేలా ఏపీ లక్ష్యం పెట్టుకుందని తెలిపిన చంద్రబాబు... విద్యుత్ రంగంలో ప్రభుత్వం రూపొందించిన పాలసీలను గురించి తెలిపారు. అలాగే విశాఖలో ఈ నెల 14,15వ తేదీల్లో జరగబోయే భాగస్వామ్య సదస్సుకు ప్రతిపాదనలతో రావాలని ఆక్టోపస్ ఎనర్జీ సంస్థను ముఖ్యమంత్రి ఆహ్వానించారు. అలాగే ప్రముఖ మల్టీ నేషనల్ కంపెనీ

రోల్స్ రాయస్ గ్రూప్ ప్రతినిధులతో ముఖ్యమంత్రి భేటీ అయ్యారు. ఆ సంస్థ సీటీఓ నిక్కి గ్రేడి స్మిత్‌తో ముఖ్యమంత్రి సమావేశమై రాష్ట్రంలో పెట్టు బడులకున్న అవకాశాలను వివరించారు. ఏరో ఇంజిన్స్, డీజిల్ ప్రోపెల్షన్ సిస్టమ్స్ తయారీలో అంతర్జాతీయ స్థాయిలో ప్రముఖ బ్రాండ్ గా రోల్స్ రాయస్ సంస్థకు పేరుంది. ఓర్వకల్లులో మిలటరీ ఎయిర్ స్ట్రిప్, విమానాల మెయిం టెనెన్స్ రిపెయిర్స్ ఓవర్ హాలింగ్ (ఎంఆర్ఓ) యూనిట్ ఏర్పాటుకు అవకాశాలు ఉన్నాయని ఆ సంస్థ ప్రతినిధులకు సీఎం చెప్పారు. ఏపీలో ఏరోస్పేస్ కాంపోనెంట్స్ ఉత్పత్తికి మెరుగైన అవకాశాలు ఉన్నాయని... ఏపీలో పెట్టుబడులు పెడితే కలిగే ప్రయోజనాలను వివరించారు. అలాగే విశాఖ, తిరుపతిలలో జీసీసీ ఏర్పాటు అవకాశాలను పరిశీలించాలని సీఎం చంద్రబాబు కోరారు. భోగాపురం విమానాశ్రయం సమీపంలోనూ ఏవియేషన్ ఎకోసిస్టం, ఎమ్మార్వో ఫెసిలిటీ ఏర్పాటుకు అవకాశముందని సీఎం వెల్లడించారు. ఈ వరుస భేటీల్లో భాగంగా %వా=ూవీ, వీ=ూవీ% గ్రూప్ చైర్మన్ శైలేష్ హిరనందానీ, శామ్కో హోల్డింగ్ లిమిటెడ్ చైర్మన్ సంపత్ కుమార్ మల్లాయతో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ అయ్యారు. ఈ క్రమంలో సెమీ కండక్టర్స్, అధునిక ప్యాకేజింగ్ యూనిట్ ఏర్పాటుకు %వా=ూవీ, వీ=ూవీ% గ్రూప్ ఆసక్తి చూపించింది. అలాగే బ్యాటరీ ఎనర్జీ స్టోరేజీ రంగంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను ఈ సంస్థలకు సీఎం చంద్రబాబు వివరించారు. ఈ వరుస భేటీల్లో వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు

## పరిశోధనలే దేశ భవిష్యత్తు..

**మొదటి పేజీ తరువాయి**

తమ ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు.కాగా, నేడు ఎఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజిన్స్)ని ఇప్పుడు అంతటా ఉపయోగిస్తున్నారు. రిటైల్ నుండి లాజిస్టిక్స్ వరకు కస్టమర్ సేవ నుండి పిల్లల హోం వర్క్ వరకు ఇలా అన్నిచోట్లా ఉపయోగిస్తున్నారు. అందువల్ల ఎఐని సమాజంలోని ప్రతి వర్గానికి ఉపయోగకరంగా మేము కృషి చేస్తున్నాము. ఇండియా ఎఐ మిషన్ కోసం పదివేల కోట్లకు పైగా పెట్టుబడులు పెట్టాం. 2026 ఫిబ్రవరిలో గ్లోబల్ ఎఐ సమ్మిట్‌ను భారత్ నిర్వహిస్తోంది. అప్పుడు సమ్మిళిత, నైతిక, మానవ కేంద్రీకృత ఎఐ కోసం భారత్ కీలక ప్రయత్నాలు చేస్తుంది. ఇప్పుడు కూడా ఆవిధమైన ప్రయత్నాలను భారత్ చేస్తోంది. ఈ విధమైన ప్రయత్నాలు రాబోయే ఎఐ గవర్నర్సెన్‌కు ముందడుగు. ఎఐ ద్వారా రూపొందించే కొత్త కొత్త ఆవిష్కరణలతోపాటు, వాటి భద్రతకు సంబంధించిన వాటిని అభివృద్ధి చేసుకోవడం వంటివి లక్ష్యాలుగా ఉండాలి అని ఆయన సలహానిచ్చారు.గత దశాబ్దకాలంగా సైన్స్ అండ్ టెక్నాలజీ రంగంలో మహిలలు భాగస్వామ్యం పెరిగింది. మనం భారత అంతరిక్షం గురించి మాట్లాడుకునేటప్పుడు భారతీయ మహిళా శాస్త్రవేత్తల గురించి తప్పక ప్రస్తావిస్తాము. పేటెంట్ దాఖలులో దశాబ్దం క్రితం ఈ రంగంలో ఏటా మహిళల సంఖ్య వంద కంటే తక్కువగా ఉండేది. ఇప్పుడు అది ఏటా 5,000లకు పైగా చేరుకుంది. సైన్స్ అండ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ మెడిసిన్ (ఎస్‌టిఇఎం) విద్యలో మహిళల వాటా దాదాపు 43 శాతంగా ఉంది. ఇది ప్రపంచ సగటు కంటే ఎక్కువ అని మోడీ నొక్కి చెప్పారు. భారతదేశంలో అమ్మాయిలు శాస్త్ర సాంకేతిక రంగంలో ఉన్నారా? అని ఒక అభివృద్ధి చెందిన సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి నన్ను అడిగారు. ఈ ప్రశ్నకు భారత్ మహిళా శాస్త్రవేత్తల సంఖ్య గురించి చెప్పగానే.. ఆయన ఆశ్చర్యపోయారు. ఇదీ భారతదేశ పుత్రికలు సాధించిన విజయం అని మోడీ గర్వంగా చెప్పారు.

## టిప్పర్ బీభత్సం



**మొదటి పేజీ తరువాయి**

కంకరతో నిండిన లారీ మితిమీరిన వేగంతో అదుపుతప్పి బస్సు పైకి దూసుకెళ్లింది. దీంతో కం కర కింద ప్రయాణికులు చిక్కుకున్నారు. ఊపిరాడక కొందరు మరణించారు. పోలీసులు, సహాయక బృందాలు సంఘటనా స్థలానికి చేరుకుని మూడు జెసిబి యంత్రాలను ఉపయోగించి శిథిలాల కింద చిక్కుకున్న వారిని బయటకు తీశారు. ప్రాథమిక నివేదికల ప్రకారం, ఆర్టీసీ బస్సు తాండూరు నుండి హైదరాబాద్ కు దాదాపు 70 మంది ప్రయాణికులతో ప్రయాణిస్తోందని, వీరిలో ఎక్కువ మంది విద్యార్థులు, ఉద్యోగులు ఆదివారం సెలవుల తర్వాత నగరానికి తిరిగి వస్తున్నారని తెలుస్తోంది. లారీ వేగంగా వచ్చి నియంత్రణ కోల్పోయి బస్సును ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగిందని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఈ ప్రమాదంలో పేలుడు వంటి పెద్ద శబ్దం వచ్చింది, దీని తరువాత స్థానిక గ్రామస్తులు సంఘటనా స్థలానికి చేరుకుని పోలీసులకు సమాచారం అందించారు. గాయపడిన వారిని చికిత్స కోసం చేవెళ్ల–హైదరాబాద్ ఆసుపత్రులకు తరలించారు. అనేక మంది బాధితుల పరిస్థితి విషమంగా ఉండటంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు ఆందోళన చెందుతున్నారు. ఈ ప్రమాదం కారణంగా హైదరాబాద్–బీజాపూర్ హైవేపై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. చేవెళ్ల–వికారాబాద్ మార్గంలో అనేక కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి.

**చేవెళ్ల బస్సు ప్రమాదంపై పీఎం, రాష్ట్రపతి, సీఎం లు, కేసీఆర్, కేటీఆర్ దిగ్భ్రాంతి**

ప్రమాద ఘటనలో 20 మంది మృతి చెందిన ఘటనపై రాష్ట్రపతి ముర్ము , ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఏపీ సీఎం చంద్రబాబు, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇంతమంది ప్రయాణికులు మృతి చెందడం, పలువురు తీవ్రంగా గాయపడటం చాలా బాధాకరం అని తెలిపారు. మృతుల కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

**రాజస్తాన్ లో 10 మంది మృతి**

రాజస్థాన్‌లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. హర్మారా పోలీస్ స్టేషన్ పరిధిలోని లోహా మండి ప్రాంతంలో ఒక టిప్పర్ బీభత్సం సృష్టించింది. ఈ ప్రమాదంలో ఇప్పటివరకు పది మంది మరణించినట్లు సమాచారం. వివరాల్లోకి వెళ్తే.. లోహా మండి ప్రాంతంలో వేగంగా దూసుకొచ్చిన ఒక టిప్పర్ అదుపుతప్పి బాటసారులతో సహా అనేక వాహనాలను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇప్పటి వరకు దాదాపు 10 మంది మరణించారు. మరికొందరు తీవ్రగాయాలపాలయ్యారు. టిప్పర్ సృష్టించిన బీభత్సానికి సుమారు 10కిపైగ వాహనాలు కూడా ధ్వంసం అయ్యాయి.

వివరాల్లోకి వెళితే.. సోమవారం మధ్యాహ్నం హర్మాడా పీఎస్ పరిధిలో ఈ ప్రమాదం జరిగింది. లోహా మండీ నుంచి వేగంగా దూసుకొచ్చిన ఒక టిప్పర్.. అదుపుతప్పి రోడ్డు వెళు న్న వాహనాలను జనాలను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో 10 మంది సహా 10 వాహనాలు ధ్వంసం అయ్యాయి. వీటిలో ఎక్కువగా బైక్‌లు, కార్లు, ఆటోలు ఉన్నాయి. సమాచారం అందుకున్న పోలీసులు రెస్క్యూ సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. మరణించిన మృతదేహాలను స్వాదీనం చేసుకొని పోస్ట్‌మార్టం నిమిత్తం హాస్పిటల్‌కు తరలించారు

## వేర్వేరు రోడ్డు ప్రమాదాలలో ఆరుగురు దుర్మరణం

కర్లపాలెం (బాపట్ల జిల్లా), యలమంచిలి టౌన్ (అనకాపల్లి జిల్లా) : వేర్వేరు రోడ్డు ప్రమాదాలలో ఆరుగురు దుర్మరణం చెందారు. బాపట్ల, అనకాపల్లి జిల్లాలల్లో సోమ వారం ఈ ఘటనలు చోటు చేసుకున్నాయి. ఈ ప్రమాదంలో పలువురికి గాయాలయ్యాయి. పోలీసులు స్థానికులు తెలిపిన కథనం ప్రకారం%ొ% బాపట్ల జిల్లా కర్లపాలెంకు చెందిన బేతాళం బలరామరాజు (65), బేతాళం లక్ష్మీ (60), గాదిరాజు పుష్పావతి (60), ముదునురి శ్రీనివాసరాజు (54), గాదిరాజు వైష్ణవి, గాదిరాజు జయంత్‌వర్మ కారులో బాపట్ల ఎమ్మెల్యే నరేంద్రవర్మ కుమారుడి సంగీత్‌కు వెళ్లారు. అక్కడ నుంచి ఆదివారం అర్ధరాత్రి తిరుగు ప్రయాణమయ్యారు. సత్యవతిపేట సమీపంలో ఎదురుగా వస్తున్న లారీ వారి కారును ఢకొట్టింది. దీంతో కారులోని ఉన్న బలరామరాజు, బేతాళం లక్ష్మీ, గాదిరాజు పుష్పావతి, ముదునురి శ్రీనివాసరాజు అక్కడికక్కడే మృతి చెందారు. గాదిరాజు వైష్ణవి, గాదిరాజు జయంత్‌వర్మకు తీవ్ర గాయాలయ్యాయి. వారిలో ఒకరిని చీరాల, మరొకరిని గుంటూరు ప్రైవేట్ హాస్పిటల్‌కు తరలించారు. కర్లపాలెం ఎస్ఐ రవీంద్ర కేసు దర్యాప్తు చేస్తున్నారు.అనకాపల్లి జిల్లా యలమంచిలి సమీపం కొక్కిరాపల్లి ఎన్‌హెచ్16పై ప్రేమసమాజం ఆశ్రమం వద్ద ఆగి ఉన్న ఆటోను టాటా మ్యాజిక్ అతివేగంగా వెనుక నుండి ఢకొట్టింది. ఆటోలో ఉన్న కశింకోట మండలం తీడ గ్రామానికి చెందిన గొంది పెంటయ్య (56), నర్సీపట్నం దనిమరెడ్డి వీధికి చెందిన బాదంపూడి లక్ష్మి (65) అక్కడిక్కడే మృతి చెందారు. ఆటోలో ఉన్న మరో ఆరుగురు, టాటా మ్యాజిక్‌లో ఉన్న పది మందికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను వెంటనే యలమంచిలి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అక్కడ నుంచి తీవ్రగాయాలైన ఎనిమిది మందిని మెరుగైన చికిత్స కోసం విశాఖపట్నం కెజిహెచ్‌కు, ఆరుగురిని అనకాపల్లి ఎన్‌టిఆర్ ఆస్పత్రికి తరలించారు.

# పార్టనర్ షిప్ సమ్మిట్ లో రూ.9.8 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు

అమరావతి: విశాఖపట్నంలో ఈ నెల 14,15 తేదీల్లో పార్టనర్ షిప్ సమ్మిట్ ను ప్రతిష్టాత్మకంగా నిర్వహించ బోతోన్నాం. ఈ సదస్సులో పెద్దఎత్తున పెట్టుబడి చర్చలు జరుగుతాయి. పారిశ్రామికవేత్తలతో పాటు పాలసీ మేకర్లు హాజరై రాబోయే పదేళ్లలో పారిశ్రామికరంగంలో ఎలాంటి మార్పులు రాబోతున్నాయి, అందులో భారత్, ఆంధ్రప్రదేశ్ పాత్ర ఏమిటి అనే అంశాలపై విస్తృతమైన చర్చలు జరుగుతాయని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఈ నెల 14–15 తేదీల్లో విశాఖపట్నంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న పార్టనర్ షిప్ సమ్మిట్ %–% 2025 సన్నాహక ఏర్పాట్లపై మంత్రి లోకేష్ ఉన్నతస్థాయి సమీక్షించారు. ఈ సమావేశంలో రాష్ట్ర చిన్నతరహా పరిశ్రమల మంత్రి కొండపల్లి శ్రీనివాస్, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎక్సైజ్, గనులశాఖల మంత్రి కొల్లు రవీంద్ర, పరిశ్రమల శాఖ కార్యదర్శి ఎన్.యువరాజ్ పాల్గొన్నారు. అనంతరం మంత్రి లోకేష్ విలేకరులతో మాట్లాడుతూ... పార్టనర్ షిప్ సమ్మిట్ కు ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్, పీయుష్ గోయల్, అశ్వనీ వైష్టవ్ లాంటి కేంద్ర మంత్రులు హాజరు కానున్నారు. ఇప్పటి వరకు 45దేశాల నుంచి 300మంది వివిధ రంగాల ప్రము ఖులు, పారిశ్రామికవేత్తలు వస్తున్నట్లు మాకు సమాచారం ఉంది. సమ్మిట్ లో 12 మల్టీ లాటరల్ ఆర్గనైజేషన్స్, 72 మంది ఇంటర్నేషనల్ స్పీకర్స్ పాల్గొంటారు. 48 స్పీకింగ్ సెషన్స్ లో సెక్టార్లవారీగా వివిధ అంశాలపై విస్తృతంగా చర్చలు జరుపుతాం. ఈసారి పార్టనర్ షిప్ సమ్మిట్ లో 410 ఎంవోయూలపై సంతకం చేయబోతున్నాం. వీటిద్వారా రూ. 9. 8లక్షల కోట్ల పెట్టుబడులు, 7. 5లక్షల ఉద్యోగావకాశాలు రాబోతున్నాయి.

**యువగళంలోనే 20లక్షల ఉద్యోగాల హామీ**

నేను యువగళం పాదయాత్రలో రాష్ట్రవ్యాప్తంగా 3,132 కి.మీ.లు నడిచాను. పాదయాత్ర సమయంలో జీడి నెల్లూరు నియోజకవర్గం శివారులో మోహన అనే తల్లిని కలిశాను. బోండాలు అమ్ముకుంటూ జీవనం సాగించే ఆమె భర్త మద్యానికి బలికాగా, కాయకష్టం చేసుకుని 30 ఏళ్లపాటు పిల్లలను పెంచి పెద్దచేసింది. తమ ఇద్దరి బిడ్డలకు ఉద్యోగాలు ఇస్తే చాలని ఆ తల్లి చెప్పింది. హలో లోకేష్ కార్యక్రమంలో కూడా యువతకు ఉద్యోగాలు కల్పిస్తే సమాజంలో అన్ని సమస్యలకు పరిష్కారం లభిస్తుందని చెప్పాను. కూటమి ప్రభుత్వం వచ్చాక 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని ఆనాడే హామీ ఇచ్చా. ఆ హామీని నెరవేర్చేందుకు మంత్రులందరం మిషన్ మోడ్ లో పనిచేస్తున్నాం. కేబినెట్ సబ్ కమిటీలో మంత్రులందరం కలసికట్టుగా పనిచేసి బెస్ట్ ఇన్ క్లాస్ పాలసీలను తీసుకువచ్చాం. దీనివల్ల గత 16నెలల్లో రాష్ట్రానికి పెద్దఎత్తున పరిశ్రమలు తరలివచ్చాయి. సరైన ఎకోసిస్టమ్ లేకపోవడం వల్లే రాష్ట్రానికి పరిశ్రమలు రావడం లేదని గుర్తించాం. తెలుగువారు ప్రపంచాన్ని శాసిస్తున్నా వారు స్థానికంగా పనిచేయకపోవడానికి అదే ప్రధాన కారణం. అందువల్లే పరిశ్రమలకు అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించడంపై దృష్టిపెట్టాం. ఫలితంగా గత 16నెలల్లో 120 బిలియన్ డాలర్ల పెట్టుబడులు (రూ. 10లక్షల కోట్లు) ఏపీకి వచ్చాయి. అనకాపల్లిలో ఆర్సెలర్ మిట్టల్ ద్వారా రూ. 1. 5లక్షల కోట్లు, దేశచరిత్రలో అతిపెద్ద ఎఫ్ డీఐ గూగుల్ %వి%15 బిలియన్ డాలర్లు, నెల్లూరు జిల్లాలో బీపీసీఎల్ లక్ష కోట్లు, ఎన్టీపీసీ గ్రీన్ హైడ్రోజన్ 1. 25లక్షల కోట్ల భారీ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి. డొమెస్టిక్ ఇన్వెస్టిమెంట్ లోనే కాకుండా ఎఫ్ డీఐలలో కూడా ఏపీ నెం. 1గా నిలుస్తూ ముందుకు సాగుతోంది.

**స్పీడ్ ఆఫ్ డూయింగ్ విధానాల వల్లే పరిశ్రమల రాక**

ఆంధ్రప్రదేశ్ లో అవలంభిస్తున్న స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాల వల్లే కంపెనీలు తమ పెట్టుబడులకు ఏపీని ఎంచుకుంటున్నాయి. పక్కరాష్ట్రాలు కూడా పోటీపడి ఇన్సెంటివ్స్ ఇస్తున్నా ఏపీ వైపు మొగ్గుచూపడానికి స్పీడ్ ఆఫ్ డూయింగ్ విధానాలే కారణం. టీసీఎస్, ప్రీమియర్ ఎనర్జీ, రెన్యుపవర్ వంటి భారీ కంపెనీలు అందువల్లే క్యూకట్టాయి. ఏపీలో అద్భుతమైన సీ కోస్ట్ లైన్ ఉంది. గ్రాండ్ కానియన్ ఆఫ్ ఇండియాగా పేరొందిన గండికోట ఉంది. సమర్థవంతమైన టాలెంట్ పూల్, పోర్టు లాజిస్టిక్ లింకేజి ఉంది. ఎంఎస్ఎంఈలను ప్రోత్సహిస్తున్నాం. పర్యాటక రంగంలో పెద్దఎత్తున పెట్టుబడులు వస్తున్నాయి. ఏపీకి భారీఎత్తున పెట్టుబడులు రావడానికి మూడు ప్రధాన కారణాలు ఉన్నాయి. అందులో మొదటిది అనుభవం కలిగిన సమర్థ నాయకత్వం గల ఏకైక రాష్ట్రం. చంద్రబాబు గారి లాంటి అనుభవం కలిగిన నేత మరే రాష్ట్రంలో లేరు. ఆయనకు నిరూపితమైన ట్రాక్ రికార్డు ఉంది. 1995లో ఆయన సీఎం అయిన దగ్గరనుండి ఎన్నో అద్భుతాలు సృష్టించారు. ఐఎస్ బీ, సత్యం, కియా వంటి ప్రతిష్టాత్మక సంస్థలు ఆయన నేతృత్వంలోనే వచ్చాయి. చంద్రబాబు గారి విజనరీ లీడర్ షిప్ వల్లే పారిశ్రామిక ప్రగతి సాధ్యమైంది. గతంలో శంషాబాద్ కు 5వేల ఎకరాలు ఎందుకు అని ఎగతాళి చేశారు. ఈరోజు తెలంగాణా ఆదాయంలో 12శాతం ఆదా యం ఎయిర్ పోర్టు వల్లే వస్తోంది. అటువంటి విజనరీ లీడర్ షిప్ ఈరోజు ఏపీకే సొంతం. 2వది డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కారు మనకు మాత్రమే ఉంది. కేంద్రంలో ప్రధాని మోడీజీ, రాష్ట్రంలో చంద్రబాబుగారి నేతృత్వంలో అభివృద్ధి పరుగులు పెడుతోంది. వారి సమన్వయం వల్లే గూగుల్ లాం టి భారీ పెట్టుబడి రాష్ట్రానికి వచ్చింది. మోడీ గారితోపాటు కేంద్రమంత్రులు నిర్మలా సీతారామన్, అశ్వనీ వైష్ణవ్ సహకరించారు. ఎన్ఎండీసీ స్లరీ పైప్ లైన్ కు కేంద్రం అను మతించడంతో ఆర్సెలర్ మిట్టల్ సంస్థ రాష్ట్రంలో లక్షన్నర కోట్లు పెట్టుబడి పెట్టేందుకు ముందుకు వచ్చింది. 3వది రాష్ట్రంలో అనుసరిస్తున్న స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధా నాలు. దీనివల్లే పెద్దఎత్తున పరిశ్రమలు, ఎంఎస్ఎంఈలు రాష్ట్రానికి క్యూ కడుతున్నాయి.

**అభివృద్ధి వికేంద్రీకరణే మా లక్ష్యం**

రాష్ట్రంలో ప్రజాప్రభుత్వ లక్ష్యం అభివృద్ధి వికేంద్రీకరణ. క్లస్టర్ బేస్డ్ అభివృద్ధిపై దృష్టిసారించాం. అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధే మా ధ్యేయం. అందుకు అనుగుణంగానే అనంతపురం, చిత్తూరులో ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలు, కర్నూలులో రెన్యువబుల్ ఎనర్జీ, ప్రకాశం జిల్లాలో సీబీజీ, నెల్లూరులో డైవర్సిఫైడ్ ఇండస్ట్రీస్, అమరావతిలో క్వాంటమ్ కంప్యూటింగ్, ఉభయగోదావరి జిల్లాల్లో ఆక్వా, రిఫైనరీ, ఉత్తరాంధ్రలో ఫార్మా, మెడికల్ డివైస్, స్టీల్ సిటీ, డేటా సిటీలు ఏర్పాటవుతున్నాయి. ఇందుకు తగ్గట్లుగా ఆయా ప్రాంతాల్లో ఎకో సిస్టమ్ అభివృద్ధి చేస్తున్నాం. గూగుల్ 1 గిగావాట్ డేటా సెంటర్, సిఫీ సంస్థ 500 మెగావాట్ల డాటా సెంటర్ ఏర్పాటుకు ముందుకు వచ్చాయి. మా టార్గెట్ రాష్ట్రంలో 6 గిగావాట్ల డాటా సెంటర్లు ఏర్పాటు చేయడం. అందుకు అవసరమైన గ్రీన్ ఎనర్జీ, ఎకో సిస్టమ్ తీసుకురావాల్సి ఉంది. వర్టికల్, హారిజంటల్ ఇంటిగ్రేషన్ కు ప్రాధాన్యత నిస్తున్నాం. ఆస్ట్రేలియాకి వెళ్లివచ్చాక నాలుగు విదేశీ వర్సిటీలతో చర్చలు జరుపుతున్నాం. ఉభయగోదావరి జిల్లాల్లో ఆక్వా పరిశోధనలకు జేమ్స్ కుక్ యూనివర్సిటీతో, స్పోర్ట్స్ అభివృద్ధికి గ్రిఫిత్ వర్సిటీతో చర్చలు జరుపుతున్నాం. సోలార్ సెల్, క్వాంటమ్ వ్యాలీ అభివృద్ధికి కూడా ఇతర వర్సిటీలతో మాట్లాడుతున్నాం. ఈసారి మరింత వేగంగా అభివృద్ధి వికేంద్రీకరణ మా లక్ష్యం. పార్టనర్ షిప్ సమ్మిట్ లో 2. 7లక్షల కోట్ల పెట్టుబడులు, 2. 5లక్షల ఉద్యోగాలు కల్పించే సంస్థలకు భూమిపూజ చేయబోతున్నాం. ఈ సమ్మిట్ కేవలం ఒప్పందాల కోసమే కాదు...ఏపీ యువత ఆకాంక్షలు నెరవేర్చడమే మా లక్ష్యం. ప్రముఖమైన అన్ని సెక్టార్లలో లీడర్ షిప్ కంపెనీలు ఏపీ వైపు చూస్తున్నాయి. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ప్రముఖ డేటా సంస్థలు ఏపీకి వస్తున్నాయి, స్టీల్, అల్యూమినియం, ఏఐ, ఆగ్రిటెక్, డ్రోన్ తదితర అన్నిరంగాల్లో ఏపీని అగ్రగామిగా నిలపాలన్నదే మా ధ్యేయం. విశాఖపట్నంలో నిర్వహించే కార్యక్రమాన్ని మేం త్రీవే పార్టనర్ షిప్ గా భావిస్తున్నాం. ప్రభుత్వం, ప్రజలు, పారిశ్రామిక సంస్థలు కలిసికట్టుగా ముందుకు సాగితేనే ఆంధ్రప్రదేశ్ అగ్రపథాన పయనిస్తుంది. నిన్న కూడా ముంబయిలో అనేకమంది పారిశ్రామికవేత్తలను కలిశాను. ఇప్పుడు ప్రతిఒక్కరూ ఏపీ వైపు చూస్తున్నారు. అయినా మేం సంతృప్తి చెందడం లేదు. అన్నిరంగాల్లో ఏపీని నెం. 1 చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

**విద్వేషాలు రెచ్చగొడుతున్న వైసీపీ**

విలేకరులు అడిగిన ప్రశ్నలకు మంత్రి లోకేష్ మాట్లాడుతూ... రాష్ట్రంలో ఇప్పటివరకు 1. 8లక్షల ఉద్యోగాలు కల్పించామని చెప్పారు. త్వరలో నైపుణ్యం పోర్టల్ ప్రారంభించబోతున్నాం. సప్లయ్–డిమాండ్ ఆధారంగా ఏఐ ద్వారా ఇంటర్వ్యూ విధానాన్ని ప్రవేశపెడుతున్నాం. మంత్రులంతా ఎకో సిస్టమ్ పై దృష్టిపెట్టాం, మా అందరి లక్ష్యం ఒక్కటే...20 లక్షల ఉద్యోగాల సాధన. అందరం ఫీల్డ్ కు వెళ్తున్నాం, నవంబర్ లో చాలా కంపెనీల ఫౌండేషన్ స్టోన్స్, రిబ్బన్ కటింగ్స్ ఉంటాయి. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ వల్లే వస్తున్నాయి. ఆర్సెలర్ మిట్టల్ సంస్థ 14నెలల్లో, గూగుల్ 13నెలల్లో, ప్రీమియర్ ఎనర్జీ 45రోజుల్లో రాష్ట్రానికి రప్పించాం. జీసీసీ క్వాలిటీ ఆఫీస్ స్పేసేస్ విశాఖకు వస్తున్నాయి. పార్టనర్ షిప్ సమ్మిట్ లో ప్రభుత్వం, పెట్టుబడిదారులు, ప్రజలు కలిసి వస్తేనే అనుకున్నది సాధించగలం. కులం, మతం, ప్రాంతం ముసుగులో కొందరు విద్వేషాలు రెచ్చగొడుతున్నారు. గూగుల్ ఎనౌన్స్ తర్వాత వైసీపీ కొన్ని పోస్టులు సోషల్ మీడియాలో పెట్టారు. గూగుల్ వల్ల చెట్లు పెరగవని అన్నారు. తర్వాత వారి నాయకుడు నేనే తెచ్చాను అన్నారు. అటువంటి వారి చర్యలపై ప్రజల్లో చైతన్యం రావాలి. ప్రజలు అన్ని చూస్తున్నారు, వారికి అన్నీ తెలుసు. ఎవరేం చేస్తున్నారో అనుక్షణం మొత్తం ప్రజల ముందు ఉంచుతున్నాం. శ్రీకాకుళం ఇన్సిడెంట్ లో ఫేక్ వీడియో వదిలారు. ప్రతిపక్షంలో ఉన్న వైసీపీ వాళ్లు కూడా తెలిసిన కంపెనీలకు చెప్పి రాష్ట్రానికి రప్పిస్తే క్రెడిట్ వారికి ఇస్తా. రాష్ట్రం కోసం అందరం కలిసికట్టుగా పనిచేద్దాం... అభివృద్ధి చేసుకుందాం... ముందుకు తీసుకెళ్లదాం. ఇతర రాష్ట్రాల్లో అంతర్గతంగా కొట్టుకుంటారు. బార్డర్ దాటితే రాష్ట్ర ప్రయోజనాల కోసం పోరాడతారు. దురదృష్టవశాత్తు మన రాష్ట్రంలో అలా లేదు. కలిసికట్టుగా వెళితేనే అనుకున్నది సాధించగలుగుతాం. వివిధ కారణాల వల్ల ఎలక్ట్రానిక్స్ మ్యానుఫ్యాక్చరింగ్ లో మనం వెనుకబడి ఉన్నాం. ఇప్పుడు వాటిపై కూడా దృష్టిసారించాం. ఎడ్యుకేషన్ మంత్రిగా ఇండస్ట్రీ టై అప్ చేసి వర్టికల్, హారిజంటల్ ఇంటిగ్రేషన్ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నాం.

**పరిశ్రమలకు అనుగుణంగా కరిక్యులమ్**

పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా కరిక్యులమ్ బలోపేతం చేస్తున్నాం. టూవీలర్ మెకానిక్ నుంచి క్వాంటమ్ ఇంజనీర్ వరకు ఏఐ సాంకేతికతతో ఇంటర్వ్యూలు నిర్వహిస్తాం. ఏఐ బేస్డ్ ప్లాట్ ఫాం ఏర్పాటుచేస్తున్నాం. అన్నీ అందులో ఇంటిగ్రేట్ చేస్తున్నాం. రాబోయే మూడేళ్లలో గూగుల్, 2028నాటికి ఆర్సెలర్ మిట్టల్, 2026 నాటికి ప్రీమియర్ ఎనర్జీ, ఏఎన్ఎస్ఆర్, ఇతర జీసీసీ సంస్థలు కార్యకలాపాలు ప్రారంభిస్తాయి. ప్రభుత్వాలు కొనసాగిన చోట రాష్ట్రాలు అభివృద్ధి చెందాయి. అందుకు తెలంగాణా, ఒడిశా రాష్ట్రాలు ఉదాహరణ. ప్రజలు కూడా ఆలోచించాలి. ఓవర్ నైట్ అద్భుతాలు జరగవు. ఐదేళ్లు వైసీపీ అధికారంలో ఉన్నపుడు అరాచకపాలన చూశాం. ప్రతిపక్ష ఆఫీసులపై దాడులు, హత్యలు అందరం చూశాం. గతంలో మొదటి పేజిలో ఏరోజు చూసినా అవే వార్తలు వచ్చేవి. ఈరోజు పెట్టుబడులు వంటి పాజిటివ్ న్యూస్ వస్తున్నాయి. రాష్ట్రంలో రోడ్లు బాగుచేశాం, ఇటీవల వర్షాలతో కొన్ని రోడ్లు పోయాయి. ఉభయగోదావరి జిల్లాలో వైట్ టాపింగ్ తో పర్మినెంట్ రోడ్లు వేస్తున్నాం. చంద్రబాబునాయుడు అంటే ఒక నమ్మకం, ఒక బ్రాండ్... స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాలే పెట్టుబడులకు ఉపకరిస్తున్నాయి. ప్రజలు ప్రతిపక్షానికి 11సీట్లు ఇవ్వడంతో ప్రజల మనోభావాలు పెట్టుబడిదారులకు అర్థమయ్యాయి. మాకు అన్ని జిల్లాలు సమానం. విశాఖపట్నం ఎకనమిక్ కారిడార్ ఉత్తరాంధ్ర అంతటినీ కవర్ చేస్తుంది. అనంతపురంలో ఎంఎస్ఎంఈ పార్కు ఏర్పాటుచేశాం.

**క్లస్టర్ బేస్డ్ అభివృద్ధిపైనే మా దృష్టి**

మేము ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిపైన, ముఖ్యంగా క్లస్టర్ బేస్డ్ అభివృద్ధిపై దృష్టిపెట్టాం. ప్రతి క్లస్టర్ మాకు ముఖ్యమైనదే. సౌత్ ఆసియా ఫస్ట్ 158 క్యూబిక్ బిట్ కంప్యూటర్ జనవరిలో అమరావతి రాబోతోంది. తొలుత తాత్కాలికంగా విట్ లో ఏర్పాటు చేస్తున్నాం. క్వాంటమ్ కంప్యూటర్ ద్వారా విద్య, వైద్యరంగాల్లో చాలా మార్పులు వస్తాయి. పారిశ్రామిక ప్రగతిపై మాకు క్లియర్ రోడ్ మ్యాప్ ఉంది. విజనరీ లీడర్ చంద్రబాబుగారు 20 ఏళ్ల ముందుగా ఆలోచిస్తారు. ప్రజలు ప్రతిపక్షానికి 11 సీట్లు ఇవ్వడంతో ఇన్వెస్టర్లకు కాన్ఫిడెన్స్ వచ్చింది. అరాచక పాలనవల్లే వారికి ప్రజలు ప్రతిపక్ష హోదా కూడా లేకుండా చేశారు. అడ్డగోలుగా మాట్లాడటం వల్లే ప్రజలు అటువంటి తీర్పు ఇచ్చారు. పీపీఏలు రద్దుచేయడం వల్ల ఎంతో ఇబ్బందులు పడుతున్నాం. 10వేల కోట్ల అప్పు మనపై పడుతోంది. ఆ సమస్య ఎలా పరిష్కరించాలో అర్థంకావడం లేదు. పీపీఏలు రద్దుచేసి ప్రజలను ఇబ్బంది పెట్టారు. దీనివల్ల ఏపీ యువ కులు, ప్రజలు నష్టపోయారు. రాష్ట్రంలో ప్రజాప్ర భుత్వం అధికారంలోకి వచ్చింది. గత ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధా నాలను సమీక్ష చేస్తున్నాం. మంచి నిర్ణయాలను కొనసాగి స్తున్నాం. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ వంటివి రద్దుచేశాం. విశాఖ స్టీల్ ప్లాంట్ ను కాపాడాలని మేం అడగడం వల్లే కేంద్రం రూ. 13వేల కోట్ల రాయితీలు ఇచ్చింది. అయితే స్టీల్ ప్లాంట్ ను మరింత సమర్థవంతంగా నిర్వహించాల్సి ఉంది. ఏపీ గవర్నమెంట్ కూడా స్టీల్ ప్లాంట్ లో షేర్ హోల్డర్ అన్న విషయాన్ని మంత్రి లోకేష్ గుర్తుచేశారు

## బీసీలకు వెన్నుదన్నుగా ఆదరణ 3.0

**అమరావతి నవంబర్ 03(మనసులో మాట) :** బీసీలకు పెద్దపీట వేస్తూ వారి అభివృద్ధి, సంక్షేమానికి పాటుపడుతుంది కూటమి ప్రభుత్వం అని రాష్ట్ర చేనేత, బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవిత అన్నారు. గొల్లపూడి బీసీ సంక్షేమ భవన్లో రాష్ట్ర వెనుకబడిన తరగతుల సహకార ఆర్థిక సంస్థ లిమిటెడ్ ఆధ్వర్యంలో సోమవారం బీసీ కార్పొరేషన్ చైర్మన్లు, కుల సంఘాలు, డైరెక్టర్లతో ఆదరణ 3.0 పథకం అమలుపై మూడు రోజుల పాటు నిర్వహించే వర్క్ షాప్ ను మంత్రి సవిత ప్రారం భించారు. ఈ సందర్భంగా మంత్రి ఎస్. సవిత మాట్లాడుతూ బీసీలు సమి ష్టిగా కూటమి ప్రభుత్వాన్ని అత్యధిక మెజార్టీతో గెలిపించారన్నారు. మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు నుండి నేటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వరకు బీసీలకు పెద్దపీట వేస్తూ వారికి అండగా ఉంటున్నామన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే బీసీలకు బడ్జెట్లో అత్యధికంగా నిధులు కేటాయించారన్నారు. వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గురుకుల పాఠశాలలు, వసతి గృహాలకు బడ్జెట్లో కేటాయింపులు ఎక్కువ చేశామన్నారు. బీసీ వర్గాలకు చెందిన విద్యార్థులు అన్ని రంగాల్లోనూ ముందుండాలని వారికి నాణ్యమైన విద్యాబోధన అందిస్తున్నామన్నారు. గతంలో కార్పొరేషన్లు ఏర్పాటు చేసింది ఎన్టీఆర్ అని, ఆయన స్ఫూర్తితో మళ్లీ కార్పొరేషన్లు ఏర్పాటు చేశామన్నారు. ఆదరణ 3.0 పథకాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేసేలా చైర్మన్లు, డైరెక్టర్లు, కుల సంఘ పెద్దలతో వర్క్ షాప్ నిర్వహించి చర్చించి వారి అభిప్రాయాలు సలహాలు సూచనలను పరిగణలోకి తీసుకొని పారదర్శక అమలుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. బీసీ కులానికి చెందిన కుటుంబ నుండి ఒకరు వ్యాపారవేత్తగా ఎదగాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఆదరణ 3.0 పథకానికి 1000 కోట్ల రూపాయలు బడ్జెట్లో కేటాయింపులు చేశామని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వం బీసీలను నిర్లక్ష్యం చేయడంతో వారు ఎంతో నష్టపోయారన్నారు. బీసీలు వారి కాళ్లపై వారు నిలబడాలన్న ఉద్దేశంతో ఆదరణ 3.0 అమలు చేస్తున్నామన్నారు. సూపర్ సిక్స్ పథకాలలో ఎక్కువగా లబ్ధి పొందేది బీసీలే అని, మెగా డీఎస్సీలో బీసీ వర్గాలకు చెందిన వారు ఎక్కువగా ఎంపిక కాబడ్డారని మంత్రి గుర్తు చేశారు. ఆదరణ 3.0 పథక అమలుపై కార్పొరేషన్ డైరెక్టర్లు, చైర్మన్లు సలహాలు సూచనలను ప్రభుత్వానికి నివేదించి పథకాన్ని పారదర్శకంగా ఎటువంటి లోటు పాట్లు లేకుండా అమలు చేసేలా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి సవిత అన్నారు.విశ్వ విజేత మహిళా క్రికెట్ టీమ్ కు అభినందనలు...

ప్రపంచ మహిళా క్రికెట్లో భారత్ ను విశ్వ విజేతగా నిలిపిన ఇండియా టీమ్ సభ్యులకు మంత్రి సవిత అభినందనలు తెలిపారు. దేశ ప్రగతిని, గౌరవాన్ని పెంచి మనకు స్ఫూర్తిదాయకంగా నిలిచారన్నారు. మహిళలు అన్ని రంగాల్లోనూ వారి సంక్షేమానికి యువగళం నారా లోకేష్ స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో మహిళా ప్రపంచ క్రికెట్ ను ప్రతి ఒక్కరూ వీక్షించే విధంగా ఎల్ఈడి స్క్రీన్లు ఏర్పాటు చేసి మనం విశ్వవిజేతగా నిలవాలని నారా లోకేష్ ఆకాంక్షించారన్నారు.అవార్డులు అందుకోనున్న భువనమ్మకు అభినందనలు..మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు కూతురుగా, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భార్యగా, యువగళం నారా లోకేష్ తల్లిగా వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందిస్తున్న నారా భువనేశ్వరి లండన్ లో రెండు అవార్డులు అందుకోనున్న సందర్భంగా మంత్రి సవిత అభినందనలు తెలిపారు. ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా విద్య, వైద్య ఆరోగ్య రంగాల్లోనూ, హెరిటేజ్ సంస్థలో ఎందరికో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తూ నారా భువనేశ్వరి విశిష్ట సేవలు అందిస్తున్నారని మంత్రి సవిత అన్నారు. సమావేశంలో బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి ఎస్. సత్యనారాయణ ఉన్నారు

# దిల్లీ గాలి కాలుష్యంపై తక్షణమే చర్యలు తీసుకోండి

దిల్లీ: దేశ రాజధాని దిల్లీలో వాయు కాలుష్యం ప్రమాదకర స్థాయికి చేరుతోంది. గత రెండు వారాలుగా అక్కడ గాలి నాణ్యత బాగా క్షీణించింది. ఆదివారం కూడా అలాంటి పరిస్థితే కన్పించింది. అనేక ప్రాంతాల్లో గాలి నాణ్యత సూచీ (ఏక్యూఐ) 400 దాటిపోయిందని కేంద్ర కాలుష్య నియంత్రణ బోర్డు (సీపీసీబీ) వెల్లడించింది. కాలుష్య తీవ్రతపై కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంకా గాంధీ ఆందోళన వ్యక్తంచేశారు. ప్రధాని మోదీ, పర్యావరణ శాఖ మంత్రి భూపేంద్ర యాదవ్, దిల్లీ సీఎం రేఖా గుప్తాను ట్యాగ్ చేస్తూ ఈ మేరకు 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. బిహార్‌లో ఎన్నికల ప్రచారం అనంతరం దిల్లీకి తిరిగి వచ్చిన ప్రియాంక.. దేశ రాజధానిని కాలుష్యం బూడిద రంగు కవచంలా కప్పివేయడం చూసి దిగ్భ్రాంతికి గురైనట్లు చెప్పారు. రాజకీయాలతో సంబంధం లేకుండా.. నాయకులందరూ కలిసి దీనిపై చర్యలు తీసుకోవాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఈ భయంకర పరిస్థితిని తగ్గించేందుకు ప్రభుత్వం తీసుకునే ఏ చర్యలకైనా మద్దతు ఇవ్వాలని రాజకీయ నేతలను కోరారు. ఏటా దిల్లీ పౌరులపై ఈ విష వాయువులు తీవ్ర ప్రభావాన్ని చూపిస్తున్నాయని పేర్కొన్నారు. శ్వాసకోశ సమస్యలతో బాధపడేవారు, పాఠశాలకు వెళ్లే పిల్లలు, వృద్ధులతో పాటు తాము కూడా ఈ విష వాయువునే పీల్చుకుంటున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై తక్షణమే జోక్యం చేసుకుని, చర్యలు చేపట్టాలని అభ్యర్థించారు.



క్లౌడ్ సీడింగ్ 'క్రూరమైన జోక్': జైరాం రమేశ్

క్లౌడ్ సీడింగ్ కారణంగా ఒకటి లేదా రెండు రోజులు పరిమిత ప్రాంతంలో గాలి నాణ్యతలో స్వల్ప మెరుగుదల కనిపించిందన్న దిల్లీ ప్రభుత్వ ప్రకటనను 'క్రూరమైన జోక్'గా కాంగ్రెస్ అభివర్ణించింది. ఈ మేరకు కాంగ్రెస్ అధికార ప్రతినిధి జైరాం రమేశ్ ఎక్స్ వేదికగా విమర్శలు గుప్పించారు. శీతాకాలంలో గాలినాణ్యతను మెరుగుపరిచేందుకు క్లౌడ్ సీడింగ్‌తో ప్రయోజనం ఉండదని గతేడాది డిసెంబరులో కమిషన్ ఫర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్, సీపీసీబీ, ఐఎండీ మొదలైన సంస్థలు స్పష్టమైన సలహా ఇచ్చాయని గుర్తుచేశారు. అయినప్పటికీ ప్రభుత్వం రూ.34 కోట్లు ఖర్చుచేయడం నాటకీయంగా కనిపిస్తుందన్నారు.

# దేశాభివృద్ధికి మహిళల భాగస్వామ్యం అవసరం

**హరిద్వార్, నవంబర్ 3 (మనసులోమాట)** మనదేశం 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా మారాలంటే మహిళల భాగస్వామ్యంతో పాటు అందరి సమష్టి కృషి అవసరమని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పేర్కొన్నారు. ఉత్తరాఖండ్‌లోని పతంజలి విశ్వవిద్యాలయ స్నాతకోత్సవానికి రాష్ట్రపతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. యూనివర్సిటీలో 62% మంది విద్యార్థులు, కార్యక్రమంలోని గ్రాడ్యుయేట్లలో 64% మంది మహిళలే ఉండటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ము ఖ్యంగా పతకాలు అందుకున్న విద్యార్థినుల సంఖ్య, పురుష విద్యార్థుల కంటే నాలుగు రెట్లు ఎక్కువగా ఉంది. "ఇవి గణాంకాలు మాత్రమే కాదు. మహిళల నాయకత్వంలో అభి వృద్ధి చెందిన భారతదేశ పురోగతిని సూచిస్తుంది. పురాతన కాలంలో గార్గీ, మైత్రేయి, అపాలా, లోపముద్ర లాంటి మహిళలు కీలక మేధో, ఆధ్యాత్మిక పాత్రలు పోషించారు. ఈ గణాంకాలు ప్రాచీన సంప్రదాయం కొనసాగింపును సూచి స్తాయి. 2047 నాటికి భారతదేశం అభివృద్ధి చెందాలంటే మనకు కుమారులతో పాటు కుమార్తెల భాగస్వామ్యం అవసరం.



కుమారులు కష్టపడి, కుమార్తెలు వెనకే ఉంటే అభివృద్ధి చెందిన దేశం అనే కల నెరవేరదు" అని పేర్కొన్నారు. యోగా, ఆయుర్వేదం, ప్రకృతి వైద్యం ప్రోత్సాహానికి పతంజలి విశ్వవిద్యాలయం అందిస్తున్న సహకా రాన్ని ముర్ము ప్రశంసించారు.

పర్యావరణ పరిరక్షణ, ప్రకృ తికి అనుగుణంగా జీవనశైలిని అవలంబించాల్సిన ప్రాముఖ్యతను రాష్ట్రపతి నొక్కి చెప్పారు.

# మీకు హైకమాండ్ చెప్పిందా: సీఎం మార్పుపై సిద్ధరామయ్య



కర్ణాటక: కర్ణాటకలో సీఎం మార్పు అంశం మరోసారి తెర పైకి వచ్చింది. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కుమారుడు యతీంద్ర వ్యాఖ్యలతో దీనిపై జోరుగా ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో సీఎం సిద్ధరామయ్య స్పందిస్తూ.. నాయకత్వ మార్పు గురించి కాంగ్రెస్ హై కమాండ్ ఏమైనా చెప్పిందా అని మీడియాను ప్రశ్నించారు. ఈ విషయంపై ప్రజలు ఎప్పుడూ ఏదోఒకటి చెబుతారని.. వారి మాటలు పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. ఇందులో ప్రజల కంటే ఎక్కువగా మీడియా ఆసక్తి కనబరుస్తోందన్నారు. కాంగ్రెస్ అగ్రనేతలైన మల్లికార్జున ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ఈ విషయంపై ఏమైనా చెప్పినప్పుడే దాని గురించి ప్రశ్నించాలని సూచించారు. అయితే బిహార్ ఎన్నికల తర్వాత మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణపై కాంగ్రెస్ అగ్రనేతలు ఖర్గే, రాహుల్ గాంధీలతో చర్చించనున్నట్లు సిద్ధరామయ్య తెలిపారు. మరే విషయం గురించీ తనకు తెలియదన్నారు. అయితే బిహార్ ఎన్నికల తర్వాత సీఎం మార్పు గురించి సిద్ధరామయ్య, డీకే శివకుమార్ విడివిడిగా కాంగ్రెస్ అధిష్ఠానంతో చర్చలు జరపనున్నట్లు సంబంధిత వర్గాలు పేర్కొంటున్నాయి. నవంబర్ 11న డీకే దిల్లీలో పర్యటించనుండగా..15వ తేదీన సిద్ధరామయ్య కాంగ్రెస్ అగ్రనేతలను కలవనున్నట్లు సమాచారం. మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణలో భాగంగా ప్రస్తుతం రెండున్నరేళ్లు పూర్తిచేసుకున్న 50 శాతం మంది మంత్రులను తొలగించి, కొత్తవారికి అవకాశం ఇస్తారని పార్టీ అంతర్గత వర్గాలు పేర్కొంటున్నాయి. కొత్తవారిని క్యాబినెట్‌లోకి తీసుకుంటే.. ఆ వెంటనే సీఎం మార్పుపై హైకమాండ్ నిర్ణయం తీసుకోవడం కష్టతరమవుతుందని భావిస్తున్నాయి. దీనివల్ల పార్టీలో ముఖ్యమంత్రి తన స్థానాన్ని సుస్థిరం చేసుకునేందుకు వీలు కలగనుందని చెప్తున్నాయి. కాగా మరోవైపు తనకు సీఎం పదవి చేపట్టాలని ఉందని డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ పలుమార్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే, ఇటీవల యతీంద్ర సిద్ధరామయ్య స్పందిస్తూ.. తన తండ్రి రాజకీయ కెరీర్‌లో చివరి దశలో ఉన్నారని అన్నారు. దీంతో నాయకత్వ మార్పు అంశం మళ్లీ చర్చకు వచ్చింది.

# హత్యలు, అపహరణలు, దోపిడీలకు మంత్రిత్వశాఖలు

**ముజఫ్ఫర్‌పుర్, నవంబర్ 3 (మనసులోమాట):** బీహార్‌లో ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసే అవకాశం ఒకవేళ ఇండియా కూటమికి వస్తే.. హత్యలు, అపహరణలు, దోపిడీలకు మూడు మంత్రిత్వ శాఖలను తేజస్వీ యాదవ్ ఏర్పాటు చేస్తారని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా తీవ్ర ఆరోపణ చేశారు. ఇదివరకు ఆర్జేడీ అధికారంలో ఉన్నప్పుడు అపహరణలు, అత్యాచారాలతో ఆటవిక పాలనను బిహార్ చూసిందని, అది మళ్లీ రాకుండా ఓటర్లంతా ఎన్డీయే కూటమి అభ్యర్థులకు ఓట్లు వేయాలని పిలుపునిచ్చారు. ముజఫ్ఫర్‌పుర్, వైశాలీ జిల్లాల్లో ఎన్నికల ప్రచార సభల్లో ఆదివారం ఆయన ప్రసంగించారు.మోదీ, నీతీశ్‌లు నిష్కళంకులు"బిహార్‌లో కొత్త ముఖాలతో జంగిల్‌రాజ్‌ను తిరిగి తీసుకురావాలని ప్రయత్నిస్తున్నారు. అది జరగకుండా ఎన్డీయేను గెలిపిస్తే వరదల నుంచి విముక్తి కల్పించడానికి ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటుచేస్తాం. భద్రతకు పెద్దపీట వేస్తాం. నదుల నీరు పొలాలకు పారేలా చూస్తాం. అంతర్గత కలహాలతో మహాగఠ్‌బంధన్ సతమతం అవుతోంది. లాలూ అండ్ కో, రాహుల్ అండ్ కో రూ.12 లక్షల కోట్ల అవినీతి, కుంభకోణాలకు పాల్పడ్డాయి. ఎన్డీయేలోని ఐదు మిత్రపక్షాలు మాత్రం బిహార్‌ను సరికొత్త ఎత్తుకు తీసుకువెళ్లేందుకు కట్టుబడి ఉన్నాయి. ఈ పక్షాలు పంచపాండవుల్లాంటివి. నీతీశ్ 20 ఏళ్ల పాలన, మోదీ 11 ఏళ్ల పాలన పూర్తిగా పారదర్శకం. వారిపై అవినీతి అభియోగాల్లేవు. మా కూటమిని గెలిపిస్తే 50 వేల కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేయిస్తాం. వ్యవసాయంపై రూ.లక్ష కోట్లు వెచ్చిస్తాం. భారీ ఫుడ్‌పార్క్, ఇండస్ట్రియల్ పార్క్‌లు ఏర్పాటు చేయిస్తాం. లాలూ-రబ్రీ గానీ, సోనియాగానీ ఇలాంటివి చేయగలరా?" అని అమిత్ షా ప్రశ్నించారు.



# బిహార్‌లో గెలుస్తాం.. 18న ప్రమాణం చేస్తాం



**పట్నా, నవంబర్ 3 (మనసులోమాట):** బీహార్‌లో తాము ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయటం ఖాయమని ఇండియా కూటమి తరఫు ముఖ్యమంత్రి అభ్యర్థి తేజస్వీ యాదవ్ పునరుద్ఘాటించారు. "ఈ నెల 14న శాసనసభ ఎన్నికల ఫలితాలు విడుదలవుతాయి. 18న ప్రభుత్వం కొలువుదీరుతుంది. ఆరోజు ప్రమాణ కార్యక్రమం ఉంటుంది" అని తెలిపారు. జనసురాజ్ పార్టీకి మద్దతిస్తున్న దులార్ చంద్ హత్యకు సంబంధించి జేడీ(యూ) అభ్యర్థి, మొకామా మాజీ ఎమ్మెల్యే అనంత్ సింగ్ అరెస్టు నేపథ్యంలో తేజస్వి ఈ వ్యాఖ్యలు చేశారు. "ఇవాళ ప్రధానమంత్రి బిహార్‌ను సందర్శిస్తున్నారు. రాష్ట్రంలో పరిస్థితిని ఆయన గమనించాలి. నేరం జరగకుండా ఒక్కరోజు కూడా గడ వటం లేదు. కానీ మహాగఠ్‌బంధన్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాక మార్పు వస్తుంది. కులమతాలతో సంబంధం లేకుండా ఈ నెల 26 నుంచి జనవరి 26 వరకు నేరస్థులందరినీ జైళ్లకు పంపిస్తాం. సాధ్యమైనంత కఠిన చర్యలు వారిపై తీసు కుంటాం" అని చెప్పారు.నమ్మకం ఉంచుతారని తెలిసి విద ేశాల్లో విహారయాత్రకు వెళ్లేందుకు తేజస్వి టికెట్లు కొనుగోలు చేసినట్లు తనకు తెలిసిందని చేశారు. భద్రత పెంచండి: తేజ్ ప్రతాప్ ప్రస్తుత పరిస్థితుల్లో తనకు ముప్పు పొంచి ఉందని.. భద్రతను మరింత పెంచాలని 'జనశక్తి జనతా దళ్' (జేజేడీ)

# రూ.895 కోట్ల నగల చోరీ.. చిల్లర దొంగల పనే..

పారిస్: ఫ్రాన్స్‌లో ప్రఖ్యాత లౌవ్రే మ్యూజియంలో భారీ చోరీ ఘటన యావత్ ప్రపంచాన్ని షాక్‌కు గురిచేసింది. పారిస్‌లోని అత్యంత భద్రత కలిగిన ఈ మ్యూజియంలోకి చొరబడిన దుండగులు కేవలం నిమిషాల వ్యవధిలో రూ.895 కోట్ల విలువైన ఆభరణాలు దొంగలించిన సంగతి తెలిసిందే. ఈ కేసుకు సంబంధించి తాజాగా కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఇది చిల్లర దొంగల పనేనని పారిస్ ప్రాసిక్యూటర్ వెల్లడించారు."ఈ దోపిడీ కరుడుగట్టిన ముఠాకు చెందిన ప్రొఫెషనల్స్ చేయలేదు. ఇదంతా చిల్లర నేరాలు చేసే క్రిమినల్స్ పనే. ఈ కేసులో ఇప్పటికే నలుగురు అనుమానితుల్లో ముగ్గురిని పోలీసులు అరెస్టు చేశారు. వారి ప్రొఫైళ్లను పరిశీలిస్తే.. వ్యవస్థీకృత ముఠాకు చెందిన గ్యాంగ్‌స్టర్లుగా అనిపించట్లేదు. శివారు ప్రాంతాల్లో చిన్న చిన్న నేరాలు చేసినట్లు వారిపై అభియోగాలున్నాయి. వీరంతా స్థానికులే" అని పారిస్ ప్రాసిక్యూటర్ లారే బెకువా వెల్లడించారు. అరెస్టయిన వారిలో ఓ అమ్మాయి కూడా ఉన్నట్లు తెలిపారుపరారీలో ఉన్న మరో అనుమానితుడి కోసం ముమ్మరంగా గాలిస్తున్నట్లు ఫ్రాన్స్ హోం మంత్రి లారెన్ నిజ్ తెలిపారు. దోపిడీకి ప్రధాన సూత్రధారి ఆ అనుమానితుడే అయి ఉంటాడని అనుమానం వ్యక్తం చేశారు. చోరీ అనంతరం దుండగులు ఓ వజ్రాల కిరీటాన్ని పడేసుకుని వెళ్లిపోయారు. దొంగతనానికి ఉపయోగించిన కొన్ని పరికరాలు, గ్లౌజులను కూడా వదిలేసి పరారయ్యారు. ఇవన్నీ చూస్తుంటే ఇది వ్యవస్థీకృత ముఠా చేసిన పనిగా అనిపించట్లేదని అధికారులు ప్రాథమికంగా నిర్ధరించారు. ఈ



దోపిడీలో తమ హస్తం ఉందని అరెస్టయిన వారిలో ఇద్దరు అనుమానితులు అంగీకరించినట్లు సమాచారంఅక్టోబరు 19న పారిస్‌లోని లౌవ్రే మ్యూజియంలో చోరీ జరిగింది. మ్యూజియంలో ఓ వైపు నిర్మాణం జరుగుతుండగా.. అక్కడి నుంచి దుండగులు లోపలికి చొరబడ్డారు. అనంతరం సరకు రవాణా చేసే ఎలివేటర్‌లో అపోలో గ్యాలరీలోకి ప్రవేశించారు. నెపోలియన్ కాలం నాటి వస్తువులు, ఆభరణాలు ఉన్న గ్యాలరీ అద్దాలను పగలగొట్టి అందులోని తొమ్మిది వస్తువులను దొంగలించారు. వీరు వెళ్తుండగా.. అందులోని ఓ ఆభరణం మ్యూజియం బయట పడిపోయింది. మిగతా ఆభరణాల విలువ 88 మిలియన్ యూరోలు (భారత కరెన్సీలో దాదాపు రూ.895 కోట్లు) ఉంటుందని అధికారులు అంచనా వేశారు. తొలుత ఈ చోరీని కరుడు గట్టిన దొంగల ముఠా పింక్ పాంథర్స్ గ్యాంగ్ చేసినట్లు అనుమానాలు వ్యక్తమైనా.. అందుకు సంబంధించిన ఆధారాలేవీ లభించలేదు.

# రైలు బోగీ మొత్తం రక్తసిక్తం

**లండన్, నవంబర్ 3 (మనసులోమాట):** బ్రిటన్‌లోని కేంబ్రిడ్జ్‌షైర్‌లో శనివారం అర్ధరాత్రి దారుణ ఘటన చోటుచేసుకుంది. లండన్‌లోని డాన్‌కస్టర్ నుంచి కింగ్స్ క్రాస్‌కు వెళ్తున్న రైలులో దుండగులు కత్తులతో వీరంగం సృష్టించారు. 10 మందిని విచక్షణా రహితంగా పొడిచారు. కత్తిపోట్ల ఘటనతో రైలు కంపార్ట్‌మెంట్లలో పెద్ద ఎత్తున ఆర్తనాదాలు, అరుపులు రావడంతో ఒక ప్రయాణికుడు పోలీసులకు సమాచారం అందించాడు. దీంతో కేంబ్రిడ్జ్‌షైర్ పోలీసులు తక్షణమే స్పందించి, హంటింగ్‌డన్ స్టేషన్‌లో రైలును నిలిపివేశారు. బాధితుల్లో 9 మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు తొలుత కేంబ్రిడ్జ్‌షైర్ పోలీసులు తెలిపారు. అయితే చికిత్స అనంతరం వీరిలో నలుగురు ఆస్పత్రి నుంచి డిశ్చార్జి అయ్యారని, మరో ఇద్దరు ప్రాణాపాయ స్థితిలో ఉన్నారని వెల్లడించారు. దాడికి పాల్పడినట్లు అనుమానిస్తున్న ఇద్దరు యువకులను అదుపులోకి తీసుకున్నట్లు పేర్కొన్నారు. వీరిద్దరూ



స్వదేశీయులేనని తెలిపారు. కౌంటర్ టెర్రరిజం పోలీస్ విభాగం కూడా దర్యాప్తులో భాగమైనట్లు బ్రిటిష్ ట్రాన్స్‌పోర్ట్ పోలీస్(బీటీపీ) అధికారిక ప్రకటనలో తెలిపింది. రైల్వే స్టేషన్ పరిసరాల్లో పోలీసులు బారికేడ్లు ఏర్పాటు చేసి, రహదారిని అన్నివైపులా మూసివేశారు. ప్రస్తుతం ఆ ప్రాంతంలో ట్రైన్ సర్వీసులు నిలిపివేశారు. ఈ భయంకరమైన ఘటనపై బ్రిటన్ ప్రధానమంత్రి కీర్ స్టార్మర్, హోం సెక్రటరీ షబానా మహమూద్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

# 'డూమ్స్‌డే క్షిపణి'తో రష్యా సరికొత్త అణు జలాంతర్గామి



**మాస్కో,నవంబర్ 3 (మనసులోమాట):** అణుశక్తితో నడిచే పొసైడన్ అణు డ్రోన్‌తో కూ డిన కొత్త అణు జలాంతర్గామిని రష్యా ప్రారంభించింది. 'డూమ్స్‌డే క్షిపణి'గా కూడా ముద్రపడిన ఈ డ్రోన్.. సాగరంలో సుదూర ప్రాంతాలు చేరి, తీవ్ర వినాశనం సృష్టించగలదుఖబారోవ్స్క అనే ఈ అణు జలాంతర్గామిని రష్యా రక్షణ మంత్రి ఆండ్రేయ్ బెలోవ్‌సోవ్ ప్రారంభించారు. సెవ్‌మాష్ నౌకానిర్మాణ కేంద్రం ఇందుకు వేదికైంది. నీటి అడుగున సంచరించే ఆయుధాలు, రోబోటిక్ వ్యవస్థలను ఈ సబ్‌మెరైన్ మోసుకెళ్లగలదని బెలోవ్‌సోవ్ ఈ సందర్భంగా తెలిపారు. సముద్ర సరిహద్దులు రక్షణతోపాటు ప్రపంచం లోని వివిధ మహాసాగరాల్లో ప్రయోజనాలను కాపాడు కోవడానికి ఇది సాయపడుతుందని వివరించారు. ఇందులో అణు ఇంధనంతో నడిచే సముద్ర డ్రోన్ 'పొసైడన్' కూడా ఉంటుందని స్థానిక పత్రికలు పేర్కొన్నాయి. దాన్ని గత వారం రష్యా పరీక్షించిందని తెలిపాయి. ఆధునిక టోర్పిడోలు, జలాంతర్గాముల అలాగే సాగరంలో చాలా లోతులోకి, ఖండాం తర స్థాయి దూరాలు వెళ్లగలదని తెలిపాయి. పొసైడన్‌ను జలాంతర్గామి నుంచి ప్రయోగిస్తారని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ గతవారం ప్రకటించారు. సబ్‌మెరైన్‌లోని అణు రియాక్టర్ కన్నా 100 రెట్లు చిన్నగా ఉండే రియాక్టర్‌తో ఇది పనిచేస్తుందన్నారు. దీన్ని డూమ్స్‌డే క్షిపణిగా రష్యా భద్రతా మండలి డిప్యూటీ ఛైర్మన్ దిమిత్రీ మెద్వదేవ్ అభివర్ణించారు.

## పాక్ అణ్వాయుధాలను
# పరీక్షిస్తోంది: బాంబు పేల్చిన ట్రంప్



**వాషింగ్టన్, నవంబర్ 3 (మనసులోమాట):** మూడు దశాబ్దాల విరామం తర్వాత అణ్వాయుధ పరీక్షలను తిరిగి ప్రారంభించి ప్రపంచానికి కొత్త సవాల్ విసిరారు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్. ఈ నిర్ణయాన్ని సమర్థించుకున్న అగ్ర రాజ్యాధినేత తాజాగా సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రపంచంలో చాలా దేశాలు చురుగ్గా అణ్వాయుధాలను పరీక్షిస్తున్నాయన్నారు. ఈ జాబితాలో పాకిస్థాం కూడా ఉందని పేర్కొన్నారు. సీబీఎస్ న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు."రష్యా, చైనా, ఉత్తరకొరియా, పాకిస్థాన్ వంటి దేశాలు అణు పరీక్షలను నిర్వహిస్తున్నాయి. కానీ, వీటి గురించిఆయా దేశాలు మాట్లాడట్లేదు. మేం అలా కాదు. ఏదైనా బహిరంగంగానే చేస్తాం. దాని గురించి మాట్లాడతాం. ఇన్నాళ్లూ ఎన్ని దేశాలు అణు పరీక్షలు చేపట్టినా మేం వాటి జోలికి వెళ్లలేదు. ఇకపై అలా మిగిలిపోవాలనుకోవట్లేదు. ఇతర దేశాల మాదిరిగానే మేమూ ఈ పరీక్షలు నిర్వహిస్తాం" అని ట్రంప్ వెల్లడించారు"రష్యా, చైనా వద్ద చాలా అణ్వాయుధాలు ఉండి ఉంటాయి. మా దగ్గర అంతకంటే ఎక్కువే ఉన్నాయి. మావద్ద ఉన్న అణ్వాయుధాలతో ఈ ప్రపంచం మొత్తాన్ని 150 సార్లు పేల్చేయొచ్చు. కానీ, అణ్వస్త్రాల నిరాయుధీకరణ గురించి రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌తో చర్చించా" అని ట్రంప్ తెలిపారు. అమెరికా అణ్వాయుధ పరీక్షలకు ఇప్పటికే ఏర్పాట్లు ప్రారంభమైనట్లు ఆయన పేర్కొన్నారు. అయితే, ఎప్పుడు, ఎక్కడ ఈ పరీక్షలు నిర్వహించనున్నారన్న విషయాన్ని మాత్రం ట్రంప్ వెల్లడించలేదుదక్షిణ కొరియాలోని బుసాన్‌లో ఇటీవల చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో భేటీకి ముందు 'ట్రూత్ సోషల్'లో దీనిపై పోస్ట్ చేసిన సంగతి తెలిసిందే. "అణ్వాయుధాలకు ఉన్న విధ్వంసకర శక్తి కారణంగా ఆ పరీక్షలు చేయకూడదని గతంలో అధికారంలో ఉన్నప్పుడు నిర్ణయించుకున్నా. కానీ ఇప్పుడు పరిస్థితులు మారాయి. రష్యా, చైనా సహా ఇతర దేశాలు వేగంగా తమ అణు సామర్థ్యాలను పెంచుకుంటున్నాయి. అణ్వాయుధాల విషయంలో అమెరికా, రష్యా, చైనా ఐదేళ్లలోపు సమాన స్థాయికి చేరుకునే అవకాశముంది. అందుకే మన దేశం మళ్లీ అణ్వాయుధ పరీక్షలు ప్రారంభించాల్సిన సమయం వచ్చింది. డిపార్ట్‌మెంట్ ఆఫ్ వార్‌కు దీనికి సంబంధించిన ఆదేశాలు జారీ చేశాను" అని ట్రంప్ తెలిపారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# సంపాదకీయం


## జయహెూ భారత్..“మా” తుజే సలాం..!

ఇది కేవలం గెలుపు మాత్రమే కాదు..మరో మలుపు..మహిళా సాధికారతకు ఇంకో పిలుపు..ఐసీసీ ప్రపంచ మహిళా కప్పును భారత మహిళలుగెలుచుకోవడం ఒక సరికొత్తఅధ్యాయానికి నాంది కావాలి..క్రీడలంటే పురుషుల ఆధిపత్యంలో కొనసాగే వేడుక మాత్రమే కాదు..స్త్రీలు కూడాసరైన ప్రోత్సాహం ఉంటేఅద్భుతాలు సాధించగలరని విమెన్ ఇన్ బ్లూ నిన్న రాత్రి నిరూపించారు..నవీ ముంబైవేదికగా చరిత్ర సృష్టించారు.ఇది నలభై ఏడు సంవత్సరాల సుదీర్ఘ నిరీక్షణకుముగింపు మాత్రమే కాదు..భారత క్రీడారంగం లోకొన్ని విప్లవాత్మక మార్పులకుశ్రీకారం కావాలి..ఔను మరి. .ఇంతకాలం భారత క్రికెట్లో మగవారే హీరోలు..వారికే ప్రాధాన్యత.. క్రీడా సంఘాలు మొదలుకునిప్రేక్షకుల వరకు..అంతటాపురుషుల ఆటలంటేనే మొగ్గు చూపడం పరిపాటైపోయింది..దాంతో క్రికెట్ అంటే అదేదో పురుషుల ఆటగా..మహిళలు కూడా ఆడుతున్నా ఏదో నామ్ కే వాస్తేనే సుమా అనే ముద్రఉండిపోయింది..అయితేఅది కాదు నిజం..ఇదిగో చూడండి మహిళా హీరోయిజం అని ప్రపంచ కప్ కొట్టి మరీ చూపించారు మన అమ్మాయిలు..కుర్రాళ్లు కుర్రాళ్లు వెర్రెక్కి ఉన్నారు.. అనే పాత పాటను తిరగరాసి అమ్మాయిలు.. అమ్మాయిలువెర్రికించారు అనే కొత్త కథను లిఖించి భారత క్రికెట్లోనే కాదు..మొత్తం దేశ క్రీడారంగ చరిత్రలోనే కొత్త పుటలనుతెరిచి చూపించారు..నిజమే..జనం ఆసక్తిలో కూడామార్పు కనిపించింది..నిన్నటి రోజున టీవీ ఛానళ్లలో ఒకవైపుపురుషుల టి 20 మ్యాచ్ జరుగుతున్నా కూడాఅత్యధిక శాతం క్రీడాభిమానులుమహిళా క్రికెట్ ప్రపంచకప్ మ్యాచ్ ను చూడ్డానికే ప్రాధాన్యత ఇచ్చారు.ముంబైలో నిన్నటి రోజున వర్షం పడి మహిళలఫైనల్ మ్యాచ్ ఆరంభం కావడానికి ఆలస్యం జరిగింది గనుక పురుషుల టి 20 మ్యాచ్ కొంతసేపైనా చూసారుగాని అభిమానులందరి దృష్టిమహిళల ప్రపంచ కప్ ఫైనల్ పైనే.. ఓస్..ఏముందిలే ..మహిళల మ్యాచే కదాని ఎవరూ అనాసక్తంగా ఉండిపోలేదు..ఒకరకంగా చెప్పాలంటే మొన్న ఆస్ట్రేలియాతో జరిగినసెమీ ఫైనల్ ఇంతటిఘనచరిత్రకు శ్రీకారం చుట్టింది..ఆ మ్యాచ్ లో భారత మహిళల జట్టు చేసినఅపూర్వ ఛేదన ఇండియాలోక్రికెట్ అభిమానుల..ఆమాటకొస్తే మొత్తం క్రీడాభిమానుల దృక్పథాన్ని మార్చింది.మహిళల క్రికెట్లో కూడా మజా ఉంటుందనే విషయం అభిమానులకుఅప్పుడే అవగతమైంది..ఆ ప్రభావం నిన్న జరిగిన ఫైనల్లో స్పష్టంగా కనిపించింది.అభిమానుల అంచనాకు..ఆసక్తికి ఏమాత్రం తగ్గని స్థాయిలో నిన్నటి ఫైనల్ జరిగింది..కోట్లాది మంది భారత క్రీడాభిమానుల ఆశలను నిజం చేస్తూఇండియన్ విమెన్ కప్పు గెలుచుకున్నారు..భారత మహిళా జట్టు కెప్టెన్హర్మన్ ప్రీత్ కౌర్.కపిల్ దేవ్..మహేంద్రసింగ్ ధోనీల సరసన తనకు కూడా శాశ్వత స్థానం దక్కించుకుంది.ఇది ఒక చరిత్ర..ఇదిక్కడితోముగిసిపోరాదు..మహిళల క్రికెట్ కు కూడా ఇకపై సరైన ప్రోత్సాహం ఇవ్వాల్సిందే..ఇక్కడే మరో విషయం..ఇండియాలో క్రీడ అంటేక్రికెట్ మాత్రమే అన్న భావన పోవాలి..ప్రభుత్వాలు..క్రీడా సంఘాలు..జనం వైఖరిలో కూడా మార్పు రావాల్సిన అవసరం ఉంది..మనలో పాతుకుపోయిన క్రికెట్ పిచ్చి వల్ల ఇతర క్రీడలు ఆదరణకు నోచుకోక చాలా క్రీడా విభాగాల్లో మనం పూర్తిగా వెనకబడిపోతున్నాం..నిజానికి ఒకనాడు ఇండియాలో హాకీ బాగా ప్రాచుర్యంలో ఉండేది.అప్పట్లో ప్రపంచంలో మనదేశమే హాకీలో అగ్రగామిగా వెలుగొందింది.కాస్తో కూస్తో అప్పటికే క్రికెట్ పట్ల ఎక్కువ అభిమానం ఉన్నా 1983లో కపిల్ డెవిలప్రపంచ కప్పును గెలుచుకున్న తర్వాత నుంచి ఇండియాలో క్రికెట్ అంటే వేలం వెర్రి మొదలైపోయింది..ఇతర దేశాల్లో ఇలాంటి పరిస్థితిఉండదు..కొన్ని దేశాల్లో అసలు క్రికెట్ జాడే కనిపించదు. అమెరికా.. రష్యా..బ్రెజిల్..జర్మనీ...జపాన్ వంటి దేశాలు ఆ వరసలో ముందుంటాయి..అందుకే ఆయా దేశాలు టెన్నిస్.. ఫుట్ బాల్..హాకీ.అథ్లెటిక్స్ వంటి విభాగాలోఆధిపత్యం ప్రదర్శించ గలుగుతున్నాయి..మన దేశంలో కూడా అన్ని క్రీడా విభాగాల్లో అద్భుతాలు సాధించగలిగిన నిపుణులు ఉన్నారు.. కావలసిందల్లాప్రభుత్వాల సహకారం...ఇప్పటికైనా ప్రభుత్వాల వైఖరి మారి ఇండియాలో అన్ని క్రీడలకు సమాన ప్రాతినిధ్యం లభించి రానున్న రోజుల్లో మన దేశ క్రీడాకారులు అన్ని క్రీడా విభాగాల్లో కొత్త చరిత్రలు సృష్టించి మన దేశ ప్రతిష్టనుమరింతగా ఇనుమడింప జేయాలని కోరుకుందాం..



డాక్టర్ కంచర్ల అచ్యుతరావు
ఎడిటర్, మనసులో మాట దిన పత్రిక

# నల్లూరి వారి మాట -బాట



విప్లవ యోగి బ్రహ్మం గారి 417 వ జయంతి సందర్భంగా యావన్మంది బ్రహ్మం గారి భక్తులు కు శుభాకాంక్షలు!!చిన్నదో పెద్దదో శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి... వారి దేవాలయం లేని వూరంటూ తెలుగు రాష్ట్రాల్లో లేకుండా వుండదు..అంతగా మన హృదయాల నిండా బ్రహ్మంగారు అని కొలుచుకుంటున్నాము..“పుస్తకములు చదువ పూర్ణత్వమబ్బదు హృదయ సంపుటములు చదువవలయు.”?నాలుగు వందల ఏండ్ల క్రితమే అచ్చ తెలుగు లో రాసిన చురకత్తులాంటి విప్లవభావాలు వీరబ్రహ్మేంద్రస్వామి వారివి“ ఆకలి అయినవాడికే అన్నం విలువ తెలుస్తుంది. అణగదొక్కబడ్డ వాడికే గుండె మండి “మాట” తూటాలుగా పేలుతుంది. తోటి అణగారిన మనుషులను తన నీడలో సేదదీర్చే మనసుంటుంది.వారి హక్కులు ను గుర్తుచేస్తూ ఉద్యమ కార్యాచరణ మార్గం ఎన్నుకుంటుంది. ఎక్కడో ఈ మాటలు విప్లవ కమ్యూనిస్టు నాయకుల వేదిక లను గుర్తు చేస్తున్నాయి కదూ..ఆనాడే తన రచనలు,బోధనలు ద్వారా సమసమాజం కోసం మేలుకొలుపులు పాడిన విప్లవయోగి బ్రహ్మం గారి భావజాలం అనిపిస్తుంది. చరిత్ర లో లిఖించబడిన సాహిత్య కారులకన్నా ఎన్నో ఏండ్ల ముందే ముత్యాల సరాలు , ఆటవెలది,కంద పద్యాలలో సూటిగా ,గుండెకు హత్తుకునే విధంగా,నేటికి జనం నాలుకపై చిందుతొక్కేల అభ్యుదయ భావాలు తో కాళికాంబ పద్యాలు, తత్వాలు,ద్విపదలు, వచనం, ఒకటనేమిటి వివిధ ప్రక్రియల లో తుఫాను మేఘంతో ధమధమల మోతలతో ఝుంఝుం మారుతంలా ప్రవహింపజేసిన సాహిత్యకారుడవీరబ్రహ్మేంద్రస్వామివారు, మన ఆధునిక సామాజిక కవులు కంటికి కనిపించలేదు.అచ్చ తెలుగు కవి, ఆధునిక సాహిత్య నిర్మాత ,ఆదికవులంటూ కొందరుని నెత్తి కెత్తుకున్నారే కానీ కుల ద్వేషం నరనరాన నిండిన మలపలకు బ్రహ్మంగారు ఆయన సమాజ ధిక్కార శబ్ధం భయం కలిగించి వుంటుంది అనడంలో అతిశయోక్తికాదు“దారి నడుచనట్టి వారికెల్లరకును హక్కులొక్కటేయంచు ఋుక్కు పలికె” ,(వేదం“ గుండె గూటిలోన గూర్చున్న యాత్మను” “సాటిమానవునకు సాయమ్ము పడపోక ,”“కూడు తినెడి కాడ కులభేధమేలనో” ఒకటా రెండా వందలాది అభ్యుదయ వాక్యాలు కాళికాంబ సప్తశతి,వీరకాళికాంబ శతకం, సిద్ధగురుభోధ,తత్వగీతాలు, కాలజ్ఞాన వాక్యాలు మొదలుగు రచనలలో రచించి విప్లవ శంఖం మోగించిన క్రాంతి దర్శకుడు బ్రహ్మం గారు.అసలు బ్రహ్మంగారి సాహిత్యం చదివితే /వింటేనే కదా బ్రహ్మం గారిలోని విప్లవ భావాలను తడిమేది ఎవరైనా, పండితులనే వర్గం కళ్ళున్న కబోదులయారు. సామాన్య భక్తులకు ఆధ్యాత్మిక అమృతవాహిని తో దేవుడయ్యాడు“గుండె గూడు,” “హక్కు” హృదయ సంపుటములు, లాంటి పదాల ముల్లుకర్ర చేబూని ,చేతలతో ,ఆచరణలో అణగారిన వర్గాలకు ఆపద్భాందవుడై, తోడుగా వున్నందునే భగవంతుని రూపంలో పూజిస్తున్నారుఓ ప్రక్క బ్రాహ్మణ భావజాలం, ఇంకోవైపు మత విద్వేషాలు, కులాల అంతరాలు, చదువులపై ఆంక్షలు,స్త్రీల పై కట్టుబాట్లు, మూఢనమ్మకాలు,అన్ని సమస్యలను ఎదుర్కొని మతోన్మాద రాజకీయమ్మన్యులు,పండితులపై ఎక్కుపెట్టిన గండ్రగొడ్డలి వీరబ్రహ్మేంద్రస్వామి కవిత్వం..చండ్ర నిప్పులు కొలిమిలో, అంట కాగి, పదును తేలిన కత్తి వాదర బ్రహ్మం గారు, భాధిత ప్రజల గుండె గొంతుక బ్రహ్మం గారు.చెప్పేది ఒకటి చేసేది ఒకటి అయిన కాలంలో” చేత” “మాట” ఒకే విధంగా ఆధ్యాత్మిక మార్గంలో నడిచి నడిపించిన బ్రహ్మంగారు సకల జనానికి భగవంతుడు అయ్యాడు.. ప్రజల మనసుల్లో గూడు కట్టుకున్న బ్రహ్మం గారు ఆనాడు ఈనాడు భగవత్స్వరూపమే.. విప్లవ యోగి శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి జయంతి సందర్భంగా.జేజేలు..జయహెూ వీరబ్రహ్మం.. జయతు జయతు జేజి నాయన.



# ఆలయాల్లో యాత్రికుల భద్రత, సౌకర్యాల కల్పనపై దృష్టి

అమరావతి: ఆలయాల్లో యాత్రికుల భద్రత, సౌకర్యాల కల్పన కోసం దేవా దాయ, పోలీస్, పంచాయతీరాజ్, మున్సి పల్, రెవెన్యూశాఖలు సమన్వయంతో పనిచే యాలని డిప్యూటీ సిఎం పవన్కల్యాణ్ పేర్కొన్నారు. కార్తీకమాసం రద్దీకి తగిన విధంగా ఏర్పాట్లు అవసరమన్నారు. ఈ మేరకు సోమవారం ఆయన కాకినాడ జిల్లా కలెక్టర్, ఎస్పి, ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా పవన్కల్యాణ్ మాట్లాడుతూ.. సామర్లకోట, కుమార భీమేశ్వరస్వామి, అన్నవరం, శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామి ఆలయాలతో పాటు పలు ప్రధాన ఆలయాల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కాశీబుగ్గ ఘటన నేపథ్యంలో దేవాదాయశాఖ ఆలయాల దగ్గర తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రసిద్ధ క్షేత్రాలతో పాటు ప్రైవేట్ వ్యక్తులు, సంస్థల నిర్వహణలో ఎన్ని ఆలయాలు ఉన్నాయో దేవాదాయశాఖ అధికారులు నివేదిక సిద్ధం చేసి అందించాలన్నారు. ఈ నెల 5న కార్తీక పౌర్ణమి రోజు రద్దీ అధికంగా ఉంటుందని, శని, ఆది, సోమవారాల్లో యాత్రికుల ఆలయాల్లో క్యూలైన్లు, పరిసరాల్లో సిసి కెమెరాలతో నిరంతర పర్యవేక్షణ వ్యవస్థ ఏర్పాటు చేయాలన్నారు. రద్దీ సమయాల్లో ఆయా క్షేత్రాల మీదుగా వెళ్లే జాతీయ రహదారులపై వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరిస్తూ ప్రమాదాలకు తావు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఆలయాల దగ్గర మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.

# చైనాలో బ్యాన్.. ఇండియాలో రన్

జైపూర్: రాజస్థాన్లో జరిగిన బస్సు ప్రమాదంలో దాదాపు 20 మంది ప్రయాణికులు సజీవ దహనమయ్యారు. ఈ ఘటన ఎన్నో కుటుంబాల్లో విషాదాన్ని నింపింది. స్లీపర్ బస్సులభద్రతపై మళ్లీ చర్చ మొదలైంది. ఇలాంటి బస్సులు చైనాలో ఎక్కువగా ఉన్నాయి. అయితే ప్రమాదాల దృష్టా 2012 నుంచి స్లీపర్ బస్సుల రిజిస్ట్రేషన్ నిలిపివేశారు. పాతవి మాత్రం తిరుగుతున్నాయిడిజైన్ లోపం!రెండు దశాబ్దాల ముందు వరకు మన దేశంలో మాములు లగ్జరీ బస్సులే తిరుగుతూ ఉండేవి. అనంతరం సుదూర ప్రయాణాలు పెరగడంతో ప్రయాణికుల సౌకర్యం కోసం స్లీపర్ బస్సులు వచ్చాయి. విదేశీ కంపెనీలు రావడంతో పాటు మెరుగైన జాతీయ రహదారులతో బస్సుల వేగం కూడా పెరిగింది. లగేజ్కు వాహనం కింది భాగంలో స్థలం కేటాయించడంతో బస్సు ఎత్తు బాగా పెరిగింది. దీంతో ప్రమాదం జరిగినా అంత ఎత్తు నుంచి దూకడం సవాల్గా మారింఇరుకు దారి..మల్టీ యాక్సిల్ బస్సులతో పాటు ఈ అధునాతన బస్సుల్లో 30 నుంచి 35 వరకు సీటు, స్లీపర్ సామర్థ్యముంది. అయితే లోపల నడిచే దారి ఇరుకుగా ఉంటుంది. దీంతో ప్రమాదం జరిగిన వెంటనే ప్రయాణికులు బయటకు రావడం ఇబ్బందిగా మారుతోందనే వాదన ఉంచైనాలో నిషేధం.చైనాలోనూ ఇలాంటి తరహా బస్సులు వేలల్లో ఉన్నాయి. అయితే ప్రమాదాలు పెరగడంతో 2012 నుంచి ఈ తరహా కొత్త బస్సుల రిజిస్ట్రేషన్లు నిలిపివేశారు. మరికొన్ని దేశాల్లో డిమాండ్ లేక నిలిపివేశారఫైర్ ప్రూఫ్ ఉండాలి.బస్సుల్లో అగ్నిమాపక నిరోధక వ్యవస్థ ఉండాలి. బస్సులను కూడా ఫైర్ప్రూఫ్గా నిర్మించాలి. ప్రమాదం జరిగితే ఎలా తప్పించుకోవాలి అన్న అంశంపై ప్రయాణికులకు అవగాహన కల్పించాలని రహదారి భద్రతా నిపుణులు సూచిస్తున్నారు.




# బాధ పడొద్దు.. చిల్ అవ్వాలంతే.. మరి దానికి ఏం చేయాలి?

‘మరీ అంతగా మహా చింతగా మొహం ముడుచుకోకలా..పనేం తోచక పరేషానుగా గడబిడ పడకు అలా....ఎక్కిళ్లే పెట్టి ఏడుస్తుంటే కష్టం పోతుందా కదా మరెందుకు గోలా..అయ్యయ్యో పాపం అంటే ఏదో లాభం వస్తుందా వృథా ప్రయాస పడాలా” సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు సినిమాలోని పాట ఇది.. నిజమే.. ఆఫీసులో బాస్ కోప్పడ్డారనో.. ఇంట్లో భాగస్వామితో/స్నేహితులతో గొడవ అయిందనో మూడ్ పాడు చేసుకొని, బాధ పడితే ఎలా? చింతిస్తూ కూర్చుంటే ఎలాంటి లాభం ఉండదు కదా! అందుకే, ఆ బాధలో నుంచి బయటపడాలంటే ఈ టిప్స్ పాటించి చూడండి. నడకఏమాత్రం బాధ అనిపించినా, మూడ్ పాడైనా ఇంటి బయట కాసేపు నడవండి. స్వచ్ఛమైన గాలిని పీల్చండి. యోగా, ధ్యానం వంటివి చేసి చూడండి. మనసు తేలిక పడుతుంది. సంగీతంతొందరగా మూడ్ని మార్చే శక్తి సంగీతానికి ఉంది. బాధలో ఉన్నప్పుడు నచ్చిన పాటలు లేదా హుషారైన పాటలు వినండి. దీంతో ఒత్తిడి తగ్గడమే కాదు.. మనసుకు, శరీరానికి ఉత్సాహం వస్తుంది. మూడ్ బాగాలేనప్పుడు పార్క్కు వెళ్లండి. స్థానిక సరస్సు, సముద్రతీరంలో సేద తీరండి. ప్రకృతి, ఆహ్లాదకరమైన వాతావరణం మనసును మార్చేస్తాయి.

# ఈ విచిత్ర గ్రామాల గురించి తెలుసా?

: భారత్లో ఎన్నో సుందరమైన గ్రామాలున్నాయి. కొన్ని చారిత్రక ఘట్టాలకు నిలయంగా నిలిస్తే.. మరికొన్ని వింతలు, విశేషాలకు నెలవుగా మారాయి. అలాంటి కొన్ని గ్రామాల గురించి తెలుసుకుందామా!మలానాహిమాచల్ప్రదేశ్లోని పార్వతీ వ్యాలీలో ఉంది. ఇక్కడి ప్రజలు తమకు తాము ‘అలెగ్జాండర్’ వారసులమని చెప్పుకొంటారు. ప్రత్యేక భాషలో మాట్లాడతారు. ప్రపంచానికి దూరంగా ఉండటం వల్ల వీరు తమవైన కట్టుబాట్లు, సంప్రదాయాలతో జీవిస్తున్నారు. ఈ గ్రామాన్ని సందర్శించడానికి పర్యాటకుల్ని అనుమతిస్తారు. కానీ ఇక్కడికొచ్చి ఏ వస్తువునూ తాకకూడదు. అలా తాకితే వారు పూజించే దైవం ‘జమ్లూ’ మాయమవుతాడని స్థానికుల విశ్వాసం.షెట్పాలచాలా మంది పాముని దైవంలా కొలుస్తుంటారు. గుడికి వెళ్లి నాగదేవతను ప్రార్థిస్తుంటారు. మహారాష్ట్రలోని శోలాపూర్ జిల్లాలో ఉన్న షెట్పాల్ గ్రామ ప్రజలు ఓ అడుగు ముందుకేసి.. నాగుపాముల్నే పెంచుకుంటున్నారు. ఇంట్లో వాటి కోసం ప్రత్యేకంగా ఓ గదిని కేటాయిస్తారు. ఆ గ్రామంలోని రోడ్లపై పాములు కూడా మనుషుల్లా చక్కర్లు కొడుతుంటాయికోడినికవల పిల్లలు కనిపిస్తేనే ఔరా అనుకుంటాం. అదే కేరళలోని కోడిన్హి గ్రామంలో వందలకొద్దీ కవల పిల్లలు జన్మించారంటే నమ్మశక్యంగా అనిపించదు కానీ.. అది నిజం. మలప్పురం జిల్లాలోని ఈ గ్రామంలో 2000 మంది జనాభా ఉంటే.. అందులో 450కి పైగా కవల పిల్లలున్నారు. ఇక్కడే ఇలా ఎందుకు జరుగుతుందో తెలుసుకునేందుకు శాస్త్రవేత్తలు చేసిన ప్రయత్నాలు ఫలించలేదుమత్తూర్సంస్కృతం.. మన ప్రాచీన భాష. మరి మాట్లాడటం వచ్చా? రాయడం తెలుసా? అని అడిగితే చాలామంది రాదనే బదులిస్తారు. కానీ కర్ణాటకలోని షిమోగా జిల్లా మత్తూర్ గ్రామంలోని ప్రజలంతా సంస్కృతంలోనే మాట్లాడతారు. రాస్తారు కూడా. 1981లో సంస్కృత భాషను పరిరక్షించడం కోసం కొందరు పెద్దలు ఈ గ్రామంలో ఓ సభ ఏర్పాటు చేసి.. రోజువారీ మాటలు కూడా సంస్కృతంలోనే కొనసాగించాలని తీర్మానించారు. అక్కడి ప్రజలు అంగీకారం తెలపడంతో ఇప్పటికీ అదే కొనసాగుతోంది.కాంగ్థాంగమనం ఎవరినైనా వారి పేరుతోనే పిలుస్తాం కదా! మేఘాలయలోని కాంగ్థాంగ్ ప్రజల్ని పిలవాలంటే విజిల్ వేయడమో, కూనిరాగం తీయడమో చేయాలి. ఎందుకంటే.. ఆ గ్రామంలోని ఒక్కో వ్యక్తికి ప్రత్యేకమైన విజిల్ / కూనిరాగమే



పేరుగా ఉంటుంది. పేర్లు పెట్టి పిలిస్తే పిల్లలకు మంచి జరగదన్న విశ్వాసంతో, ఇలా కూనిరాగాలని పెడుతూ వస్తున్నారు. అయితే మూఢ నమ్మకాలని పట్టించుకోని ఈ కాలం వాళ్లు పుట్టిన బిడ్డలకు కూనిరాగంతో పాటు, అందరూ పిలిచేలా ఓ పేరు కూడా పెడుతున్నారు.

# కబేరాలకు యదేచ్ఛగా తరలిస్తున్న బక్క చిక్కిన గోవులు

**తాళ్లతో బంధించి మరి**
**తరలిస్తున్న వైనం**
**కానరాణి గోసంరక్షణ**
**అధికారుల చర్యలు**



**మాడుగుల నవంబర్ 3 (మనసులో మాట):**అల్లూరి జిల్లా పలు గ్రామాల్లో జరిగే సంతల్లో గోవులను కొనుగోలు చేసి పట్టపగలే కబేరాలకు తరలిస్తున్న పరిస్థితి నెలకొంది. దీనిపై గోసంరక్షణ అధికారులు చర్యలు తీసుకునే పరిస్థితి లేకపోయింది. పాడేరు ఏజెన్సీ ప్రాంతాలలో హుక్కుంపేట గుత్తుల పుట్టు,పెదబయలు, జి.మాడుగులు, పలు గ్రామాల్లో జరిగే సంతల్లో బక్కచిక్కిన పశువులను కొనుగోలు చేసి బలోర వాహనాల్లో మైదాన ప్రాంతాలకు కబేరాలకు తరలిస్తున్నారు. ఈ తరలింపు విషయంలో కొంతమంది బడా బాబులు, రాజకీయ నేతలు ఆశీస్సులు కూడా ఉన్నట్లు తెలియ వచ్చింది. దీనిపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.మన్యం పాడేరు ఏజెన్సీ ఓడిస్సా ప్రాంతాల నుంచి మైదాన ప్రాంతాల కబేరాలకు గోవులను బారీగ తరలించుకుపోతున్న అధికారులు, గోసంరక్షలకు చర్యలు కానరావడం లేదు. దీంతో నిత్యం మైదాన ప్రాంతాల్లో కబేరాలకు బక్కచిక్కిన ఆవులను తరలించేందుకు ఓ సూపియా తయారయ్యింది. ప్రతీ గురువారం పాడేరు మన్యం గుత్తులపుట్టు సంతబయలు సంతతో పాటు హుకుంపేట, ఒడిషా ప్రాంతాల్లో జరిగే సంతలలో బక్కచిక్కిన ఆవులను కొనుగోలు చేసి ఒక్కో బోలెరో వాహణంలో పశువులను తాళ్లతో బందించి బయటకు కనిపించకుండా లోడింగ్ చేస్తారు. ఇలా లోడ్ చేసిన పది నుంచి ఇరవై బోలెరో వాహణాల్లో, రైతుల ముసుగులో యదేచ్ఛగా దేవరాపల్లి మండలం. తిమిరం సంతకు తీసుకొని వెళ్లి అక్కడ నుంచి కబేరాల నుంచి వచ్చిన వ్యాపారులకు విక్రయిస్తారు. మరికొన్ని వాహనాల్లో ఉన్న గోవులను వడ్డాది మీదుగా హైవేకి తరలించి అక్కడ నుంచి తుని, పాయకరావు పేట, విజయవాడ ప్రాంతాల్లో ఉన్న కబేరాలకు ఎగుమతి చేస్తున్నారంటూ గోమాత వ్యాపారుల నుంచి తెలియవచ్చింది. ఇలా వారానికి మన్యం ఏజెన్సీ ప్రాంతం నుంచి వందల సంఖ్యలో తరలించేందుకు ప్రత్యేక బొలెరో వాహణాలు వ్యూహం ప్రకారం తయారు చేసి తరలిస్తున్నారని అదే వృత్తిలో ఉన్న గత వ్యాపారుల నుంచి తెలియవచ్చింది. వారు తరలించే సమయంలో ఎవరైన అధికారులు వాహణాలను ఆపి అడిగిన ఈ ఆవులను రైతులు కొనుగోలు చేసి తన వాహణాలు అద్దెకు తీసుకున్నారని కళ్లబొల్లి మాయ మాటలతో అధికారులను సైతం బురిడి కొట్టిస్తున్నారు. అదే బొలెరో వాహణాల్లో రైతు మారు వేశంలో ఉన్నవారు తాము రైతులమని వ్యవసాయానికి ఉపయోగపడే పశువులను కొనుగోలుచేసి తీసుకొని వెళ్తు న్నామని నమ్మబలికే ప్రయత్నం చేస్తారు. తప్పని పరిస్థితిలో ఆపినవారితో బేరసారాలకు దిగుతూ చేతులు తడుపుతుంటారు. నిజంగా రైతువారి కొనుగోలు చేసిన పశువులు అయితే ఇలా ఒక్క వాహణం లో అధిక సంఖ్యలో గోవులను ముక్కుకి, మెడలవంచి తాళ్లతో బందించి తరలిస్తారా ? ఇదిలా ఉంటే పాయకరావు పేట, నక్కపల్లి సమీపంలో ఓ వ్యక్తి కబేరాలను నడుపుతున్నారని అక్కడ కటింగ్ అయిన వాటిని మిగిలిన ప్రాంతాలకు ఎగుమతి చేస్తున్న పరిస్థితి ఉందని ఆ వ్యాపార వర్గాల నుంచి వినికిడి. ఆ లాగే విజయవాడ దగ్గర కోసూరు అనే ప్రాంతానికి కూడా తరలిస్తారని సమాచారం. ఈ వ్యాపారులకు కొంతమంది బడా నేతల అండదండలు ఉన్నట్టు సమాచారం. అయితే మన్యం ఏజెన్సీ ప్రాంతం నుంచి వారంలో నాలుగైదు రోజులు తరలిపోతున్నా పరిస్థితిపై గోసంర్లక్షకులు, అధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని గోమాత ప్రియులు, భక్తులు కోరుతున్నారు



## మహిళల ప్రపంచకప్‌లో భారత్ చరిత్ర సృష్టించింది



**అనకాపల్లి, నవంబర్ 3(మనసు లో మాట):**మహిళల వన్డే ప్రపంచకప్ ఫైనల్లో దక్షిణాఫ్రికా పై భారత్ ఘన విజయం సాధించి తొలిసారిగా ప్రపంచ ఛాంపియన్‌గా నిలవడం పట్ల రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్, అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సి.ఎం. రమేష్ హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత మహిళా క్రికెట్ జట్టు ప్రదర్శన దేశ ప్రజలందరికీ గర్వకారణమని పేర్కొన్నారు. టోర్నీ మొత్తం సమష్టిగా రాణించి ఈ చారిత్రాత్మక విజయాన్ని సాధించారని, ఇది భారత క్రీడా చరిత్రలో చిరస్మరణీయ ఘట్టమని తెలిపారు.మన మహిళా క్రికెటర్ల పట్టుదల, కృషి ప్రతి భారతీయుడి హృదయాన్నిగెలుచుకుంది. ఈ విజయంతో దేశంలోని ప్రతి మహిళకు స్ఫూర్తి లభించింది. ఈ ఉత్సాహంతో మరెందరో మహిళలు క్రీడల్లో రాణించి భారత్ పేరు మరింత ఎత్తుకితీసుకెళ్లాలని ఎంపీ సి ఎం రమేష్ ఆకాంక్షించారు.

## భోగలింగేశ్వర స్వామి ఆలయంలో భారీ అన్నసమారాధన కార్యక్రమం



**అనకాపల్లి, నవంబర్ 3 (మనసులో మాట):**అనకాపల్లి కోటవీది లోని శ్రీ సర్వకామదాంబ సమేత శ్రీ భోగలింగేశ్వర స్వామి అలయంలో విశాఖ ఫైనాన్స్ అసోసియేషన్, అనకాపల్లి ఆధ్వర్యంలో కార్తీక మాసం రెండవ సోమవారం పర్వదినాన భారీ అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా భోగలింగేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు జరిపారు. భక్తులకు స్వామి వారి ప్రసాదాన్ని పంపిణి చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన భారీ అన్నసమారాధన కార్యక్రమాన్ని దేవస్థాన చైర్మన్ కాండ్రేగుల సత్యనారాయణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవాధ్యక్షులు బి.ఎస్.ఎం.కే జోగినాయుడు, విశాఖ ఫైనాన్స్ అసోసియేషన్ చైర్మన్ కర్రీ సన్యాసనాయుడు, అధ్యక్షులు ఎస్ ఎస్ టి కోటేశ్వరరావు, కార్యదర్శి ఆళ్ల జగన్, కోశాధికారి కొణతాల సన్యాసినాయుడు, సభ్యులు పిఎస్ అప్పారావు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా స్వర్గీయ కంచర్ల యశ్వంత్ బాబు జయంతి వేడుకలు



విశాఖపట్నం (మనసులో మాట) నవంబర్ 03: కంచర్ల గ్రూప్ మీడియా సంస్థల అధినేత ప్రముఖ నిర్మాత డాక్టర్ కంచర్ల అచ్యుతరావు కుమారుడు స్వర్గీయ యశ్వంత్ బాబు జయంతి వేడుకలు సోమవారం విశాఖపట్నంలోని ఎంవీపీ కాలనీ ఉషోదయ కూడలిలో గల కంచర్ల మీడియా సంస్థల ప్రధాన కార్యాలయంలో ఉద్యోగులు, సిబ్బంది ఘనంగా నిర్వహించారు. కంచర్ల మీడియా సంస్థల సీఈవో కే శంకర నాయుడు పర్యవేక్షణలో ఉద్యోగులు యశ్వంత్ బాబు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. స్వర్గ లోకంలో యశ్వంత్ బాబు సంతోషంగా ఉండాలని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతునికి ప్రార్థనలు చేశారు. యశ్వంత్ బాబు జ్ఞాపకాలను స్మృతికి తెచ్చుకొని అంజలి ఘటించారు.





కార్యక్రమంలో మార్కెటింగ్ మేనేజర్ రవీంద్ర, వీడియో ఎడిటర్లు గంగాధర్, కొండబాబు, హర్ష, ఎడిటర్లు క్రాంతి, శివ గణేష్, పిసిఆర్ ఇంచార్జ్ నరేష్, అకౌంటెంట్ సౌజన్య, రిసెప్షనిస్టు రీతు తదితరులు పాల్గొన్నారు. అలాగే కంచర్ల మీడియా గ్రూపు సంస్థల అధినేత డాక్టర్ కంచర్ల అచ్యుతరావు ద్వారా విశాఖ నగరంలో ప్రజలకు అనేక రకాలుగా సేవలందిస్తున్న ఉపకార్ చారిటబుల్ ట్రస్ట్ ఇన్చార్జి సుధీర్ ఆధ్వర్యంలో ఆరిలోవ సమీప ప్రాంతాల ప్రజలకు పండ్లు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల ప్రజలు డాక్టర్ కంచర్ల అచ్యుతరావు సమాజానికి అందిస్తున్న సేవలను గుర్తుచేసుకొని స్వర్గీయ యశ్వంత్ బాబు ఆత్మశాంతికి ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో రాజు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప ఆలయం వద్ద వనభోజనాలకు తరలివచ్చిన భక్తులు



**గొలుగొండ, (మనసులో మాట)నవంబర్ 3:**గొలుగొండ మండలం అమ్మపేట గ్రామం వద్ద కొండపై వెలసిన శ్రీ వల్లి దేవతా సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం వద్ద వనభోజనాలకు భక్తుల అధిక సంఖ్యలో తరలివచ్చారుకార్తీకమాసం సందర్భంగా ప్రతి సంవత్సరం ఆలయంలో వనభోజనాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆలయ అర్చకులు భగవానులు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో కొండ పై అయ్యప్ప ఆలయం నెలకొల్పాలని సంకల్పంతో ఆలయ వ్యవస్థాపకులు నాగేశ్వరరావు సిద్ధాంతి ఆలయం నిర్మించారని అప్పటినుంచి ప్రతి నిత్యం ఆలయంలో ప్రత్యేక పూజలు కార్తీక మాసంలో వనభోజనాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని వనభోజనాలకు కొత్త మల్లంపేట అమ్మపేట చుట్టుపక్కల ఉన్న గ్రామాల కు చెందిన వారు హాజరవుతారని తెలిపారు

## భక్తులతో కిటకిటలాడిన శైవ క్షేత్రాలు



**మాడుగుల నవంబర్ 3 (మనసులో మాట):**కార్తీకమాసం రెండవ సోమవారాన్ని పురస్కరించుకొని మాడుగుల మండలంలో శివాలయాలని భక్తులతో కిటకిట లాడాయి. ఏం కోడూరు శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయం తో పాటు మండల కేంద్రమైన మాడుగులలో శివాలయాలు జంప్ ని శివాలయం వీరవిల్లి అగ్రహారం పితాపురం వద్ద శివాలయాలు భక్తులతో నిండి కళకళ లాడాయి. సోమవారం ఉదయం నుండి భక్తులు శివాలయాలు వద్దకు చేరుకొని శివలింగ రూపంలో ఉన్న విశ్వేశ్వరుడికి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వహకులు భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు.

## పోలీసు అమరవీరుల సంస్మరణ


### వారోత్సవాల్లో భాగంగా పోలీసులు నిర్వహించిన ఓపెన్ హౌస్ ను ప్రారంభించిన



**అనకాపల్లి, నవంబర్ 03 మనసులో మాట:**పోలీసు అమరవీరులు విధి నిర్వహణలో చూపిన త్యాగాలకు నివాళు లర్పిస్తూ, అనకాపల్లి జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంలో భాగంగా, సోమవారం జిల్లా ఎస్పీ కార్యాలయం ఆవరణలో ఓపెన్ హౌస్ కార్యక్రమంను జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపీఎస్ ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, “పోలీసులు సమాజ రక్షణలో, శాంతి భద్రతల పరిరక్షణలో తమ ప్రాణాలను ధారపోసిన మహానుభావులు. వారి త్యాగాలను స్మరించుకుంటూ, విద్యార్థులకు పోలీసులు విధులు నిర్వర్తించే సమయంలో ఉపయోగించే అత్యాధునిక ఆయుధాలు, పరికరాల గురించి అవగాహన కల్పించడం ఎంతో ముఖ్యం,” అని పేర్కొన్నారు.పోలీసు శాఖపై ఆసక్తి కలిగిన విద్యార్థులకు ఈ కార్యక్రమం ద్వారా నైపుణ్యాలు, శిక్షణ, క్రమశిక్షణల ప్రాధాన్యతపై అవగాహన ఏర్పడుతుందన్నారు. “పోలిసు శాఖ ప్రజల సేవకే అని యువత గుర్తించాలి. భవిష్యత్తులో పోలీసులు కావాలనుకునే ప్రతిభావంతులు ముందుకు రావాలి,” అని జిల్లా ఎస్పీ వివరించారు.ఆయుధాలు పరికరాలు ఏకె-47, పిస్టల్ గ్లోక్-17, కార్బన్, ఇన్సాస్ రైఫిల్, మల్టీ గ్యాస్ గన్ లాంచర్, గ్రెనేడ్ తదితరాలు భద్రతా పరికరాలు రైట్ గేర్ సెట్స్, బాంబ్ డిఫ్యూజల్ పరికరాలు, నైట్ విజన్, సెర్చ్ మెటల్ డిటెక్టర్లు కమ్యూనికేషన్ పరికరాలైనా శాటిలైట్ ఫోన్, స్కానర్, వి.హెచ్.ఎఫ్ సెట్స్, రోబో సూట్ డాగ్ స్క్వాడ్ కు చెందిన బన్నీ (మత్తు పదార్థ గుర్తింపు), రియో (ట్రాకింగ్), లక్కీ (మందు పాతర గుర్తింపు) ఫింగర్ ప్రింట్ మరియు క్లూస్ టీం నేరస్థల పరిశోధనలో సాక్ష్యధారల సేకరణ పద్ధతులువిద్యార్థులు ఆసక్తిగా పరికరాలను పరిశీలించి, పోలీసు విభాగం పనితీరుపై ప్రశ్నలు అడిగి అవగాహన పొందారు. భాష్యం స్కూల్ విద్యార్థులు ప్రత్యేక ఉత్సాహంతో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు ఎం.దేవ ప్రసాద్, ఎల్.మోహన్ రావు, ఇన్స్పెక్టర్లు లక్ష్మణ మూర్తి, బాల సూర్యారావు, లక్ష్మి, రమేష్, గఫూర్, రామకృష్ణరావు, మన్మధరావు, అనకాపల్లి రూరల్ ఇన్స్పెక్టర్ అశోక్ కుమార్, ఫింగర్ ప్రింట్స్ ఇన్స్పెక్టర్ విజయ, ఎస్సైలు సిబ్బంది పాల్గొన్నారు.



## యువతలో క్రీడల పట్ల ఆసక్తిని ప్రోత్సహించాలి



**అనకాపల్లి, నవంబర్ 03 (మనసు లో మాట)** : జిల్లాలో క్రీడలను ప్రోత్సహించి, మంచి క్రీడాకారులను తయారు చేయాలని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ క్రీడా అబివృద్ధి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరం లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి జిల్లా క్రీడా అభివృద్ధి కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతిభ ఉన్న క్రీడాకారులను గుర్తించి వారికి సరైన ప్రోత్సాహం అందిస్తే అద్భుతంగా రాణిస్తారన్నారు. యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని సూచించారు. యువత చెడు వ్యసనాలకు, మత్తు పదార్థాలకు బానిసకాకుండా క్రీడల వైపు మొగ్గు చూపే విదంగా క్రీడా మైదానాలు సిద్ధం చెయ్యాలని కమిటీ సభ్యులకు సూచించారు. 24 మండల కేంద్రాల్లో 25 క్రీడా ప్రాగణాలను 25 సెంట్లు చొప్పున భూమిని సేకరించమని జిల్లా పరిషత్ సి ఇ ఒ ను ఆదేశించారు. అలాగే జిల్లా పంచాయతీ అధికారి 24 మండల కేంద్రాల్లో 10 నుండి 15 సెంట్లు చొప్పున 31 క్రీడా ప్రాగణాలను నిర్మించుటకు ప్రతిపాదించిన భూమిని మండల వారీగా మండల స్పెషల్ ఆఫీసర్ మరియు పి ఇ టి /పి డి లతో సమగ్రంగా పరిశీలించి సాధ్యాసాధ్య నివేదిక ను సమర్పించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎం. జాహ్నవి, ఇంచార్జి జిల్లా రెవెన్యూ అధికారి సుబ్బలక్ష్మి, జిల్లా క్రీడాల అభివృద్ధి అధికారి పూజారి శైలజ, జెడ్పి సిఇఒ నారాయణ మూర్తి, డి పి ఒ. సందీప్, జిల్లా గ్రామ వార్డు సచివాలయాల అధికారి మంజుల వాణి, డ్వామా పీడీ పూర్ణిమా దేవి, యలమంచిలి, అనకాపల్లి, నర్సీపట్నం మునిసిపల్ కమిషనర్లు, ఎపిఐఐసి జోనల్ మేనేజర్ నరసింహ, కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## తాళ్ళ పాలెం లోఎన్ సి ఎల్ ఇండస్ట్రీ లిమిటెడ్



**కశింకోట, నవంబర్ 3 మనసులో మాట:** మండలం లోని తాళ్లపాలెం గ్రామంలో నాగార్జున సిమెంట్ వారి సిమెంట్ గ్రైండింగ్ ప్లాంట్ ను భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖల కేంద్ర సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ సోమవారం ప్రారంభించారు. ఆయనను కంపెనీ చైర్ పర్సన్ రేణు చెల్లు, వైస్ చైర్మన్ కె. రవి ఉన్నతాధికారులు, ప్రభుత్వ ప్రతినిధులు సాదరంగా ఆహ్వానించారు. ఫ్యాక్టరీ ప్రారంభం అనంతరం ఫ్యాక్టరీ లోని అన్ని విభాగాలను సందర్శించిన ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పరిశ్రమల వలనే దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందన్నారు.ఒక పరిశ్రమ వస్తె దాని ద్వారా ప్రత్యక్షంగాను పరోక్షంగాను యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు.విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీ కరణచేసే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీకరించే ఉద్దేశం ఉంటే 11 , 400 కోట్లు ప్రత్యేక ప్యాకేజ్ ఎందుకు ఇస్తామని ప్రశ్నించారు.చిన్న అంశాలను భూతద్దాలలో పెట్టీ చూపడం సరికాదన్నారు.పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు వచ్చే పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. విశాఖలో పారిశ్రామికువేత్తల నుంచి పెట్టుబడులు ఆహ్వానించడానికి సమిటు జరగనుంది అన్నారు. నక్కపల్లి లో డిసెంబర్ లో మిట్టల్ స్టీల్ ప్లాంట్ పనులు ప్రారంభమవుతాయని ప్రధాని మోడీ రానున్నరన్నారు.నాగార్జున సిమెంట్ కంపెనీ ఏర్పాటుకు అనుమతులు ఇచ్చామన్నారు. దీనివలన నాణ్యమైన సిమెంట్ ఉత్పత్తి కావడంతోపాటు నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయి అన్నారు.వైస్ చైర్మన్ కే రవి మాట్లాడుతూ మా సామర్థ్య విస్తరణలో ఇది ఒక కీలకమైన మైలురాయి అన్నారు. ఈ యూనిట్ తూర్పు దక్షిణ భారత మార్కెట్లలో మా స్థితిని మరింత బలోపేతం చేస్తుందని తెలిపారు. 45 సంవత్సరాల క్రితం కీర్తిశేషులు కలిదిండి రామచంద్రరాజు ఆధ్వర్యంలో స్థాపించబడిన నాగార్జున సిమెంట్ భారత ప్రధాన స్టాక్ ఎక్స్చేంజిలలో 50,000 మంది పైగా షేర్ హోల్డర్లను నమోదు చేయబడింది అన్నారు. అలాగే 2021 నుండి 2024 ఆర్థిక సంవత్సరానికి గాను 40% డివిడెంట్ ప్రకటించింది అన్నారు. ఈ కంపెనీ ద్వారా సిమెంటు బ్రాండెడ్ పార్టికల్ బోర్డులు, రెడీమిక్స్ కాంక్రీట్, రెడీమేడ్ డోర్స్, యూపీవీసీ అల్యూమినియం ఇండస్ డోర్స్, స్టీల్





డోర్స్, స్ప్రే ప్లాస్టర్స్, ఇలాంటి రకరకాల వ్యాపారాలతో గరిష్టంగా 3000 కోట్లు పైగా వార్షిక టర్నోవర్ ను 150 కోట్లకు పైగా వార్షిక నికర లాభాలను ఆర్జించింది అన్నారు. 3000 మందికి పైగా ఉద్యోగ అవకాశాలు కల్పించి ప్రతి సంవత్సరం 600 కోట్లకు పైగా పన్నుల రూపంలో దేశ ఖజానాకు చెల్లిస్తున్నామన్నారు.మా కార్పొరేట్ సామాజిక బాధ్యత ప్రకారం ఎన్సీఎల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్. విద్య, వైద్య రంగాలలో పలు సేవా సంస్థలు నిర్వహిస్తుంది. సమాజ్ అభివృద్ధి పట్ల కూడా గ్రామీణ ప్రాంతాల్లో శుద్ధమైన తాగునీటి సదుపాయాలను అందించడం. సచివాలయ నిర్మాణ మద్దతు ఇవ్వడం అంటే సామాజిక సంక్షేమ కార్యక్రమాలను చేస్తున్నామన్నారు. గ్రామ అభివృద్ధిలో భాగంగా నాలుగు కోట్ల రూపాయలతో ఆంధ్రప్రదేశ్ కొండపల్లి గ్రామంలో నాగార్జున సిమెంట్ గ్రైండింగ్ యూనిట్ వాళ్ళ కొత్త రోడ్డు నిర్మించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యూరియా పంపిణీలో తీవ్ర ఉద్రిక్తత



**ఎస్. రాయవరం, నవంబర్ 3,(మనసులో మాట):**ఎస్. రాయవరం మండలం తిమ్మాపురం రైతు సేవాకేంద్రంలో యూరియా పంపిణీ సందర్భంగాసోమవారం తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. యూరియా కోసం పెద్ద సంఖ్యలో రైతులు తరలివచ్చారు. గ్రామంలో ని నేతలుకీ వ్యవసాయ సిబ్బంది దొడ్డిదారిలో యూరియా పంపిణీ చేయటంతో క్యూలో వేచిఉన్న రైతులు ఒకే సారి సిబ్బందిపై దాడికియత్నించారు. నిబంధన పాటించకుండా వేచిఉన్న రైతులును కాదని, సాఫార్సులుపై యూరియా పంపిణీ పై కోపోద్రుకులైన రైతులంతా సిబ్బంది పై తిరగపడ్డారు. పోలీసులు రంగ ప్రవేశంచేసి సక్రమంగా యూరియా పంపిణీకి చర్యలు చేపట్టడంతో ఘర్షణ వాత వరణం సద్దు మణిగింది. తిమ్మాపురం రైతుకేంద్రం ద్వార పంపిణీ చేసేందుకు 240బస్తాలుయూరియా సిద్ధంచేసారు. సమీప గ్రామాలునుండి యూరియా కోసంరైతులు తరలిరావటంతో కేంద్రం వద్ద రైతులు బారులూతీరటంతో పడిగాపులు పడవలిసివచ్చింది. మహిళారైతులుసైతం కేంద్రం వద్దబారులు తీరారు. ఎస్. రాయవరం మండలంలోని రైతాంగంకు యూరియా కొరత కొనసాగుతుండటంపట్ల రైతుల్లో అందోళన వ్యక్తంఅవుతుంది.

## ప్రజా ఫిర్యాదుల వేదికలో 82 ఫిర్యాదుల స్వీకరణ



**అనకాపల్లి రూరల్, నవంబర్ 03:(మనసులో మాట)** :అనకాపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల వేదిక కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, ఐపీఎస్ మొత్తం 82 ఫిర్యాదులను స్వీకరించారు.వాటిలో భూ తగాదాలు 24, కుటుంబ కలహాలు 4, మోసానికి సంబంధించిన – 5, ఇతర విభాగాలకు చెందినవి 49 గా గుర్తించబడ్డాయి.ఈ సందర్భంగా ఎస్పీ తుహిన్ సిన్హా సంబంధిత అధికారులకు ఆదేశిస్తూ,"ప్రతి ఫిర్యాదును నిశితంగా పరిశీలించి వాస్తవాలు నిర్ధారించగానే చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. 7 రోజుల లోపు విచారణ పూర్తిచేసి తగిన పరిష్కారం చూపాలి. చేపట్టిన చర్యల వివరాలను జిల్లా పోలీసు కార్యాలయానికి సమర్పించాలి," అని సూచించారు.ఫిర్యాదు దారులతో స్వయంగా మాట్లాడి వారి సమస్యలను శ్రద్ధగా విన్న ఎస్పీ "ప్రజలకు త్వరితగతిన న్యాయం అందించడమే పోలీసుల ప్రధాన కర్తవ్యం. ప్రజా సమస్యలను న్యాయపరంగా పరిష్కరించడంలో అనకాపల్లి జిల్లా పోలీసులు పూర్తి కట్టుబాటుతో పని చేస్తున్నారని తెలిపారు."ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎల్.మోహన రావు, ఎస్పై వెంకన్న ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

## సంపదరావు శ్రీనివాసరావు దంపతులకు ఘనసత్కారం

**పెందుర్తి( మనసులోమాట) నవంబరు 03:** విశాఖ స్టీల్ ప్లాంట్లో 38 సంవత్సరాలుగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహించి, ఉద్యోగ విరమణ చేసిన సంపదరావు శ్రీనివాసరావు, మెహర్ పాప దంపతులను పెందుర్తి మండలం, సుజాతనగర్ సి. 2జోన్ పార్క్ వెంకటాద్రి నగర్ లో గల తన స్వగృహంలో తోటి ఉద్యోగులు, కాలనీవాసులు ఘనంగా సత్కరించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ యూనియన్ నేత మంత్రి రాజశేఖర్ ముఖ్య అతిథిగా హాజరై శ్రీనివాసరావు కుటుంబ సభ్యులకు ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు చెప్పి, సాలువాతో సత్కరించి, పూలదండలు వేసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులతో పాటు



వెంకటాద్రి నగర్ కాలనీ అసోసియేషన్ సభ్యులు సంపద రావు శ్రీనివాసరావు కుటుంబ సభ్యులు ఆత్మీయులు శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా సన్మానించారు.

## ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటికరణను నిరాశిస్తూ కోటిసంతకాల సేకరణ



**చింతపల్లినవంబర్ 3. (మనసులోమాట)**:మండలం,లోతుగెడ్డ పంచాయితీలలో వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ ముఖ్య మంత్రి లివై.యస్ జగన్ మెహన్ రెడ్డి గారు మరియు పాడేరు నియోజకవర్గ శాసన సభ్యులు మత్స్యరాస విశ్వేశ్వరరాజులిగారు అదేశాల మేరకు వైసిపి మండల అధ్యక్షులు పాంగి గణబాబు. ,పోతురాజు బాలయ్య గారు, %వీరా%, కోరాబు అనూష దేవి గారు, వైస్ సర్పంచ్ కొర్రా ప్రసాద్,ఆద్వర్యంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటికరణను వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణ లో భాగంగ సంతకాలను సేకరించడం జరిగింది.మండల అధ్యక్షులు గణబాలు, అనూష దేవి గారు, . పోతురాజు బాలయ్య గారు,రాష్ట్ర ఎస్ టి సెల్ విభాగం ప్రధాన కార్యదర్శి జల్లి సుధాకర్ గార్లు, మాట్లాడుతూ నాడు జగన్మోహన్ రెడ్డి పేదల కోసం ప్రభుత్వ మెడికల్ కళాశాలలు కట్టిస్తే నేడు కూటమి ప్రభుత్వం దానిని ప్రైవేట్ పరం చేస్తున్నారు అని ఆయన మండిపడ్డారు ఈ కార్యక్రమం మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ఆయన ఈ సందర్భంలో కూటమి ప్రభుత్వానికి తెలియజేశారు లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు కోటి సంతకాల సేకరణకు పాల్గొన్నవారు,గొందిపకాలు, మోహన్ రావు. వార్డు మెంబర్స్ బాలన్న, కే,లక్ష్మణరావు చింతపల్లి మండల రైతు విభాగం అధ్యక్షులు రాంబాబు, విద్యార్థి విభాగం అధ్యక్షులు పి.యోసేపు, సోషల్ మీడియ విభాగంఅధ్యక్షులు, పి వీరన్నపడాల్ మరియు లోతుగెడ్డ పంచాయితీ యువజన విభాగం అధ్యక్షులు. రాజుబాబు , సోషల్ మీడియా అధ్యక్షులు , సతీష్ సీనియర్ నాయకులు .శ్రీరాములు, పి.సత్యనారాయణ పడాల్. మాజీ సర్పంచ్. బాబురావు, కే.వినోద్, రాజు బాబు. అప్పారావు. , రాజుబాబు.మరియు వైసిపి పార్టీ సీనియర్ నాయకులు. యువ నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు.

## 93వ వార్డులో 2 కోట్ల అభివృద్ధి పనులకు శంఖుస్థాపనలు

**పెందుర్తి( మనసులోమాట) నవంబరు 03**: పెందుర్తి నియోజకవర్గం జీవీఎంసీ 93 వ వార్డు పరిధిలో సుమారు 2 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు, నగర మేయర్ పీలా శ్రీనివాసరావు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసారు. 93 వ వార్డు కార్పొరేటర్ రాపర్తి కన్నా ఆధ్వర్యంలో సాయి మాధవ్ నగర్ లో వినాయకుని ఆలయం ఎదురుగా కమ్యూనిటీ హాల్ నిర్మాణం, మాధవ్ నగర్లో సిసి రోడ్ల నిర్మాణానికి శంఖుస్థాపన, కృష్ణానగర్ లో హెూమియోపతి ఆసుపత్రి వద్ద కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవం, బాలాజీ గార్డెన్స్, ప్రహ్లాదపురం సహా పలుచోట్ల నూతనంగా నిర్మించిన సిసి రోడ్డు ప్రారంభోత్సవాలు చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ విశాఖను ఆర్ధిక రాజధానిగా అభివృద్ధి చేయడం ద్వారా ఉత్తరాంధ్రతో పాటు ఎంతో మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. పెందుర్తి నియోజవర్గం ప్రాంతంలో అభివృద్దే ప్రధమ కర్తవ్యం అని, ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి నాయకత్వంలో కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళగా రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో నడిపిస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ జోన్ 8 జోనల్ కమిషనర్ శంకర్రావు , ఇంజనీరింగ్ విభాగం డి ఈ ప్రవీణ్, ఏ ఈ



కుసుమ,మాజీ కార్పొరేటర్ రాపర్తి శైలజ, వార్డు అధ్యక్షులు తమరాడ ఆది బాబు, వరహాలు, సీనియర్ నాయకులు కోరుకొండ వరహాలు, ఎర్ర నాగరాజు, సేనాతీ దేవుడు, ఏఎంసి డైరెక్టర్ లక్కీ గోవింద్,హైమావతి, వార్డు అధ్యక్షులు పిన్నింటి పార్వతి, కంచిపాటి మధు, డి బి ఎల్ నాయుడు, మజ్జి సూరిబాబు, ఒబ్బిన శ్రీకాంత్, సీనియర్ నాయకులు జగన్మోహన్ పాత్రుడు, జుత్తాడ శ్రీనివాసరావు,మోటూరు చైతన్య, రాపర్తి కిషోర్, తనకాల శ్రీనివాసరావు, కర్రీ శివ, జీవీఎంసీ 93వ వార్డ్ సాయి మాధవ్ నగర్, కృష్ణానగర్, బాలాజీ నగర్ ప్రహ్లాదపురం, వెంకటాద్రి నగర్ కాలనీ అసోసియేషన్ పెద్దలు నాయకులు కార్యకర్తలు వీర మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నంది అవార్డు గ్రహీత కోనేటికి ఎమ్మెల్యే పంచకర్ల సత్కారం



**పెందుర్తి (మనసులోమాట) నవంబరు 03**: ఎన్.జీ.జీ.ఓ.ఎస్ గోల్డెన్ నంది అవార్డు గ్రహీత కోనేటి ఆదినారాయణను పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు ఘనంగా సత్కరించారు. సోమవారం పెందుర్తి నియోజకవర్గం సుజాతనగర్ క్యాంపు కార్యాలయంలో కోనేటి ఆదినారాయణను శాలువాతో సత్కరించి పూలబొకే అందచేసి శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ సందర్భంగా కోనేటి ఆదినారాయణ గారు వ్యక్తిగత జీవితంలోకి వెళితే ప్రస్తుతం పెందుర్తి మండలం సరిపల్లి గ్రామంలో నివాసమంటూ 1990 సంవత్సరం నుండి నేటి వరకు 95 సార్లు రక్తదానం చేసి రక్తదాత అవార్డును సొంతం చేసుకున్నారు. 2005 నుండి నేటి వరకు అనాధ ఆశ్రమాలకు వికలాంగులకు ప్రతి సంవత్సరం ఆర్థిక సహాయం చేయడం ద్వారా 2022 లో విశాఖ జిల్లా కలెక్టర్ చేతుల మీదగా ఆగస్టు 15 న ఉత్తమ సేవ అవార్డు అందుకున్నారు. 2024 లో భారత తెలుగు సంస్కృతి అసోసియేషన్ ఆంధ్ర రత్న అవార్డుతోను, ఢిల్లీ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ తోను ఆయన్ను సత్కరించాయి. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు గొల్లవిల్లి రమణ, కలిగి సాంబశివ, మడక బంగారు రాజు, గన్రెడ్డి రమేష్ మొదలగు ఎన్డీఏ మహాకూటమి నాయకులు

## ఏపీఐఐసీ ఆధ్వర్యంలో పారిశ్రామిక పార్కుల్లో పచ్చదనం



విజయనగరం: (మనసులో మాట):నవంబర్ 3::ఏపీఐఐసీ ఆధ్వర్యంలో పారిశ్రామిక పార్కుల్లో పచ్చదనం, పరిశుభ్రత కార్యక్రమం జరిగింది. అక్టోబర్ 15 నుండి నవంబర్ 15 వరకు నెల రోజుల పాటు ఏపీఐఐసీ–ఇండస్ట్రీ పార్టనర్‌షిప్ డ్రైవ్‌ను ప్రారంభించింది. ఇండస్ట్రియల్ పార్కుల సుస్థిరత, ఆధునిక ప్రమాణాలకు అనుగుణంగా అప్‌గ్రేడ్ చేయడం లక్ష్యంగా ఈ డ్రైవ్ నిర్వహించడం జరుగుతోంది. ఈ డ్రైవ్ పారిశ్రామిక ప్రాంతాలలో పరిశుభ్రత, పచ్చదనం, పౌర మౌలిక సదుపాయాలను మెరుగుపరచడంపై ద ృష్టి పెట్టింది.డ్రైవ్‌లో భాగంగా నోడల్ ఆఫీసర్ బి వి శివారెడ్డి, ఐఎఎల్ఎ కమిషనర్ కె. జయచంద్ర, సిబ్బందితో కలిసి విజయనగరం, నెల్లిమర్ల పారిశ్రామిక ఎస్టేట్‌లో పెద్ద ఎత్తున పరిశుభ్రత డ్రైవ్, ప్లాంటేషన్ డ్రైవ్, వ్యవస్థాపకులకు మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు

## శివనామస్మరణతో హెూరెత్తిన ఆలయాలు



**ఎస్. రాయవరం, నవంబర్ 3,(మనసులో మాట)**:కార్తీకమాసం రెండవసోమవారం కావటంతో ఎస్. రాయవరం మండలంలోని పలుగ్రామాల్లోని శైవ ఆలయాలు శివనామస్మరణతో హెూరెత్తాయి. ఉదయం నుండి భక్తులు శివాలయాలువద్ద బారులు తీరారు. హరహర మహాదేవ్.. శంభోశంకర అంటూ శివుని స్మరిస్తూశివునికి ఆలయాల్లో ప్రత్యేక అభిషేకాలు, రుద్రాభిషేకాలు నిర్వహించారు. ఆలయాలు వద్ద ఉచిత ప్రసాదంతోపాటు అన్నసమారాధన నిర్వహించారు. మండలంలోని దార్లపూడి గ్రామంలోని ఉమారామలింగేశ్వరస్వామి, పెద్దగుమ్ములూరులోని కాశీ విశ్వేశ్వరస్వామి, పెద్ద ఉప్పలంలోని బ్రహ్మలింగేశ్వరస్వామి, ఎస్. రాయవరంలో బుద్రేశ్వరస్వామి, లింగరాజుపాలెంలోని అన్నపూర్ణేశ్వరస్వామి, సర్వసిద్ధిలో సిద్దేశ్వర స్వామిఆలయాల్లో తెల్లవారుజామునుండి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

### అనకాపల్లి తహసిల్దార్ గా బాధ్యతలు చేపట్టిన ఆనందరావు



**అనకాపల్లి రూరల్, నవంబర్ 3(మనసులో మాట)**:అనకాపల్లి తహసిల్దారుగా గారా ఆనందరావు బాధ్యతలు చేపట్టారు. జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ ఆదేశాల మేరకు బాధ్యతలు చేపట్టిన ఆయన డిప్యూటీ తహసిల్దారుగా గోల్కొండ , రావికమతం ,దేవరపల్లి ప్రాంతాల్లో చేసి పదోన్నతి పై తొలిసారిగా అల్లూరి జిల్లా చింతపల్లిలో తహసిల్దారిగా బాధ్యతలు నిర్వర్తించారు. ఇప్పుడు డిప్యూటేషన్ పై అనకాపల్లి తాసిల్దారుగా వచ్చారు. వారిని ఎంపీడీవో ఆశాజ్యోతి, ఏపీవో సుప్రియ, ఆర్ఐ శివకుమార్, సీనియర్ అసిస్టెంట్ రాంబాబు, వీఆర్వో సంఘం అధ్యక్షులు సురేష్, ఇతర మండల అధికారులు వీఆర్వోలు వీఆర్ఏలు ఆయనకు అభినందనలు అందజేశారు.

## వెయిట్‌లిఫ్టింగ్ పోటీల్లో పతకాల పంట



**విజయనగరం: (మనసులో మాట):నవంబర్ 3**:ఈనెల1 వ తేదీన ఆంధ్రా యూనివర్సిటీ ఆధ్వర్యంలో బుల్లయ్య కాలేజీలో నిర్వహించిన వెయిట్‌లిఫ్టింగ్ (పురుషులు మరియు మహిళలు) ఇంటర్ కాలేజియేట్ కమ్ యూనివర్సిటీ జట్టు ఎంపిక పోటీలు (2025 26) లో, విజయనగరానికి చెందిన 8 మంది విద్యార్థులు పాల్గొని అందరూ పతకాలు గెలుచుకున్నారు (5 స్వర్ణ పతకాలు మరియు 3 రజత పతకాలు). ఈ సందర్భంగా క్రీడాకారులు విజయనగరం శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజుని మర్యాదపూర్వకంగా కలిశారు, పథకాలు సాధించిన విద్యార్థులకు మరియు వారి కోచ్‌కు శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు అభినందనలు తెలియజేశారు.

## విధినిర్వహణలో విజేతలకు అవార్డులు




**విజయనగరం(మనసులో మాట):నవంబర్ 3**:మొంథా తుఫాన్ సమయంలో తమ తమ రంగాలలో విశేష సేవలు అందించిన ముగ్గురు అధికారులు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా "సైక్లోన్ మోన్తా ఫైటర్ అవార్డులు" అందుకున్న సందరరేగా రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ ఎస్. రాం సుందర్ రెడ్డి వేర్వేరు ప్రకటనల్లో అభినందించారు. ఇదే స్ఫూర్తితో మిగిలిన అధికారులు కూడా ముందుకు సాగాలని కోరారు. ఏ. రాజ్ మోహన్, వి.ఆర్.ఓ., కొత్తూరు రామచంద్రపురం నాగావళి నదిపై 24 గంటలు నిఘా ఉంచి, గ్రామాల్లోకి వరద నీరు ప్రవేశించకుండా ప్రమాదకర ప్రాంతాల్లో ఇసుక బస్తాలు ఏర్పాటు చేయడం ద్వారా ప్రజల ప్రాణాలను రక్షించారు. వై. బంగారమ్మ, ఆశా వర్కర్, లక్ష్మీ పురం, మెంటాడ మండలం ౖ తీవ్ర వర్షాల కారణంగా ప్రధాన రహదారి తెగిపోవడంతో కూడా ఓ గర్భిణీ సురక్షితంగా మరో మార్గం ద్వారా అంబులెన్స్ వద్దకు చేర్చి, తల్లిశిశువును రక్షించడంలో అపూర్వమైన సేవలు అందించారు.ఎం.వి. రమణ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, మైనర్ ఇరిగేషన్ జిల్లాలోని 8,000 ఎం.ఐ. ట్యాంకుల రక్షణలో ఫీల్డ్ సిబ్బందిని సమర్థవంతంగా సమన్వయం చేస్తూ, బండ్ల దెబ్బతినకుండా క ృషి చేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, "మొంథా తుఫాన్ సమయంలో ప్రజాసేవలో చూపిన వీరి అపూర్వమైన కర్తవ్య నిబద్ధత ప్రభుత్వానికి గర్వకారణం. ఈ అవార్డులు జిల్లాకు గౌరవం తీసుకొచ్చాయి" అని పేర్కొన్నారు.

## హెూం మంత్రిని మర్యాద పూర్వకంగా కలిసిన విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ ప్రతినిధులు

**అనకాపల్లి రూరల్, నవంబర్ 3( మనసులో మాట)**:ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హెూం మంత్రి అనిత ను సోమవారం వారి కార్యాలయంలో విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి, అక్టోబర్ 30 నుండి నవంబర్ 7 వరకు అనకాపల్లి ఎన్టీఆర్ గ్రౌండ్స్‌లో జరుగుతున్న అనకాపల్లి పుస్తక మహెూత్సవానికి ఆహ్వానించారు.ఈ సందర్భంగా విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ అధ్యక్షులు కె. లక్ష్మయ్య మాట్లాడుతూ, వి బి ఎఫ్ ఎస్ గత 35 ఏళ్లుగా పుస్తకోత్సవాలను నిర్వహిస్తూ, పుస్తక పఠన సంస్కృతిని అభివృద్ధి చేయడానికి కృషి చేస్తోందని వివరించారు. అలాగే, ఉత్తరాంధ్రలో జరుగుతున్న మొదటి అనకాపల్లి పుస్తక మహెూత్సవం గురించి తెలియజేశారు.మంత్రి అనిత సంతోషం వ్యక్తం చేసి, తనకు ఉపాధ్యాయురాలిగా ఉన్నప్పటి విద్యా అనుభవాలను



పంచుకున్నారు.అనకాపల్లి పుస్తక మహెూత్సవాన్ని తప్పకుండా సందర్శిస్తానని తెలిపారు.విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ ఈ మంచి కార్యక్రమాన్ని అనకాపల్లిలో నిర్వహిస్తున్నందుకు ఆమె అభినందనలు తెలిపారు.

## రిమూవల్ చేసిన ఉద్యోగాన్ని పునరుద్ధరించాలని మహిళ మౌన పోరాటం



**అనకాపల్లి రూరల్, నవంబర్ 3 మనసులో మాట** :తొలగించిన నా ఉద్యోగాన్ని తిరిగి తనకు ఇవ్వాలని కొత్తూరు పంచాయతీ కార్యాలయం ముందు ఒక మహిళ నిరాహార దీక్షకు దిగింది.న్యాయం జరగకపోతే పెట్రోల్ పోసి తగలబెట్టుకుంటానంటూ కొత్తూరు పంచాయతీ కార్యాలయం ముందు నిరసన తెలిపింది.అనకాపల్లి మండలం కొత్తూరు పంచాయతీ ఆఫీసు ఎదుట సమీరా మౌన దీక్ష చేపట్టింది. తానుజితుఫాన్ కారణంగా పంచాయతీ పరిధిలోని కాలువలు క్లీనింగ్ విషయంలో సర్పంచ్, కార్యదర్శి తనతో దురుసుగా వ్యవహరించారని ఆరోపిస్తూ దీక్ష చేపట్టింది. పెట్రోల్, అగ్గిపెట్టె, చాకు పట్టుకుని మహిళ నిరసన తెలపడంతో పోలీసులు నచ్చచెప్పే ప్రయత్నం చేసినా ఫలించలేదు. గతంలో పంచాయతీ కార్యదర్శిగా పనిచేసిన ఆమె ప్రస్తుతం సస్పెన్షన్లో ఉన్నారు... తన ఉద్యోగం కోసమే ఈ పోరాటమని పై అధికారులు తనకు న్యాయం చేయాలని ఆమె వేడుకుంటుంది.

## స్టూడెంట్స్ ఇండక్షన్ ప్రోగ్రాం

**చింతపల్లి .నవంబర్3 (మనసులో మాట)** :2025 26 సంవత్సరానికి ప్రథమ సంవత్సరంలో జాయిన్ అయిన విద్యార్థిని విద్యార్థులకు కళాశాలలో స్టూడెంట్స్ ఇండక్షన్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగినది కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం విజయ భారతి మాట్లాడుతూ ప్రథమ సంవత్సర విద్యార్థిని విద్యార్థులకు కళాశాలలో ఉన్న కోర్సులు వసతులు ప్రయోగశాలలు క్రీడా మైదానం పోటీ పరీక్షలకు సంబంధించి సాంస్కృతిక కార్యక్రమాలకు సంబంధించి మొదలగు అనేక ఇతర అంశాలను గూర్చి విద్యార్థులకు వివరించారు అధ్యాపకులు డిపార్ట్మెంట్ల వారీగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ప్రదర్శించి విద్యార్థులకు



వివరించారు క్రమంలో అధ్యాపకులు ప్రథమ సంవత్సర విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

## గురజాడ రచనలపై పోటీలు



**విజయనగరం (మనసులో మాట)నవంబర్ 3**:పట్టణంలోని గురజాడ జిల్లాకేంద్రగ్రంధాలయంలో సోమవారం గురజాడ సాంస్కృతికసమాఖ్య ఆధ్వర్యంలో ఈనెల30న గురజాడ వర్ధంతిని పురస్కరించుకుని పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన,వక్రుత్వం పోటీలు నిర్వహించారు. పట్టణంలోని పలు పాఠశాలలనుండి విద్యార్థులు హాజరుకావడంతో పోటీలకు విశేషస్పందన వచ్చింది. 6నుండి 10వతరగతి విద్యార్థులకు గురజాడ సాహిత్యంలో మహిళ అంశంపై వకృత్వం. 6,7వతరగతివిద్యార్థులకు జూనియర్ విభాగంలో గురజాడ దేశభక్తిగేయం–విశిష్టత. 8,9,10వతరగతివిద్యార్థులకు సీనియర్స్ విభాగంలో గురజాడ కన్యాశుల్కం –సామాజిక విశిష్టత అంశంపై వ్యాసరచనపోటీలు నిర్వహించారు. విజేతలకు గురజాడపురస్కార ప్రధానోత్సవ సభా కార్యక్రమంలో బహుమతులు అందజేస్తున్నట్లు పోటీలనిర్వాహకుడు ,సంస్థ ప్రధానకార్యదర్శి కాపుగంటి ప్రకాష్ తెలిపారు. ఈ పోటీల కార్యక్రమంలో మానాప్రగడసాహితి,ఈపువిజయకుమార్,డా.జక్కురామకృష్ణ, మానాపురం రాజాచంద్రశేఖర్, భాస్కరరావు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు.

## ప్రజా సమస్యల పరిష్కారాన్నికై అనునిత్యం పనిచేస్తున్న పత్రికేయాలను ప్రభుత్వాలు గుర్తించాలి

**పాత్రికేయులకు తప్ప ప్రతి ఒక్కరికి అండగా ఉండేందుకు ప్రయత్నిస్తున్న ప్రభుత్వాలు**

**ప్రజా సమస్యల వెలికితీతలో ప్రజలకు, పాలకులు, అధికారులకు వారదులుగా ఉన్న పాత్రికేయులు.**

**కనీస వేతనాలు కల్పించని యాజమాన్యాలు.**

**పాత్రికేయుల సంక్షేమాన్ని విస్మరిస్తున్న పాలకులు.**

**ప్రెస్ క్లబ్ కార్యవర సభ్యుడు ఖాసిం వల్లి**



**చింతపల్లి.నవంబర్.3 (మనసులో మాట )**:ఏ ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చినా పాత్రికేయులకు తప్ప ప్రతి ఒక్కరికి అండగా నిలుస్తాయని మరో మారు రుజువైందని చింతపల్లి ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యుడు షేక్ ఖాసిం వల్లి అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ కొన్ని యాజమాన్యాలు మినహా మిగిలిన యాజమాన్యాల నుండి ఎటువంటి కనీస గౌరవ వేతనం కూడా లేకుండా ప్రజా సమస్యల వెలికితీత, పరిష్కారానికై అనునిత్యం పనిచేస్తున్న పాత్రికేయులను ప్రతి రాజకీయ పార్టీ ఎన్నికల సమయంలో పాత్రికేయులకు అండగా ఉంటామని ప్రకటనలు గుప్పించడం మినహా పాత్రికేయులకు చేసిన మేలేమీ లేదన్నారు. 2019 సార్వత్రిక ఎన్నికల సమయంలోనూ వైయస్సార్సీపి పాత్రికేయులకు ఇళ్ల స్థలాలు కేటాయిస్తామని తన మేనిఫెస్టోలో ప్రకటించి శత శాతం హామీలు నెరవేర్చామని ప్రకటనలు గుప్పించింది తప్ప పాత్రికేయులకు ఇళ్ల స్థలాలు ఇచ్చిన పాపాన పోలేదన్నారు. గడచిన పాతికేళ్లుగా తాను పాత్రికేయ వృత్తిలో ఉన్నప్పటికీ రాజకీయ పార్టీలు ప్రతిసారి అధికారం కోసం పాత్రికేయులను వాడుకోవడం, అధికారంలోకి వచ్చాక పాత్రికేయుల సంక్షేమం కోసం చేసిన హామీలను విస్మరించడం పరిపాటిగా మారిందన్నారు. పాత్రికేయుల సంక్షేమం కోసం అటు యాజమాన్యాలు, ఇటు పాలకులు, సంబంధిత యూనియన్లు పూర్తిస్థాయిలో దృష్టి సారించకపోవడంతో ఇప్పటివరకు ఎంతోమంది పాత్రికేయులు చిన్న వయసులోనే కాలం చేసిన సందర్భాలు లేకపోలేదన్నారు. ఆ విధంగా మరణించిన పాత్రికేయుల కుటుంబాలను వారు సేవలందించిన పత్రికల యజమానులు గానీ, చానళ్ల యజమానులు గాని కనీసం పరామర్శించిన పాపాన పోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యం ప్రజలలో ఉంటూ ప్రజా సమస్యలపై అటు పాలకులు అధికారులకు, ఇటు ప్రజలకు వారదులుగా పనిచేస్తున్న పాత్రికేయులు కనీస వేతన సదుపాయానికి నోచుకోకపోవడం దురదృష్టకరమన్నారు. యాజమాన్యాలు ఇచ్చే టార్గెట్లు పూర్తి చేయలేక, నమ్ముకున్న వృత్తిని మానుకుని వేరే వృత్తిని చేపట్టలేక సతమతమవుతున్న పాత్రికేయులు కనీసం వృద్ధులు, వికలాంగులు, వితంతువుల మాదిరిగా నైనా కనీసం నాలుగు వేల రూపాయల గౌరవ వేతనానికి కూడా నోచుకోకపోవడం వల్ల ఇంట్లో ఈగల మోత, బయట పల్లకి మోత అనే చందంగా తయారై ఆర్థిక ఇబ్బందులతో, అనారోగ్యాల బారిన పడి చింతపల్లి ప్రెస్ క్లబ్ నుంచి కొన్నేళ్లలోనే, చిన్న వయసులోనే ఆరుగురు పాత్రికేయులు మృతి చెందిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించిన కూటమి ప్రభుత్వం, ఉచిత బస్సు ప్రయాణం వలన ఆటో వాలాలు నష్టపోతున్నారని తలచి వారికి అండగా ఉన్నామంటూ 15 వేల రూపాయలు చొప్పున అందిస్తూ వారి మెప్పు పొందే ప్రయత్నం చేసిందన్నారు. పాలకులు, అధికారులే గాక ఏ రాజకీయ పార్టీ కార్యక్రమాలు నిర్వహించినా ఆ కార్యక్రమాలను, ప్రజా సమస్యలను వెలికి తీసే పాత్రికేయులను విస్మరించడం ఎంతవరకు సమంజసమని ఈ సందర్భంగా ఆయన ప్రశ్నించారు.

# సొసైటీలు బలోపేతం కావాలి



**కోటవురట్ల(మనసులో మాట) నవంబర్ 3**:సొసైటీలు బలోపేతం కావడంతో పాటు రైతులు బాగుండాలనే లక్ష్యంతో పనిచేస్తున్నట్లు డీసీసీబీ చైర్మన్ కోన తాతారావు అన్నారు.కోటవురట్ల డీసీసీబీ బ్రాంచ్ లో సోమవారం డ్వాక్రా మహిళలకు రూ. 20 లక్షల రుణాలు అందజేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ సొసైటీలను లాభాల బాటలోకి తీసుకొస్తామన్నారు. రైతులు లేకపోతే సొసైటీ, డీసీసీబీ లేదన్నారు. ఖరీఫ్ సీజన్లో రూ.572 కోట్లు పంట రుణాలు రైతులకు అందించామన్నారు.రబీ సీజన్ లో రైతులకు అవసరమైనంత రుణాలను అందజేస్తామన్నారు. అలాగే సొసైటీల ద్వారా రైతులకు పూర్తిస్థాయిలో ఎరువులు విక్రయించడానికి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. సొసైటీలకు గడ్డంగి సదుపాయం కల్పిస్తామన్నారు. రైతులు లేకపోతే సొసైటీలు, డీసీసీబీ లేదన్నారు. రైతుల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. వారికి ప్రమాద బీమాను రూ. రెండు లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు.రైతులకు రూ. ఐదు లక్షల వరకు వ్యవసాయేతర రుణాలు అందజేస్తామన్నారు. అనకాపల్లి జిల్లాలో కొత్తగా నాలుగు డిసిసిబి బ్రాంచ్ లు మంజూరైనట్లు తెలిపారు. ఈ మేరకు రిజర్వ్ బ్యాంకు ఆమోదం తెలిపిందని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో సొసైటీల్లో జరిగిన అవకతవకలపై విచారణ జరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వం పారదర్శకంగా పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు. వాణిజ్య బ్యాంకులు కన్నా తక్కువ వడ్డీతో రుణాలను అందజేస్తున్నట్లు తెలిపారు. సొసైటీ సేవలను రైతులు వినియోగించుకోవాలని కోరారు. సొసైటీ చైర్మన్ జనార్ధన్, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి లాలం కాశీ నాయుడు, జనసేన పార్టీ మండల అధ్యక్షుడు సింగంపల్లి శ్రీనివాస్, స్థానిక ఎంపీటీసీ పీవీ సూర్యరావు పాల్గొన్నారు.

# సకాలంలో ఫిర్యాదులు పరిష్కరించాలి



**విజయనగరం: (మనసులో మాట):నవంబర్ 3**: అధికారులందరు ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించాటానికి ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఎస్ రాంసుందర్ రెడ్డి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదల పరిష్కార వేదిక లో ప్రజల నుండి 375 ఫిర్యాదులు, విజ్ఞప్తులు స్వీకరించారు. వాటిలో అత్యధికంగా 223 దరఖాస్తులు రెవెన్యూ శాఖకు సంబంధించినవి కాగా, డీఆర్‌డీఏ శాఖకు 53, మున్సిపాలిటీ శాఖకు 12, హౌసింగ్ శాఖకు 11, డిపిఓ కార్యాలయానికి 10, మరియు ఇతర శాఖలకు 66 ఫిర్యాదులు స్వీకరించినట్లు అధికారులు తెలిపారు.ప్రజల విజ్ఞప్తులను స్వయంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి ప్రతి దరఖాస్తు పై తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖాధికారులను ఆదేశించారు. సమయపాలనతో, పారదర్శకంగా, ప్రతి ఫిర్యాదును నాణ్యవంతంగా పరిష్కరించాలని సూచించారు. ప్రజల సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారంలో ప్రభుత్వ యంత్రాంగం సానుకూల దృక్పథంతో ముందుకు సాగాలని అన్నారు. ఫిర్యాదులపై ఫాలోఅప్ చర్యలు తీసుకొని, పరిష్కారం వరకు నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు.జాలర్ల విడుదలకు చర్యలు:పూసపాటిరేగ మండలం చింతపల్లి గ్రామానికి చెందిన 9 మంది జాలర్లు పొరపాటున బంగ్లాదేశ్ జలాల్లోకి ప్రవేశించి కోస్ట్ గార్డ్ కస్టడీలో ఉన్న నేపథ్యంలో, వారి కుటుంబ సభ్యులు మత్స్యకార సహకార సంఘం అధ్యక్షులు బర్రి అప్పన్న ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ను కలసి విజ్ఞాపన పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బంగ్లాదేశ్ అంబసీతో సంబంధాలు కొనసాగిస్తున్నామని, జాలర్ల విడుదల కోసం ప్రభుత్వం చురుకుగా చర్యలు తీసుకుంటోందని తెలిపారు.క్లెయిమ్ చేయని డిపాజిట్ల క్లెయిమ్ కు అవకాశంగత పదేళ్లుగా బ్యాంకులలో క్లెయిమ్ చేయని డిపాజిట్లను క్లెయిమ్ చేసుకోవడానికి వీలుగా ఆర్బీఐ విడుదల చేసిన మార్గదర్శకాలు డిసెంబర్31 లోగా సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్ రాంసుందర్ రెడ్డి సూచించారు. అందుకు వీలు కల్పిస్తూ కేంద్ర ఆర్థిక మంత్రిత్వ మీ డబ్బు - మీ హక్కు ప్రచారాన్ని ప్రారంభించిందన్నారు. మీ డబ్బు - మీ హక్కు గోడ పత్రికను పిజిఆర్ఎస్ లో కలెక్టర్ ఆవిష్కరించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విజయనగరం జిల్లాలోని అన్ని బ్యాంకుల్లో రూ. 52.35 కోట్ల విలువైన 335081 రిటైల్ డిపాజిట్లు, రూ. 7.19 కోట్ల విలువైన 8411 సంస్థాగత డిపాజిట్లు, రూ. 9.99 కోట్ల విలువైన 4340 ప్రభుత్వ డిపాజిట్లు క్లెయిమ్ చేయని డిపాజిట్లుగా ఉన్నాయన్నారు. అదేవిధంగా వివిధ ప్రభుత్వ కార్యాలయాలకు సంబంధించి 1610 ఖాతాలు ఉన్నాయన్నారు.రైతన్నకు మద్దతు ధరలు రైతన్నకు మద్దతు ధరలు గురించి అవగాహన కల్పించే పోస్టర్ను మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందరరేగా కలెక్టర్ మాట్లాడుతూ మద్దతు ధరల వివరాలు రైతులకు సులభంగా చేరే విధంగా ప్రతి రైతు సేవా కేంద్రంలో పోస్టర్లు ప్రదర్శించాలని మద్దతు ధరపై రైతులకు అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ధనుంజయ నాయుడుకు చికిత్స అందించండిముఖ్యమంత్రి ఇటీవల దత్తిగ్రామం సందర్శన సందరరేగా బంగారు కుటుంబానికి చెందిన పి. ధనుంజయ నాయుడుకు ?5 లక్షల ఆర్థిక సాయం మంజూరు చేసి, ఆయన చికిత్సకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు అప్పటికప్పుడు కలెక్టర్ ఐదు లక్షలు అందజేసిన విషయం విధితమే. ఈరోజు నేపథ్యంలో ధనుంజయ నాయుడు పీజీఆర్ఎస్‌లో జిల్లా కలెక్టర్ ను కలవగా, కలెక్టర్ వెంటనే డీఎంహెచ్వోకు రిఫర్ చేశారు. వైద్యులు ఆయనకు ఆప్టిక్ న్యూరైటిస్ వ్యాధి ఉందని నిర్ధారించి, విశాఖపట్నం ప్రాంతీయ కంటి ఆసుపత్రికి రిఫర్ చేశారు. అక్కడ వైద్యులతో సమన్వయం చేసి తక్షణ చికిత్స అందించాల్సిందిగా కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జెసి సేధు మాధవన్, డిఆర్ఓ ఎస్. శ్రీనివాస్ మూర్తి, ఎస్డిసి లు వెంకటేశ్వర రావు, మురళి, రాజేశ్వరి, ప్రమీల గాంధీ, బి. శాంతి, కళావతి, జిల్లా అధికారులు పాల్గొన్నాం

## ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు

# వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణకు శ్రీకారం



**విజయనగరం: (మనసులో మాట):నవంబర్ 3:** వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలల నిర్మాణానికి శ్రీకారం చుట్టి, వైద్య విద్య, వైద్యం గ్రామీణ ప్రాంతాలకు చేరేలా ప్రణాళికలు అమలు చేశారు అని అన్నారు.- వైసిపి పార్టీకి పూర్వ వైభవం తీసుకురావడమే లక్ష్యంగా గ్రామాల పార్టీ కమిటీలు, అనుబంధ విభాగాల, మహిళా కమిటీ ,యువజన విభాగం విద్యార్థి విభాగం,రైతు విభాగం, సోషల్ మీడియా విభాగం నియామకం పూర్తి - చేయాలని రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మరియు విజయనగరం రాజాం నియోజకవర్గ పరిశీలకులు క.వి సూర్యనారాయణ రాజు(పులి రాజు) అన్నారు.మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ - ప్రస్తుత కూటమి ప్రభుత్వం విద్య, వైద్య రంగాలను కార్పొరేట్ లాభాల దిశగా నడిపిస్తే, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజల వైపు నిలబడి ప్రజా హక్కులను కాపాడుతుంది, "సేకరించిన సంతకాలను జిల్లా కేంద్రానికి, అక్కడి నుండి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయానికి పంపి, చివరగా వైయస్ జగన్ ఆధ్వర్యంలో గవర్నర్‌కు సమర్పించనున్నట్లు వెల్లడిరచారు.అనంతరం ప్రతి ఇంటికి వెళ్లి మెడికల్ కాలేజీ లను ప్రైవేటు పరం చేయడం వల్ల కలిగే నష్టాలను తెలియజేస్తూ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజల నుండి సంతకాలను సేకరించారు.ఈ కార్యక్రమంలోవై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పొట్నూరు సన్యాసినాయుడు ,జడ్పీటీసీ శీర అప్పలనాయుడు గారు,బెల్లాన బంగారునాయుడు,వైస్ ఎంపిపి తోట తిరుపతరావు , రాష్ట్ర ఆర్టిఐ వింగ్ కార్యదర్శి కెంగువ మధుసూదన్ రావు , స్వామి నాయుడు ,మూడు గ్రామాల సర్పంచులు, వైస్ సర్పంచులు ,ఎంపీటీసీ సభ్యులు, మూడు గ్రామాల సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# కలెక్టర్, జేసీలను సన్మానించిన జిల్లా అధికారులు



**విజయనగరం: (మనసులో మాట):నవంబర్ 3:**సమన్వయంతో, సమిష్టిగా కృషి చేసినప్పుడే మంచిఫలితాలు సాధించవచ్చని జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి స్పష్టం చేశారు. మోంథా తుఫానును ఎదుర్కోవడంలో జిల్లా యంత్రాంగాన్ని సమర్థంగా నడిపించి, అన్ని రకాల ముందుజాగ్రత్త చర్యలను చేపట్టి నష్టాన్ని గణనీయంగా నివారించిన జిల్లా కలెక్టర్ రాంసుందర్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి నుంచి ప్రత్యేకంగా అభినందనలు అందుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ను, జాయింట్ కలెక్టర్ ఎస్. సేధుమాధవన్ ను సోమవారం గ్రీవెన్స్ సెల్ లో జిల్లా ముఖ్య ప్రణాళికాధికారి పి.బాలాజీ ఆధ్వర్యంలో జిల్లా అధికారులు ఘనంగా సన్మానించారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, తుఫానును ఎదుర్కోవడంలో జిల్లా అధికారులు నుంచి సచివాలయ సిబ్బంది వరకు ప్రతిఒక్కరూ సహకరించారని అన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సహకారం, సమన్వయంతో ముందుకు వెళ్దామని పిలుపునిచ్చారు. జాయింట్ కలెక్టర్ సేధుమాధవన్ ను, రాష్ట్రస్థాయి మోంథా అవార్డు గ్రహీతల్కైన ఇరిగేషన్ ఈఈ వెంకటరమణ, విఆర్వో రాజ్ మోహన్, ఆశా వర్కర్ బంగారమ్మ లను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో డియార్వో శ్రీనివాసమూర్తి, పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## శ్రీ సాంబమూర్తి ని దర్శించుకున్న వైసీపీ నేతలు కరణం ధర్మశ్రీ



**మునగపాక, నవంబర్ 3, మనసులో మాట:**అనకాపల్లి జిల్లా యలమంచిలి నియోజకవర్గం మునగపాక మండలం మునగపాక గ్రామంలో కార్తీకమాసం రెండో సోమవారం సందర్భంగా శ్రీ సాంబమూర్తిశివాలయంలో అ పరమశివుని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ యలమంచిలి నియోజకవర్గం సమన్వయకర్త కరణం ధర్మశ్రీ,, మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్ మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జడ్పిటిసి సోమ సత్యనారాయణ గారు మండలం పార్టీ అధ్యక్షులు ఆడారి గణపతి ఆచ్చినాయుడు మరియు ఎంపీటీసీలు సర్పంచ్లు వివిధ హోదాలో ఉన్న అధ్యక్షులు ముఖ్య నాయకులు,ఆల యకమిటీ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.అనంతరం కరణం ధర్మశ్రీ ని బొడ్డేడ ప్రసాద్ని ఆలయం కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు.

# మండలంలో మార్మోగిన శివోహం



**చోడవరం, నవంబర్ 3( మనసు3మాట):** కార్తీకసోమవారం మండల లోని శివాలయాలు భక్తుల శివ నామ స్మరణ లతో ఆధ్యాత్మిక భావనతో మార్మోగాయి. మండల కేంద్రం చోడవరంలో పురాతన స్వయంభూ గౌరీశ్వరస్వామి దర్శనార్థం భక్తులు పెద్ద సంఖ్యలో బారులు తీరారు. ఆలయ నిర్వాహకులు ధర్మాదాయ కమిటీ సభ్యులు భక్తుల సౌకర్యార్థం క్యూ లైను, మంచి నీరు వంటి ఏర్పాట్లు చేసారు. ఆలయ ప్రాంగణంలో కార్తికేయుడు ఆంజనేయస్వామి ఆలయాలు సైతం ఉండడంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు . ఇక మండలంలోని ముద్దుర్తి గ్రామంలో వెలసిన మరో పురాతన సంగమేశ్వరుడుగా పూజలందుకుంటున్న సంగమేశ్వర ఆలయంలో కార్తీక సోమవారం పూజలు ఘనంగా సాగాయి. జుత్తాడ , లక్కవరం, అంభేరుపురం గ్రామాల్లో వెలసిన కాశీ విశ్వేస్వరస్వామి ఆలయాలు భక్తుల తాకిడి శివనామ స్మరణలతో హోరెత్తాయి. పలు సమీప మండలాల్లోని శివాలయాల్లో దర్శనానికి రాకపోకలతో ఆర్టీసీ బస్సులు చోడవరం పట్టణ వీధులు రద్దీగా మారాయి. మండలంలో ఇతర గ్రామాల్లో శివాలయాల్లో భక్తులు తమ పూజలు నిర్వహించి తమ కోర్కెలు నెరవేర్చాలని స్వామి వారికి నందీశ్వరునికి విన్నవించుకున్నారు

## మునగపాక శ్రీ సాంబమూర్తి ని దర్శించుకున్న ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్



**మునగపాక, నవంబర్ 3, మనసులో మాట:**ఎలమంచిలి నియోజకవర్గ మునగపాక మండలం మునగపాక గ్రామం లో శ్రీ సాంబమూర్తి శూ లాల మహోత్సవంసందర్భంగా ఎలమంచిలి శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ శ్రీ సాంబమూర్తి స్వామిని దర్శించుకుని తర్వాత ఆలయ కమిటీ వారు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి చిత్రపటంతో సత్కరించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో మండల జనసేన పార్టీ అధ్యక్షుడుటెక్కలి పరశురాం,దాడి ముసలి నాయుడు,మొల్లేటి సత్యనారాయణ, ఏవి సత్యనారాయణ .జేక్. బ్రదర్స్ బొడ్డేడ అప్పలనాయుడు, ఆడారి గణేష్, బొడ్డేడ వెంకటరమణ, కొయిలాడ దశావతారం, సూరిశెట్టి అప్పలనాయుడు, రంగాల సరస్వతి , కాండ్రేగుల పరదేశి రావు, వేగి కృష్ణ ఆలయ కమిటీ చైర్మన్ బూడిద శ్రీనివాసరావు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్టంట్ మాస్టార్ బద్రి సేవలను అభినందించిన ఎమ్మెల్యే పంచకర్ల



**పెందుర్తి( మనసులోమాట) నవంబరు 03:** తెలుగు ఇండస్ట్రీ ప్రముఖ స్టంట్ మాస్టర్ ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ శిష్యుడు వైజాగ్ వాసీ స్టంట్ మాస్టర్ బద్రి చేపట్టిన అంబులెన్స్ కి రైట్ సైడ్ దారిచ్చి పబ్లిక్ లెఫ్ట్ సైడ్ వెళ్ళాలన్న ఆలోచనతో ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు అభినందించారు. అంబులెన్స్ సర్వీసెస్ తో ప్రజల అవగాహన కార్యక్రమంలో భాగంగా పెందుర్తి నియోజకవర్గం, సుజాతనగర్ జనసేన కార్యాలయానికి ప్రచారవాహనం వచ్చింది. ఆ వాహనానికి స్వాగతం పలికిన జనసేన నాయకులు బద్రిని అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రమేష్ బాబు మాట్లాడుతూ బద్రి చేపట్టిన కార్యక్రమం ప్రశంసనీయమని, ప్రజలలో అవగాహన కల్పించి వాళ్ల ప్రాణాలు కాపాడుట కోసం తన వంతు సహాయం చేస్తున్న బద్రి అభినందనీయులన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు కంచిపాటి మధు, డివిఎల్ నాయుడు , లక్కీ గోవింద్, రాపర్తి కిషోర్, వరూధిని, మడక బంగార్రాజు, కోరుకొండ వరహాలు, కర్రి శివ తదితరులు పాల్గొన్నారు

## పోక్సో కేసులో నిందితుడికి మూడు సం.ల. జైలు, జరిమాన



**విజయనగరం: (మనసులో మాట)నవంబర్ 3:** విజయనగరం జిల్లా, జామి మండలం, మాదవరాయమెట్ట గ్రామంలో నివాసం ఉంటున్న నిందితుడు వంతల శివ, (23 సం.లు) తే.06-06-2024దిన అదే గ్రామంలో ఉంటున్న ఒక మైనరు బాలిక(12 సం.లు)ను రాత్రి సుమారు 10 గంటలకు ఇంటి ముందు ఆరు బయట మంచంపై నిద్రిస్తున్న సమయంలో ఎత్తుకొని దగ్గరలో ఉన్న ఒక తోటలోకి తీసుకొని వెళ్ళి, బలవంతం చేయబోగా, మైనారు బాలిక కేకలు వేయగా దగ్గరలో ఉన్న జనం వెంటనే తోటలోకి వచ్చేసరికి నిందితుడు అక్కడ నుండి పరారయ్యాడన్నారు. ఈ విషయమై మైనరు బాలిక ఇచ్చిన ఫిర్యాదుపై అప్పటి జామి పోలీసు స్టేషను ఎస్ఐ జి.వీరబాబు తే.07-06-2024దిన పోక్సో చట్టం ప్రకారం కేసు నమోదు చేసారన్నారు. అనంతరం, కేసు దర్యాప్తు చేపట్టి, నిందితుడిని అరెస్టు చేసి, రిమాండుకు తరలించి, న్యాయ స్థానంలో అభియోగ పత్రం దాఖలు చేసారన్నారు. నిందితుడు వంతల శివ, (23 సం.లు) పై నేరారోపణలు రుజువు కావడంతో విజయనగరం స్పెషల్ జడ్జి ఫర్ పోక్సో కోర్టు కె.నాగమణి నిందితుడికి 3సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ. 4,000/-లు జరిమాన విధించడంతోపాటు, బాధితురాలికి పరిహారంగా రూ.50,000/- మంజూరు చేస్తూ తీర్పు వెల్లడిరచారని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కేసులో నిందితుడిపై నేరం నిరూపణ అయ్యే విధంగా పోలీసులు తరుపున ఫోక్సో కోర్టు ఇన్చార్జ్ పబ్లిక్ ప్రాసిక్యూటరు ఎం.ఖజానారావు వాదనలు వినిపించారన్నారు. ఈ కేసులో క్రియాశీలకంగా పని చేసి, నిందితుడిని శిక్షించబడే విధంగా సమర్థవంతంగా పని చేసిన ఎస్ఐలు జి.వీరబాబు, వై.వీరజనార్ధన్, సి.ఎం.ఎస్. హెచ్.సి. సిహెచ్.రామకృష్ణ, కోర్టు కానిస్టేబులు ఎం.రమేష్ బాబు, స్పెషల్ పిపి ఎం.ఖజానా రావులను జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ ప్రత్యేకంగా అభినందించారు.

## విశ్వహిందూ పరిషత్ రక్తదానం శిబిరం



**విజయనగరం:(మనసులోమాట):నవంబర్ 3:**విజయనగరం పట్టణ పరిధిలో ఎన్సీఎస్ థియేటర్ వెనుక భాగంలో ఉన్న రోటరీ బ్లడ్ బ్యాంక్ నందు విశ్వ హిందూ పరిషత్ యువజన విభాగం బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో హుతాత్మ దివస్ దధీచి రక్తదాన శిబిరం జరిగింది. ఈ రక్తదాన కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కాళీ ప్రసాద్, బజరంగ్దళ్ ప్రభారి రమేష్, విజయనగరం జిల్లా బజరంగ్దళ్ సంయోజక్ అమర రామకృష్ణ, నగర సహ సంయోజక్ కోలాపు రాజేంద్ర, విజయనగరం విభాగ్ సంయోజక్ సవర అనుపతి రావు, నగర బజరంగ్ దళ్ కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ రక్తదాన శిబిరం లో మొత్తం 12 మంది రక్తదానం చేశారు.రక్తదానం చేసిన ప్రతి ఒక్క విశ్వ హిందూ పరిషత్ బజరంగ్దళ్ కార్యకర్తకి రోటరీ క్లబ్ వారు ఫ్రూట్స్ ఇచ్చి సర్టిఫికెట్స్ అందజేశారు. మన సనాతన ధర్మాన్ని రక్షించడంతోపాటు ఇటువంటి సేవా దానాధి కార్యక్రమాలు చేయడం అదృష్టంగా భావిస్తున్నామని బజరంగ్దళ్ యువకులు సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఇదేవిధంగా ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడం వల్ల మన శరీర శుద్ధి అవ్వడమే కాకుండా ఆపదలో ఉండి రక్తం అందక ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్న వారినీ రక్షించిన వాళ్ళము అవుతామనీ జిల్లా మందిర అర్చక పురోహిత విభాగ ప్రముక్ బ్రహ్మశ్రీ వాద్రేవు నాగరాజు శర్మ తెలియజేశారు. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరిని రోటరీ రక్తదాన శిబిరం పెద్దలు, విశ్వ హిందూ పరిషత్ జిల్లా పెద్దలు అభినందించారు

## శ్రీకృష్ణ ఆలయ పున నిర్మాణానికి శంకుస్థాపన




**నక్కపల్లి నవంబర్03 మనసులో మాట:**నక్కపల్లి మండలం చిన దొడ్డి గల్లు యాదవ వీధిలో శ్రీకృష్ణ ఆలయ పునర్నిర్మాణానికి సోమవారము శ్రీకృష్ణ యాదవ సంక్షేమ సంఘం, గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో శంకుస్థాపన చేశారు అతి ప్రాచీన కాలంలో నిర్మించిన శ్రీకృష్ణ మందిరము, శ్రీకృష్ణుని విగ్రహము శిథిలవస్థకు చేరడంతో యాదవులు అందరూ కలిసికట్టుగా, తిరిగి ఆలయ పునిర్మాణానికి చేపట్టడానికి, ఆగమ పండితులు శ్రీమాన్ రేజేటి శ్రీరామాచార్యులు, సీతారామాచార్యులు తదితర పండితులతో శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. అలాగే శ్రీకృష్ణ ఆలయ నిర్మాణానికి భక్తులందరు వాగ్దానం చేశారు. శ్రీకృష్ణ ఆలయ నిర్మాణముతో ప్రజల్లో భక్తి భావం పెరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో పంపన బోయిన శ్రీను, చొప్ప నాగరాజు, పంపన బోయిన సూరిబాబు, ఆడబోయిన అప్పలరాజు, సంఘ సభ్యులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు

### బాల్యవివాహాల నిలుపుదలకై వందరోజుల ప్రచార కార్యక్రమాలు

విజయనగరం: (మనసులో మాట):నవంబర్ 3: యూత్ క్లబ్ - బెజ్జిపురం ఎన్జీవో జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ నెట్వర్క్ వారి సహకారంతో విజయనగరం జిల్లాలో బాలలకు అందుబాటులో న్యాయం కార్యక్రమం ద్వారా బాల్య వివాహాల నిర్మూలన, బాల కార్మికత నిర్మూలన అంశాలపై ప్రభుత్వ శాఖల సహకారంతో పనిచేయడం జరుగుతుందని ఆ సంస్థ పిడి ఎం. ప్రసాద రావు ఒక ప్రకటన లో తెలిపారు. . ఈ కార్యక్రమంలో భాగంగా దేశవ్యాప్తంగా బాల్యవివాహాల నిలుపుదలకై నవంబరు ఒకటవ తేదీ నుండి వంద రోజులు ప్రచార కార్యక్రమాలు బాల్యవివాహాలకు వ్యతిరేకంగా గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఈ నెలల్లో వివాహాలు ఎక్కువగా జరుగుతాయనే ఉద్దేశంతో గ్రామాల్లో విస్తృతస్థాయిలో ప్రజలందరికీ బాల్యవివాహాల వల్ల కలిగే అనర్థాలు గురించి బాల్య వివాహ నిషేధ చట్టం 2006 లో ఉన్న అంశాల గురించి అవగాహన కల్పిస్తున్నామని దీనికి ప్రభుత్వ శాఖల అందరి సహకారం తీసుకుంటూ గ్రామస్థాయిలో కార్యక్రమాలు నిర్వహించటానికి ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు తెలియజేశారు.ఈ కార్యక్రమాల్లో బాల్య వివాహ నిషేధ అధికారులు, అంగన్వాడి వర్కర్లు, ఆశా వర్కర్లు, పంచాయతీ సభ్యులు, మత పెద్దలు మొదల్కైన వారందరినీ భాగస్వామ్యులుగా చేస్తూ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోంది. ముఖ్యంగా బాల్య వివాహ నిషేధ చట్టం 2006 పైన అవగాహన కల్పిస్తూ 2030 నాటికి బాల్య వివాహరహిత భారతదేశం లక్ష్యాన్ని సాధించే దిశలో పని చేస్తున్నామని, అందులో భాగస్వాములు కావాలని కోరారు. చుట్టుపక్కల పరిసర ప్రాంతాల్లో బాల్య వివాహం జరుగుతున్నట్లు గుర్తించిన సమాచారాన్ని వెంటనే టోల్ ఫ్రీ నెంబర్స్ 1098, 100, 18001027222 నెంబర్లకు సమాచారం అందించాలని అలాగే బాల్య వివాహం చేసిన ప్రోత్సహించిన వారికి రెండు సంవత్సరంలు జైలు శిక్ష లక్ష రూపాయలు జరిమానా విధించబడుతుందని ఈ కార్యక్రమాల్లో ప్రజలందరికీ అవగాహన కల్పించడం జరుగుతోంది అని వివరించారు

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక
కోస్తాంధ్ర
తూర్పు గోదావరి | పశ్చిమ గోదావరి | కృష్ణా
గుంటూరు | ప్రకాశం | నెల్లూరు
మంగళవారం 4 నవంబర్ 2025

కార్తీక మాసం సందర్భంగా కాకినాడ జిల్లా లోని ప్రముఖ పుణ్యక్షేత్రాలలో

# భద్రత చర్యలు చేపట్టండి

- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అధికారులకు ఆదేశం

**కాకినాడ (మనసులో మాట) నవంబర్ 3** శ్రీకాకుళం జిల్లాలోని కాశీబుగ్గలోని స్వామి దేవాలయంలో జరిగిన సంఘటన నేపథ్యంలో కాకినాడ జిల్లాలోని అన్నవరం, పిఠాపురం, సామర్లకోట వంటి ప్రముఖ పుణ్యక్షేత్రాలలో ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జిల్లా కలెక్టర్, ఎస్పీలను ఆదేశించారు. సోమవారం చరవాణి ద్వారా ఉప ముఖ్యమంత్రి కే పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ కాశీబుగ్గ తొక్కిశాలాట కారణంగా తొమ్మిదిమంది భక్తులు భలైపోయారని ఆ సంఘటన దృశ్య కాకినాడ జిల్లాలో ఉన్న ప్రముఖ పుణ్యక్షేత్రాలైన అన్నవరం సామర్లకోట పిఠాపురం వంటి మహా పుణ్యక్షేత్రాలలో మరింత కట్టుదిట్టమైన భద్రత చర్యలు చేపట్టి ఎటువంటి దుర్ఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని, ఆలయాల పై మరింత పర్యవేక్షణ చేస్తూ ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు అయన సూచించారు.

# యుగ పురుషుడు ఎన్టీఆర్

▸▸ తెలుగు వారి కీర్తి ప్రపంచానికి చాటిన మహనీయుడు ▸▸ ఎన్టీఆర్ ఆశయాలు నేటి తరానికి ఆదర్శం కావాలి
▸▸ స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహావిష్కరణ సభలో మంత్రి సుభాష్



**రామచంద్రపురం(మనసులో మాట) నవంబర్ 3:** స్వర్గీయ ఎన్టీఆర్ ఆశయాలే నేటి యువతకు స్ఫూర్తిదాయకమని, ప్రజలే దేవుళ్ళు సమాజమే దేవాలయంగా భావించి పరిపాలనలో ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చిన ఎన్టీఆర్ అందరికీ ఆదర్శప్రాయుడని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. పట్టణంలో ని ఒకటో వార్డు కొత్తూరులో నూతనంగా ఏర్పాటు చేసిన నందమూరి తారక రామారావు కాంస్య విగ్రహాన్ని ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్, అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ, మాజీ ఎంపీ చుండ్రు శ్రీహరి చౌదరి, కూటమి పార్టీ సీనియర్ నాయకుడు వాసంశెట్టి సత్యం, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత రాయ్, నియోజకవర్గ పరిశీలకుడు కాకినాడ రామారావు తదితర నాయకుల సమక్షంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ స్థాపించి రాష్ట్ర రాజకీయాల్లో పెను మార్పులు తీసుకొచ్చి, తెలుగు వారి కీర్తిని, గౌరవాన్ని ప్రపంచానికి సాటి చెప్పిన ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, విశ్వ విఖ్యాత నట సార్వభౌమ, పద్మశ్రీ నందమూరి తారక రామారావు ఆశయ సాధనలో నేటితరం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. పేదల పెన్నిధిగా, అందరి అన్నగా స్వర్గీయ ఎన్టీఆర్ తీసుకొచ్చిన సంస్కరణలు చిరస్మరణీయమన్నారు. ఆ మహనీయుని స్మరించుకుంటూ విగ్రహం ఏర్పాటు చేయడం అభినందనీయమని స్థానిక సీనియర్ నాయకులు గరికపాటి సూర్యనారాయణ, గ్రామ పెద్దలను మంత్రి సుభాష్ ప్రత్యేకంగా అభినందించారు. ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్,ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి లు మాట్లాడుతూ పేదలకు కిలో రెండు రూపాయలకే బియ్యం, మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించడం గొప్ప నేత అన్నారు. కూటమి పార్టీ సీనియర్ నాయకుడు వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన రంజక పాలన అందిస్తున్నారన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా సంక్షేమ పథకాలు అమలు చేసిన ఎన్టీఆర్ సేవలు చిరస్మరణీయమన్నారు. పేదల పెన్నిధిగా, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గని కృష్ణ, మాజీ ఎంపీ చుండూరు శ్రీహరి చౌదరి లు మాట్లాడుతూ నందమూరి తారకరామారావు స్ఫూర్తితో ఆయన ఆశయాలు కొనసాగించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అభివృద్ధి సంక్షేమం సమపాళ్లలో చేపడుతూ ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిన ఘనత కూటమి ప్రభుత్వానిదన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు గరికపాటి సూర్యనారాయణ, కొమరిన వీర్రాజు, ఉండవెల్లి శివ, కొత్తపల్లి శ్రీనుబాబు, చందమామ వాసు, కవల నానాజీ, కంచుమర్తి బాబురావు, నారపురెడ్డి బలరాం, దంగేటి గౌరీ శంకర్, వీరబాబు, పెద్ద ఎత్తున అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.



మొంథా తుపాను ను

# సమర్థవంతంగా ఎదుర్కొన్నారు

- అధికారులను అభినందించిన జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి
- పీజీఆర్ఎస్ లో 200 లకు పైగా అర్జీలు స్వీకరణ

**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 3:** ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా మొంథా తుపాను ప్రభావాన్ని సమర్థవంతంగా ఎదుర్కొన్న జిల్లా అధికారులను జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి అభినందించారు. తుపాను సమయంలో క్షేత్ర స్థాయిలో చురుకైన చర్యలు తీసుకున్న అన్ని శాఖల సిబ్బందిని ప్రశంసించారు. జిల్లాలో తుపాను అనంతర పరిస్థితులను సమీక్షిస్తూ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకు సంబంధించి పోస్ట్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ ప్లాన్ సిద్ధం చేయనున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో ఇటువంటి విపత్తుల సమయంలో మరింత వేగంగా స్పందించే విధానాన్ని బలోపేతం చేయనున్నట్లు చెప్పారు. మొంథా తుపాను కారణంగా నష్టపోయిన పంటల వివరాలను త్వరితగతిన నమోదు చేసి రైతులకు పరిహారం అందించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలలో పంటల నష్టం అంచనా పూర్తయినప్పటికీ, అనపర్తి, బిక్కవోలు, రంగంపేట మండలాలలో మిగిలిన వివరాలను త్వరగా పూర్తిచేయాలని సూచించారు.

**ప్రజా సమస్యల పరిష్కార దిశగా జవాబుదారీతనం అవసరం..**

జిల్లా ప్రజా గ్రీవెన్స్ సెల్ (పీజీ ఆర్ ఎస్) లో సోమవారం 200 లకు పైగా అర్జీలు స్వీకరించబడ్డాయి. ప్రజల నుంచి అందుతున్న ఫిర్యాదులు, వినతుల పరిష్కారంలో నాణ్యతతో పాటు పూర్తి స్పష్టత ఉండాలని కలెక్టర్ సూచించారు. ప్రతి అర్జీని తగిన స్థాయిలో పరిశీలించి, నిర్ణీత కాలపరిమితిలో పరిష్కారం కల్పించాలని ఆదేశించారు. పీజీఆర్ఎస్ లో జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్, డీఆర్ఓ టీ సీతా రామమూర్తి, డీఎస్పీ విద్య, సీపీఓ ఎల్ అప్పల కొండ, వివిధ విభాగాల జిల్లా అధికారులు పాల్గొని అర్జీలు స్వీకరించారు.

ఆలయాలు, ఘాట్ల వద్ద భక్తులు

# జాగ్రత్త వహించాలి

తూర్పు గోదావరి జిల్లా ఎస్పీ డీ నరసింహ కిశోర్




**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 3:** ఆలయాలు, స్నానపు ఘాట్లు, పిక్నిక్ స్పాట్ల వద్ద ప్రజలు అత్యంత జాగ్రత్త వహించాలని తూర్పు గోదావరి జిల్లా ఎస్పీ డీ నరసింహ కిషోర్ విజ్ఞప్తి చేశారు. కార్తీక మాసం సందర్భంగా శ్రీకాకుళం జిల్లా కాశిబుగ్గ వెంకటేశ్వర స్వామి ఆలయంలో చోటు చేసుకున్న తొక్కిసలాట ఘటన నేపథ్యంలో ఎస్పీ సోమవారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆలయాలు, స్నానపు ఘాట్లు, పిక్నిక్ స్పాట్స్ వద్ద ఎటువంటి తోపులాటలు, త్రొక్కిసలాటలు, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత దృష్ట్యా భక్తులు క్రమశిక్షణ పాటిస్తూ, తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పవిత్ర కార్తీక మాసం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న శివాలయాలు, ఇతర ఆలయాల వద్ద, ఘాట్ల వద్ద భక్తుల రద్దీ ఎక్కువగా ఉన్నచో ఎవరూ కంగారుపడి తోసుకోవద్దని, నెమ్మదిగా, క్రమశిక్షణతో క్యూ లైన్ లలో వెళ్లాలన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు, త్రొక్కిసలాటలు, తోపులాటలు జరగకుండా పోలీస్ శాఖ, దేవదాయ శాఖ, ఆలయ కమిటీ ఇచ్చిన సూచనలు, జాగ్రత్తలు పాటిస్తూ క్యూ లైన్ లో ప్రశాంతంగా దర్శనాలు చేసుకుంటూ పోలీసులకు సహకరించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. కార్తీక వన భోజనాలు, పిక్నిక్ స్పాట్స్ వద్దకు వచ్చే ప్రజల సంఖ్యను బట్టి తోపులాటలు, తొక్కిసలాటలు జరగకుండా తగినన్ని భోజన కౌంటర్లను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అయ్యప్ప పడి పూజలు నిర్వహించే సమయంలో ఎలక్ట్రిక్ షార్ట్ సర్క్యూట్ లు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, దీపాలు వెలిగించినప్పుడు అగ్ని ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తడి ఇసుక, డ్రమ్ములతో నీటిని ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. అవసరమైనచో పోలీసు, ఫైర్, రెవెన్యూ సంబంధిత అధికారులకు ముందస్తుగా తెలియపరచాలి అన్నారు. పోలీసుల సహాయం కోసం డయల్ 112 కు ఫోను చేయాలని జిల్లా ఎస్పీ డీ నరసింహ కిషోర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# ఆ వాయిస్ నాది కాదు.. అది ఫేక్...

- ◆ దర్యాప్తు చేస్తే నిజానిజాలు తెలుస్తాయి
- ◆ ఈ విషయంపై పోలీసులు, ఎక్సైజ్ అధికారులకు ఫిర్యాదు చేస్తా
- ◆ దర్యాప్తు చేస్తే నిజానిజాలు తెలుస్తాయి
- ◆ కేవలం టీడీపీ మీద కక్షతోనే మాపై ఫేక్ ఆడియోలు, వీడియోలు
- ◆ గతంలోనూ పెద్ద నాయకుల ఫేక్ వీడియోలు ఇలాగే పెట్టారు
- ◆ స్పష్టం చేసిన టీడీపీ సీనియర్ నాయకుడు, మాజీ కార్పొరేటర్ కిలపర్తి శ్రీనివాస్

**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 3:** మద్యం వ్యాపారులతో మాట్లాడినట్లుగా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వాయిస్ తనది కాదని, అది ఫేక్ అని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ కార్పొరేటర్ కిలపర్తి శ్రీనివాస్ అన్నారు. తన వాయిస్‌తో సోషల్ మీడియాలో చక్కెర్లు కొడుతున్న ఆడియో వాయిస్ పట్ల అయన స్పందించారు. ఈ మేరకు సోమవారం ఆయన ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ విషయంపై పోలీసులు, ఎక్సైజ్ అధికారులకు ఫిర్యాదు చేయనున్నట్టు తెలిపారు. ఈ మధ్య ఏఐతో నకిలీ వీడియోలు, వాయిస్ లు సృష్టిస్తున్నట్లు చూస్తున్నానని, ఇది కూడా అలాంటిదేనని ఆయన అన్నారు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేశానన్నారు. దర్యాప్తు చేస్తే వాస్తవాలు తెలుస్తాయన్నారు. ధైర్యం ఉంటే మద్యం వ్యాపారులతో తాను ఫోన్‌లో మాట్లాడినట్టు ఆధారాలతో నిరూపించాలని, ఆ వాయిస్‌ను సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్న వారికి సవాల్ చేశారు. మద్యం షాపు లేని తనకు అసలు మద్యం వ్యాపారులతో మాట్లాడాల్సిన అవసరం లేదని, కేవలం తన ఎదుగుదలను చూసి ఓర్వలేక అడ్డుకోడానికే కొంత మంది కావాలని ఫేక్ ఆడియోలను సోషల్ మీడియాలో పెడుతున్నారని స్పష్టం చేశారు. గతంలో కూడా నగరంలోని కొంత మంది పెద్దల ఆడియోలు పెట్టి ఒకరిని ఒకరు తిట్టుకున్నట్టు ఒక ఫేక్ ఆడియోను సృష్టించారని, రాజకీయంగా ఖాళీగా ఉన్న వారికి ఇలాంటివి అలవాటేనని అన్నారు. తనకు మద్యం షాపులు లేవని, ఉన్నట్లు నిరూపిస్తే వారికే రాసిస్తానని ఆయన ప్రకటించారు. తాను గతంలో రూరల్ పరిధి డివిజన్‌లో కార్పొరేటర్‌గా బాధ్యతలు నిర్వర్తించినప్పటికీ ప్రస్తుతం అర్బన్‌లో పని చేస్తున్నానని తెలిపారు. అయితే సోషల్ మీడియాలో వస్తున్న నకిలీ వాయిస్‌లో తన పేరును ట్యాటిల్‌గా పెట్టడం... అలాగే ఎమ్మెల్యే అనే పేరు కూడా వచ్చింది కాబట్టి తాను బాధ్యత వహిస్తు సమాధానం ఇస్తున్నానని తెలిపారు. కాగా మద్యం వ్యాపారులు లాభాలు లేవని గగ్గోలు పెట్టి, పర్సంటేజీ పెంచని పక్షంలో డిసెంబరు నెలాఖరు నుంచి ధర్నాలు చేస్తామని ఒక్క పక్క వారు అంటుంటే..మరోపక్క ఎక్సైజ్ అధికారులు ఎక్కువ ధరలకు మద్యం విక్రయించ కూడదని హెచ్చరికలు జారీ చేస్తున్న నేపథ్యంలో ఎక్కువ ధరలకు మద్యం విక్రయాలు చేసి కోట్లు దండుకుంటున్నారంటూ సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేయడం ఆశ్చర్యంగా ఉందన్నారు. దీనిపై ఎక్సైజ్ అధికారులు కూడా బాధ్యత వహించి నిజా నిజాలు నిగ్గు తేల్చాలని కిలపర్తి శ్రీనివాస్ కోరారు. టీడీపీలో తాను ఏ విధమైన పదవుల్లో లేనని, పార్టీ కార్యక్రమాలకు కూడా దూరంగా ఉంటానని తెలిపారు.

# 'స్వర్ణాంధ్ర' సేవలు భేష్

- స్వర్ణాంధ్ర మొబైల్ అన్నదాన సేవలు ఆరవ వార్షిక వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు
- స్వర్ణాంధ్ర మూల నిధి ఏర్పాటుకు సహకరిస్తా
- దాతృత్వంలో పాలుపంచుకుంటున్న వారిని అభినందించిన ఎమ్మెల్యే




**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 3:** రాజమహేంద్రవరం నగరంలో గత 27 సంవత్సరాలుగా స్వర్ణాంధ్ర స్వచ్ఛంద సేవా సంస్థ అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ అందరి మన్ననలు పొందిందని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) ప్రశంసించారు. ఈ సంస్థ దీర్ఘకాలం నడపాలంటే మూల నిధి ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఉందని, దానికి నగర వాసులందరూ సహకరించాలన్నారు. తన వంతు సహాయం కూడా స్వర్ణాంధ్రకు అందిస్తానని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న పెద్దలను ఆదిరెడ్డి పరిచయం చేసుకుంటూ నగరంలో దాతృత్వంలో పాలుపంచుకుంటున్న అందరినీ అభినందించారు. ఈ సందర్భంగా పుష్కర్ ఘాట్ లో సుమారు 250 మందికి పండ్లు, రగ్గులతో పాటు ప్రత్యేక భోజనం అందజేశారు. అడిషనల్ ఎస్పీ ఎన్ బీఎం మురళీకృష్ణ మాట్లాడుతూ స్వర్ణాంధ్రతో తనకు మూడు దశాబ్దాల అనుబంధం ఉందని, వారి సేవలు సమాజానికి ఎంతో ఉపయోగ పడేటట్టు ఉంటాయన్నారు. సంస్థ నిర్వాహకుడు గుబ్బల రాంబాబు నిస్వార్థంగా చేస్తున్న సేవలకు దాతలు, నగర పెద్దలు సహకరించి ప్రోత్సాహం అందించాలని ఏఎస్పీ మురళీకృష్ణ కోరారు. స్వర్ణాంధ్ర ముఖ్య నిర్వాహకుడు లయన్ డాక్టర్ గుబ్బల రాంబాబు మాట్లాడుతూ ఇప్పటి వరకు సుమారు రూ. 3.75 లక్షలు మూల నిధిని ఏర్పాటు చేశామని, మూల నిధికి లక్ష రూపాయలు అందించడానికి ముందుకు వచ్చిన సీపీ రెడ్డి, పదివేల రూపాయల మూల నిధి ఇవ్వడానికి సంసిద్ధత వ్యక్తం చేసిన మెహర్ మధు, గ్రంధి వెంకటేశ్వర రావు లకు రాంబాబు ధన్యవాదాలు తెలిపారు. నగరంలో మరింత మంది పెద్దలను కలిసి స్వర్ణాంధ్రకు మూల నిధి సేకరణ కోసం ప్రణాళిక సిద్ధం చేస్తున్నామన్నారు. గత ఆరు సంవత్సరాలుగా సుమారు తొమ్మిది లక్షల మందికి అన్నదానం అందించామని, 22 వేల మంది స్వచ్ఛంద సేవకులు సేవలందించగా, 12 వేల గంటల సమయాన్ని వెచ్చించినట్లుగా రాంబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్, జిల్లా నాయకులు ఉప్పులూరి జానకిరామ్, స్వర్ణాంధ్ర వ్యవస్థాపకుడు పడాల రామిరెడ్డి (రావులపాలెం), గంగరాజు పాల డైరీ అధినేత నిమ్మలపూడి గోవిందు, ఎన్ఎస్ఆర్ ట్రేడర్స్ అధినేత నాలో నరసింహారావు, విశ్రాంత సిటీ ప్లానర్ ఎం సత్యనారాయణ రాజు, నైనాల కృష్ణారావు, యువర్ హెూమ్స్ ఇంటీరియర్స్ అధినేత కడియాల గోపాలకృష్ణ, అనుకుమార జైన్, కాశి, స్వర్ణాంధ్ర మేనేజర్ హరికృష్ణ బెన్నీ ఇన్ని బాబు తదితరులు పాల్గొని సేవలందించారు. స్వర్ణాంధ్ర ఉచిత మొబైల్ అన్నదాన సేవలకు సహకరిస్తున్న దాతలకు, సిబ్బందికి గుబ్బల రాంబాబు కృతజ్ఞతలు తెలిపారు.

రాజానగరంలో వైసీపీ

# కోటి సంతకాల సేకరణ

**రాజానగరం (మనసులో మాట), నవంబరు 3:** నియోజవర్గం ప్రధాన కేంద్రం రాజానగరంలో సోమవారం వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ, రచ్చబండ కార్యక్రమాలను నిర్వహించారు. రాజానగరం మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు జక్కంపూడి రాజా ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తూర్పు గోదావరి జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెల్లుబోయిన శ్రీనివాస్ వేణుగోపాలకృష్ణ హాజరయ్యారు. ఇంటింటికీ వెళ్ళి పీపీపీ విధానం వల్ల కలిగే నష్టాలను వివరిస్తూ, ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేయడం వల్ల వైద్య విద్యార్థులకు కలిగే నష్టాన్ని వివరిస్తూ సంతకాల సేకరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం వైసీపీ ముఖ్య నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





## ఏబీసీ సెంటర్ ను తనిఖీ చేసిన కమిషనర్ రాహుల్ మీనా

**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 3:** నగరంలో వీధి కుక్కల నియంత్రణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కమిషనర్ రాహుల్ మీనా సూచించారు. క్వారీ మార్కెట్ సెంటర్ సమీపంలో ఉన్న ఏబీసీ సెంటర్ ను సోమవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ ఉన్న సదుపాయాలు, ఆపరేషన్ థియేటర్, షెడ్లు, ఇతర సౌకర్యాలను పరిశీలించారు. పశు వైద్యులతో మాట్లాడి వ్యాక్సినేషన్, యానిమల్ బర్త్ కంట్రోల్ (ఏబీసీ) ఆపరేషన్లు, శస్త్రచికిత్స అనంతరం పర్యవేక్షణపై ఆరా తీశారు. సగటున నెలకు ఎన్ని ఆపరేషన్లు చేస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. వీధి కుక్కలను ఎక్కడ పట్టుకుంటారో ఆపరేషన్ తర్వాత తిరిగి అదే ప్రాంతంలో విడిచిపెడతామని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. సమస్యలు ఉన్నట్లయితే వెంటనే తనను సంప్రదించాలని కమిషనర్ సూచించారు. ఆయన వెంట ఎంహెచ్ఓ వినూత్న, ఈఈ మదర్షా అలీ, ఇతర సిబ్బంది ఉన్నారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## కార్తీక మాసం రెండవ సోమవారం శివ కేశవుల ఆలయాలకు
# పోటెత్తిన భక్తులు

**జగ్గంపేట (మనసులోమాట) నవంబరు 3 :** ఆధ్యాత్మిక మాసం కార్తీక మాసం ఈ కార్తీకమాసంలో శివ కేశవుల ఆరాధన ప్రముఖమైనది. కార్తీకమాసంలో వేకువజామున చేసే స్నానాలకు విశిష్ట ప్రాధాన్యత ఉంది. ఈ కార్తీకమాసం శివ కేశవులను ఆరాధించడం వల్ల పాపాలు నశించి మానవ జన్మకు సార్ధకత లభిస్తుందని జనుల విశ్వాసం. ఈ మాసంలో వచ్చే సోమవారాలకు అత్యంత ప్రాముఖ్యత ఉంది. శివునికి ఎంతో ఇష్టమైన సోమవారం, అందులో కార్తీకమాస సోమవారం ఆ దేవదేవుని దర్శించుకోవడానికి భక్తులు వేకువజామునుంచి తరలి వస్తుంటారు. జగ్గంపేట మండలం ఇర్రిపాక ఏలేరు నది తీరాన వేంచేసి ఉన్న శ్రీ భ్రమరాంబిక సమేత మల్లికార్జున స్వామి, శ్రీదేవి భూదేవి సమేత ప్రసన్న వెంకటేశ్వర స్వామి శివ కేశవుల క్షేత్రంలో కార్తీక మాసం రెండవ సోమవారం పురస్కరించుకుని భక్తులు వేలాదిగా తరలివచ్చి పుణ్యానది ఏలేరులో స్నానం చేసి శివకేశవల దర్శనం చేసుకున్నారు. తెల్లవారుజాము మూడు గంటల నుంచి స్వామివారు అమ్మవార్లకు అభిషేకాలు నిర్వహించిన భక్తులు. ముఖ్యంగా ఈ క్షేత్రంలో ద్వాదశ జ్యోతిర్లింగాల ఏర్పాటు చేయడంతో భక్తులు అధిక సంఖ్యలో వచ్చి తమ స్వహస్తాలతో జ్యోతిర్లింగాలకు అభిషేకాలు నిర్వహించుకుని కోటి పార్థివలింగాల కుంభాభిషేకం చేసి నిక్షిప్తం చేసిన ప్రదేశంలో స్నానమాచరిస్తూ తమ కోరిన కోరికలు సిద్ధించే కల్పవల్లి ఈ క్షేత్రంలో శివకేశవులు దర్శించుకుంటే సకల పాపాలు నశిస్తాయని భక్తులు ప్రగాఢ విశ్వాసం ప్రదర్శిస్తున్నారు. భక్తులకు ఎక్కడ అసౌకర్యం కలగకుండా ఆలయ ధర్మకర్త, జగ్గంపేట శాసనసభ్యుడు జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశారు.

## వాడపల్లి ఆలయ నిత్యాన్నదాన
# పథకానికి రూ.50 వేలు



**ఆత్రేపురం (మనసులో మాట )నవంబర్ 3 :** కోనసిమ తిరుమల వాడపల్లి వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయ అన్నదాన పథక నికి పశ్చిమగోదావరి జిల్లా వీరవాసము మండలం చింతల కోటిగరువు గ్రామానికి చెందిన పంజా జయరాం, లావణ్య దంపతులు రూ,50 వేల 116 ఆలయ సిబ్బంది కి అందజేశారు. దాతలకు స్వామి ప్రత్యేక దర్శనం చేయించి వేద ఆశీర్వదనం, స్వామి చిత్రపటం అందజేశారు.

# కంపరపు నాగేశ్వరరావుకు ఎస్.ఎస్ వరప్రసాద్ స్మారక అవార్డు



**కిర్లంపూడి (మనసులోమాట) నవంబరు 3..** కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం చిల్లంగి గ్రామానికి చెందిన విశ్రాంత చిత్రలేఖన ఉపాధ్యాయుడు,ప్రముఖ ఆదర్శ రైతు కంపరపు నాగేశ్వరరావుకు స్వర్గీయ ఎస్.ఎస్ వరప్రసాద్ స్మారక అవార్డు రావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం ఆర్ట్ గిల్డ్ అసోసియేషన్ హైదరాబాద్ వారు విజయవాడలో 'మన సంస్కృతి 'చిత్రకళాప్రదర్శన నిర్వహించారు.ఈ కళా ప్రదర్శనలో 70 మంది చిత్రకారులు మన సంస్కృతిపై అనేక రకాల శైలిలో చిత్రాలు ప్రదర్శించారు.ఈ సందర్భంగా స్వర్గస్తులైన చిత్రకారుల పేరిట 9 మందికి స్మారక అవార్డులు ఇవ్వడం జరిగింది.వీరిలోస్వర్గీయ ఎస్ ఎస్ వర ప్రసాద్ స్మారక అవార్డు కంపరపు నాగేశ్వరరావు అందుకున్నారు.శాసన మండలి సభ్యుడు మండలి బుద్ధ ప్రసాద్ చేతుల మీదుగా అవార్డు అందుకోవడమే కాకుండా ఆయనను ఘనంగాసత్కరించారు.దీంతోచిల్లంగి,కిర్లంపూడి,జగపతిన గరం గ్రామాలకు చెందిన పలువురు గ్రామ పెద్దలు, నాగేశ్వరరావు స్నేహితులు హర్షం వ్యక్తం చేశారు.

# దైవ సేవకుల పరిరక్షణే ధ్యేయం



ఎఐపిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కల సమూయేలు



ఎఐపిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బిషప్ కె. శ్యాంసన్ రాబర్ట్



ఎఐపిఎఫ్ గుంటూరు జిల్లా కార్యదర్శి రెవ. కె. ప్రభాకర్

**గుంటూరు(మనసులో మాట) ఏలూరు నవంబరు 3:** దైవసేవకుల పరిరక్షణ, సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తుందని ఎ.ఐ.పి.ఎఫ్ (ఆల్ ఇండియా పాస్టర్స్ ఫెడరేషన్)రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కల సమూయేలు అన్నారు. సోమవారం మధ్యాహ్నం గుంటూరు పరిధిలో కింగ్ డం గాస్పల్ చర్చి నందు ముఖ్య దైవసేవకుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అధ్యక్షులుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కల సమూయేలు వ్యవహరించారు. ఆయన ఈ సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రములో పాస్టర్స్ జీతాలు, కమ్యూనిటీ హల్స్ నిర్మాణం, క్రైస్థవులపై, చర్చీలు, మందిరములపై దాడులను నివారించి, వారికి న్యాయం జరిగేందుకు ప్రభుత్వంతో చర్చలు జరపటానికి ఎ.ఐ.పి.ఎఫ్ పనిచేస్తుందన్నారు. ఈ సమావేశంలో ఎ.ఐ.పి.ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బిషప్ కె. శ్యాంసన్ రాబర్ట్ మాట్లాడుతూ ఎ ఐ పి ఎఫ్ ఆవిర్భావం రాష్ట్రములో విస్తరణ, జాతీయ స్థాయిలో గుర్తింపు పలు విషయాలు గూర్చి తెలియజేశారు. గుంటూరు జిల్లా ఎ ఐ పి ఎఫ్ కార్యదర్శి రెవరెండ్. కె. ప్రభాకర్ మాట్లాడుతూ ఈ నెల 20 వ తేదీ గుంటూరులో జరుతున్న రాష్ట్ర స్థాయి దైవ సేవకుల సదస్సు జయప్రదం చేయాలని, గుంటూరు జిల్లా నుండి అన్నీ మండలం ఫెలోషిప్ ల నుండి దైవ సేవకులు తరలి వచ్చి కార్యక్రమమును జయప్రదం చేయాలనీ పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో గుంటూరు పట్టణ, జిల్లాలోని అన్నీ మండలాల అధ్యక్ష కార్యదర్శులు, ప్రముఖ దైవ సేవకులు పాల్గొన్నారు.

# వైభవంగా వీరబ్రహ్మేంద్రస్వామి జయంతి

### నగరంలో బ్రహ్మంగారి విగ్రహం స్థాపనకు ఫ్లాష్ హామి - ఆరాధన లోగా నిర్మాణం చేస్తామన్న ఫ్లాష్ శ్రీనివాస్





**గుంటూరు (మనసులో మాట) ఏలూరు నవంబరు 3 :** ఫ్లాష్ 'సమ్మేళనం' సంస్థల ఆధ్వర్యంలో వీరబ్రహ్మేంద్రస్వామి వారి జయంతి కార్యక్రమం స్థానిక పిఎస్ఆర్ కళ్యాణ మండపం లో ఆదివారం సాయంత్రం వైభవంగా జరిగింది. వచ్చే ఆరాధన నాటికి నగరంలో వీరబ్రహ్మేంద్రస్వామి వారి విగ్రహ స్థాపనకు కృషిచేస్తామని ఫ్లాష్ శ్రీనివాస్ హామి ఇచ్చారు. విగ్రహ నిర్మాణానికి తనవంతు 10వేల రూపాయలు విరాళాన్ని బ్రహ్మంగారి ఆలయ కమిటి చైర్మన్ దాకోజు పార్వతీ వర ప్రసాద్ ప్రకటించారు. పలువురు ఆధ్యాత్మిక వేత్తలు వీరబ్రహ్మేంద్రస్వామి వారి చరిత్ర వారి సిద్ధాంతాలు మహిమల గురించి ప్రసంగించారు.తొలుత ముఖ్య అతిధులు బడేటి వెంకట్రామయ్య,ఏలూరు డవలప్ మెంట్ అథారిటీ చైర్మన్ సాంబశివరావు. టిడిపి నాయకులు చోడే వెంకటరత్నం తదితరులు పండితులు వేద మంత్రోచ్చారణ మధ్య జ్యోతి ప్రజ్వలన చేశారు. వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈసందర్భంగా ఫ్లాష్ శ్రీనివాస్ మాట్లాడుతూ వీరబ్రహ్మేంద్రస్వామి వంటి మహనీయుడు జన్మించిన విశ్వబ్రాహ్మణ సామాజిక వర్గానికి సమాజం తగిన ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. వారిని గౌరవిస్తూ జయహో విశ్వబ్రాహ్మణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మనకళ్ళముందు ప్రస్తుతం జరుగుతున్న అనేక పరిణామాలు 400సంవత్సరాలనాడే చెప్పిన కాలజ్ఞాని మహిమాన్వితుడని కొనియాడారు. వీరబ్రహ్మేంద్ర స్వామి భక్తులు ప్రముఖ సిద్ధాంతులు గొల్లపల్లి కామేశ్వరరావు, పతకమూరి బ్రహ్మేంద్ర ప్రసాద్, వీరభద్రాచార్యులు.తదితరులు బ్రహ్మంగారి త్వాలను ప్రబోధాలగురించి ప్రసంగించారు. ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ ధర్మపీఠం ప్రధాన సంచాలకులు శివ శ్రీ మాట్లాడుతూ వీరబ్రహ్మేంద్రస్వామి మానవాళి సరైన మార్గంలో నడవకపోతే ప్రకృతి శక్తుల బారిన పడక తప్పదని హెచ్చరించే అందుకే జరగబోయే ప్రళయాలు గురించి కాలజ్ఞానం వ్రాశారన్నారు. పండితులకు మాత్రమే పరిమితమైన బ్రహ్మ విద్యను ఆత్మజ్ఞానాన్ని కులమత భేదం లేకుండా పామరులకు సైతం పంచి పెట్టారన్నారు. మానవాళి సుఖంగా ఆరోగ్యంగా ఆనందంగా జీవించేందుకు ఆయనచూపిన ఆధ్యాత్మిక యోగమార్గం ఆలోచించదగినది వివరించారు.ఈకార్యక్రమంలో బిసినేత ఎల్ వెంకటేశ్వర్లు. లక్కోజు గోపి, విశ్వబ్రాహ్మణ సామాజిక వర్గం నాయకులు ,యలబాక కృష్ణ, పొట్నూరి శివరావు, సింహాద్రి భృంగాచార్యులు,లంకలపల్లి జగదీష్, కొత్తల శివకుమార్,స్వర్ణకారసంఘనాయకులు,బొద్దూరి నాగు,చిట్టూరి త్రినాథ్,తుంపాల సాయి కృష్ణ. లక్కోజు వెంకటేశ్వర రావు, ఈశ్వర్ గ్రాఫిక్స్ సాయి.దాసోహం వెంకటేశ్వరరావు, ఫ్లాష్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు. ముఖ్య అతిథుల చేతులు మీదుగా పలువురు విశ్వ బ్రాహ్మణ ప్రముఖులను సత్కరించారు.

# బ్రహ్మం.. సాక్షాత్ దైవ స్వరూపుడు

## పావులూరి హనుమంతరావు

### పామూరు శ్రీశ్రీశ్రీ మదిరాజ్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి 417 వ జయంతి మహోత్సవం





**గుంటూరు (మనసులో మాట) నవంబర్ 2:** తాను దివ్య దృష్టితో వ్రాసిన కాలజ్ఞానం ద్వారా భూత, భవిష్యత్, వర్తమానాల గురించి విశదీకరించిన సాక్షాత్ భగవత్ స్వరూపులు విరాట్ శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి అని ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పావులూరి హనుమంతరావు అన్నారు. ఆదివారం ప్రకాశం జిల్లా పామూరు గ్రామంలో అనుమనగిరి భైరవకోన పీఠాధిపతులు శ్రీ శ్రీ రామడుగు గురు బ్రహ్మ యోగేంద్రల వారి ఆధ్వర్యంలో జరిగిన శ్రీమద్విరాట్ శ్రీశ్రీశ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి 417 జయంతి మహోత్సవాల్లో జరిగిన ప్రత్యేక పూజ కార్యక్రమాలలో పావులూరు హనుమంతరావు ముఖ్యఅతిథిగా పాల్గొనారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో ఏ వింత జరిగిన ఇది బ్రహ్మం గారు తన కాలజ్ఞానంలో ఆనాడే చెప్పారు అంటూ ప్రజలు గుర్తుకు తెచ్చుకుంటూ ఉంటారు. కాలజ్ఞానంలో చెప్పినవన్నీ పొల్లు పోకుండా ఇప్పటివరకు జరిగాయి. జరుగుతున్నాయి.బ్రహ్మం గారు సాక్షాత్ దైవ స్వరూపుడు. రాబోయే కాలంలో జరగబోయే విపత్తుల గురించి తన కాలజ్ఞానంలో సుస్పష్టంగా వివరించి, జనులందరిని సన్మార్గంలో నడువమని బోధించిన మహిమాన్వితుడు అన్నారు. శ్రీ శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారు ఆనాడే మాదిగ అక్కయ్యను అక్కున చేర్చుకొనుట దూదేకుల సిద్దయ్యను శిష్యునిగా చేర్చుకొనుట ద్వారా సమ సమాజ స్థాపనలో కులాలు మతాలు అనే విషయం లేకుండా సమ సమాజ స్థాపనకు కృషి చేసిన విశ్వయోగి శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారు అని అన్నారు. ఆయన మనల్ని ప్రత్యేకంగా విగ్రహారాధన చేయమని చెప్పలేదని ముఖ్యంగా మనుషులలో ఉన్న దైవత్వాన్ని చూడాలని మనిషిలోని దైవత్వం షట్చక్ర సాధనకు ద్వారా మాత్రమే పొందటానికి అవకాశం ఉంటుందని యోగా అనే ప్రక్రియను అందించిన దర్శనికుడు శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారిని అన్నారు. ఈ సందర్భంగా 72 మంది పుణ్య దంపతులతో నిర్వహించిన విశేష చండీ యాగం పూర్ణాహుతి కార్యక్రమంలో పావులూరి పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన గౌరవాధ్యక్షులు వినుకొండ రామాచారి, దేవస్థాన చైర్మన్ దొరసానా చారి, విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు నొస్సం నాగేంద్ర చారి, పెనువర్తి రాజా తండాయి రామకృష్ణ నొస్సం సుఖేష్ ఆచార్యులు బీసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి కలశాభిషేకం

### పాల్గొన్న విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్ పర్సన్ కమ్మరి పార్వతమ్మ





**పామూరు (మనసులో మాట) నవంబర్ 2:** ప్రకాశం జిల్లా పామూరు గ్రామంలో అనుమగిరి బైరవకోన పీఠాధిపతులు శ్రీ శ్రీ రామడుగు గురు బ్రహ్మ యోగేంద్రల స్వామి వారి ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి కలశాభిషేక మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ అభివృద్ధి మరియు సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ కమ్మరి పార్వతమ్మ కలిశ బిందెలతో ఆలయానికి చేరుకున్నారు. ఆమె వెంట పామూరు పరిసర ప్రాంతాల విశ్వబ్రాహ్మణ మహిళలు, ఆలయ కమిటీ చైర్మన్, దేవస్థాన గౌరవాధ్యక్షులు వినుకొండ రామాచారి, దేవస్థాన చైర్మన్ దొరసానా చారి, విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు నాగేంద్ర, విశ్వబ్రాహ్మణ మహిళా సంఘం సభ్యులు భారీగా హాజరయ్యారు.



# విశ్వబ్రాహ్మణులకు అండగా ఉంటా

- విశ్వబ్రాహ్మణ జాతి ఔన్నత్యాన్ని చాటాలి
- ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్,
- సంఘటితంగా హక్కులు సాధించుకోవాలి
- విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్ పర్సన్ కమ్మరి పార్వతమ్మ

ఒంగోలు (మనసులో మాట) :

ప్రకాశం జిల్లా విశ్వబ్రాహ్మణ ఉద్యోగుల సంక్షేమ సేవా సంఘము ఒంగోలు వారి 31వ కార్తీక వనసమారాధన మహోత్సవము, విశ్వబ్రాహ్మణ కళ్యాణ మండపం నందు ఆ సంఘం అధ్యక్షులు బ్రహ్మశ్రీ రావూరి లక్ష్మయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్పర్సన్ కమ్మరి పార్వతమ్మ, ఏసిపి బ్రహ్మశ్రీ కె యం కిరణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్య ప్రదర్శనలు, బ్రహ్మశ్రీ దాసోహం వెంకటేశ్వర ఆచార్యులుచే కథా రూపంలో రూంజా వాయిద్య గానము అనంతరం విశిష్ఠ అతిథులకు సన్మానము చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణుల కార్పొరేషన్ చైర్ పర్సన్ కమ్మరి పార్వతమ్మ ఆధ్వర్యంలో విశ్వబ్రాహ్మణ జాతికి అందవలసిన ఫలాలను సాధించుకోవడంలో ఖచ్చితంగా అండగా ఉంటామన్నారు. వారికి అన్ని వేళలా నా సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. భవిష్యత్తులో సంఘీయులు అందరూ సమైక్యంగా ఉండి తమ జాతి ఔనత్యాని చాటి చెప్పాలని తెలియజేశారు. చైర్మన్ పార్వతమ్మ మాట్లాడుతూ ప్రభుత్వం వారు నాపై నమ్మకం ఉంచి నాకు ఇచ్చిన ఈ బాధ్యతలను నెరవేర్చడంలో ఎప్పుడూ అలుపెరగని పోరాటం చేస్తానని సంఘీయులకు అనుక్షణం అందుబాటులో ఉండి వారి సంక్షేమానికై పాటు పడతానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు విశ్వబ్రాహ్మణ సంఘం సంఘీయులు, ప్రకాశం జిల్లా విశ్వబ్రాహ్మణ ఉద్యోగుల సంక్షేమ సేవా సంగీయులు పాల్గొనడం జరిగింది.

# హబిబుల్లా కుటుంబాన్ని పరామర్శించిన వైసీపీ జిల్లా అధ్యక్షుడు వేణు



**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 3:** తూర్పు గోదావరి జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు హబీబుల్లా ఖాన్ ఇటీవల మృతిచెందారు. సోమవారం ఆయన స్వగృహానికి వెళ్లి వారి కుటుంబాన్ని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చెల్లుబోయిన వేణు గోపాలకృష్ణ పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. పార్టీ మీకు తోడుగా అండగా ఉంటుందని, ధైర్యంగా ఉండాలని, ఏ కష్టం వచ్చినా మేమందరం అందుబాటులో ఉంటామని చెల్లుబోయిన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ ఉపాధ్యక్షుడు ఎండీ హమీద్ భాషా, రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ ఎస్కే నిజాం, జిల్లా వక్ఫ్ బోర్డ్ మాజీ డైరెక్టర్ షట్టర్ భాషా, జిల్లా కార్యదర్శి మస్తాన్ బేగ్, నగర అధ్యక్షుడు ఎండీ ఖాన్ బాబు, నగర అధికార ప్రతినిధి షబ్బీర్, మదీనా భాషా, పలువురు మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పది విద్యార్థులకు స్టడీ మెటీరియల్ తయారు చేసిన సోషల్ ఫోరమ్..

### - ఆవిష్కరించిన డీఈఓ



**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 3:** ఆంధ్రప్రదేశ్ సోషల్ స్టడీస్ ఫోరం తూర్పు గోదావరి జిల్లా శాఖ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థుల కోసం తయారు చేసిన సాంఘిక శాస్త్రం స్టడీ మెటీరియల్ ను జిల్లా విద్యాశాఖాధికారి కే వాసుదేవరావు సోమవారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. స్టడీ ఫోరమ్ జిల్లా అధ్యక్షుడు దువ్వూరి సర్వేశ్వరరావు ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హుకుంపేట సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు పీఎల్ ఫణి కుమార్ తయారు చేసిన మెటీరియల్ విద్యార్థులకు ఎంతో ఉపాయుక్తం అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయ సంఘం రాష్ట్ర సహాధ్యక్షుడు కోలా సత్యనారాయణ, జిల్లా అధ్యక్షుడు కేవీ రమణారావు, ఎస్ఎల్ వీ రమేష్, జీ ప్రమీల రాణి పాల్గొన్నారు.

# వ్యక్తి మృతికి కారణమైన హాస్పటల్ పై చర్యలకు డిమాండ్



**జగ్గంపేట (మనసులో మాట) నవంబరు 3:** జగ్గంపేటకు చెందిన రామచంద్ర హాస్పిటల్ లో గండేపల్లి మండలం పీ నాయకంపల్లి గ్రామానికి చెందిన వ్యక్తి ఆనారోగ్యం తో హాస్పిటల్ లో జాయిన్ అవ్వగా డాక్టర్ నిర్లక్ష్యంతో ఆయన అందుబాటులో లేకుండా సిబ్బందితో వైద్యం చేయించడం వలన వైద్యం వికటించి వ్యక్తి మృతి చెందడం జరిగింది.ఈ విషయాన్ని పి.జి.ఆర్ ఎస్ లో ఫిర్యాదు చేయగా అడిషనల్ డి.ఎం.హెచ్.ఒ హాస్పిటల్ పై విచారణ చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా పులి ప్రసాద్ మాట్లాడుతూ ఒక వ్యక్తి మరణానికి కారణమైన హాస్పటల్ పై తక్షణమే చర్యలు తీసుకోవాలని, మరల ఇలాంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా సౌత్ ఇండియా జనరల్ సెక్రటరీ పులి ప్రసాద్ డిమాండ్ చేశారు.



# మానవ మనుగడకు చెట్లే ఆధారం

### 108 మొక్కలు నాటిన మంత్రి సుభాష్

**రామచంద్రపురం(మనసులో మాట) నవంబర్ 3..** మానవ మనుగడకు చెట్లే ఆధారమని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. పట్టణం లోని శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత అగస్తేశ్వర స్వామి ఆలయం ఎదురుగా ఉన్న నందివాడ సత్యనారాయణరావు ఉద్యానవనములో సోమవారం కార్తీక మాసం సందర్భంగా మంత్రి సుభాష్ చేతుల మీదుగా 108 మారేడు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ సమాజంలో ప్లాస్టిక్ వినియోగం పెరిగి వాతావరణ కాలుష్యం ఏర్పడుతుందన్నారు. నాటిన మొక్కలు పెరిగి పెద్దవి అయ్యేంతవరకు తగిన సంరక్షణ చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, మున్సిపల్ కమిషనర్ రాజు, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, ఎస్ కే పి పి ట్రస్ట్ చైర్మన్ సలాది నాయుడు,శ్రీ అగస్త్య స్వామి దేవాలయం ట్రస్ట్ చైర్మన్ గణేష్ శర్మ, కంచుమర్తి బాబురావు, దంగేటి గౌరీ శంకర్, కవల నానాజీ, అంకం శ్రీనివాస్ పలువురు భక్తుల పాల్గొన్నారు. అనంతరం 2026 సంవత్సరానికి గాను రూపొందించిన క్యాలెండర్ ను మంత్రి సుభాష్ చేతుల మీదుగా ఆవిష్కరించారు.

# కార్తీక శోభతో ఆధ్యాత్మిక వైభవం..



**పిఠాపురం,(మనసులో మాట) నవంబరు 3:** పవిత్ర కార్తీక మాసాన్ని పురస్కరించుకుని కాకినాడ జిల్లాలోని చారిత్రాత్మక శివాలయం పిఠాపురం పాదగయ క్షేత్రం భక్తులతో కిటకిటలాడింది, త్రిగయా క్షేత్రాలలో ఒకటిగా ప్రసిద్ధిగాంచిన పాదగయ క్షేత్రం కి జిల్లా, రాష్ట్ర నలుమూలల నుండి సోమవారం భక్తులు విచ్చేశారు. తెల్లవారుజాము నుండి భక్తులు పాదగయ పుష్కరిణికి చేరుకున్నారు. పవిత్ర స్నానాలు ఆచరించి అరటి దొప్పలలో కార్తీక దీపాలను వెలిగించి కుక్కుటేశ్వర స్వామి వారికి సమర్పించారు. కార్తీక మాసంలో శివకేశవులకు దీపారాధన చేయడం వల్ల సకల పాపాలు తొలగి మోక్షం లభిస్తుందని ప్రతీతి. పాదగయ పుష్కరిణి ఆవరణలో గల నందీశ్వరుడు మరియు శివలింగాలకు మహిళలు అభిషేకాలు నిర్వహించారు. అధిక సంఖ్యలో విచ్చేసిన భక్తులకు ఎటువంటి అపాయం కలగకుండా పోలీసు బందోబస్తు నిర్వహించారు.

# కాలిన గాయాలతో బాధపడుతున్న బాలుడికి టీం మణికర్ణిక ఆర్థిక సహాయం



**జగ్గంపేట (మనసులోమాట) నవంబరు 3 :** కిర్లంపూడి మండలంలోని బూరుగుపూడి గ్రామానికి చెందిన ఐదేళ్ల బాలుడు సాయి దత్త కాలిన గాయాలతో బాధపడుతున్న నేపథ్యంలో అతనికి మెరుగైన వైద్యం అందించేందుకు మణికర్ణిక యువజన సంఘం ముందుకొచ్చింది.దాతల నుండి విరాళాలు సేకరించి 55,000 చెక్ రూపంలో,5,000 నగదు రూపంలో మొత్తం రూ.60,000 ఆర్థిక సహాయాన్ని బూరుగుపూడి గ్రామ సర్పంచ్ పాఠంశెట్టి రవి సమక్షంలో బాలుడి తల్లి వరలక్ష్మికి అందజేశారు.ఈ సందర్భంగా మణికర్ణిక సంస్థ వ్యవస్థాపకురాలు గున్నాబత్తుల పూజా అనూష మాట్లాడుతూ బాబుకు సహాయం చేయడానికి మానవతా దృక్పథంతో ముందుకు వచ్చిన ప్రతిదాతకు మా హృదయపూర్వక ధన్యవాదాలు మరియు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము అని తెలిపారు.అలాగే గ్రామ సర్పంచ్ పాఠంశెట్టి రవి మాట్లాడుతూమణికర్ణిక యువజన సంఘం చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయ మైనవని ఈ టీం యువతకు ఆదర్శంగా నిలుస్తోంది అని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో మణికర్ణిక ఉపాధ్యక్షుడు మొగలంక శ్రీనివాస్, సభ్యులు స్వామి మరియు రమేష్ పాల్గొన్నారు.

# వైసిపి నాయకుల అబద్ధపు ప్రచారాలు మానుకోవాలి

### టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వర్మ వైసిపి నాయకులకు హెచ్చరిక



**కాకినాడ (మనసులో మాట), నవంబరు 3:** కన్నబాబు గారు రామాయణం భారతం చాలా చక్కగా చెప్పుతున్నారని, శాఖ మంత్రిగా మీరు, సీఎంగా జగన్మోహన్ రెడ్డి రాష్ట్రానికి ఏం వెలగబెట్టారో చెప్పాల నిటిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ,పిఠాపురం టిడిపి ఇంఛార్జి ఎస్ వీ ఎస్ వర్మ ప్రశ్నించారు. సోమవారం జిల్లా టీడీపీ కర్యాలయం లో నిర్వహించిన విలేకరుల సమావేశం లో అయన మాట్లాడారు. రాష్ట్రములో విపత్తుల సమయంలో జగన్ ఎప్పుడైనా పర్యటించాడాని,గాలిలో తిరగడం తప్ప మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డికి ఏమీ తెలియదు నాయనాజగన్మోహన్ రెడ్డికి ఏమీ తెలియదని విమర్శలు చేశారు.కష్టం వస్తే చంద్రబాబు 5 నిమిషాల్లో అక్కడ ఉంటారని,గత టిడిపి ప్రభుత్వం లో వరికి ఇచ్చే నష్టపరిహారం 20 వేలు ను మీ ప్రభుత్వంలో 15 వేలు చేసింది ఎవరని ప్రశ్నించారు. బీమాకు ప్రీమియం కట్టామని గతంలో అబద్దాలు చెప్పారని,చంద్రబాబు అసెంబ్లీలో ప్రశ్నిస్తే 590 కోట్లు ఇచ్చింది మీ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు.డబ్బులు ఇవ్వకుండానే జీవో ఇచ్చిన ఘనత మీదని,మీ ప్రభుత్వంలో ఐదు ప్రకృతి విపత్తులు సమయం లో 60 లక్షలు ఎకరాల్లో పంట నాశనం అయిందని,30 వేల కోట్లు రైతుల నష్టపోతే మీరు ఇచ్చింది కేవలం 2 వేలు కోట్లు మాత్రమేనన్నారు.మొంథా తుఫాన్ ఇన్ పుట్ సబ్సిడీ 25వేలు చంద్రబాబు ఇస్తారని, మీ ప్రభుత్వంలో 48 లక్షలు మెట్రిక్ టన్నులు ధాన్యం కంటే ప్రస్తుతం 55.79 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొంటున్నామని వర్మ తెలిపారు.మీరు పెట్టిన 1600 కోట్లు ధాన్యం బకాయిలు చంద్రబాబు ఇచ్చారని, మీరు అధికారంలో ఉన్నప్పుడు ధాన్యం కొన్న ఏడాది తర్వాత డబ్బులు ఇచ్చేవారని గుర్తు చేసారు. ఇప్పుడు 48 గంటల్లో రైతులకు ఇస్తున్నామని, ఏ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందో ప్రజలు అర్థం చేసుకుంటున్నారన్నారు. గత ప్రభుత్వంలో కేంద్రం ఇచ్చిన డబ్బులతో కలిపి రైతు భరోసా 13,500 ఇస్తే ఇప్పుడు చంద్రబాబు 20 వేలు ఇస్తున్నారని,కౌలు రైతులకు కూడా కార్డులు ఇస్తున్నామన్నారు. మాజీ మంత్రి కన్నబాబు మాట్లాడింది కరెక్ట్ కాదనిఏలేరు కింద ఉన్న నియోజకవర్గాలు పంట నష్టపోవడానికి జగన్ కారణమని,ఏలేరు పేజ్ 2ఆధునీకరణ రద్దు చేసింది జగన్ కాదని కన్నబాబు చెప్పగలరా ని డిమాండ్ చేసారు.మీ ప్రభుత్వంలో 1788 కోట్లు ఫీజు రియంబర్స్మెంట్ నిధులు బకాయిలు పెట్టారని అధికారంలోకి వచ్చిన తరువాత చంద్రబాబు వాటిని విడుదల చేసి పది లక్షల మంది విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇప్పించారన్నారు. ప్రభుత్వం ప్రజా సంక్షేమంతో ముందుకు వెళుతుంటే జగన్ టీం వాటిని డైవర్ట్ చేస్తున్నారని,మొంథా తుఫాన్ వలన అలెర్ట్ అయితే ప్రాణ నష్టం జరగకుండా చంద్రబాబు ప్రభుత్వం అప్రమత్తం అయిందన్నారు.ప్రభుత్వాన్ని అప్రతిష్ట పాలు చేయాలని దురుద్దేశంతో వైసీపీ ప్రభుత్వం యూ ఉందని, సమయం ఏదైనా చంద్రబాబు నిమిషంలో ఫీల్డ్ లో దిగాడని, జగన్ మాత్రం ప్యాలెస్ లో కూర్చున్నారని విమర్శలు గుప్పించారు. వైసీపీ నేత జగన్ ఇప్పటివరకు ప్యాలెస్ నుండి ఎందుకు బయటకు రాలేదో చెప్పాలని,కష్టంలో ఉన్నప్పుడు బయటకు వచ్చే వాడే నిజమైన రాజకీయ నాయకుడన్నారు. జగన్మోహన్ రెడ్డి,చంద్రబాబుకు జగన్ అభినందనలు తెలపాలని వర్మ కోరారు.

# అన్నా క్యాంటీన్ లో పేదలకు ఉచిత అన్నదానం



**జగ్గంపేట (మనసులోమాట) నవంబరు 3:** స్థానిక కాకినాడ రోడ్ లోని ఎన్టీఆర్ స్మారక మందిరం వద్ద గత నాలుగు సంవత్సరాలుగా జగ్గంపేట శాసనసభ్యుడు జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ కు ఈ వారం జగ్గంపేట కు చెందిన స్వర్గీయ డాక్టర్ గోలి సత్య కృష్ణ జ్ఞాపకార్థం వారి శ్రీమతి గోలి సూర్యకుమారి, కుటుంబ సభ్యులుఆర్థిక సహాయంతో పేదలకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు,జగ్గంపేటమండల టిడిపి అధ్యక్షుడు జీనుమణి బాబు హాజరై పేదలకు అన్నం వడ్డించారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ గత నాలుగున్నర సంవత్సరాలుగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ లో గోలి సూర్యకుమారి ఆర్థిక సాయంతో ఈ వారం అన్న క్యాంటీన్ లో పేదలకు అన్నదానం నిర్వహించామని, తొందరలోనే జగ్గంపేటలో ప్రభుత్వ అన్న క్యాంటీన్ ఏర్పాటు అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, మండల టిడిపి అధ్యక్షుడు జీనుమణి బాబు, రాష్ట్ర ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు, దేవరపల్లి మూర్తి, టిడిపి యువనేత పాలచర్ల నాగేంద్ర చౌదరి, పాండ్రంగి రాంబాబు, సిద్ధ రామ్ పవన్ కుమార్ మండపాక అప్పన్న దొర, పీల మహేష్, ఎండి కాజా, వెలిశెట్టి బుజ్జి, రీస్ రమణ, నకిరేడ్డి సూర్యావతి, యల్లమిల్లి సీఎం, అల్లు అంజిబాబు, గంటా రమణ, మారిశెట్టి గంగ, చేలికాని హరిగోపాల్, తోట అనిల్, వాన శెట్టి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా రంగవల్లుల పోటీ

### -సిటీ నియోజకవర్గ స్థాయిలో ఉన్నత పాఠశాలల విద్యార్థినులకు..



**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 3:** రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గ స్థాయిలో ఉన్నత పాఠశాలల విద్యార్థినులకు రంగవల్లుల పోటీ నిర్వహించారు. సోమవారం ఉదయం స్థానిక ఎస్ కేవీటీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఈ పోటీలు నిర్వహించారు. పోటీల్లో ముగ్గురు విజేతలను అర్బన్ రేంజ్ డీఐ బీ దిలీప్ కుమార్ ప్రకటించారు. ప్రథమ స్థానాన్ని పీ తేజస్విని (ఎస్ కేవీటీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల), ద్వితీయ స్థానాన్ని సీహెచ్ దీపాంజలి జలి (సుంకర భాస్కరరావు నగర పాలక సంస్థ ఉన్నత పాఠశాల, గాంధీపురం-2), తృతీయ స్థానాన్ని కే ఐజాక్ కుమార్ (సిటీ మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాల). ఈ కార్యక్రమంలో ఎస్ కేవీటీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎంవీఎం సుబ్రహ్మణ్యం, ఆనంద నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఏ మల్లేశ్వర రావు, ఉపాధ్యాయులు రత్తయ్య, జేవీవీ సుబ్బారావు, అబ్దుల్ కరీమ్ పాల్గొన్నారు.

# సీఎంహెచ్ టైమ్స్ పాఠశాల వారపత్రిక ఆవిష్కరణ

### -ఒక విద్యార్థిచే రూపొందించబడిన పత్రిక - నగరంలో మొట్ట మొదటి పాఠశాల వారపత్రిక ఇదే!



**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 3:** స్థానిక వంకాయల వారి వీధిలో గల సిటీ మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాల (సీఎంహెచ్) విద్యార్థి కే శామ్యూల్ ప్రవీణ్ ఆధ్వర్యంలో రూపొందించబడిన సీఎంహెచ్ టైమ్స్ వారపత్రికను ఆ వార్డు మాజీ కార్పొరేటర్, పాఠశాల పూర్వ విద్యార్థి మాటూరి రంగారావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రంగారావు మాట్లాడుతూ నగరంలోని ఒక పాఠశాలకు చెందిన విద్యార్థి పాఠశాల వార పత్రికను ప్రారంభించడం ఇదే మొదటి సారి అని, అందుకు ఆ విద్యార్థి శామ్యూల్ ని అభినందిస్తున్నట్లు తెలిపారు.. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పీ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంచడానికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. శామ్యూల్ ప్రవీణ్ ఎంతో ఆసక్తితో పాఠశాలలో నిర్వహించబడే అనేక కార్యక్రమాలను ఒక వార పత్రికగా రూపొందించడానికి ఆసక్తి చూపాడని, ఇకపై ప్రతివారం పాఠశాలలో జరిగే కార్యక్రమాలు, విద్యార్థుల ప్రతిభకు సంబంధించిన అంశాలను ఈ వార పత్రికలో పొందుపరుస్తామన్నారు. ఇదే పాఠశాల విద్యార్థిగా, పాఠశాల ప్రారంభించిన తొలి నాళ్లలో చదువుకున్న మాజీ కార్పొరేటర్ మాటూరి రంగారావు చేతుల మీదుగా ఈ వార పత్రిక ప్రారంభం కావడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో 22వ వార్డు ఇన్చార్జి శెట్టి జగదీష్, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్పర్సన్ ఏ శ్రీదేవి, రాజమండ్రి రైజింగ్ అడ్మిన్, ప్రముఖ వ్యాపారవేత్త మాటూరి సిద్ధార్థ, ఎం నారాయణ రావు, విద్యార్థులు పాల్గొన్నారు

# లయన్స్ క్లబ్ ప్రతినిధులకు ఎమ్మెల్యే దాట్ల అభినందనలు



**తాళ్ళరేవు (మనసులో మాట), నవంబరు 3:** అభాగ్యునికి గృహ యోగం కల్పించిన తాళ్ళరేవు లైన్స్ క్లబ్ సభ్యులను ముమ్మిడివరం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు అభినందించారు. సోమవారం ఆయన జెల్లావారి పేటలోని అభాగ్యుడు నేరేడుమిల్లి ఏడుకొండలు గృహాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కొప్పిశెట్టి లక్ష్మయ్య బ్రహ్మార్పణ పథకం ద్వారా అందించే ఉచిత క్యారేజీని ఏడుకొండలకు అందజేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పేద ప్రజలకు తాళ్లరేవు లైన్స్ క్లబ్ చేస్తున్న సేవలు ప్రశంసనీయమన్నారు. ఎటువంటి ఆదరణ లేని అభాగ్యులకు ప్రతిరోజు భోజన సౌకర్యం కల్పించడంతోపాటు రూ. 3 లక్షలతో గృహాన్ని నిర్మించడం అభినందనీయమన్నారు. లైన్స్ క్లబ్ సభ్యులందరినీ ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు ధూళిపూడి వెంకటరమణ, మండల సర్పంచుల సమాఖ్య అధ్యక్షుడు టిల్లపూడి నాగేశ్వరరావు, నాయకులు నడింపల్లి వినోద్, వాడ్రేవు వీరబాబు, వాకపల్లి చిరంజీవి, విత్తనాల కరిమల స్వామి, బందారు దొరబాబు, మహేశ్వరి, లయన్స్ క్లబ్ ప్రతినిధులు పొన్నాడ పేరయ్య రాజు, పెనుమళ్ళ నరేంద్ర రెడ్డి, కోశాధికారి కట్టా ఆదినారాయణ, జీ ఈ టీ బిల్లకుర్తి శ్రీనివాస్ రెడ్డి, చోడే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



### కాకినాడ కలెక్టర్

# సగలి కుమారుడు బారసాల

### కార్యక్రమంలో పాల్గొన్న ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ అనపర్తి శాసనసభ్యుడు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి

**కాకినాడ ( మనసులో మాట) నవంబర్ 3:** కాకినాడలో జిల్లా కలెక్టర్ మేజిస్ట్రేట్ షణ్మోహన్ సగిలి కుమారుడు భైరవ్ బారసాలకార్యక్రమ మహోత్సవానికి అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణా రెడ్డి తో కలిసి హాజరై శాసనసభ్యురాలు వరుపుల సత్య ప్రభ రాజా బాబు ని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ దంపతులు ఇరువురు ఎమ్మెల్యేలకు కృతజ్ఞతలు తెలిపారు.

# భారత మహిళా జట్టు ప్రపంచ కప్ సాధించడం గర్వకారణం..

- 'రాజమహేంద్రి' విద్యార్థినుల భారీ ర్యాలీ.. సంబరాలు
- జయహో... జయ జయహో భారత నారి అన్న రాజమహేంద్రి మహిళా కళాశాల విద్యార్థినులు



**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 3:** భారత మహిళా జట్టు ఎంతో ప్రతిష్ఠాత్మకమైన ప్రపంచ కప్ గెలవడం చారిత్రాత్మకమని, దేశంలో ఉన్న మహిళలందరూ వారి విజయాన్ని చూసి గర్వపడుతున్నారని రాజమహేంద్రి విద్యా సంస్థల ఛైర్మన్ డాక్టర్ టీకే విశ్వేశ్వరరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. భారత మహిళల జట్టు వరల్డ్ కప్ గెలిచిన సందర్భాన్ని పురస్కరించుకుని రాజమహేంద్రి డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థినులు కళాశాల వద్ద నుంచి స్థానిక గోకవరం బస్టాండు వద్ద గల అంబేద్కర్ విగ్రహం వరకు జాతీయ జెండాలతో ర్యాలీ నిర్వహించి అక్కడ సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి కళాశాల ఛైర్మన్ డాక్టర్ టీకే విశ్వేశ్వరరెడ్డి, డైరెక్టర్ తేతలి సత్య సౌందర్య ముఖ్య అతిథులుగా విచ్చేశారు. టీకే విశ్వేశ్వర రెడ్డి మాట్లాడుతూ భారత మహిళా జట్టు ప్రపంచ కప్‌లో పోరాటం చేసి సౌత్ ఆఫ్రికాతో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో విజయం సాధించడం అందరికీ స్ఫూర్తి దాయకమని కొనియాడారు. నేడు మహిళలు అన్ని రంగాల్లో ముందడుగు వేస్తున్నారనడానికి ఇదే నిదర్శనమన్నారు. విమానాలు నడిపే పైలట్లుగా, రైళ్లు నడిపే లోకో పైలట్లుగా, ఆటో డ్రైవర్లుగా కూడా తాము సాధించలేనిది ఏదీ లేదన్నట్టుగా కుటుంబాన్ని ముందుకు నడిపించడానికి అన్ని విధాలుగా ముందుకు సాగుతున్నారన్నారు. గెలిచిన భారత జట్టుకి బీసీసీఐ రూ.51 కోట్లు ప్రైజ్ మనీగా ప్రకటించడం జరిగిందని, వారి విజయాన్ని చూసి ప్రపంచమంతా గర్వపడుతోందన్నారు. ప్రపంచ మేధావి, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మహిళలకు ఇచ్చిన స్వేచ్ఛ వల్లనే ఇది సాధ్యమైందన్నారు. ఇదే స్ఫూర్తితో రానున్న రోజుల్లో మరిన్ని విజయాలు సాధించడానికి మహిళా జట్టుకి శుభాకాంక్షలు తెలిపారు. తేతలి సత్య సౌందర్య మాట్లాడుతూ ఇండియా మహిళా జట్టు ఆల్ రౌండర్ గా అన్ని జట్లతో పోరాటం చేసి వరల్డ్ కప్‌ని సాధించడం గర్వకారమన్నారు. తమ కళాశాలలో విద్యార్థినులను కూడా ఆల్ రౌండర్లుగా తీర్చిదిద్దుతున్నామని, ఏ రంగమైనా మహిళలు తమను తాము నిరూపించుకునేలా చేయడమే తమ లక్ష్యమన్నారు. దీనికి ముందుకు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎంకేఎస్ ప్రసాద్, ఎన్ఎస్ఎస్ పీఓ దంటు వీర వెంకటరావు, కళాశాల అధ్యాపకులు జ్యోతిర్మయి, అనూష, శుభదేవి, కీర్తి, అధ్యాపకేతర సిబ్బంది వీరస్వామి, శాంతి, నాగమ్మ, కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

### సీనియర్ సిటిజన్స్ కేసులను

# త్వరితంగా పరిష్కరించాలి

### కాకినాడ జిల్లా సీనియర్ సిటిజన్స్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు బుద్ధరాజు సత్యనారాయణరాజు



**కాకినాడ (మనసులో మాట) నవంబర్ 3:** న్యాయస్థానాలలో పెండింగ్లో ఉన్న సీనియర్ సిటిజన్స్ కేసులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించడానికి న్యాయస్థానాలు కృషి చేయాలని కోరుతూ కాకినాడ జిల్లా సీనియర్ సిటిజన్స్ ఆర్గనైజేషన్ తీర్మానించింది. స్థానిక బోట్ క్లబ్ గ్రంథాలయం వద్ద కాకినాడ జిల్లా సీనియర్ సిటిజన్స్ ఆర్గనైజేషన్ కార్యవర్గ సమావేశం సంఘ అధ్యక్షులు బుద్ధరాజు సత్యనారాయణ రాజు అధ్యక్షతన జరిగింది .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవిత చరమాంకంలో రక్షణ లేకుండా కనీసం మానసిక ప్రశాంతత లేకుండా సీనియర్ సిటిజన్స్ జీవిస్తున్నారని అన్నారు. వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను పట్టించుకోని పిల్లలకు వారి ఆస్తులను అనుభవించే హక్కు లేదని సుప్రీంకోర్టు కూడా స్పష్టం చేసింద న్నారు. బిడ్డల నిరాదరణకు గురయ్యే తల్లిదండ్రులకు 2007లో ప్రభుత్వం తీసుకొచ్చిన తల్లిదండ్రుల సంరక్షణ ,పోషణ చట్టం అండగా నిలుస్తుందని కూడా సుప్రీంకోర్టు పేర్కొందన్నారు. న్యాయవాది యనమల రామం మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్ కేసులను ఆరు నెలల లోపు పరిష్కరించాలని సుప్రీంకోర్టు పేర్కొందని అన్నారు. ప్రధాన కార్యదర్శి అడబాల రత్న ప్రసాద్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాలలో విశ్రాంతి జీవనంలోని సీనియర్ సిటిజన్స్ కు రిక్రియేషన్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నందున వాటి నిర్మాణానికి కాకినాడ అర్బన్ మరియు రూరల్ శాసనసభ్యులు చొరవ చూపాలని కోరారు. సంఘ గౌరవ అధ్యక్షులు గోపాల నరసరాజు మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్ సంఘ ఆర్గనైజేషన్ తరపున 2026 సంవత్సర పాకెట్ డైరీ ని ప్రచురించనున్నట్లు తెలిపారు. కోరమండల్ ఇంటర్నేషనల్ విశ్రాంతి ఉద్యోగి పి. పార్థసారథి కార్యవర్గ సభ్యునిగా ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో బి. కృష్ణమూర్తి ,కే. శ్రీ రామ రాజు, ఎం .బాపిరాజు, ఎంవి వీరభద్ర స్వామి, ప్రసాద్ నాయుడు, వి ఎల్ సూర్యనారాయణ రాజు, అడబాల సత్యనారాయణ, రేలంగి బాపిరాజు, డి. రామచంద్ర రాజు, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## విశ్రాంతి భవనాన్ని ప్రారంభించిన సత్యం, మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీదేవి

**రామచంద్రపురం(మనసులో మాట)నవంబర్ 3:** స్థానిక ఏరియా ఆస్పత్రిలో నిర్మించిన రోగుల విశ్రాంతి భవనాన్ని సత్యంవాసంశెట్టి ఫౌండేషన్ ఛైర్మన్ వాసంశెట్టి సత్యం, పురపాలక సంఘం ఛైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవిలు సోమవారం ప్రారంభించారు. తన తల్లిదండ్రుల జ్ఞాపకార్ధం ఆస్పత్రికీ వచ్చే రోగుల కోసం విశ్రాంతి భవనాన్ని నిర్మించిన రిటైర్డ్ లైన్ ఇన్ స్పెక్టర్ అబ్దుల్ కరీం ను వాసంశెట్టి సత్యం, గాదంశెట్టి శ్రీదేవీలు అభినందించారు. సామాజిక సేవలో ముందుండే అబ్దుల్ కరీంను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. గతంలో కూడ కరీం రామచంద్రపురం పట్టణంలోని ముస్లీంల శ్మశాన వాటికను అభివృద్ధి చేయడంతో పాటు ఉర్దూ పాఠశాలలో వంటగది, ఉర్దూ పాఠశాల భవనాన్ని నిర్మించి ఎందరికో మార్గదర్శకులుగా నిలిచారని కొనియాడారు. తమ ఉన్నతికి కన్నవాళ్ళు పడ్డ కష్టానికి కొంతవరకైనా రుణం తీర్చుకునే ప్రయత్నం చేయాలంటారు పెద్దలు. అదే బాటలో అబ్దుల్ కరీం పయనిస్తూ తమ తల్లిదండ్రులపై ఉన్న ప్రేమను చాటుకోవడానికి వారి జ్ఞాపకార్ధం సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో 10వ వార్డు కౌన్సిలర్ అమ్మాజీ, గాదంశెట్టి శ్రీధర్, గడి గోవింద్, తదితరులు పాల్గొన్నారు.

### కాలువ గట్టు భూమి ఆక్రమణపై
## రీ సర్వే నిర్వహించాలని వినతి



**కాకినాడ (మనసులో మాట) నవంబర్ 3:** సామర్లకోటలోని ప్రాచీన శ్రీ మాండవ్య నారాయణ స్వామి వారి ఆలయం పక్కన గల నీటిపారుదల శాఖకు చెందిన కాలవ గట్టు భూమి ఆక్రమణలపై తాను ఇచ్చిన ఫిర్యాదును అనుసరించి రీ సర్వే పనులు సరిగ్గా చేయలేదని వెంటనే మరలా రీసర్వే నిర్వహించి ఆ భూమిని ఆక్రమణల బారి నుండి రక్షించాలని కోరుతూ సామర్లకోటకు చెందిన రైతు నాయకుడు బిక్కిన శ్రీ రంగనాయకులు, సామర్లకోటలోని భీమవరం ప్రాంతానికి చెందిన గ్రామ రైతులు సోమవారం కాకినాడలోని జిల్లా కలెక్టర్ కార్యాలయం నిర్వహించే పీజీఆర్ఎస్ కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు. దీనికి సంబంధించి వివరాలను బిక్కిన శ్రీ రంగనాయకులు అధికారులకు వివరించారు. తాను నెల రోజుల క్రితం కాలువ గట్టు వద్ద ఉన్న నీటిపారుదల శాఖకు చెందిన 60 సెంట్ల భూమి సమీపంలో ఉన్న రియల్ ఎస్టేట్ వ్యాపారులు కబ్జా చేసి కట్టడాలు నిర్మించి బహిరంగ విక్రయాలు జరిపి సొమ్ము చేసుకున్నారన్నారు. ఈ విషయంపై తాను ఫిర్యాదు ఇచ్చామని నీటిపారుదల అధికారులు ఆక్రమణదారుల ప్రలోభాలకు లొంగి ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తున్నా వారికి అనువుగా నివేదికలు ఇచ్చారన్నారు. కావున ఈ ఆక్రమణ విషయంపై పూర్తిస్థాయిలో తిరిగి రీ సర్వే నిర్వహించి నీటిపారుదల భూమిని ఆక్రమణల చెర నుండి విడిపించాలని రంగనాయకులు కోరారు. అయితే అప్పుడు సర్వే చేసినప్పుడు రైతులకు కనీసం సమాచారం ఇవ్వకుండా రహస్యంగా ఈ సర్వే నిర్వహించారన్నారు. తక్షణమే అందరి సమక్షంలో పూర్తిస్థాయి విచారణ, రీ సర్వే నిర్వహించి నీటి పారుదల శాఖకు చెందిన భూమిని కబ్జాదార్ల నుండి రక్షించాలని రంగనాయకులు, గ్రామ రైతులు కలెక్టరేట్లో అధికారులకు విన్నవించుకున్నారు.

## మహిళకు రూ.20 వేలు ఆర్థిక సహాయం చేసిన మంత్రి సుభాష్



**కాజులూరు (మనసులో మాట) నవంబర్ 3 :** అనారోగ్య సమస్యతో బాధపడుతున్న ఒక మహిళకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సోమవారం రూ.20 వేలు ఆర్థిక సాయం చేసి అండగా నిలిచారు. వివరాల్లోకి వెళితే రామచంద్రపురం నియోజకవర్గం కాజులూరు మండలం చేదువాడ గ్రామానికి చెందిన ఇళ్ల నాగమణి అనే మహిళకు ఇటీవల రోడ్డు ప్రమాదంలో ఏ విధంగా గాయపడడం తో కాలు విరిగింది. ఆమె ఆర్థిక, అనారోగ్య పరిస్థితిని స్థానిక కూటమి పార్టీ నాయకులు మంత్రి సుభాష్ దృష్టికి తీసుకువచ్చారు. తక్షణం స్పందించిన మంత్రి వైద్య ఖర్చులు నిమిత్తం రూ.20 వేలు చెక్కును సహాయంగా అందించి త్వరగా కోలుకోవాలని అన్నారు. మంత్రి సుభాష్ మానవత్వానికి, మంచి మనసుకు ఆమె కుటుంబ సభ్యులు, కూటమి పార్టీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు రెడ్డి శేషారావు సత్యనారాయణ స్థానిక నాయకులు పాల్గొన్నారు.

### అర్జీ పరిష్కారంలో అలసత్వం వహిస్తే
# కఠిన చర్యలు తప్పవు
**- జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ -**



**అమలాపురం (మనసులో మాట) నవంబరు 3:** అర్జీల పరిష్కారంలో అలసత్వం వహిస్తే అధికారులపై కఠిన చర్య లు తప్పవని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ హెచ్చరిం చారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ లో ప్రజల నుంచి సుమారుగా 270 అర్జీలు స్వీకరించిన అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పీజీఆర్ఎస్ అర్జీదారుల తో సంబంధిత అధికారులు నేరుగా మాట్లాడాలని చెప్పారు. సరైన విధంగా ఎండార్స్మెం ట్లు ఇవ్వాలని, అర్జీదారుల తో అధికారుల ప్రవర్తన విషయంలో మంచి అభిప్రాయంఏర్పడే విధంగా చిత్తశుద్ధి, క్రమశి క్షణతో పనిచేయాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కు హాజరైన అర్జీదారులకు సంతృప్తికర పరిష్కారం లభించేలా కృషి చేయాలని అధికారులకు జిల్లా కలెక్టర్ సూచించారు. మార్గదర్శకాలు పాటించడంలో ప్రవర్తన వరంగా కొందరు అధికారులలో లోపాలు కనిపిస్తున్నా యని వీటిని సరిదిద్దుకోవాలని లేని పక్షంలోకఠిన చర్యలు తప్పవని హెచ్చరిం చారు. ఫిర్యాదుల ఆడిటింగ్ సక్రమంగా పూర్తిచేయాలని, సమస్య పరిష్కార అధికారి గ్రీవెన్స్ రెడ్రెస్సల్ అథారిటీ స్వయంగా ఎండార్స్మెంట్ ఇవ్వాలని చెప్పారు. అర్జీ దారుల నుంచి వచ్చిన ప్రతి ఫీడ్ బ్యాక్ ను నిశితంగా పరిశీలించి సంబంధిత అధికారికి సూచనలు చేయాలన్నారు .రాష్ట్ర ప్రభుత్వ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వర్తిస్తున్న పీజీఆర్ఎస్ కార్యక్రమానికి గైర్హాజరైన అధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు. పిజిఆర్ యస్ లో అందిన ప్రతి అర్జీకి పారదర్శకత, నాణ్య తతో పరిష్కారం చూపాలన్నారు ప్రజా సమస్యలు పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని నాణ్యమైన పరిష్కారం చూపాలన్నారు. అధికా రులు వారి వారి శాఖలకు సంబంధించిన అర్జీలను క్షుణంగా అధ్య యనం చేసి తమ సిబ్బంది ద్వారా నిర్ణీత గడువు లోపుగానే పరిష్కారం చూపాలన్నారు. ఒక్కోసారి ఫిర్యాదు పరిష్కారానికి కొంత సమయం అవసరం ఉన్నప్పుడు సంబంధిత విషయాన్ని ఫిర్యాదుదారులతో స్వయంగా అధికారులు మాట్లాడాలనిన్నారు. ఫిర్యాదులు తమ పరిధిలోనివి కానప్పుడు వెనువెంటనే సంబంధిత శాఖకు ఎండార్స్ చేసి పంపాలని, అర్జీలు రీఓపెన్ కాకుండా సమస్యలు పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టరు అదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టిని శాంతి, జిల్లా ఎస్పీ రాహుల్ మీనా,డిఆర్ఓ కె మాధవి డిపిఓ శాంత లక్ష్మి, డిఎల్ డిఓ లు రాజేశ్వరరావు వేణుగోపాల్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ సహాయ సంచాలకులు కే ప్రభాకర్, డీఈవో షేక్ సలీం భాష జిల్లా పౌర సరఫరాల అధికారి అడపా ఉదయ భాస్కర్ జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.


### హెచ్ఐవి ఎయిడ్స్ బాధితులకు ఐసిటిసి వాహన సేవలు
# మరింత కీలకం కానున్నాయి - కలెక్టర్



**అమలాపురం (మనసులో మాట) నవంబరు 3:** రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ద్వారా ముఖ్యంగా గ్రామీణ దూర ప్రాంతాల ప్రజలకు హెచ్ఐవి ఎయిడ్స్ సేవలందించుటకు మొబైల్ ఇంటిగ్రేటెడ్ కౌన్సెలింగ్ & టెస్టింగ్ సెంటర్ ఐసిటిసి వాహన సేవలు మరింత కీలకం కాను న్నాయని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ వెల్లడించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ నందు జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ రాష్ట్ర ఎయిడ్స్ వ్యాధి లో హెచ్ఐవి ఎయిడ్స్ నియంత్రణకు కొత్త సంచార ఐ సి టి సి వాహన సేవా వాహనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంచార ఐసిటిసి వాహనం ఇంటింటికి వెళ్లి కౌన్సెలింగ్, టెస్టింగ్ అవగాహన కార్యక్ర మాలను అందించనున్నదని తెలి పారు. ఈ చర్య ఎయిడ్స్ వ్యాధి నియంత్రణ ముందడుగు చర్యగా తేలికైన యాక్సెస్ సదుపాయా న్ని అందిస్తుందన్నారు. ఈ కార్యక్ర మాన్ని శు భారంభించుతూ ప్రజలకు వ్యాధి పై అవగాహన పెంచేందుకు ఈ వాహనం కీలక పాత్ర పోషిం చనున్నదన్నారు. ఈ సేవ ద్వారా ప్రజలకు స్వచ్ఛమైన, హెచ్ఐవి పరీక్షలు చేయించుకునే అవకాశం కల్పించి, ఎయిడ్స్ వ్యాధి వ్యాప్తిని తగ్గించడానికి సహాయపడుతుందన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధి కారి డాక్టర్ ఎం దుర్గారావు దొర మాట్లా డుతూ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ సమకూర్చిన సంచార హెచ్ఐవి కౌన్సిలింగ్ పరీక్ష కేంద్రాల కేంద్రాన్ని జిల్లాకు కేటాయించడం జరిగిందన్నారు. కోనసీ మ జిల్లాలో వైద్య కేంద్రాలకు దూరంగా ఉండి హెచ్ఐవి సర్వీసెస్ అందుకోలేని ప్రదే శాలకు మరియు హై రిస్క్ జనాభా ఉన్న ప్రదేశాలకు, పారిశ్రామిక కేంద్రాలలో పని చేస్తున్న వలస కూలీలకు జిల్లాలోని పాజిటివ్ తీవ్రత ఎక్కువగా ఉన్న గ్రామాలలో ఈ మొబైల్ ఐసిటిసి సంచార వాహనం సేవలందిస్తుందన్నారు. ఈ మొబైల్ ఐసిటిసి కేంద్రం దగ్గరలో ఉన్న వైద్య సిబ్బందితో మరియు స్వచ్ఛంద సేవా సంస్థ లతో ఇతర వాలంటీర్స్ వ్యవస్థతో కలిసి పనిచేస్తుందని ఈ కేంద్రంలో హెచ్ఐవి ఎయిడ్స్ కి సంబంధించిన సంపూర్ణ సమాచారాన్ని , కరపత్రాలు వీడియో ద్వారా ప్రజలకు అవగాహన కల్పించే నిమి త్తం నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ సంస్థ మరియు రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ కోనసీమ జిల్లాకు ఈ సంచార హెచ్ఐవి కౌన్సి లింగ్ , పరీక్షా కేంద్రాన్ని కేటాయించడం జరిగిందని, జిల్లాలో ఉన్న ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని హెచ్ఐవి బారిన పడకుండగా ప్రతి ఒక్కరు తెలుసుకొని జాగ్రత్త పడాలని ఆయన సూ చించారు. అదనపు డిఎం అండ్ హెచ్ ఓ సి హెచ్ వి భరత్ లక్ష్మి ప్రసంగిస్తూ ఈ సంచార హెచ్ఐవి కౌన్సి లింగ్, పరీక్ష కేంద్రంలో ఒక కౌన్సిలర్ ల్యాబ్ టెక్నీషియ న్ , అటెండర్ డ్రైవర్ ఉంటారని వారు ప్రతి రోజు హెచ్ఐవి టీవీ, సుఖ వ్యాధులపై అవగాహన కల్పిస్తారని ఆయనే తెలియజేశారు. ఈ సేవలో ఐసీటీసీ కౌన్సిలర్లు, పి పి టి సి టి కౌన్సిలర్లు కూడా నియమి తులుగా ఉండి, వ్యక్తిగత రహస్యత కు పూర్తి గౌరవం ఇవ్వబడుతుంద న్నారు. ఈ కార్యక్రమంలో డి సి హెచ్ ఎస్ డాక్టర్ కార్తీక్ , టెక్నికల్ నిపుణులు దిశ, క్లినికల్ సర్వీస్ ఆఫీసర్ ఏ బుజ్జి బాబు కాకినాడ అమలాపురం, ఎంవీ రథం రాజు, మానిటరింగ్ అండ్ ఎవల్యూషన్ ఆఫీసర్ దిశ , రామానాయుడు, క్లస్టర్ ప్రోగ్రాం ఆఫీసర్,జిల్లా ఎయిడ్స్ నియంత్రణ విభాగము సిబ్బంది , స్వచ్ఛంద సేవా సంస్థలు ఏఆర్టి ఐసిటిసి పేరెంట్ సపోర్ట్ సిబ్బంది పాల్గొన్నారు

# విద్య మనిషికి భూషణం
## సమాజానికి కీలకమైన ఆయుధం
### -4వ డివిజన్ ఎంపీపీ స్కూల్ ఆధునీకరణ పనులు ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి





**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 3:** విద్య మనిషికి భూషణమైతే, సమాజంలో అతి కీలకమైన ఆయుధం కూడా విద్యే అని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. స్థానిక 4వ డివిజన్ రాజేంద్ర నగర్లో రౌండ్ టేబుల్ ఇండియా సీఎస్ఆర్ నిధులు రూ. 9 లక్షలతో ఎంపీపీ పాఠాశాల ఆధునీకీకరణ పనులను ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు ప్రారంభించారు. ఈ సందర్భంగా తాడేపల్లిగూడెం పరిశీలకుడు నక్కా చిట్టిబాబు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభకు ఎమ్మెల్యే వాసు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పాఠశాల పరిస్థితిని నక్కా చిట్టిబాబు తన దృష్టికి తీసుకు రాగా తక్షణం పాఠశాలకు మరమ్మతులు చేపట్టాలని ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకువెళ్లినట్టు తెలిపారు. అయితే సాంకేతిక కారణాల వల్ల ఆ పనులు చేసేందుకు వీల్లేనందున తాను 'రౌండ్ టేబుల్ ఇండియా' సహకారాన్ని కోరగా వారు వెంటనే స్పందించి సదరు పాఠశాల శ్లాబ్ లీకేజీలు, మరుగు దొడ్ల అభివృద్ధి తదతర పనులను రూ. 9 లక్షలతో చేపట్టారని అభినందించారు. పాఠశాల అనేది ప్రతి ఒక్కరిదీ అన్నారు. అటువంటి దానికి సమస్య వస్తే ప్రతి ఒక్కరూ స్పందించి సహకారం అందించేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. తాను శాసన సభ్యుడిగా ఎన్నికైన తరువాత నగరంలో మూడు స్కూళ్లను ఉన్నత పాఠశాలలుగా మార్చామని గుర్తు చేశారు. మోరంపూడి స్కూల్లో తరగతి గదులు నిర్మించాలని రౌండ్ టేబుల్ ఇండియా వారిని కోరగా అందుకు వారు అంగీకరించడం సంతోషించదగిన విషయమన్నారు. అలాగే మరిన్ని పాఠశాలల అభివృద్ధికి సహకారం అందిస్తామని వారు హామీ ఇచ్చారని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తెలిపారు. గత పాలకులు పేదలకు ఉపయోగపడే కమ్యూనిటీ హాళ్లను సచివాలయాలుగా మార్చేశారని, అయితే కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత సదరు కమ్యూనిటీ హాళ్లను పేదలకు అందుకు బాటులోకి తీసుకువచ్చేలా చర్యలు చేపట్టిందని, త్వరలోనే ఆ కమ్యూనిటీ హాళ్లను ప్రారంభించనున్నామని తెలిపారు. నక్కా చిట్టిబాబు మాట్లాడుతూ సమస్యల పట్ల త్వరగా స్పందించి పరిష్కారం దిశగా ఆలోచనలు చేసే వ్యక్తి ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అని కొనియాడారు. తన వద్దకు సమస్య అంటూ వచ్చిన క్షణాల్లో పరిష్కారం చూపుతున్నారని, తన జీవితంలో ఇటువంటి నాయకుడు, ప్రజా ప్రతినిధిని ఎన్నడూ చూడలేదన్నారు. నగరాభివృద్ధి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఆయన పనిచేస్తూ అందరి మన్ననలు పొందుతున్నారని అన్నారు. అలాగే కార్పొరేటర్గా పాఠశాలతో ఉన్న అనుబంధం, పాఠశాల అభివృద్ధికి చేసిన కృషిని ఈ సందర్భంగా వివరించారు. అనంతరం పాఠశాల అభివృద్ధికి కృషి చేసిన రౌండ్ టేబుల్ ఇండియా చైర్మన్ మోహన్, వైస్ చైర్మన్ వరుణ్ జెట్టి, సెక్రటరీ సూర్య, శ్రీనివాస్, ఆది శంకర్, తదితరులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాశి నవీన్ కుమార్, బండారు శ్రీనివాస్, జక్కంపూడి అర్జున్, యాళ్ల శ్రీనివాస్, బుద్దిగ రవి, గూటాల సంజీవ్, గుత్తుల రమేష్, అప్పిరెడ్డి కుమార్, బొట్టా వీరబాబు, శేఖర్, విద్య శాఖ అధికారులు, అధిక సంఖ్యలో స్థానిక మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## రూ.2 లక్షల బీమా చెక్కు అందజేసిన ఎమ్మెల్యే దాట్ల

**తాళ్ళరేవు (మనసులో మాట), నవంబరు 3:** ఇటీవల కోరంగిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన అరబరుకుల లక్ష్మి కుటుంబానికి రూ. 2లక్షల బీమా చెక్కును ముమ్మిడివరం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు అందజేశారు. సోమవారం స్థానిక సొసైటీ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో ఈ చెక్కును మృతురాలి కుమారుడు రాముకు ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సొసైటీలో రుణం తీసుకున్న లక్ష్మీ ప్రతి ఏట 15 రూపాయలు ఇన్సూరెన్స్ కింద చెల్లించడం ద్వారా ఈ నగదు మంజూరైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోరంగి సొసైటీ అధ్యక్షుడు కొప్పిశెట్టి బాబి, సొసైటీ సిఈఓ గౌరీ శంకర్, మండల టీడీపీ అధ్యక్షుడు ధూళిపూడి వెంకటరమణ, కార్యదర్శి కట్టా త్రిమూర్తులు, మండల సర్పంచ్ ల సమాఖ్య అధ్యక్షుడు టిల్లపూడి నాగేశ్వరరావు, నాయకులు ఉంగరాల వెంకటేశ్వరరావు, నడింపల్లి వినోద్, పి. రామలక్ష్మి, వాడ్రేవు వీరబాబు, వాసంశెట్టి శ్రీను, బండారు దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

## వాటర్ పైప్ నిర్మాణ పనులు ప్రారంభం



**అమలాపురం (మనసులో మాట) నవంబరు 3:** కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జలజీవన్ మిషన్ వాటర్ స్కీం పథకంలో భాగంగా ఇప్పటికే ఆయా గ్రామాల్లో పైపులైన్ నిర్మాణ పనులు జరిగాయి. ప్రస్తుతం అయినవిల్లి మండలం నేదునూరు గ్రామం నుండి 600 (ఎమ్ఎమ్) డయాడీఐ వాటర్ పైప్ నిర్మాణం పనులు స్థానిక సర్పంచ్ గుమ్మడి ప్రసాద్ ఎంపీటీసీలు కల్లేపల్లి సుబ్బరాజు ఇందుగుల వెంకటరామయ్యలు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ధవలేశ్వరం నుండి కోనసీమ వరకు మంచినీరు సప్లై కోసం ఈ పైప్ లైన్ నిర్మాణ పనులు జరుగుతాయని మెగా కంపెనీ ఇంజనీర్లు తెలిపారు. ఈ పైప్ లైన్లు నిర్మాణం పూర్తయితే ధవలేశ్వరం నుండి వసంతవాడలో నిర్మించే వాటర్ స్టోరేజ్ నుండి ఈ పైపులు ద్వారా త్రాగనీరు సరఫరా అవుతుందని దీంతో గ్రామాలకు మంచినీరు కష్టాలు తొలగిపోతాయని అధికారులు పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో మెగా కంపెనీ ఇంజనీర్లు సురేష్ ,భరత్ సుశీష్ లు పాల్గొన్నారు.

## మోడరన్ విద్యార్థినుల భారీ ర్యాలీ




**రామచంద్రపురం(మనసులో మాట) నవంబరు 3..** వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్ లో దక్షిణాఫ్రికాపై అద్భుతమైన విజయాన్ని సాధించి విశ్వవిజేతగా నిలిచిన భారత మహిళల జట్టుకు అభినందనలు తెలియజేస్తూ మోడరన్ జూనియర్ కాలేజ్ విద్యార్థినిలు పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జయహెూ భారత్, కంగ్రాట్యూలేషన్స్ టీం ఇండియా అని నినాదాలు చేస్తూ సందడి చేశారు. మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి.వి.రావు మాట్లాడుతూ కెప్టెన్ హార్మన్ ప్రీత్ కౌర్ నాయకత్వంలో భారత మహిళల జట్టు అద్భుతమైన ప్రదర్శన కనపరిచిందని కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ కు చెందిన ప్లేయర్ శ్రీ చరణి చక్కని ఆటతీరుతో ఆకట్టుకుందన్నారు. భారత మహిళల టీమ్ మొత్తం సమిష్టిగా ఆడి విశ్వవిజేతగా నిలవడం హర్షణీయమన్నారు. ఈ ఘన విజయం స్ఫూర్తితో విద్యార్థులు క్రీడలపై మక్కువ పెంచుకోవాలని జి. వి. రావు పిలుపునిచ్చారు. అనంతరం ప్రిన్సిపాల్ సి. హెచ్. రాజేష్ మాట్లాడుతూ... భారత మహిళల క్రికెట్ టీమ్ మొట్టమొదటి వరల్డ్ కప్ సాధించడం ప్రతి భారతీయుడు కి గర్వకారణం అన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పి. ఎస్. ప్రకాష్,అకాడమిక్ అడ్వైజర్ సి. హెచ్. శ్రీనివాస్,మోడరన్ జూనియర్ కాలేజీ స్టాఫ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలకు ఛాంబర్ ఆఫ్ కామర్స్ ట్రస్టు వితరణ
### రూ.58 వేలు విలువైన వస్తువులు, పరికరాలు అందజేత



**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 3:** స్థానిక గౌతమీ ఘాట్ రాజమండ్రి వర్తకుల స్వచ్ఛంద సేవా సంస్థ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ట్రస్టు ఉచిత సేవా కార్యక్రమాల్లో భాగంగా ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల (పెద్ద పోస్టాఫీసు వద్ద) విద్యార్థినుల సులభ విద్యాభ్యాసం నిమిత్తం రూ.58 వేలు విలువైన రెండు బీరువాలు, ఆరు టార్పాలిన్లు, ఒక మెగా ఫోను అందజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజమండ్రి ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు, ట్రస్టు ఎక్స్- అఫీషియో సభ్యుడు తవ్వా రాజా హాజరయ్యారు. కార్యక్రమంలో ట్రస్టు గౌరవ కార్యదర్శి బాలనాగు బలేష్ గుప్తా, సహాయ కార్యదర్శులు యలమర్తి వెంకటేశ్వరరావు ( బాబు), దేవత సుధాకర్, డైరెక్టర్లు లక్కోజు వీరభద్రరావు ( లక్కోజీ), శిఘాకొల్లి సీతారామాంజనేయులు తదితరుల చేతుల మీదుగా స్కూలు హెచ్ఎం టీ సరస్వతి, జేకే రేచల్, ఏ విజయలక్ష్మి, రాజదీప, మాణిక్యాంబ తదితరులకు వీటిని అందజేశారు.



## క్రీడా వికాస కేంద్రానికి మోక్షం ఎప్పుడు మహాప్రభో

**జగ్గంపేట (మనసులోమాట) నవంబరు 3..** జగ్గంపేట మండల కేంద్రమైన జగ్గంపేట కాపు కళ్యాణ మండపం సమీపంలో క్రీడా వికాస కేంద్రం 8 ఏళ్ల క్రిందట అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రారంభించడం జరిగింది. తరువాత వై.ఎస్.ఆర్.సి.పి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆ నిధులను విడుదల చేయక కొన్నాళ్లు నిలిచిపోయింది తరువాత దానిపై జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు చొరవ తీసుకుని మరల నిధులను విడుదల చేయించి 90% పనులను పూర్తి చేసినారు తర్వాత ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 16 నెలలు ప్రభుత్వం వచ్చింది తరువాత దానిని ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని క్రీడా వికాస కేంద్రానికి సిసి రోడ్డు వేసినారు కానీ రోడ్డు అయితే వేశారు గాని లోపటికి వెళ్ళటానికి అవకాశం లేకుండా పోయింది క్రీడాకారులకు అయితే ఇంకా కొంచెం ఫర్నిచర్ పని బ్యాలెన్స్ ఉండగా ఈ కూటమి ప్రభుత్వం ఏమాత్రము దానిపై దృష్టి పెట్టడం లేదు ఎందుకు నిర్లక్ష్యంగా వహిస్తున్నారో తెలియదు ఇప్పటికైనా క్రీడలకు సంబంధించినటువంటి అధికారులు దీనిపై దృష్టి ఉంచి పూర్తి చేయవలసిన పనులను ఫర్నిచర్ వర్క్ చేసి ఉన్నట్లయితే యువ క్రీడాకారులు దానిని ఉపయోగించుకోవటానికి ఎంతో వీలుంటుంది పూర్తి చేయకుండా అలా ఉండి పోవడం వలన అక్కడ పరిసర ప్రాంతాలలో మందుబాబులు అసాంఘిక కార్యక్రమాలకుఉపయోగించుకుంటున్నారు దానిపై ఎవరు పర్యవేక్షిస్తున్నారో తెలియక వేసిన తాళం కప్పలను మూడుసార్లు బద్దలు కొట్టడం కూడా జరిగిందని స్థానికులు తెలియజేస్తున్నారు. కాబట్టి ఇప్పటికైనా ఈ కేంద్రంపై అధికారులు నాయకులు దృష్టిసారించి రెండు కోట్లతో నిర్మించిన ఈ క్రీడా వికాస కేంద్రాన్ని పరిశీలన చేసి ప్రారంభించడానికి ముందుకు రావాలని బహుజన సమాజ పార్టీ కాకినాడ జిల్లా అడ్వైజర్ జుత్తుక నాగేశ్వరరావు తెలియజేస్తున్నారు లేని పక్షంలో ఈ విషయమై కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని ఆయన అన్నారు

## ఆర్ట్స్ అసోసియేషన్ గిల్డ్ పురస్కారం అందుకున్న బాపిరాజు..



**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 3:** స్థానిక ఎస్ కేవీటీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల చిత్రలేఖన ఉధ్యాయుడు డాక్టర్ పుప్పాల బాపిరాజు 'ఆర్ట్స్ అసోసియేషన్' గిల్డ్ ప్రతిభా పురస్కారాన్ని అందుకున్నారు. ఆదివారం సాయంత్రం విజయవాడ బాలోత్సవ భవన్ లో జరిగిన సభలో ఎమ్మెల్యే డాక్టర్ మండలి బుద్ధప్రసాద్ చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని అందుకున్నారు. దాదాపు 70 మంది కళాకారులు తమ చిత్రాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రియేటివిటీ అండ్ కల్చర్ మిషన్ చైర్ పర్సన్ పొడపాటి తేజస్వి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగు -సంస్కృత అకాడమీ చైర్మన్ శరత్ చంద్ర, సమాజ సేవకుడు గోళ్ళ నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.



# మొంథా తుపానును సమర్థవంతంగా ఎదుర్కొన్నాం

### తుపాను ప్రభావిత కుటుంబాలకు ఆర్థిక సహాయం, నిత్యావసర సరుకుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే గోరంట్ల



**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 3:** మొంథా తుపానును అధికార యంత్రాంగం సమన్వయంతో సమర్థవంతంగా ఎదుర్కోగలిగామని రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి తెలిపారు. తుపాను ప్రభావిత పునరావాస కేంద్రాల్లో ఉన్న ప్రతి ఒక్క కుటుంబానికి నిత్యావసర సరుకులు పంపిణీ చేయడంతో పాటు ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు ఎమ్మెల్యే గోరంట్ల తెలిపారు. సోమవారం ఉదయం రాజవోలు పంచాయతీ కార్యాలయంలో మొంథా తుపాను సమయంలో పునరావాస కేంద్రాల్లో బస చేసిన కుటుంబాలకి నిత్యావసర సరుకులు, ఆర్థిక సహాయం అందజేశారు. పునరావాస కేంద్రాలలో ఉన్న ప్రతి కుటుంబానికి వెయ్యి రూపాయల చొప్పున, ముగ్గురు లేదా అంతకంటే ఎక్కువ మంది ఉన్న కుటుంబాలకు రూ.3 వేలు చొప్పున ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. మత్స్యకారుల కుటుంబాలకు 50 కేజీల బియ్యం, ఇతర కుటుంబాలకు 25 కేజీల సూపర్ ఫైన్ బియ్యం తో పాటు ఆరు రకాల నిత్యావసర సరుకులు అందజేస్తున్నట్లు వివరించారు. వ్యవసాయ రంగంలో ఉన్న రైతులను ప్రభుత్వం తగిన విధంగా ఆదుకుంటుందని, ముఖ్యంగా కౌలు రైతులు అధికంగా ఉన్నందున వారికి అన్ని విధాలా అండగా నిలుస్తామని తెలిపారు. భూమి యజమానులకు ఉన్న అపోహలను నివారిస్తూ, సాగు హక్కు పత్రాలు కేవలం కౌలు రైతుల ప్రయోజనార్థమేనని, యజమానులకు ఎటువంటి ఇబ్బంది ఉండదని స్పష్టం చేశారు. మొంథా తుపాను ప్రభావిత ప్రాంతాల్లో ఉన్న ప్రజలను అధికారులు అప్రమత్తంగా వ్యవహరించి, ప్రమాద స్థాయిలో ఉన్న గృహాల నుండి ప్రజలను సురక్షితంగా పునరావాస కేంద్రాలకు తరలించారని తెలిపారు. వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ఎటువంటి ప్రాణ నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకున్నామన్నారు. రూరల్ మండలం పరిధిలో సుమారు 525 ఎకరాల్లో పంట నష్టం నమోదైనట్లు తెలిపారు. తడిసిన ధాన్యం కొనుగోలు కూడా జరుగుతోందని, రైతులపై భారం పడకుండా చర్యలు తీసుకున్నామని అన్నారు. గత 17 నెలలుగా సంక్షేమ పథకాలను నిరంతరంగా అమలు చేస్తున్నామని, త్వరలో చేతివృత్తుల వారికి "ఆదరణ" పరికరాలు పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. రాజవోలు గ్రామ పంచాయతీ పరిధిలోని 11 కుటుంబాలకు రూ.18 వేలు ఆర్థిక సహాయం అందజేశామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, నిమ్మలపూడి రామకృష్ణ, ప్యాక్ సొసైటీ చైర్మన్ వల్లూరి చెంచురాజు, ఎం సువర్ణ కుమారి, వల్లూరి శ్రీరామ్ చౌదరి, గాలి వెంకటేశ్వరరావు, చేపల వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నపరిశ్రమల స్థాపనకు తోడ్పాటు అందిస్తాం - ఎమ్మెల్యే బండారు




**ఆలమూరు (మనసులో మాట), నవంబరు 3:** స్థానికంగా లభ్యమయ్యే వనరులను సద్వినియోగం చేసుకుని పరిశ్రమల స్థాపనపై యువత, మహిళలు దృష్టి సారించాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పిలుపునిచ్చారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో ఆలమూరు మండలం చెముడులంకలో నిర్వహించిన ఎంఎస్ఎంఈ అవగాహనా సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. డీఆర్డీఏ పీడీ సాయి జయచంద్ర, ఇండస్ట్రియల్ మేనేజింగ్ డైరెక్టర్ అరుణ, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రాజు, పీఎంఈజీపీ, పీఎంఎఫ్ఎంఈ జోనల్ మేనేజర్ శ్రీనివాస్, నాబార్డ్ బ్యాంక్ మేనేజర్ స్వామి నాయుడు, ఎంపీడీవో రాజు, ఎమ్మార్వో ప్రకాష్ బాబు తదితరులు పాల్గొన్నారు. ఇటీవల మొంథా తుఫాను సహాయక చర్యల్లో విశేష సేవలందించినందుకు ముఖ్యమంత్రి చేతుల మీదుగా పురస్కారం అందుకున్న ఎమ్మెల్యే బండారును ఆలమూరు ఎంపీడీవో రాజు ఆధ్వర్యంలో అధికారులు ఘనంగా సత్కరించారు. అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ వ్యవసాయరంగంతో పాటు గ్రామీణ యువత, మహిళలు పారిశ్రామికాభివృద్ధిపై దృష్టి సారించాలని సూచించారు. కొబ్బరి, అరటి వంటి పంటల ఉప ఉత్పత్తులతో పరిశ్రమలు ఏర్పాటు చేస్తే ముడిసరుకు సమృద్ధిగా లభిస్తుందని తెలిపారు. ప్రభుత్వం వ్యవసాయ అనుబంధ పరిశ్రమలను విస్తృతంగా ప్రోత్సహిస్తుందని, గతంలో మహిళలకు పరిశ్రమల స్థాపనలో అవకాశాలు తక్కువగా ఉన్నా, ఇప్పుడు అన్ని రంగాల్లో మహిళలు ముందంజలో ఉన్నారని పేర్కొన్నారు. మహిళా క్రికెట్ జట్టు ప్రపంచ విజేతగా నిలవడం ఇందుకు నిదర్శనమని అన్నారు. డ్వాక్రా గ్రూపులతో పాటు మహిళలు చిన్నపరిశ్రమల స్థాపనపై కూడా ఆలోచించాలని సూచించారు. యువత తమ కాళ్లపై తాము నిలబడేందుకు స్వయం ఉపాధి పథకాలు దోహదం చేస్తాయని, సొంత స్థలాలు ఉన్నవారికి పరిశ్రమల స్థాపనకు శిక్షణ, రుణ సహాయం అందించడంతో పాటు స్థలం లేని ఔత్సాహికుల కోసం ప్రభుత్వం షెడ్లు ఏర్పాటు చేసి పరిశ్రమలకు కేటాయించే ఆలోచనలో ఉందని అన్నారు. రావులపాలెంలో ఎంఎస్ఎంఈ అవగాహన, సహకారం కోసం ప్రత్యేక కార్యాలయం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తాగునీటి సరఫరాలో ఇబ్బందులు ఉంటే తెలియజేయండి: కమిషనర్



**కాకినాడ (మనసులో మాట), నవంబరు 3:** కాకినాడ నగర ప్రజలకు తాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వాటిని వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని నగరపాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ కేటీ సుధాకర్ పిలుపు నిచ్చారు. నగర ప్రజలకు సురక్షితమైన త్రాగునీటిని అందించేందుకు ఎప్పటికప్పుడు నీటి సాంద్రతను పరీక్షించడం జరుగుతోందని ఆయన తెలిపారు. సోమవారం ఉదయం బాహ్య పర్యటనలో భాగంగా కమిషనర్ రామారావుపేట ప్రాంతం లోని కులాయి ద్వారా త్రాగునీటి సరఫరా పరిస్థితిని పరిశీలించారు. త్రాగునీటి సాంద్రతను ల్యాబ్ లోనే పరీక్షించి, అనంతరం విక్టోరియా వాటర్ వర్క్స్‌ను సందర్శించారు. అక్కడ ల్యాబ్‌లో నీటి నాణ్యత పరీక్షా రికార్డులను పరిశీలించి, అధికారుల పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. వాటర్ వర్క్స్ డి.ఇ. లక్ష్మీనారాయణతో పాటు ఇతర అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**రోడ్డుపై చెత్త వేస్తే చర్యలు తప్పవు - కమిషనర్ హెచ్చరిక**

పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించిన కమిషనర్ కేటీ సుధాకర్, 12వ మరియు 14వ సర్కిల్ పరిధిలోని కర్ణం గారు సెంటర్, ఒంటిమామిడి సెంటర్ ప్రాంతాల్లో శుభ్రత పనులను పరిశీలించారు. ఒంటిమామిడి జంక్షన్ వద్ద హోటల్ యజమానులు, అపార్ట్మెంట్ వాసులు చెత్తను రోడ్డు మీద వేస్తున్నారని పారిశుద్ధ్య కార్మికులు కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన కమిషనర్, చెత్తను పారిశుద్ధ్య కార్మికులకే ఇవ్వాలని, రోడ్డుపై వేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రోడ్డు మీద చెత్త వేయడంపై సంబంధిత హోటల్ యజమానులు, అపార్ట్మెంట్ వాసులకు నోటీసులు జారీ చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు.

**అన్న క్యాంటీన్‌లో పరిశుభ్రత లేమి పై ఆగ్రహం**

కాకినాడలోని అన్నమఘాటి సెంటర్ వద్ద గల అన్న క్యాంటీన్‌ను కమిషనర్ కేటీ సుధాకర్ ఆకస్మికంగా సందర్శించారు. క్యాంటీన్ హాలులో డైనింగ్ టేబుల్స్ దుమ్ముతో ఉండటం గమనించిన ఆయన, సిబ్బంది నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. క్యాంటీన్ తెరచే ముందు అన్ని టేబుల్స్ శుభ్రంగా ఉంచాలి అని సిబ్బందికి ఆదేశించారు. ప్రజలతో మాట్లాడుతూ, భోజన నాణ్యతపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. మధ్యాహ్నం వేళలో భోజనంలోని కూరల రుచి బాగాలేదని పలువురు ఫిర్యాదు చేయగా వెంటనే చర్యలు తీసుకుంటాం అని కమిషనర్ భరోసా ఇచ్చారు. ఈ పర్యటనలో శానిటేషన్ ఇన్స్పెక్టర్లు, సచివాలయ సెక్రటరీలు కమిషనర్‌తో ఉన్నారు.

# ఇన్నొవేషన్ కాన్క్లేవ్ కు హాజరైన డాక్టర్ వై సుష్మప్రియ

### -వీసీ ప్రసన్నశ్రీ అభినందనలు





**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 3:** ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయం నుండి ఎమర్జింగ్ సైన్స్, టెక్నాలజీస్ అండ్ ఇన్నొవేషన్ కాన్క్లేవ్ (ఇస్టిక్-2025) లో ఫిజిక్స్ విభాగ అధ్యాపకురాలు డాక్టర్ వై సుష్మ ప్రియ హాజరయ్యారు. ఈ కార్యక్రమం భారత ప్రభుత్వ ప్రధాన సలహాదారుల కార్యాలయం మార్గదర్శకత్వంలో శాస్త్ర, సాంకేతిక శాఖ ఆధ్వర్యంలో సీఎస్ఐఆర్, డీఏఐ, ఐసీఎంఆర్, డీఆర్ డీఓ విద్యా మంత్రిత్వ శాఖ, అంతరిక్ష విభాగాల సహకారంతో ఈ నెల 3 నుండి 5వ తేదీ వరకు న్యూ ఢిల్లీలోని భారత్ మండపంలో నిర్వహిస్తున్నారు. ఈ కాన్ఫేవ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారత ప్రధాని నరేంద్ర మోడీ హాజరై ప్రారంభించి ఉపన్యసించారు. అలాగే ప్రపంచ ప్రసిద్ధ నోబెల్ బహుమతి గ్రహీతలు, ప్రముఖ అంతర్జాతీయ వ్యక్తులు, యువ శాస్త్రవేత్తలు, పరిశ్రమ, పరిశోధన సంస్థల నుండి ప్రతినిధులు, డీప్-టెక్ స్టార్టప్స్ సీఈవో లు, పరిశ్రమ నాయకులు, మంత్రిత్వ శాఖలు, దౌత్య ప్రతినిధులు ఈ కాన్క్లేవ్ కు హాజరయ్యారు. డాక్టర్ వై సుష్మ ప్రియ యువ శాస్త్ర సాంకేతిక నాయకుల విభాగంలో క్వాంటం సైన్స్ అండ్ టెక్నాలజీ-అడ్వాన్స్‌డ్ మెటీరియల్స్ అండ్ మానుఫాక్చరింగ్ అంశాల్లో ఎంపికయ్యారు. కాన్క్లేవ్ కు ఎంపికైన సుష్మప్రియను వీసీ ఆచార్య ఎస్ ప్రసన్న శ్రీ అభినందించారు.



# మత్స్యకార కుటుంబాలకు ప్రభుత్వ సహకారం

### కోటిలింగాల పేటలోని145 కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి

**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 3:** విపత్తు సమయంలో మత్స్యకార కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. ప్రభుత్వ సహకారంతో సమకూర్చిన 50 కేజీల బియ్యం, కేజీ పంచదార, లీటరు నూనె ప్యాకెట్, కేజీ కందిపప్పు, బంగాళా దుంపలు, ఉల్లిపాయలను కోలింగాల పేటలోని 145 మత్స్యకార కుటుంబాలకు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, స్థానిక నాయకులు, అర్బన్ తహసీల్దార్ తదితరులతో కలిసి సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాసు మాట్లాడుతూ తుపాను కారణంగా వేట నిషేధ సమయంలో ఇంటికే పరిమితమైన మత్స్యకార కుటుంబ సభ్యులను ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం ముందుకొచ్చిందన్నారు. కొద్ది రోజుల క్రితం తమ భవానీ ఛారిటబుల్ ట్రస్టు తరఫున సహకారం అందించడం జరిగిందన్నారు. గట్టుపై ఉన్న బాధితులను ఆదుకుంటామని ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వ సహకారంతో నేడు బాధితులకు సహాయం అందించామన్నారు. ఇక నుంచి 145 కుటుంబాలకు అండగా ఉంటామని, కష్ట సమయాల్లో సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం సాయం అందించామని ఈ విషయాన్ని ఎల్లప్పుడూ గుర్తించుకోవాలని మత్స్యకార కుటుంబాలను కోరారు. కూటమి ప్రభుత్వం ఒక బాధ్యతగా ముందుకొచ్చి 145 కుటుంబాలకు సహాయ సహకారాలు అందించిందన్నారు. డిపార్టుమెంటు అధికారులు సానుకూలంగా స్పందించి ముందుకొచ్చారన్నారు. చంద్రబాబు సహకారంతో ఈ నిత్యావసర వస్తువులను అందిస్తున్నామని ఆదిరెడ్డి వాసు తెలిపారు. ప్రభుత్వ సహకారంతో పాటు తమ భవానీ ఛారిటబుల్ ట్రస్టు తరఫున అన్ని విధాలా మత్స్యకార కుటుంబాలను ఎప్పుడూ ఆదుకుంటామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం లంకల్లో ఉన్న తుపాను బాధితులను తీసుకొచ్చి ఆర్థిక సాయం అందించారే తప్ప గోదావరి గట్టుపై ఉన్న మత్స్యకార కుటుంబాలను, బాధితులకు ఎటువంటి సాయం అందించలేదన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానిక యువకులు, మత్స్యకార కుటుంబాలు తదితరులు పాల్గొన్నారు.

# ఆనంద నిలయంలో సేవా కార్యక్రమాలు

### - రత్నం ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో..



**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 3:** స్థానిక సుబ్బారావు పేట సాంఘిక సంక్షేమ వసతి గృహం (ఆనంద నిలయం)లో ఛాంబర్ డైరెక్టర్ సిద్ధా గిరి కుమార్తెలు మేఘన, వర్షితల పుట్టిన రోజు సందర్భంగా రత్నం ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థుల మధ్య మేఘన, వర్షతలు కేక్ కట్ చేశారు. హాస్టల్ కి అవసరమైన వైట్ బోర్డు, స్టీల్ గ్లాసులు, శీతాకాలంలో చెవుల రక్షణ పరికరాలు, పెన్నులు, చాక్లెట్లు, కేకులు, ఫ్రూట్ జ్యూస్ లు పంపిణీ చేశారు. ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకుడు కోరుకొండ చిరంజీవి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో సిద్ధా గిరి, అమృత దంపతులు, రత్నం ఆర్గనైజేషన్ వ్యవస్థాపకుడు దారా ఏసురత్నం, ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ నాయకులు ఉసురుమర్తి రామారావు, నక్కా వెంకట రత్నరాజు, అర్థాల కుమార్ బాబు, భాష, దానవాయిబాబు, ఎన్ మూర్తి, వసతి గృహం సంక్షేమ అధికారి ఇసుకపట్ల రాజేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిద్ధా గిరి చేస్తున్న సేవా కార్యక్రమాలను కొనియాడారు. హాస్టల్ విద్యార్థులకు ఏ అవసరం ఉన్నా వెంటనే ఆయనను సంప్రదిస్తే ఎప్పుడూ కాదనకుండా సమకూరుస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా సిద్ధా గిరి, అమృత దంపతులను శాలువాతో సత్కరించారు.

# జిజిహెచ్‌లో కొనసాగుతున్న శానిటేషన్ వర్కర్స్ ఆందోళన

### పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని డిమాండ్




**కాకినాడ (మనసులో మాట) నవంబర్ 3..** పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని, నూతన కాంట్రాక్టు సంస్థ కార్మికులతో వేతన ఒప్పందం చేసుకోవాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో జిజిహెచ్ శానిటేషన్ వర్కర్స్ చేపట్టిన ఆందోళన సోమవారం కూడా కొనసాగించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు మేడిశెట్టి వెంకటరమణ, యూనియన్ సీనియర్ మెంబర్ భాగ్యవతి లు మాట్లాడుతూ గత 2 సంవత్సరాలు గా శానిటేషన్ వర్కర్స్ కి పిఎఫ్ ఈఎస్ఐ కాకుండా 13,500 రూపాయలు జీతం చేతికి అందుతుందన్నారు. ఇటీవల కాలంలో నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరుగుతూనే ఉన్నాయన్నారు. ప్రస్తుతం కాంట్రాక్టు 3 సంవత్సరాలు ఉంటుందన్నారు. పిఎఫ్, ఈఎస్ఐ పోను చేతికి 16,000 రూపాయలు అందాలను కోరుకుంటున్నామన్నారు. కాంట్రాక్టర్స్ సానుకూలంగా స్పందించని పక్షంలో జిజిహెచ్ అధికారులు జోక్యం చేసుకోవాలన్నారు. లేని పక్షంలో ఆందోళన తీవ్రతరం చేస్తామని, అవసరమైతే సమ్మె కూడా చేయాల్సి వస్తుందన్నారు. సోమవారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో మాతా శిశు విగ్రహం వద్ద నుండి నర్సింగ్ స్కూల్, మెడికల్ విభాగం, క్యాజువాలిటీ మీదుగా సెంటర్ గేటు వరకు నినాదాలతో ప్రదర్శన నిర్వహించారు. యూనియన్ కమిటీ సభ్యురాలు బి. మంగతాయారు, సభ్యురాలు వెంకటలక్ష్మి లు మాట్లాడుతూ జీతం పెరిగే వరకు ఐక్యంగా పోరాడుదామన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ గౌరవాధ్యక్షుడు పలివెల వీరబాబు తో పాటు సభ్యులు ఆర్. రమేష్, ఎస్.వాసు, ఎం. రవి, బి. కృష్ణ వేణి, పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.




## కరవు భత్యం తక్షణమే ప్రకటించాలి


**కాకినాడ (మనసులో మాట ), నవంబరు 3:** రాష్ట్ర ప్రభుత్వం పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచకపోగా కరువు భత్యం కూడా పెంచకుండా కార్మికులను, ఉద్యోగులను, పెన్షనర్స్ ను మోసం చేస్తుందని సిఐటియు కాకినాడ నగర కన్వీనర్ మలకా వెంకటరమణ, కో కన్వీనర్లు పలివెల వీరబాబు, మేడిశెట్టి వెంకటరమణలు పత్రికా ప్రకటనలో అన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం పెరిగిన ధరలకు అనుగుణంగా కరువు బత్యాన్ని ప్రకటించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సిఐటియు ఆధ్వర్యంలో కార్మికుల ఐక్యం చేసి ఆందోళన చేపట్టడానికి సిద్ధపడుతున్నామని ప్రభుత్వానికి హెచ్చరిక జారీ చేశారు. మరోపక్క ప్రజలపై విపరీతంగా మారాలి మోపుతూ ప్రజల నడ్డి విరిచి పన్నులు వసూలు చేస్తున్నారని అన్నారు. పెరిగిన ధరలతో కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా కరువు బత్యం పెంచకపోవడం కార్మికులకు అన్యాయం చేసి, యాజమాన్యాలకు లాభం చేకూర్చడమే ఈ ప్రభుత్వ యొక్క ఉద్దేశమని దీనిని మార్చుకోవాలన్నారు.

## జనసంద్రంగా మారిన సామర్లకోట పంచరామ క్షేత్రం



**పెద్దాపురం /సామర్లకోట (మనసులో మాట) నవంబర్ 3..** యావత్ భారతదేశంలోనే ప్రసిద్ధి చెందిన సామర్లకోట పంచరామ క్షేత్రం సోమవారం జనసంద్రంగా మారింది. కార్తీక మాసం పురస్కరించుకుని దేశ నలుమూలల నుండి వేలాదిగా భక్తులు బాల త్రిపుర సుందరి సమేత భీమేశ్వర స్వామి దర్శనాలకు తరలివచ్చారు. ఆలయ ఈవో బల్ల నీలకంఠం, చైర్మన్ కంటే జగదీష్ మోహన్ ఆధ్వర్యంలో అర్చకులు రాంబాబు శర్మ, వెంకన్న శర్మ, సత్యనారాయణమూర్తి, దత్తు శర్మ, వినయ్ శర్మ, వేద పండితులు సోమేశ్వర్ శర్మ, అల్లాక్కి రాజగోపాల్ శర్మ బాలత్రిపుర సుందరి సమేత భీమేశ్వర స్వామికి విశేష పూజలు చేశారు. సామర్లకోట సర్కిల్ ఇన్స్పెక్టర్ అంకబాబు, పెద్దాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ విజయ శంకర్, క్రైమ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అంకబాబు ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు. వేలాదిగా వచ్చిన భక్తులకు ఆలయంలో అన్న ప్రసాద సమర్పణ చేశారు. సూపరిడెంట్ ఈశ్వరరావు, ఉత్సవ కార్య నిర్వాణా అధికారులు టి. సూర్యనారాయణ, పాలకవర్గ సభ్యులు పడాల వీరబాబు, అరుణ్ వంశీ, తదితరులు స్వామి సేవలో పాల్గొన్నారు.

## దళితవాడల్లో భద్రత కల్పించండి



**నిడదవోలు (మనసులో మాట) నవంబార్ 3** తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ కార్యాలయం లో జస్టీస్ పున్నయ్య కమీషన్ సిఫార్సులు అమలు మేరకు ప్రతినెల చివరి రోజు ఫిబ్రవరి 28వ తేదీన ఏదో ఒక గ్రామం టౌన్లో అన్ని కులాలతో కలిపి సివిల్ రైట్స్ డే జరపాలని జి.ఓ ఎం.ఎస్ నెంబర్ 105 చెపుతుందని కానీ జిల్లాలో రెవెన్యూ అధికారులు పోలీస్ అధికారులు ఎక్కడా అమలు చేయడం లేదని జిల్లా అంతా సివిల్ రైట్స్ డే జరిపేలా ఆదేశాలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి గారికి కె. వి.పి. ఎస్ తూర్పు గోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి జువ్వల రాంబాబు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా పున్నయ్య కమీషన్ సిఫార్సులు అమలు పై కలెక్టర్ వివరాలు కోరగా ప్రతినెలా రెవెన్యూ పోలీస్ అధికారులు స్థాయిలో దళిత పేటల్లో పర్యటించి భద్రత భరోసా కల్పించాలని అని ఆయన అన్నారు. కానీ ఏ అధికారి పర్యటించలేదని కలెక్టర్ కి రాంబాబు వివరించారు.

### తుపాను ప్రభావిత కుటుంబాలను

# అన్ని విధాలా ఆదుకుంటా

### మున్సిపల్ కల్యాణ మండపంలో 28 కుటుంబాలకు ఎమ్మెల్యే గోరంట్ల చేతుల మీదుగా రూ.48 వేలు ఆర్థిక సహాయం



**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 3:** మొంథా తుపాను ప్రభావిత పునరావాస కేంద్రాల్లో ఉన్న ప్రతి ఒక్క కుటుంబానికి నిత్యావసర సరుకులు పంపిణీ చేయడంతో పాటు ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి తెలిపారు. ఇప్పటికే పునరావాస కేంద్రాల్లో ఉన్న కుటుంబాలకు అవసరమైన నిత్యావసర సరుకులు అందజేశామని, రూరల్ నియోజకవర్గ పరిధిలో మొత్తం 221 కుటుంబాలకు రూ.3.61 లక్షల ఆర్థిక సహాయం అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. సోమవారం ఉదయం స్థానిక ఆల్కాట్ గార్డెన్స్ మున్సిపల్ కల్యాణ మండపంలో పట్టణ పరిధిలో గల రూరల్ నియోజక వర్గంలోని వార్డులకు చెందిన, మొంథా తుపాను సమయంలో పునరావాస కేంద్రాల్లో బస చేసిన కుటుంబాలకు నిత్యావసర సరుకులు, ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ పునరావాస కేంద్రాలలో ఉన్న ప్రతి ఒక్కరికీ వెయ్యి రూపాయల చొప్పున, ముగ్గురు లేదా అంతకంటే ఎక్కువ మంది సభ్యులు ఉన్న కుటుంబాలకు రూ.3వేలు చొప్పున ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు . మత్స్యకారుల కుటుంబాలకు 50 కేజీల బియ్యం, ఇతర కుటుంబాలకు 25 కేజీల సూపర్ ఫైన్ బియ్యంతో పాటు ఆరు రకాల నిత్యావసర సరుకులు కేజీ చొప్పున పంచదార, కందిపప్పు , పామాయిల్, బంగాళా దుంప, ఉల్లిపాయలు అంద జేస్తున్నట్లు తెలిపారు. మొంథా తుపాను ప్రభావం వల్ల నష్ట పోయిన రైతాంగాన్ని గుర్తించి రైతు లను ప్రభుత్వం తగిన విధంగా ఆదుకుంటుందని, ముఖ్యంగా కౌలు రైతులు అధికంగా ఉన్నందున వారికి అన్ని విధాలా అండగా నిలుస్తామని ఎమ్మెల్యే తెలిపారు.

భూమి యజమానులకు ఉన్న అపోహలను నివారిస్తూ, సాగు హక్కు పత్రాలు కేవలం కౌలు రైతుల ప్రయోజనార్థమేనని, యజమానులకు ఎటువంటి ఇబ్బంది ఉండదని ఆయన స్పష్టం చేశారు. రూరల్ మండలం పరిధిలో తడిసిన ధాన్యం మొత్తం పూర్తిగా కొనుగోలు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారని తెలిపారు. గత 17 నెలలుగా ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలను నిరంతరంగా అమలు చేస్తోందని, త్వరలో చేతివృత్తుల వారికి "ఆదరణ" పరికరాలు పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. రూరల్ నియోజకవర్గ పట్టణ ప్రాంత పరిధిలో 28 కుటుంబాలకు రూ.48 వేలు ఆర్థిక సహాయం అందజేశామని ఎమ్మెల్యే తెలిపారు. కడియం, రాజమహేంద్రవరం రూరల్, హుకుంపేట తదితర ప్రాంతాల ప్రజలకు ఇప్పటికే నిత్యావసర సరుకులు పంపిణీ చేసినట్లు తెలిపారు. విపత్తు సమయంలో ప్రభుత్వం తక్షణమే స్పందించి, 24 గంటల్లోనే ఆర్థిక సాయం అందజేసిందని తెలిపారు. ప్రజా సంక్షేమమే ప్రభుత్వానికి ప్రాధాన్యత అని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అర్బన్ తహసీల్దార్ పీహెచ్జీఆర్ పాపారావు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు వడ్డి వర ప్రసాద్, జీ హరినాథ్ రెడ్డి, శీలం గోవింద్, రొంపిచర్ల ఆంటోనీ, కే రమేష్, స్థానికులు పాల్గొన్నారు.

## రెజ్లింగ్ పోటీలు ప్రారంభించిన వీసీ ప్రసన్నశ్రీ





**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 3:** ఆదికవి నన్నయ యూనివర్సిటీలో రెజ్లింగ్ మెన్ అండ్ ఉమెన్ ఇంటర్ కాలేజీయట్ కం యూనివర్సిటీ టీమ్ సెలక్షన్స్ పోటీలను వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ ప్రారంభించారు. యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ కామర్స్ ఆధ్వర్యంలో రెజ్లింగ్ పోటీలు నిర్వహించారు. సోమవారం యూనివర్సిటీలోని ఎన్టీఆర్ కన్వెన్షన్ సెంటర్ లో నిర్వహించిన ఈ పోటీలలో విశ్వ విద్యాలయ అనుబంధ కళాశాలల నుండి మెన్ అండ్ ఉమెన్ క్రీడాకారులు 51 మంది ఈ పోటీలలో పాల్గొన్నారు. ఉమెన్ ఫ్రీ స్టైల్ 50 నుండి 76 కేజీల కేటగిరి వరకు నిర్వహించారు. వీటిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను యూనివర్సిటీ టీమ్ గా ఎంపిక చేసి రాజస్థాన్ లోని కోటా విశ్వ విద్యాలయంలో ఈ నెల 27 నుండి 30 తేదీ వరకు జరిగే సౌత్ జోన్ పోటీలకు హాజరవుతారు. అలాగే రెజ్లింగ్ మెన్ పోటీలు ఫ్రీ స్టైల్ విధానంలో 57 కేజీల నుండి 125 కేజీల కేటగిరి వరకు క్రీడాకారులు పాల్గొని తమ సత్తా చాటుకున్నారు. రెజ్లింగ్ గ్రీకో రోమన్ విధానంలో 55 కేజీల నుండి 130 కేజీల కేటగిరి వరకు క్రీడాకారులు హాజరై కుస్తీలో ప్రతిభ కనబరిచారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను యూనివర్సిటీ టీమ్ గా ఎంపిక చేసి పంజాబ్ లోని చండీగర్ యూనివర్సిటీలో జరిగే సౌత్ జోన్ పోటీలకు పంపుతున్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్, సెక్రటరీ స్పోర్ట్స్ బోర్డు ఆచార్య కేవీ స్వామి, అసిస్టెంట్ సెక్రటరీ ఎంవీఎస్ఎస్ మూర్తి, ఆర్గనైజింగ్ చైర్మన్స్ ఆచార్య డీ జ్యోతిర్మయి, అబ్జర్వర్ డాక్టర్ బీవీ నరసింహ రాజు, సెలక్షన్ కమిటీ మెంబర్స్ కే కనకదుర్గ, ఏ ధర్మేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## రామవరంలో వైసీపీ కోటి సంతకాల సేకరణ



**జగ్గంపేట (మనసులోమాట) నవంబరు 3** మాజీ మంత్రి, మాజీ పార్లమెంటు సభ్యుడు,జగ్గంపేట నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోట నరసింహం,రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి, విద్యార్థి విభాగం జోన్ 2 వర్కింగ్ ప్రెసిడెంట్, తోట శ్రీ రాంజీ ఆదేశాల మేరకు మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చెయ్యడాన్ని వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణ లో భాగంగా జగ్గంపేట మండలం రామవరం గ్రామం లో సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జగ్గంపేట మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రావుల గణేష్ రాజా మాట్లాడుతూ రాష్ట్రంలో మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చేయడం చాలా దుర్మార్గమైన చర్య అని, పేద, బడుగు బలహీన వర్గాలకు, విద్య, వైద్యం అందని ద్రాక్షలా మారుతుందని, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వారికి నచ్చిన వారికి దోచి పెట్టే విధంగా జీవోలు ఉంటున్నాయని ఇలాంటి విధానాలను మానుకోవాలని మాను కునేంతవరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పోరాటలు చేస్తూనే ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట నియోజకవర్గ శ్రామిక విభాగం అధ్యక్షుడు గుర్రం మహాలక్ష్మి (అబ్బు), జిల్లా పబ్లిసిటీ విభాగం రావుల స్వామి,గ్రామ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొడ్డ సూరిబాబు, జిల్లా ఐటీ విభాగం అధ్యక్షుడు మొగిలి శ్రీనివాస్, జిల్లా బూత్ కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ రావుల సురేష్ కుమార్, బండి నాగేశ్వరరావు, లింగంశెట్టి వీరబాబు, కళ్యాణంకిషోర్,ఆచంట అప్పన్న, మొగిలి శ్రీను, సాధన శివయ్య, అడప దుర్గయ్య, బండి శంకరయ్య, మొగిలి సత్తిబాబు, చనిబోయిన కృష్ణ ,కొండ రాంబాబు, గుర్రాల నాగరాజు,గుర్రాల మైడియా, గుర్రాల సత్యనారాయణ, రాంబాబు, లింగం శెట్టి వీరబాబు, లింగం శెట్టి సంజయ్, చిటికెడు సత్తిబాబు,అధిక సంఖ్యలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## జీజీహెచ్ సెక్యూరిటీ గార్డ్స్ కు 138 జీవో ప్రకారంగా జీతాలు మంజూరు చేయాలి



**కాకినాడ(మనసులో మాట) నవంబర్ 3:** ఆంధ్రప్రదేశ్ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ & సెక్యూరిటీ గార్డ్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధ సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఉదయం కార్తికేయ సెక్యూరిటీ సర్వీసెస్ ఆఫీస్ వద్ద యూనియన్ అధ్యక్షులు కె.వి.రామయ్య అధ్యక్షతన 138 జీవో ప్రకారంగా జీతాలు మంజూరు చేయాలని నిరసన ఆందోళన జరిగింది.దీనికి ముఖ్య అతిథిగా ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ ప్రసాద్ హాజరయ్యారు. ప్రసాద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ సెక్యూరిటీ గార్డ్స్ కు 138 జీవో ప్రకారంగా జీతాలు మంజూరు చేయాలని విజయదశమి ముందు దఫ్ దఫాలుగా ఆందోళన చేయుటకు యూనియన్ నిర్ణయం మేరకు ఆసుపత్రి సూపరిడెంట్ గారికి, కాంట్రాక్టర్ వారికి నోటీసులు అందజేయడం జరిగిందని, కాంట్రాక్టర్ వారు విజయదశమి వెళ్లిన తర్వాత సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన ఇప్పటికీ పరిష్కారం చేయలేదని,అందుకే మరలా దఫ ద ఫాల ఆందోళనలకు సిద్ధమవుతున్నామని గాద్నుక్క ప్రసాద్ పిలుపునిచ్చారు. సెక్యూరిటీ గార్డ్స్ కు 138 జీవో ప్రకారంగా18600 రూపాయల జీతాలు మంజూరు చేయాలని,సి ఎల్, పండగ సెలవులు, కుట్టుకూలీ, అదనపు డ్యూటీ వేతనాలు మంజూరు చేయాలని, సమస్యల పరిష్కారం చేసే వరకు ఉద్యమిస్తామని ఆయన అన్నారు. ఆంధ్రప్రదేశ్ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ సెక్యూరిటీ గార్డ్ వర్కర్స్ యూనియన్ జిజిహెచ్ లో సెక్యూరిటీ గార్డ్ మొదలైననుండి ఏర్పడినటువంటి బలమైన సంఘంఏఐటీయూసీ అని అలాంటి సంఘాన్ని కులం కుంపట్ల పేరుతో విభజన చేయాలని కుట్ర చేస్తున్నారని, కార్మిక సంఘాల్లో కుల బేధాలు ఉండవని సంగతి తెలుసుకోవాలని, ఇప్పటికైనా అవి మానుకొని కాంట్రాక్టర్ గారిపై జీతాలు పెంపుదలకు పోరాడాలని, కార్మికుల శ్రేయస్సు కొరకు జీతభత్యాలపై నిరంతరం శ్రమిస్తూ పోరాటాలు చేస్తున్న 106 సంవత్సరాలు చరిత్ర గల సంగం ఏఐటీయూసీ ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




## ఐకమత్యంతోనే ఆలయాల అభివృద్ధి సాధ్యం

### అహోబిల రామానుజ జీయర్



**గోకవరం (మనసులో మాట), నవంబర్ 3 :** గ్రామ ప్రజలంతా ఐకమత్యంతో ఉంటే ఆలయాల అభివృద్ధి సులభతరం అవుతు ఒదని అహోబిల రామానుజ జీయర్ స్వామి అన్నారు. ఆదివారం గోకవరంమండలం గుమ్మళ్ళదొడ్డి గ్రామంలోని శ్రీరామగిరి క్షేత్రం పై నూతనంగా నిర్మించిన పుష్కరిణి ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అహోబిల రామానుజ జీయర్ స్వామి పాల్గొన్నారు. గ్రామంలోని ప్రధాన రహదారి నుండి జీయర్ స్వామిని మంత్రోచ్ఛనలతో శ్రీరామగిరి వద్దకు స్వాగతం పలికారు. క్షీరాబ్ది ద్వాదశిని పురస్కరించుకుని శ్రీరామగిరి మెట్లపై సహస్ర దీపాలంకరణ పూజ నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో తులసీదాత్రి పూజ చేపట్టారు. అనంతరం అహోబిల జీయర్ స్వామి భక్తులను ఉద్దేశించి అనుగ్రహ బాషనాలు అందించారు. ఈ సందర్భంగా అహోబిల జీయర్ భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ శ్రీరామగిరి పై శ్రీ సీతారామ నామ సంకీర్తన సంఘం ఏర్పాటు గొప్ప గర్వించదగ్గ విషయం అన్నారు. భక్తులంతా ఐక్యంగా ఉంటే ఆలయాల అభివృద్ధి సులభతరం అవుతుందన్నారు. పచ్చని పల్లెటూరు వాతావరణంలో శ్రీరామగిరి చెంత పుష్కరిణి ఏర్పాటు చేపట్టిన శ్రీమత్ తిరుమల పలెర్లముడి వారి కుటుంబ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం పుష్కరిణిని ప్రారంభించి, రాధా గోదా సమేత శ్రీకృష్ణ స్వామి, శ్రీ భూ సమేత వల్మీక వెంకటేశ్వర స్వాములను తెప్పోత్సవం నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. గోకవరం ఎస్ఐ పవన్ కుమార్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు నిర్వహించారు

## అగ్ని బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకుంటుంది - ఎమ్మెల్యే



**పెదపూడి ( మనసులో మాట) నవంబర్ 3..** పెదపూడి మండలం అచ్యుతాపురం గ్రామంలో అగ్ని ప్రమాదం కారణంగా తీవ్ర నష్టానికి గురైన కుటుంబాన్ని ప్రభుత్వం తప్పక ఆదుకుంటుందని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తెలిపారు. సోమవారం అచ్యుతాపురంలో అగ్నిప్రమాదంకు గురైన ఇంటిని ఇంటిని పరిశీలించారు. స్థానిక నేతలు అందించిన కొంత నగదు, నిత్యవసర సరుకులను బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి పంపిణీ చేశారు. అగ్ని బాధిత కుటుంబానికి పక్కా ఇంటిని అందించేలా అధికారులు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి ఆదేశించారు. పుట్టా గంగాధర్ చౌదరి, సానా శ్రీనివాసరావు, వీఆర్వో రమేష్, స్థానిక కూటమి నేతలు పాల్గొన్నారు.

## నూతన భవనం నిర్మాణానికి శంకుస్థాపన చేసిన వీసీ



**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 3:** ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయం, రాజమహేంద్రవరం ప్రాంగణంలో కేంద్ర ప్రభుత్వ పీఎం ఉష (రుస) పథకం నిధులతో నిర్మించనున్న నూతన భవనానికి వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ శంకుస్థాపన చేశారు. సోమవారం విశ్వ విద్యాలయ ప్రాంగణంలోని బాయ్స్ హాస్టల్ ఎదురుగా శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ హాజరై సాంప్రదాయ బద్ధంగా భూమి పూజ చేసి శంకుస్థాపన కార్యక్రమాన్ని చేపట్టారు. దీనికి సంబంధించిన వివరాలను వీసీ తెలియజేస్తూ కేంద్ర ప్రభుత్వం పీఎం ఉష పథకంలో భాగంగా రూ. 9.35 కోట్ల అంచనా వ్యయంతో సెంటర్ ఫర్ అడ్వాన్సుడ్ రీసెర్చ్ అండ్ లెర్నింగ్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశామన్నారు. 8 తరగతి గదులు, ఆక్వా కల్చర్, ఫుడ్ సైన్స్, జియాలజీ, మూక్ స్టూడియో, ఏఆర్, వీఆర్ ల్యాబ్ మొదలైన ప్రయోగశాలలతో జీ ప్లస్ టు భవన నిర్మాణం జరుగుతుందన్నారు. అందరి సహకారంతో త్వరితగతిన భవన నిర్మాణ పనులు పూర్తి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య కేవీ స్వామి, ఆర్ అండ్ బీ ఎస్ఈ కాంతు, డిప్యూటీ ఈఈ మధు, ఏఈఈ కిరణ్, యూనివర్సిటీ ఇంజినీర్స్, విశ్వ విద్యాలయ అధికారులు, కాంట్రాక్టర్ శాంతారామ్ తదితరులు పాల్గొన్నారు.

## విశిష్ట సేవారత్న అవార్డు అందుకున్న చిక్కాల



**యానాం (మనసులో మాట), నవంబరు 3:** యానాంకు చెందిన ప్రముఖ వ్యాపారి, లయన్స్ క్లబ్ ప్రతినిధి చిక్కాల నరసింహ మూర్తి విశిష్ట సేవరత్న అవార్డు అందుకున్నారు. తాడేపల్లి గూడెంలోని గమిని ఫంక్షన్ హాల్ లో జరిగిన ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో అవార్డును ప్రధానం చేశారు. సిరిమువ్వ అష్ట వింశతి 28 వ వార్షికోత్సవం సందర్భంగా సంస్థ ప్రతినిధులు గమిని సుబ్బారావు, గ్రంథి సత్యనారాయణ, కొలుసువాడ పెద్ద కృష్ణంరాజుల చేతుల మీదుగా అందుకున్నారు. విశిష్ట సేవరత్న అవార్డు అందుకున్న చిక్కాలను యానాం ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస అశోక్ తదితరులు అభినందించారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



# కమిషనర్ కు 'తుపాను సేవా' అవార్డు

**ముమ్మిడివరం (మనసులో మాట) నవంబరు 3:** మొంథా తుఫాను లో విశిష్ట సేవలు అందించిన ముమ్మిడివరం నగర పంచాయతీ కమిషనర్ పి. రవివర్మకు తుఫాన్ సేవా అవార్డు లభించింది. సోమవారం జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అమలాపురం కలెక్టర్ కార్యాలయం లో ఈ అవార్డు ను ఆయనకు అందించారు. ప్రజలకు తుఫాను పట్ల అవగాహన కల్పిస్తూ, పూరి ఇళ్లలో ఉన్న వారిని పునరావాస కేంద్రాలకు తరలించి సచివాలయ , మున్సిపల్ సిబ్బందితో పటిష్టమైన చర్యలు చేపట్టి నిరంతరం సేవలు అందించినందుకు ఆయనకు ఈ అవార్డు లభించిందని రవి వర్మ తెలిపారు. అవార్డును స్వీకరించిన రవివర్మ ను చైర్మన్ కమిడి ప్రవీణ్ కుమార్ నగర పంచాయతీ కౌన్సిల్ సభ్యులు, సిబ్బంది అభినందించారు.

## బాస్కెట్‌బాల్ ఛాంపియన్ షిప్ విజేత రామచంద్రపురం



**రామచంద్రపురం(మన సులో మాట) నవంబరు 3..** పట్టణంలోని కృత్తివెంటి పేర్రాజు పంతులు క్రీడా ప్రాంగణంలో గత నెల 31 నుంచి జరిగిన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బాస్కెట్‌బాల్ పోటీలు పురుషులు, మహిళల విభాగాల్లో నాలుగు రోజులు పాటు జరిగాయి. ఈ పోటీల్లో మహిళల విభాగంలో రామచంద్రపురం ప్రథమ స్థానంలో నిలవగా ద్వితీయ స్థానంలో పిఠాపురం, తృతీయ స్థానంలో డిఎస్ఏ కాకినాడ, నాలుగవ స్థానంలో సీబీసీ రాజమండ్రి జట్లు నిలిచాయి. పురుషుల విభాగంలో రామచంద్రపురం ప్రథమ స్థానంలో నిలవగా ద్వితీయ స్థానంలో కాకినాడ, తృతీయ స్థానంలో సీబీసీ రాజమండ్రి, నాలుగ స్థానంలో జీ మామిడ జట్లు గెలుపొందాయి. ఈ పోటీల అనంతరం ఉమ్మడి జిల్లా పురుషుల, మహిళల జట్లును ఎంపిక చేసినట్లు ఏపీ బాస్కెట్‌బాల్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ జీ చక్రవర్తి వెల్లిండించారు. కాగా ఎంపికైన జట్లు ఈనెల 7 నుంచి 10వరకు విశాఖలో జరిగే 11వ అంతర్ జిల్లాల పోటీలలో పాల్గొంటారని ఆయన తెలిపారు. గెలుపొందిన జట్లను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, ఏంఎసీ చైర్మన్ రిష్వంత్‌రాయ్, తదితరులు అభినందించారు.

## దేవాలయంలో ఎమ్మెల్యే వేగుళ్ళ ప్రత్యేక పూజలు



**మండపేట(మనసులో మాట) నవంబర్ 3..** కార్తీకమాసం పర్వదినాన్ని పురస్కరించుకుని మండపేట పట్టణంలో రథంసెంటర్ లో ఉన్న శ్రీ జనార్ధన, శ్రీ అగస్త్యేశ్వర స్వామి వార్ల దేవస్థానం లో సోమవారం రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత స్వామివార్కి అభిషేకం నిర్వహించారు. అనంతరం పండితులు పూజలు నిర్వహించి, స్వామివారి తీర్థప్రసాదాలను వేగుళ్ళ కు అందజేశారు.

## ఉప్పంగలలో 7 నుంచి మహా రుద్రయాగ మహోత్సవం



**తాళ్లరేవు (మనసులో మాట), నవంబరు 3:** చరిత్ర ప్రసిద్ధిగాంచిన ఉప్పంగల శ్రీ పార్వతీ సమేత రామలింగేశ్వరస్వామి వారి ఆలయంలో ఈ నెల 7వ తేదీనుంచి 17వ తేదీ వరకు మహా రుద్రయాగ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నారు. ఈ మేరకు ఆలయాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేస్తున్నారు. పవిత్ర కార్తీకమాసం సందర్భంగా కొత్తలంక వాస్తవ్యులు తిరుమల తిరుపతి దేవస్థాన ప్రతివర్ష పండితులు బ్రహ్మశ్రీ బాదంపూడి ప్రసాద్ శర్మ బ్రహ్మత్వంలో శైవాగమ శాస్త్ర ప్రకారం పదిరోజులపాటు విశేష పూజలు నిర్వహించనున్నారు. గ్రామస్తులు, భక్తుల సహకారంతో యాగ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారి పూజా కార్యక్రమాలను తిలకించి స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించాల్సిందిగా శ్రీ రామలింగేశ్వర భక్త మండలి సభ్యులు కోరుతున్నారు.

# పసివాళ్ళకి భద్రత కరువు!

### మనవాళ్లే... బూచోళ్లు! - చిన్నారుల కి రక్షణ లేదు - బంధువులే రాబంధులు మత్తు పదార్థాలు కారణం గానే విచక్షణ కోల్పోతున్న మృగాళ్ళు



**ముమ్మిడివరం(మనసులో మాట) నవంబరు 3:** చిన్నప్పుడు పిల్లల్ని కంట్రోల్ చేసేందుకు.. అమ్మలు బూచాడి కథలు చెప్పేవాళ్లు. పిల్లలు తినకపోయినా, అల్లరి చేసినా.. బూచాడు ఎత్తుకెళ్లిపోతాడని.. ఓ చిన్న అబద్ధం చెప్పేవాళ్లు. కానీ.. ఇప్పుడు నిజాలే చెప్పాల్సిన పరిస్థితి నెలకొంది. ఎందుకంటే.. బూచాళ్లు మన చుట్టూనే ఉన్నారు. ఇరుగు-పొరుగు వాళ్లలోనో, బంధువుల్లోనో.. ఇంకా చెప్పాలంటే.. ఇంట్లోనూ ఉన్నారు. వాళ్లు.. చిన్నారులపై ఎప్పుడు అఘాయిత్యానికి పాల్పడతారో తెలియదు. కానీ.. ఘోరం మాత్రం జరిగిపోతోంది. బాలికలపై వరుస అత్యాచార ఘటనలే.. ఈ దారుణాలకు నిదర్శనం. అందుకే.. ఇంత గట్టిగా చెబుతున్నది.. బూచాళ్లున్నారు జాగ్రత్త అని.!

**పైకి మంచోళ్లలా కనిపించే కామ పిశాచులు:**
బాలికల సేఫ్ గా ఉన్నారా వరుస దారుణాలు, అఘాయిత్యాలు గురించి వింటుంటే.. ఇదే ప్రశ్న తలెత్తుతోంది. ఈ సొసైటీలో రోజూ ఎన్నో దారుణాలు జరుగుతుంటాయ్. అందులో మన దృష్టికి వచ్చేవి కొన్ని అయితే.. మనదాకా రానివెన్నో ఉంటాయ్. అలాంటివాటిలో.. కొన్ని దారుణ ఘటనలు మనల్ని హెచ్చరిస్తాయ్. జాగ్రత్తగా ఉండమని సూచిస్తాయ్. అప్పుడు కూడా పట్టించుకోకపోతే.. మనకు తెలియకుండా జరిగే దారుణానికి మనమే బాధ్యులమవుతాం. ఇటీవలి కాలంలో గోదావరి జిల్లాల్లో బాలికలపై జరుగుతున్న వరుస అఘాయిత్యాలు.. తల్లిదండ్రులకే కాదు మొత్తం సమాజానికే డేంజర్ వార్నింగ్ పంపుతున్నాయ్. పైకి మంచోళ్లలా కనిపించే.. కామ పిశాచుల నుంచి పిల్లలు సేఫ్‌గానే ఉన్నారా అనేది ఇప్పుడు ఆందోళన పెంచుతోంది. రోజూ ఇంటి గడప దాటి వచ్చే మహిళలకే కాదు.. ఎక్కడో మారుమూల ఉండే పల్లెల్లో ఉండే మైనర్ బాలికలకు కూడా భద్రత లేకుండా పోయింది.

**బాలిక పై తాత వయస్సున్న వ్యక్తి అఘాయిత్యం:**
కాకినాడ జిల్లా తుని నియోజకవర్గంలోని జగన్నాథగిరి గురుకుల పాఠశాలలో చదువుతున్న ఓ బాలికపై.. తాత వయసున్న వ్యక్తి అఘాయిత్యం చేసేందుకు ప్రయత్నించిన ఘటన.. ఆంధ్రప్రదేశ్‌లో కలకలం రేపింది. తునికి చెందిన తాటిక నారాయణరావు విద్యార్థినికి వరుసకు తాతనవుతానని చెప్పి.. తోటలోకి తీసుకెళ్లాడు. బాలికపై అఘాయత్యానికి యత్నించగా.. తోట యజమాని అడ్డుకున్నాడు. ఈ తతంగాన్ని వీడియో తీశాడు. అలా.. ఈ విషయం బయటకొచ్చింది. తోట యాజమాని ప్రశ్నిస్తుంటే.. బాలికను స్కూటర్‌పై ఎక్కించుకొని అక్కడి నుంచి పరారయ్యాడు నారాయణరావు. బాలిక బంధువుల ఫిర్యాదుతో.. నారాయణరావును అదుపులో తీసుకున్నారు పోలీసులు. న్యాయం కోసం గురుకుల పాఠశాల ఎదుట బాలిక బంధువులు ఆందోళనకు దిగారు.

**నిందితుడి పై పోక్సో కేసు**
ఈ ఘటనపై.. మంత్రి నారా లోకేశ్ కూడా స్పందించారు. నిందితుడు నారాయణరావుపై పోక్సో కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారు. అనివార్య కారణాలతో నారాయణ రావు ఆత్మహత్య కూడా చేసుకున్న విషయం తెలిసిందే. ఇలాంటి ఘటనలకు పాల్పడే వాళ్లని ఉక్కుపాదంతో అణచివేస్తామన్నారు. బాధితురాలు ధైర్యంగా ఉండేలా కౌన్సిలింగ్ ఇచ్చి, అన్నివిధాలా సహాయ, సహకారాలు అందిస్తామన్నారు. గురుకుల పాఠశాలలు, సంక్షేమ హాస్టళ్లలో చదువుకునే విద్యార్థినులకు పటిష్ట భద్రత కల్పించాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు.

**ఇలాంటి ఘటనలు మరెన్నో:**
తుని లో దారుణం జరిగిన రోజే రాజమండ్రిలో మరో దారుణం జరిగింది. సోషల్ వెల్ఫేర్ హాస్టల్‌లో ఉండి చదువుకుంటున్న బాలికపై అజయ్ అనే యువకుడు అత్యాచారానికి పాల్పడ్డాడు. బాలికని ట్రాప్ చేసి పుష్కర ఘాట్‌కు తీసుకెళ్లాడు. మాయమాటలు చెప్పి.. అక్కడి నుంచి లాడ్జికి తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడ్డాడు అజయ్. బాలిక ఫిర్యాదుతో.. పోలీసులు నిందితుడిపై పోక్సో కేసు నమోదు చేశారు.
డా. బీ. ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఐ. పోలవరం మండలం లో బాణాపురం గ్రామం లో రాయపురెడ్డి వెంకట కృష్ణ అలియాస్ బాబీ ఆరవ తరగతి చదువుతున్న బాలిక పై అత్యాచారం అక్టోబరు 30 వ తేది న వెలుగులోకి వొచ్చింది. బాలిక చదువుతున్న పాఠశాల లో క్రీడా ఉపాధ్యాయుడి గా పనిచేస్తూ మాయ మాటలు చెప్పి బాలిక పై అత్యాచారం చేసాడని బాలిక తల్లి పిర్యాదు మేరకు పోలీసులు ఎంక్వయిరీ చేసి కేసు నమోదు చేసి నిందుతుడ్ని అరెస్ట్ చేశారు
ఈ మూడు దారుణాలే కాదు.. ఇదే నెలలో.. ఏపీలో అనేక చోట్ల మైనర్లపై ఇలాంటి అఘాయిత్యాలు ఎన్నో జరిగాయ్. కృష్ణా జిల్లా ఉయ్యూరులో మైనర్ బాలికపై.. వరుసకు మేనమామ అయ్యే వ్యక్తి అఘాయిత్యానికి పాల్పడ్డాడు.

**కన్న కూతురిపై మద్యం మత్తులో ఉన్న తండ్రి అత్యాచారం**
నరసాపురంలో అయితే మరీ దారుణం. ఉపాధి నిమిత్తం తల్లి గల్ఫ్ వెళ్లింది. ఇంటి దగ్గరే ఉండి చదువుకుంటున్న కన్న కూతురిపై.. మద్యం మత్తులో ఉన్న తండ్రి జులైలో అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ విషయం ఎవరికైనా చెబితే చంపేస్తానని బెదిరించాడు. ఇటీవల.. తల్లి గల్ఫ్ నుంచి తిరిగి వచ్చినప్పుడు బాలిక తనపై జరిగిన అఘాయిత్యం గురించి చెప్పింది. దాంతో.. పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు
ఇలా.. గోదావరి జిల్లాల్లో ఏదో ఒక చోట బాలికలపై అఘాయిత్యాలు జరుగుతూనే ఉన్నాయ్. ఇరుగు-పొరుగు వాళ్లో, బంధువులో, ఇంట్లోని వారో.. ఎవరో ఒకరు.. మన చుట్టూ ఉన్నవాళ్లే.. వావీ వరుసలు మర్చిపోయి, చిన్నారులని కూడా చూడకుండా తమ కామవాంఛ తీర్చుకుంటున్నారు. ఎందరో బాలికల జీవితాలను నాశనం చేస్తున్నారు. ఈ తరహా ఘటనలు.. అందరి మనసుల్ని కలచివేస్తున్నాయ్. సమాజం పట్ల తీవ్ర ఆందోళన రేకెత్తిస్తున్నాయ్.
అభం, శుభం తెలియని చిన్నారులపై లైంగిక దాడులకు ప్రయత్నించడం.. అత్యంత హేయమైన, క్షమించరాని నేరం. ఈ తరహా అఘాయిత్యాలు.. ఆ చిన్నారుల మానసిక, శారీరక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతాయ్. అందుకే.. నిందితుల వయస్సుతో సంబంధం లేకుండా.. కఠినమైన చర్యలు తీసుకోవాలనే వాదనలు వినిపిస్తున్నాయ్.

**చిన్నారుల కి భద్రత ఏది:**
ఈ సమాజంలో మహిళలకే కాదు బాలికలకు కూడా భద్రత లేదు. తాత వయసున్న వ్యక్తి.. ఇలాంటి దుశ్చర్యకు పాల్పడడం.. ఎంతో దారుణం. ఇదొక్కటే కాదు.. వరుసకు మామయ్యే వాడు, బాబాయ్‌గా చలామణీ అయ్యేవాడు, చెల్లిగా పిలిచేవాడు, కూతుర లాంటిదని చెప్పేవాడు.. ఇలా ఎంతోమంది బూచాళ్లు మన చుట్టూనే ఉంటారు. ఏదో ఒక రోజు వాళ్లే తమ కామవాంఛ తీర్చుకునేందుకు.. చిన్నారులపై అఘాయిత్యానికి పాల్పడుతున్నారు. ఈ తరహా ఘటనలు.. మన చుట్టూ ఉన్న వ్యక్తులపై నమ్మకం కోల్పోయేలా చేస్తున్నాయ్. లైంగిక వేధింపులకు, అఘాయిత్యాలకు, వయసు, బంధుత్వం, వావీవరుసలనేవి అడ్డుకాదని.. ప్రతిరోజూ.. రుజువవుతూనే ఉంది. ఇలాంటి బూచాళ్లు ఇంటి చుట్టుపక్కలే కాదు.. ఇంటికి దూరంగా చదువుకుంటున్న గురుకుల పాఠశాలలు, సంక్షేమ హాస్టళ్ల చుట్టూ కూడా తిరుగుతున్నారు. ఇలాంటి ఘటనలు అక్కడ కూడా జరగడం.. తల్లిదండ్రులు, సమాజం.. పాఠశాలలపై ఉంచిన నమ్మకాన్ని దెబ్బతీస్తోంది.

**ఇలా చెప్పవలసిన బాధ్యత తల్లిదండ్రులదే :**
తుని, రాజమండ్రి, ఐ పోలవరం ఘటనలతో.. పాఠశాలల్లో చదువుతున్న బాలికలకు ఎంత భద్రత ఉందనే చర్చ మొదలైంది. సాధారణంగా, గవర్నమెంట్ పాఠశాల లు, గురుకుల పాఠశాలలు మెరుగైన విద్యతో పాటు, వసతి, భద్రత కల్పిస్తాయని తల్లిదండ్రులు నమ్ముతారు. కానీ, అప్పుడప్పుడు జరిగే ఇలాంటి ఘటనలు ఆ నమ్మకాన్ని వమ్ము చేస్తున్నాయ్. బాలికలకు రక్షణ కల్పించాల్సిన వ్యవస్థ.. ఈ విషయంలో వైఫల్యం చెందింది. అందుకే.. మన ఇంట్లో ఆడపిల్లలకు.. సొసైటీలో ముసుగు కప్పుకొని తిరిగే బూచాళ్ల గురించి వివరంగా చెప్పాల్సిన అవసరముందనే వాదనలు వినిపిస్తున్నాయ్. మన చుట్టూ సాధారణ వ్యక్తులుగా కనిపించే వారే.. ఈ తరహా అఘాయిత్యాలకు తెగబడుతున్నారు. అయితే.. బాలికలు, వారి తల్లిదండ్రులే కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ఏది గుడ్ టచ్.. ఏది బ్యాడ్ టచ్.. ఎవరు ఎలా ప్రవర్తిస్తున్నారు? ఎవరికి దూరంగా ఉండాలి? ఎవరితో ఎలా మెలగాలి? ఎవరిని నమ్మాలి? ఎవరితో వెళ్లాలి? అనే విషయాలను.. వివరించాల్సిన బాధ్యత తల్లిదండ్రులదే! అనే చర్చ జరుగుతోంది. చిన్నప్పటి నుంచే.. బాలికలకు తమ శరీరంపై పూర్తి హక్కు ఉందని.. ఎవరైనా అసభ్యంగా తాకినా, మాట్లాడినా.. అది బ్యాడ్ టచ్, బ్యాడ్ అప్రోచ్ అనే విషయాలను నేర్పించాలి. ఎవరైనా అసౌకర్యంగా అనిపించేలా ప్రవర్తిస్తే.. ఎంత పెద్దవారైనా సరే.. వెంటనే వద్దని చెప్పే ధైర్యాన్ని నూరిపోయాలి. భయపెట్టో, బెదిరించో.. రహస్యంగా ఉంచాలని చెప్పడమో, ఎవ్వరికీ చెప్పొద్దని చెప్పడమో చేస్తే.. అది ఎంత పెద్ద రహస్యమైన తల్లిదండ్రులకు చెప్పాలని ప్రోత్సహించాలి.

# ఎంపిక చేయబడిన బీచ్లు వద్దే కార్తీక పౌర్ణమి పూజలు నిర్వహించాలి

### వాకలపూడి ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ టీ. రామ్మోహన్ రెడ్డి వెల్లడి



**కాకినాడ (మనసులో మాట) నవంబర్ 3...** తుపాన్ ప్రభావంతో బీచ్ పరిసర ప్రాంతాల్లో అనేక చోట్ల ప్రమాదకరమైన గుంతలు ఏర్పడినవి. కార్తీకమాసం లో ముఖ్యంగా కార్తీక పౌర్ణమి సందర్భంగా సముద్ర స్నానం చేయడానికి కార్తీక దీపాలు వదిలి పూజ చేయడానికి సముద్రతీరానికి వచ్చే భక్తులు తమ భద్రత కోసం పోలీసు బందోబస్త్ ఏర్పాటు చేసామని వాకలపూడి సెక్యూరిటీ ఇన్స్పెక్టర్ టి రామ్మోహన్ రెడ్డి సోమవారం తెలిపారు. బీచ్ పాయింట్లలో మాత్రమే స్నానం పూజా కార్యక్రమాలు చేయవలసిందిగా భక్తులకు ఆయన సూచించారు. ఎన్టీఆర్ బీచ్ సూర్యారావు పేట బీచ్ నేమం బీచ్ సుబ్బంపేట బీచ్ పెరుమాళ్లపురం బీచ్ ఉప్పలంక రేవుభక్తులు ఇతర అనధికార లేదా ప్రమాదకర ప్రాంతాల్లోకి వెళ్లకుండా, పై పేర్కొన్న బీచ్ పాయింట్లలోనే పూజా కార్యక్రమాలు నిర్వహించవలసిందిగా ఇన్స్పెక్టర్ తెలిపారు. ప్రజల భద్రత కోసం ప్రతి పాయింట్ వద్ద పోలీసు సిబ్బంది నియమించామని వాకలపూడి ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ టి రామ్మోహన్ రెడ్డి పేర్కొన్నారు.

# గొల్లప్రోలులో బిజెపి బలోపేతం దిశగా ప్రవాస్ యోజన



**గొల్లప్రోలు (మనసులో మాట) నవంబరు 3:** గొల్లప్రోలు పట్టణ బిజెపి కార్యాలయంలో బీజేపీ పార్టీ బలోపేతం దిశగా ప్రవాస్ యోజన కార్యక్రమని పట్టణ అధ్యక్షుడు చిట్టా మధు ఆధ్వర్యంలో జిల్లా ఉపాధ్యక్షుడు రవణం సుబ్రహ్మణ్యం అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రవణం సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ.. బీజేపీ పార్టీ విస్తరణ, బూత్ స్థాయి కమిటీలను బలపరచడం, గ్రామస్థాయిలో పార్టీ శక్తికేంద్రాలను మరింత చురుకుగా మార్చడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పార్టీ బూత్ అధ్యక్షులను, శక్తికేంద్ర అధ్యక్షులను, క్రియాశీలక సభ్యులను పరిశీలించి కమిటీలు ఏర్పాటు చేశారు. అలాగే, బిజెపి ప్రభుత్వం తీసుకొస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు విస్తృతంగా తెలియజేయాలని, కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఇంటికి చేరవేయాలని సూచించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం ఎన్నో పథకాలను అమలు చేస్తోందని. ప్రజల మద్దతుతో పార్టీ మరింత బలపడాలి అని, ప్రతి కార్యకర్త ప్రజల మధ్యకి వెళ్లి బిజెపి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించాలి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కర్రి సత్యనారాయణ, ఉపాధ్యక్షులు కొశెట్టి అడవిరాజు, తంగెళ్ళ బాబురావు, వియ్యపు రాములు, చీపూరి భాస్కరరావు, ఆదుమళ్ళ కళ్యాణ్, ఈపు రమణ, గారాపాటి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.



## ఏటా ఉచిత కంటి వైద్య శిబిరాల ఏర్పాటు

**తణుకు (మనసులో మాట)నవంబర్3..** తణుకు నియోజకవర్గంలో అంధత్వ నివారణ కోసం ఏడాదికి రెండు లేదా మూడుసార్లు కంటివైద్య శిబిరాలు నిర్వహించేలా చర్యలు తీసుకోబోతున్నాం అని తణుకు శాసనసభ్యులు ఆరమిల్లి రాధాకృష్ణ అన్నారు.ఇటీవల తణుకులో నిర్వహించిన మెగా ఉచిత కంటి వైద్య శిబిరానికి మంచి స్పందన వచ్చిందన్నారు.మొత్తం 600 మందికి కళ్లజోళ్లు అందజేయడమైంది. ఆరోజున నిర్వహించిన పరీక్షల్లో భాగంగా 228 మందికి కాటరాక్ట్ శస్త్రచికిత్సలు అవసరమని తేలింది. వారందరికీ త్వరలోనే ట్రీట్మెంట్ అందించనున్నట్లు తెలిపారు. చాలామంది కంటికి సంబంధించిన స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోకపోవడం వల్ల భవిష్యత్తులో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉంది. కాబట్టి ఈ సమస్యను నివారించడానికి రాబోయే రోజుల్లో ప్రతి గ్రామంలో శిబిరాలు నిర్వహించేలా చర్యలు తీసుకుంటామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కూటమి నాయకులు, మండలాల పార్టీ అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

### డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు లబ్ధిదారుల ఇళ్లకే సహాయం



**గొల్లప్రోలు (మనసులో మాట) నవంబరు 3 :** గొల్లప్రోలు మండల పరిధి ఏకే మల్లవరం, చేబ్రోలు, చెందుర్తి, కొడవలి మరియు వన్నెపూడి మరియు తదితర గ్రామాల్లోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు పేద ప్రజలకు కూటమి ప్రభుత్వం అందించే ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఆదివారం క్రియాశీలక వాలంటీర్స్ మేడిశెట్టి నాగమణి,మర్రి దొరబాబు మరియు ఆయా గ్రామాల జనసేన నాయకులు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సహాయనిది 17 చెక్కులను లబ్ధిదారుల కుటుంబాలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నక్క బద్రి జనసేన నాయకులు మాట్లాడుతూ.. జనసేన పార్టీ ప్రజల పక్షాన నిలబడే పార్టీ అని, డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ మార్గదర్శకత్వంలో ప్రతి గ్రామంలోనూ ప్రభుత్వ సహాయం నిజమైన అర్హులకు చేరేలా చూస్తున్నాం అని తెలిపారు. అంతేకాకుండా పేద కుటుంబాల అభ్యున్నతే మా పార్టీ ప్రథమ కర్తవ్యమని పేర్కొన్నారు. లబ్ధిదారులు మాట్లాడుతూ... మా సమస్యలను గుర్తించి, మాకు తక్షణ సహాయం అందేలా చేసిన డిప్యూటీ సీఎం కొనిదెల పవన్ కళ్యాణ్ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసారు. కార్యక్రమంలో జనసేన నాయకులు పద్మశాలి డైరెక్టర్ జై కృష్ణ, నక్క బద్రి, పెద్దింటి శివ, ఓరుగంటి పెద్దకాపు, చల్లా కామేశ్వరరావు, చేందురి కన్నయ్య, జనసైనికులు, వీర మహిళలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## శివ నామశ్మరణంతో మారు మ్రోగిన ద్రాక్షారామం



**రామచంద్రపురం(మనసులో మాట) నవంబరు 3..** దక్షిణ కాశీగా పేరొందిన ద్రాక్షారామ మాణిక్యాంబ సమేత భీమేశ్వరస్వామి వారి ఆలయం కార్తీక మాసం సోమవారం కావటంతో శివ నామతూ ్మరణతో మారు మ్రోగింది. తెల్లవారు జామున ఆలయ అర్చకులు స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అనంతరం స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు క్యూలైన్‌లలో బారులు తీరారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ ఈవో అల్లు వెంకట దుర్గాభవానీ ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. కార్తీక మాసం కావటంతో పెద్ద ఎత్తున తరలివచ్చే భక్తులకు ప్రత్యేక బారీ కెడ్లను ఏర్పాటు చేశారు. ఆలయానికి వచ్చిన భక్తులు స్వామివారిని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక అభిషేకాలు, పూజలు చేశారు.



## అక్రమ అరెస్టులు కాదు అన్నదాత ను ఆదుకోండి

### పెదకూరపాడు నియోజకవర్గం మాజీ శాసనసభ్యుడు నంబూరు శంకరరావు



**పల్నాడు, నవంబర్ 3,(మనసులో మాట):** రాష్ట్రంలో అక్రమ కేసులు,అరెస్టులతో పరిపాలన సాగిస్తున్నారని, తుఫాన్ వలన నష్టపోయిన రైతులకు ఇప్పటి వరకు ఒక్క రూపాయి కూడా అందించలేదని పెదకూరపాడు నియోజకవర్గం మాజీ శాసనసభ్యుడు నంబూరు శంకరరావు అన్నారు. బుధవారం అమరావతి మండలంలోని నరుకుళ్లపాడు, జూపూడి, మునగోడు గ్రామాల్లో తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన పంటపొలాలను పరిశీలించి,మాజీ ఎమ్మెల్యే రైతులను పరామర్శించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ఈ క్రాప్,పంట భీమా, రైతు భరోసా కేంద్రాలతో రైతులను ఆదుకుందన్నారు. గతం లో వరదలు,తుఫాన్ ల వలన నష్టపోయిన రైతులను వెంటనే గుర్తించి 80 లక్షల మంది రైతులకు 7,800కోట్లు భీమా పరిహారం అందించారన్నారు. పంట భీమా ప్రీమియం రైతులే చెల్లించుకోవడం వలన 19 లక్షల మంది రైతులు మాత్రమే చెల్లించుకోవడం వలన చాలా మంది పంట భీమా రాకుండా, పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు నష్టపోయారని తెలిపారు. పంట భీమా, నష్ట పరిహారం, పంటకు గిట్టుబాటు ధర కల్పించి నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమేండ్ చేశారు. నష్టపోయిన రైతులకు ఇప్పటి వరకు నష్ట పరిహారం అందించకపోవడం దారుణమ న్నారు. ఈ కార్యక్రమంలో రైతులు,వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, నియోజకవర్గం, మండల నాయకులు,కార్యకర్తలు, పాల్గొన్నారు.



## ఉప ముఖ్యమంత్రి పవన్ చొరవతో తాగునీటి పథకాలకు భరోసా

**కాకినాడ (మనసులో మాట) నవంబర్ 3..** ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ చొరవతో కేంద్ర ప్రభుత్వం జలజీవన్ మిషన్ పథకం నిర్దేశిక గడువును మరో నాలుగేళ్ల పాటు పొడిగించడంతో రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి ఇంటికి రక్షిత తాగునీరు లభించే సౌలభ్యం లభించిందని మాజీ సర్పంచ్ అడబాల రత్న ప్రసాద్ సోమవారం పేర్కొన్నారు. రమణయ్యపేటలో జరిగిన ప్రత్యేక మైన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాలలో అన్ని కుటుంబాలకు రక్షిత తాగునీరు అందివ్వాలన్న ప్రాణాలికతో కేంద్ర ప్రభుత్వం 2019లో జలజీవన్ పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ఈ పథకం లో భాగంగా రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం రూ. 18 వేల కోట్లు విడుదల చేయగా గత ప్రభుత్వం కేవలం రెండు వేల కోట్లు మాత్రమే వినియోగించిందన్నారు. దీంతో ఈ పథకం అమలులో మన రాష్ట్రం 19వ స్థానానికి దిగజారిందన్నారు. ఈ పథకం కింద మిగిలిన రూ. 16 వేల కోట్లతో పనులు చేపట్టి పూర్తి చేయడానికి నాలుగేళు పొడిగించమని కేంద్ర జల వనరుల శాఖ మంత్రి సి ఆర్ పాటిల్ ను పవన్ కళ్యాణ్ కోరగా వారు అంగీకరించారన్నారు. ఈ ఏడాది ఐదు జిల్లాల పరిధిలో రూ. 7910 కోట్ల రూపాయలతో పనులు చేపట్టనున్నారన్నారు. ప్రతి గ్రామీణ కుటుంబానికి కుళాయి ద్వారా సురక్షితమైన తాగునీరు అందించడం ద్వారా ప్రజలకు ఆరోగ్య భద్రత కల్పించే దిశగా ప్రణాళికలు రూపొందిస్తున్న పవన్ కళ్యాణ్ అభినందనీయులని అడబాల తెలిపారు.

## భక్తిశ్రద్ధలతో కార్తీక సోమవార పూజలు

### ఆలయాలకు పోటెత్తిన భక్తులు



**తాళ్లరేవు (మనసులో మాట), నవంబరు 3:** పవిత్ర కార్తీక సోమవారాన్ని భక్తులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. కార్తీకమాసం రెండవ సోమవారం కావడంతో మండలంలోని శివాలయాలకు భక్తులు పోటెత్తారు. ప్రధానంగా మండల కేంద్రమైన తాళ్లరేవులోని పురాతన శివాలయంలో అర్చకులు కొండవీటి శివరామకృష్ణ ఆధ్వర్యంలో శ్రీ భద్రకాళీ సమేత వీరేశ్వరస్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. చొల్లంగి రాజరాజేశ్వరి సహిత సోమేశ్వరస్వామి, పటవల, పిల్లంక గ్రామాల్లోని శ్రీ కాశీ అన్నపూర్ణేశ్వరీ సహిత విశ్వేశ్వరస్వామి, పాతకోరంగి కురంగేశ్వరస్వామి, నీలపల్లి నీలకంఠేశ్వరస్వామి, ఇంజరం ఉమా కృపేశ్వరస్వామి, ఉప్పంగల రామలింగేశ్వరస్వామి తదితర ఆలయాలలో స్వామివారికి విశేష పూజలు చేసారు. చరిత్ర ప్రసిద్ధిగాంచిన కాపులపాలెం శ్రీ భద్రకాళీ సహిత వీరేశ్వరస్వామివారి ఆలయంలో నిర్మించిన పరమశివుని విగ్రహం వద్ద, ఆలయ ధ్వజస్థంభం వద్ద భక్తులు పవిత్ర కార్తీక దీపాలను వెలిగించారు. ఈ సందర్భంగా వీరేశ్వరస్వామివారికి పంచామృతాభిషేకాలు, చందనం తదితర ద్రవ్యాలతో అభిషేకాలు చేసారు.

## డిప్యూటీ తహసీల్దారు గా బాధ్యతలు స్వీకరించిన బాలాశ్రీ



**యానాం (మనసులో మాట), నవంబరు 3:** యానాం డిప్యూటీ తాహసీల్దార్(డీటీ)గా యానాంకు చెందిన జువ్వల బాలాశ్రీ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. పుదుచ్చేరి ప్రభుత్వం బాలాశ్రీ ని యానాం డీటీ గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈమేరకు స్థానిక రెవిన్యూ కార్యాలయంలో డీటీగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా రెవిన్యూ శాఖ ఉద్యోగులు, పలువురు అధికారులు, ప్రముఖులు తదితరులు బాలాశ్రీ ని శాలువాలతో సత్కరించి అభినందించారు.

# ఆస్తి నష్టం, ప్రాణహానీ ఉంది - రక్షణ కల్పించండి

- మా పొలంలోకి గ్రానైట్ క్వారీ వ్యర్థాలు వేస్తున్న 'మను'గ్రానైట్ యజమానులు
- గుర్తుతెలియని వ్యక్తులతో.. నెంబర్ ప్లేట్ లేని వాహనాలతో వ్యర్థాలను తరలిస్తున్నారు - అడిగితే బెదిరింపులకు దిగుతున్నారు
- బాపట్ల జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన రైతు మాలెంపాటి శ్రీనివాసరావు





**బాపట్ల (మనసులో మాట) :** అక్రమంగా మా పొలంలోకి గ్రానైట్ క్వారీ వ్యర్థాలను తరలిస్తున్నారు.. అడిగితే బెదిరింపులకు పాల్పడుతున్నారు.. గుర్తుతెలియని వ్యక్తులతో.. నెంబర్ ప్లేట్ లేని వాహనాలతో వ్యర్థాలను తరలిస్తున్నారు.. 'మను ' గ్రానైట్ క్వారీ యాజమానుల నుండి ఆస్తి నష్టం, ప్రాణహానీ పొంచివుంది.. కాపాడండి అంటూ బాపట్ల జిల్లా సంతమాగులూరు మండలం తంగేడుమల్లి గ్రామానికి చెందిన రైతు మాలెంపాటి శ్రీనివాసరావు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. సోమవారం బాపట్ల జిల్లా కలెక్టరేట్ లో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కు హాజరై తమ గోడును అధికారులకు వివరించారు. ఈ సందర్భంగా మాలెంపాటి శ్రీనివాసరావు మాట్లాడుతూ బాపట్ల జిల్లా సంతమాగులూరు మండలం గురిజేపల్లి గ్రామం నందు సర్వే నంబర్ 133/3 లో య.1.84 సెంట్లు సాగు భూమి ఉంది. పూర్వీకుల ద్వారా సంక్రమించబడి.. సర్వ హక్కులు, పట్టాదారు పాసు పుస్తకాలు కలిగిఉన్నాము. తమ పొలాన్ని దౌర్జన్యంగా ఆక్రమించేందుకు కొందరు కుట్రపన్నుతున్నారు. ఇందులో భాగంగా గ్రానైట్ క్వారీలోని వ్యర్థాలను తాము లేని సమయంలో వేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పొలంలో ఇటీవల సీతాఫలం తోట వేసుకునేందుకు పొలాన్ని చదును చేసుకున్నామని అందులో ఈ వ్యర్థాలు వేయడం వలన సాగుకు ఇబ్బంది అవుతుంది. తమను భయపెట్టి, దౌర్జన్యంగా పొలాన్ని ఆక్రమించుకునేందుకు ' మను ' గ్రానైట్ యజమాని మాలెంపాటి సుబ్బారావు, అతని సోదరుడు మాలెంపాటి వెంకట్రావు (విశ్రాంత గ్రామ రెవిన్యూ అధికారి) లు కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. ఈ విషయమై గతంలో మండల తహసీల్దార్ కు, పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశామన్నారు. దస్తావేజులు పరిశీలించి మను గ్రానైట్ యజమానులను మందలించి, విషయం కోర్టు పరిధిలో ఉండడంతో ఇరువురు పొలంలోకి వెళ్ళొద్దని హెచ్చరించారు. అయినా కోర్టును, అధికారుల ఆదేశాలను లెక్కచేయకుండా ఆదివారం నాడు క్వారీలలోని వ్యర్థాలను నెంబర్ ప్లేటు లేని వాహనాలలో తరలించి తమ పొలంలో వేస్తుండగా.. తెలిసి, స్వయంగా వారిని అడ్డగించామన్నారు. ఈ క్రమంలో వాహనాలను పొలంలోనే వదిలేసి డ్రైవర్ లు పారిపోయినట్లు తెలిపారు. సదరు విషయమై రెవిన్యూ అధికారులకు, పోలీసులకు ఫోన్ ద్వారా తెలియజేశానని తెలిపారు. ఎటువంటి న్యాయం జరగకపోవడంతో సోమవారం జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అక్రమంగా.. అన్యాయంగా తమ పొలాన్ని ఆక్రమించే కుట్ర చేస్తున్న మను గ్రానైట్ క్వారీ యాజమానిపై, అందుకు సహకరిస్తున్న విశ్రాంత గ్రామ రెవిన్యూ అధికారిపై చర్యలు తీసుకోవాలని, వారినుండి తమకు ఆస్తి నష్టం, ప్రాణ హానీ కలగకుండా కాపాడాలని రైతు మాలెంపాటి శ్రీనివాసరావు కోరుతున్నారు.

### మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ

# కోటి సంతకాల సేకరణ



**పిఠాపురం (మనసులో మాట) నవంబరు 3.** రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు ప్రైవేటు మెడికల్ కాలేజీలకు వ్యతిరేకంగా కోటి సంతకాలు సేకరణ కార్యక్రమం పిఠాపురంలో ప్రారంభమైంది. పిఠాపురం నియోజకవర్గం వైకాపా సమన్వయకర్త వంగా గీత విశ్వనాథ్ స్థానిక 29వ వార్డు నందు సోమవారం వైసిపి నాయకులు కార్యకర్తలతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వంగా గీత మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న తప్పుడు విధానాలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. వైద్య విద్యను పేద విద్యార్థులకు అందకుండా మెడికల్ కాలేజీలు ప్రైవేటుపరం చేయడం దారుణం అన్నారు. తక్షణమే కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీలు ప్రైవేటు పరం చేసే ఆలోచనను విరమించుకోవాలని లేకుంటే ఆందోళన మరింత ఉధృతం చేస్తామంటూ హెచ్చరించారు. కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు గండేపల్లి బాబి, రావుల మాధవరావు, బొజ్జ రామయ్య, దత్తుడు, బత్తుల నాగ సాయిరాం. ముమ్మిడి శ్రీనివాసు, ఉలవల భూషణం, బత్తిన రాజశేఖర్ వజ్రపు వీరేష్,బోను దేవా , బోనాసుల శివ, అడపా రఘు, రాజాల చక్రం, దిమ్మల సత్తిబాబు, పితాని కాశీ విశ్వనాథ్, తదితరులు పాల్గొన్నారు


## అత్యాచార బాధితరాలు కుటుంబానికి 5 లక్షల ఎక్స్ గ్రేషియా

### బాధితురాలు కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి సుభాష్, ఎం.పీ హరీష్ ఎమ్మెల్సీ రాజశేఖరులు



**ఐ. పోలవరం మండలం( మనసులో మాట) నవంబర్ 3.** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం లోని ఐ పోలవరం బాణాపురంలోని మైనర్ బాలికపై అత్యాచారం జరిగిన బాధిత కుటుంబాన్ని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధుర్, ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రులు ఎమ్మెల్సీ పేరా బత్తుల రాజశేఖర్లు తోబాటు కూటమి నాయకులు సోమవారం పరామర్శించారు. మైనర్ బాలిక మైనర్ బాలిక కుటుంబ సభ్యులతో రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత తో ఫోన్లో మాట్లాడించారు. బాధితులకు హోం మంత్రి అనిత మాట్లాడి ధైర్యం చెప్పారు. బాధిత కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇచ్చారు. అత్యాచారానికి గురైన మైనర్ బాలిక కుటుంబానికి 5 లక్షల ఎక్స్గ్రేషియా తో పాటు బాధితురాలు తల్లికి ఔట్సోర్సింగ్ ఉద్యోగం, పేదరికంలో ఉన్న వారికి ఇళ్ల స్థలం ఇల్ల నిర్మాణం చేపడతామన్నారు. అలాగే బాధిత కుటుంబము లో పిల్లలకు చదువు చెప్పించడంలో బాధ్యతగా వేసుకుంటామన్నారు. అనంతరం సుభాష్ మాట్లాడుతూ మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించే వారిపై కూటమి ప్రభుత్వం ఉక్కు పాదంతో అరిచి వేయడం జరుగుతుందనీ హెచ్చరించారు. మహిళల పట్ల మహిళల పట్ల కూటమి ప్రభుత్వంలో ఎవరైనా అతిగా ప్రవర్తిస్తే సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన వారికి కఠిన శిక్షలు వేయడం జరుగుతుందన్నారు. వైసిపి నాయకులు మొసలి కన్నీరు కారుస్తూ బాధితులు ఇది చేస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. హత్యలు చేసి డోర్ డెలివరీ చేసే పార్టీ నాయకులు అదే పార్టీలో కొనసాగడం సిగ్గుచేటు అన్నారు. బుడమేరు వరదలు వస్తే బాధితులకు కోటి రూపాయలు ఆర్థిక సాయం ప్రకటించి ఎవరికిచ్చారో చెప్పాలని మంత్రి సుభాష్ డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వంలో మహిళలకు సముచితమైన గౌరవం లభిస్తుందన్నారు. అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధురి మాట్లాడుతూ బాధితురాలు కుటుంబాలకి అన్ని విధాల అండగా ఉంటామన్నారు. ఎమ్మెల్సీ రాజశేఖర్ మాట్లాడుతూ ఇటువంటి సంఘటనలు ఐ పోలవరం మండలంలో జరగడం దురదృష్టకరమన్నారు. అభం శుభం తెలియని మైనర్ బాలికపై రాయపరెడ్డి బాబి అత్యాచారం చేయడం తీవ్రంగా ఖండించారు.

## తుపాను ప్రభావిత కుటుంబాలకు ప్రభుత్వ సహాయం అందజేత



**అనపర్తి(మనసులో మాట), నవంబరు 3:** అనపర్తి నియోజకవర్గం అనపర్తి తహసీల్దార్ కార్యాలయంలో మొంథా తుపాను బాధితులకు ప్రభుత్వం ప్రకటించిన, ఒక్కొక్కరికి రూ.1000 చొప్పున, కుటుంబానికి గరిష్టముగా రూ.3000 చొప్పున నగదు రిలీఫ్ పంపిణి కార్యక్రమంలో భాగంగా అనపర్తి మండలానికి, సంబంధించిన 166 కుటుంబాలకు 408 మందికి 3 లక్షల 45 వేల రూపాయలు, బిక్కవోలు మండలానికి సంబంధించి 81 మందికి, 74 వేల రూపాయలు తుపాను బాధిత కుటుంబాలకు ప్రభుత్వం ప్రకటించిన, ఆర్థిక సహాయం అందించిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. ఈ సందర్భంగా అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడుతూ, ఈరోజు ఏదైతే మొంథా తుఫాను ప్రభావిత ప్రాంతాలలో పునరావాస కేంద్రాలకి, కొంతమంది బాధితులను తరలించడం జరిగింది. ఆ బాధితులకి రాష్ట్ర ప్రభుత్వం సహకారం అందించాలి, ఆర్థిక సహకారం అందించాలి,నిత్యవసర వస్తువులను ఇవ్వాలని ఆలోచనతో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది. దానిలో భాగంగానే ఇప్పటికే నిత్యవసర వస్తువులు ఇవ్వడం జరిగింది. ఈరోజు ఒక్కొక్కరికి 1,000 రూపాయలు గరిష్టంగా కుటుంబానికి 3,000 రూపాయలు చొప్పున, అనపర్తి మండలానికి సంబంధించిన 166 కుటుంబాలకు 408 మందికి 3 లక్షల 45 వేల రూపాయలు, బిక్కవోలు మండలానికి సంబంధించి 81 మందికి 74 వేల రూపాయలు ఆర్థిక సహకారం అందించడం జరిగింది. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో అత్యధికంగా ఆర్థిక సహకారం అందించింది అనపర్తి నియోజకవర్గంలోనే కావటం విశేషం. ముఖ్యంగా ఏదైతే చంద్రబాబు నాయుడు ముందస్తు ప్రణాళికతో, ఈ తుపాను ప్రజలకు, పెద్ద ఎత్తున ఇబ్బంది కలిగించకుండా ముందస్తు చర్యలు చేసుకోవడం జరిగింది. ముఖ్యమంత్రి సూచనలని అధికార యంత్రాంగం పూర్తిగా పాటించి సంపూర్ణంగా ప్రజలను రక్షించడంలో అధికార యంత్రాంగం కూడా తీవ్రంగా కృషి చేసింది దానికి అధికార యంత్రాంగానికి హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేసుకుంటూన్నాను. అదేవిధంగా రైతులకు సంబంధించి పెద్ద ఎత్తున సహకారం అందించాల్సిన అవసరం ఉంది. ఇప్పటికే అనపర్తి నియోజకవర్గంలో దాదాపుగా 150 కోట్ల రూపాయల మేరకు పంట నష్టం వాటిల్లిందనేది ప్రాథమిక అంశానికి వచ్చాం. పూర్తిస్థాయిలో ఎన్యూమిరేషన్ జరిగిన తర్వాత ప్రభుత్వానికి అధికారికంగా నివేదిక ఇచ్చిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం,కేంద్ర ప్రభుత్వం కలిసి పెద్ద ఎత్తున రైతులను ఆదుకునే దిశగా ముందు వెళ్తా ఉండడం జరుగుతోంది. ఏది ఏమైనా ఈ తుఫాను వైపరీత్యం ప్రజలు పెద్ద ఎత్తున నష్టపోకుండా నివారించడంలో ముఖ్యమంత్రి గారు సూచనలు మేరకు అధికార యంత్రాంగం తీవ్ర కృషి చేసింది. వారందరికీ హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలియచేసిన నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. ఈ కార్యక్రమంలో అనపర్తి నియోజకవర్గం కూటమి నాయకులు, అనపర్తి, బిక్కవోలు, పెదపూడి, రంగంపేట మండలాల కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.



# ఫిర్యాదులు సమగ్ర పరిశీలన

**కాకినాడ (మనసులో మాట) నవంబర్ 3..** కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో జరిగిన జిల్లా స్థాయి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమానికి 571 అర్జీలు వచ్చాయి. ఈ పీజీఆర్ఎస్ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ ఎన్వీవీ సత్యనారాయణ, కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి అడ్మినిస్ట్రేటివ్ అధికారి ఎన్.శ్రీధర్, ఎస్ఎస్ఏ ఏపీవో పి.వేణుగోపాల రావు, కేఆర్ఆర్సీ ఎస్డీసీ జి.రత్నమణి, సీపీవో పీ. త్రినాథ్బీ డీపీవో వి.రవికుమార్ లతో కూడిన అధికారుల బృందం కాకినాడ చుట్టు పక్కల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులను, అర్జీలను సోమవారం స్వీకరించారు.ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం సమగ్రమైన విచారాణ చేపట్టి తగిన పరిష్కారం అందించాలని అధికారులను ఆదేశించారు. బియ్యం కార్డు మంజూరు, కార్డు లలోని పేర్లు మార్పులు చేర్పులు, పింఛన్లు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, ఇళ్ల స్థలాలు, భూమి వివరాలు ఆన్ లైన్లో నమోదు, రీ సర్వే, ఆక్రమణలు తొలగింపు, డ్రైన్, కాలువల్లో పూడిక తొలగింపు, పారిశుద్ధ్యం, ఆటో డ్రైవర్ల సేవలో వంటి అంశాలపై ఈ కార్యక్రమంలో అర్జీలు అందాయి. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమానికి రాలే ని అర్జిదారులు తమ అర్జీలను Meekosam.ap.gov.in వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చు. అర్జీ దార్లు వారి యొక్క అర్జీల యొక్క స్థితి తెలుసుకోవడానికి 1100 కి నేరుగా ఫోన్ చేసి తెలుసుకోవచ్చు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

## అత్యంత వైభవంగా అయ్యప్ప స్వామి పడి పూజ



**గండేపల్లి (మనసులో మాట) నవంబర్ 3..** గండేపల్లి మండలం మల్లేపల్లి లో ఆదివారం అయ్యప్ప స్వామి పడి పూజను అత్యంత వైభవంగా నిర్వహించారు. మల్లేపల్లి గ్రామానికి చెందిన కాపు గంటి మురళి అయ్యప్ప స్వామి దీక్ష 18 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా మురళి స్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి పడి పూజ ను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ పడిపూజకు రాజమండ్రి కి చెందిన గురు స్వామి ఆమంచి ఆంజనేయులు స్వామి ఆధ్వర్యంలో ఘనంగా జరిపించారు. అయ్యప్ప స్వామి 18 మెట్లను అలంకరించి, శ్రీ సుబ్రహ్మణ్య స్వామి, కలశం, అమ్మవారి పూజలు నిర్వహించారు. అనంతరం అయ్యప్ప స్వామికి 18 రకాల అభిషేకాలు, నిర్వహించి పడిపూజ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించడంతో బుధవారం అయ్యప్ప నామస్మరణంతో ఆ ప్రాంతమంతా మారుమోగింది. గురు స్వాములకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో అయ్యప్పస్వాములు,భక్తులు పాల్గొన్నారు. పూజ అనంతరం స్వాములు అల్పాహారం స్వీకరించారు.

## దుర్గాడలో అంగరంగ వైభవంగా కార్తీక సోమవారం వేడుకలు

### భక్తులతో నిండిన ఆలయ ప్రాంగణం - దీపాల కాంతులతో వెలిగిన ఆలయం



**గొల్లప్రోలు (మనసులో మాట) నవంబరు 3:** గొల్లప్రోలు మండల పరిధి దుర్గాడ గ్రామంలోని ప్రసిద్ధ గాంచిన శ్రీ ఉమారామలింగేశ్వర స్వామి దేవస్థానంలో కార్తీకమాసం రెండవ సోమవారం సందర్భంగా తెల్లవారుజాము నుంచే భక్తులు పెద్దఎత్తున తరలి వచ్చి స్వామివారి దర్శనం కోసం క్యూల్లో నిలబడ్డారు. ఆలయ అర్చకులు చెరుకూరి వీరబాబు, దత్తు సోదరులు ఆధ్వర్యంలో మహాగణపతి పూజ, మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, రామలింగేశ్వర స్వామి ప్రత్యేక అభిషేకలు నిర్వహించారు. అనంతరం మహాకాలేశ్వర అలంకరణ సేవతో పాటు ప్రత్యేక దీపాలంకరణ నిర్వహించగా, ఆలయ ప్రాంగణం సంపూర్ణ భక్తి వాతావరణంలో మునిగిపోయింది.సాయంత్రం భక్తులు పెద్దఎత్తున హాజరై దీపాలు వెలిగించి కార్తీక దీపోత్సవాన్ని నిర్వహించారు. సప్తాహ భజన కార్యక్రమాలు కొనసాగుతున్న నేపథ్యంలో ఆలయంలో భక్తుల రద్దీ మరింతగా పెరిగింది. భక్తులకు దర్శనం సులభంగా జరిగేలా ఆలయ సేవా సమితి సభ్యులు, యువ సేవకులు సక్రమ ఏర్పాట్లు చేశారు.పూజా కార్యక్రమాలలో మహిళలు, యువత, పెద్దలు ఉత్సాహంగా పాల్గొని స్వామివారి నామస్మరణతో గోష్ఠి భజనలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణమంతా ఓం నమఃశివాయ నినాదాలతో మారుమ్రోగింది. కార్తీక సోమవారం కావడంతో సమీప ప్రాంతాల నుండి కూడా భక్తులు వచ్చి స్వామివారి దర్శనం చేసుకున్నారు. స్థానిక భక్తులు మాట్లాడుతూ...దుర్గాడ శివాలయంలో కార్తీక సోమవారాలు ఎంతో పవిత్రం అని ఇక్కడి పూజలు జరుపుకున్నవారు అన్ని కష్టాలనుండి విముక్తి పొందుతారనే నమ్మకం అని తెలిపారు.

## ఆక్రమణలు తొలగించాలంటూ ఫిర్యాదు..

- పట్టణంలో పలుచోట్ల మున్సిపల్ మరియు ఇరిగేషన్ స్థలాలు కబ్జాకు గురవుతున్నాయి అంటూ సిపిఎం నేతల ఆరోపణ.
- పట్టణ పరిధిలో మురుగు కాలవల నిర్మాణ పనులలో నాణ్యత లోపం ఉందంటూ ఫిర్యాదు..



**పిఠాపురం, ( మనసులో మాట) నవంబర్ 3..** పిఠాపురంలో పలు సమస్యలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సిపిఎం పార్టీ జిల్లా నాయకులు దువ్వా శేషు బాబ్జి మండల కన్వీనర్ కుంచే చిన్న పిఠాపురం పాడా కార్యాలయం నందు సోమవారం ఫిర్యాదు చేశారు. పట్టణ ప్రణాళిక విభాగం అధికారిణి వల్లి ప్రియ కి అర్జీని అందజేశారు .ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో ఫిర్యాదు అందించిన సిపిఎం నాయకులు మాట్లాడుతూ పిఠాపురంలో పలు మున్సిపల్ మరియు ఇరిగేషన్ స్థలాలు కబ్జాకు గురవుతున్నాయని అధికారులు వాటిపై దృష్టి సారించి సదరు స్థలాలను పరిశీలించి ప్రభుత్వానివైతే స్వాధీన పరుచుకోవాలన్నారు. అలాగే పిఠాపురం పట్టణంలో పలు వార్డులలో నిర్మాణం చేపడుతున్న మురుగు కాలువలు నాసిరకంగా నిర్మిస్తున్నారన్నారు. నిర్మాణాలలో నాణ్యత లేదని అధికారులు జరుగుతున్న నిర్మాణాలను పరిశీలించాలన్నారు. అలాగే కొన్నిచోట్ల డ్రైన్లు అసంపూర్తిగా నిర్మించి వదిలేశారని వాటిని ప్రధాన కాలువలకు అనుసంధానం చేయాలన్నారు. పిఠాపురం మెయిన్ రోడ్డుపై కాయగూరలు మార్కెట్ ప్రాంతంలో వ్యాపారస్తులు రోడ్ ను ఆక్రమించడం వలన ట్రాఫిక్ కి తీవ్ర ఆటంకం ఏర్పడుతుందన్నారు. వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారని అసంపూర్తిగా డ్రైనేజీలు నిర్మించారన్నారు. మిగతా సగం డ్రైనేజీ నిర్మించకపోవడంతో మురికి నీరు అంతా వెళ్లే దారి లేక అక్కడే స్టోరేజ్ గా ఉంటుందని దానివల్ల లేనిపోని రోగాలు వచ్చే పరిస్థితి వస్తుందని డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపరచాలని తదితర సమస్యల పై అధికారులు చొరవ చూపాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోనేటి రాజు కే నాగేశ్వరరావు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక
రాయలసీమ
కర్నూలు | అనంతపురం
చిత్తూరు | కడప
మంగళవారం 4 నవంబర్ 2025


# అంతర్జాతీయ ప్రకృతి మేళాలో పాల్గొన్న హరికృష్ణారెడ్డి

**పెనుమూరు, నవంబర్ 3 (మనసులో మాట):** గంగాధరనెల్లూరు నియోజకవర్గం పెనుమూరు మండలానికి చెందిన ప్రముఖ అభ్యుదయ ప్రకృతి రైతు ఢిల్లీలో జరిగిన అంతర్జాతీయ ప్రకృతి మేళాలో తన వాణి వినిపించారు. పదివేల రైతు ఉత్పత్తిదారుల సంఘాల ఆధ్వర్యంలో కేంద్ర వ్యవసాయ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అక్టోబర్ 30, 31 నవంబర్ 1, 2 తేదీలలో ఢిల్లీలోని భారత సహకార సంస్థ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రకృతి మేళాలో హరికృష్ణా రెడ్డి పాల్గొన్నారు. కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తో కలసి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం రైతు ఉత్పత్తిదారుల సంఘాల బలోపేతానికి అనేక సూచనలు చేశారు. కేంద్ర వ్యవసాయ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రైతు ఉత్పత్తిదారుల సంఘాలతోనే దేశం భవిష్యత్తు ఉజ్వలం కాబోతోందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. పెనుమూరులో హరికృష్ణా రెడ్డి పులిగుంటీశ్వర ప్రకృతి రైతు ఉత్పత్తిదారుల సంఘాన్ని స్థాపించి, 650 మంది రైతులను సభ్యులుగా చేర్చి సంఘాన్ని అద్భుతంగా నిర్వహిస్తున్నారు. రైతులకు కావలసిన పవర్ వీడర్లు, పవర్ స్ప్రేయర్లు, డ్రోన్లు, పశువుల దాన, వ్యవసాయ పనిముట్లు, విత్తనాలు, ప్రకృతి వ్యవసాయ



ఉపకరణాలు అందుబాటులోకి తెచ్చారు. అలాగే రైతులు పండిస్తున్న దేశీయ వరి విత్తనాలు ,చిరుధాన్యాలు ,ఉద్యాన పంటలు తమ ఉత్పత్తిదారుల సంఘం ద్వారా మార్కెట్ చేస్తున్నారు. గత దశాబ్ద కాలంగా పూర్తిస్థాయిలో ప్రకృతి వ్యవసాయం చేస్తూ ,ఎంతో మంది రైతులకు ఆదర్శంగా నిలుస్తున్నారు. దేశీ ఆవులను పోషిస్తూ ,ప్రకృతి వ్యవసాయం సాగిస్తూ, ఆరోగ్యకరమైన ఆహార ఉత్పత్తులు అందిస్తూ, ప్రకృతి వ్యవసాయంలో అద్భుత విజయాలు సాధిస్తున్నారు. ప్రకృతి వ్యవసాయంలో హరికృష్ణా రెడ్డి సాధించిన విజయాలు, అందించిన సేవలు గుర్తించి కేంద్ర వ్యవసాయ శాఖ ఆయనకు ఢిల్లీలో జరిగే అంతర్జాతీయ ప్రకృతి మేళాకు కు ఆహ్వానం అందించింది. అలాగే ఇక్కడ రైతులు పడుతున్న కష్టాలు, ప్రకృతి వ్యవసాయంలో ఉన్న ఇబ్బందులు, మార్కెట్ చేయడంలో ఉన్న సమస్యలు మేధావుల కమిటీకి సవివరంగా వివరించారు. అలాగే ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను ఇతర రాష్ట్రాలకు, దేశాలకు ఎగుమతి చేయడానికి అవకాశం కల్పించాలని సూచించారు. ఆయన సూచనలకు సలహాలకు కేంద్ర ప్రభుత్వ అధికారులు సానుకూలంగా స్పందించారు. భవిష్యత్తులో ప్రకృతి వ్యవసాయానికి, రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. గోమాత, భూమాత,అన్నదాత సుభిక్షంగా ఉన్నప్పుడే దేశం విలసిల్లు తిందని ,జాతి ప్రగతి సాధిస్తుందని ఆయన తెలియజేశారు. మారుమూల పల్లెలో పుట్టిన హరికృ ష్ణా రెడ్డి ఢిల్లీలో జరిగిన అంతర్జాతీయ సదస్సులో పాల్గొనే అవకాశం సాధించడం కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి తో కలసి కార్యక్రమంలో జ్యోతి ప్రజ్వలన చేయడం చిత్తూరు జిల్లాకే గర్వకారణమని జిల్లాలోని రైతు సంఘాలు ,రైతు ఉత్పత్తిదారుల సంఘాలు హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపాయి.

## కాళీమాత ఆలయ కుంభాభిషేక మహోత్సవంలో మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి



**పెనుమూరు,నవంబర్3(మనసులో మాట):** గంగాధరనెల్లూరు నియోజకవర్గం వెదురు కుప్పం మండలంలోని బాలగంగానపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ కాళీమాత అమ్మవారి ఆలయ కుంభాభిషేక మహోత్సవ కార్యక్రమంలో సోమవారం మాజీ ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి, నియోజకవర్గ సమన్వయకర్త కృపా లక్ష్మి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కాళీమాత అమ్మవారికి నియోజకవర్గ సమన్వయకర్త కృపా లక్ష్మి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి మాట్లాడుతూ... గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలో నియోజకవర్గంలో దాదాపు 185 ఆలయాలు మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రత్యేక చొరవతో నిర్మించినట్లు తెలిపారు. ఆలయ అర్చకులు మాజీ డిప్యూటీ సీఎం నారాయణ స్వామికి, నియోజకవర్గ సమన్వయకర్త కృపా లక్ష్మికి ప్రత్యేక వేద ఆశీర్వచనం చేసి, తీర్థ ప్రసాదాలు అందించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వెంకటరెడ్డి,ఎంపీపీ అనిత, మాజీ ఎంపీటీసీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు గోవిందన్,స్థానిక సర్పంచ్ శేఖర్ , నేతలు ఆలీ షేర్, హేమరాజు, త్యాగరాజ రెడ్డి, చంద్ర రెడ్డి, సుబ్రమణ్యం రెడ్డి, మాజీ సర్పంచ్ నరసింహులు, వాసు రెడ్డి, జయ శంకర్, నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జూడో కరాటే ఖురాష్ లో ప్రతిభాజాటిన
## జివిఇ జెడ్పి జిహెచ్ స్కూల్ విద్యార్థినీలు



ధర్మవరం నవంబర్ 3 (మనసులో మాట) జూడో కరాటే ఖురాష్ లో పట్టణానికి చెందిన జీవీఈ జడ్పీ హైస్కూల్ విద్యార్థినీలు ప్రతిభ చాటడం జరిగిందని, ఎస్ జి ఎఫ్ జిల్లా పోటీలకు ఎంపిక కావడం జరిగిందని హెడ్మాస్టర్ సుమన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కురాఫ్ కరాటే ఎస్ జి ఎఫ్ జిల్లా పోటీలో దాదాపు నాలుగు వందల మంది విద్యార్థులు పాల్గొనడం జరిగింది అని,ఖురాష్ డిస్టిక్ సెలక్షన్స్ లో 8వ తరగతి చదువుతున్నటువంటి విద్యార్థులు వి. సింధు పాల్గొని, మైనస్ 32 కేజీ విభాగంలో మొదటి స్థానం సాధించి, స్టేట్ మీట్ కు సెలెక్ట్ అవడం జరిగింది అని తెలిపారు. ఈ విద్యార్థులు నవంబర్ 7వ,8 వతేదీలలో అనంతపూర్ డి ఎస్ ఏ లో జరగబోయే స్టేట్ కురాష్ పోటీలకు ఎంపిక కావడం చాలా సంతోషకరమైన విషయమని తెలిపారు. అలానే 9 వ తరగతి చదువుతున్న పి.అఖిల రెండవ స్థానం, అలానే 9 వ జి.సుస్మిత రెండవ స్థానం, 8 వ తరగతి చదువుతున్న బి. ప్రణవి రెండవ స్థానం, 9వతరగతి చదువుతున్న బి.ప్రణీత రెండోవ స్థానం ,9వ తరగతి చదువుతున్న డి.తన్మై రెండవ స్థానం సాధించడం జరిగిందన్నారు. జిల్లా నుంచి నుంచి రాష్ట్రస్థాయికి ఎంపికైన అయినటువంటి విద్యార్థులను హెడ్మాస్టర్ సుమనతోపాటు పాఠశాల విద్యా కమిటీ, పి ఈ టి లు స్వరూప, సరళ, పాఠశాల ఉపాధ్యాయ, బోధనేతర సిబ్బంది అభినందన శుభాకాంక్షలు తెలిపారు. అలానే జాతీయ అంతర్జాతీయ స్థాయిలో మీరు ఎదగాలని మనస్ఫూర్తిగా హెడ్మాస్టర్ అభినందించారు. ఈ సందర్భంగా హెడ్మాస్టర్ జూడో కోచ్లు ఇనాయత్ భాష, నవ్య శ్రీ ప్రత్యేకంగా అభినందించారు.

## జ్యుడీషియల్ డిపార్ట్మెంట్ రిటైర్డ్ పరిపాలన అధికారి సరస్వతమ్మ ఆకస్మిక మృతి



**పలమనేరు నవంబర్ 3( మనసులో మాట):** జ్యుడీషియల్ డిపార్ట్మెంట్లో పరిపాలన అధికారిగా పనిచేసి పదవీ విరమణ చెందిన సరస్వతమ్మ గుండెపోటుతో సోమవారం మధ్యాహ్నంచిత్తూరులోని ప్రైవేట్ ఆస్పత్రిలో మరణించారు. ఆమె అంత్యక్రియలు స్థానిక పాతపేట రజక వీధిలో మంగళవారం మధ్యాహ్నం వారి స్వగృహం నందు జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు. వారి భర్త కన్నయ్య గిరిజన సంక్షేమ శాఖా కార్యాలయంలో ఉద్యోగిగా పనిచేసి పదవీ విరమణ చెందారు. వారి కుమార్తె తిరుపతిలో స్థిరపడ్డారు. వారి కుమారుడు హైదరాబాదులో ఒక ప్రైవేట్ బ్యాంకు మేనేజర్ గా పని చేస్తున్నారు. సరస్వతి పుంగనూరు, పలమనేరు,చిత్తూరు కోర్టులలో వివిధ హోదాలలో పనిచేసి పరిపాలన అధికారిగా పదవీ విరమణ చెందారు. ఆమె చిత్తూరు జిల్లా గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘంలో కార్యవర్గ సభ్యురాలుగా విశేషమైన సేవలు అందించారని,గిరిజనుల అభ్యున్నతి కోసం ఆమె స్వచ్ఛందంగా కృషి చేశారని ఆమె మృతి సమాజానికి తీరని లోటు అని ,ఆమె ఆకస్మిక మృతి పట్ల జిల్లా గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్ష కార్యదర్శులు కె.వి రమణ, సిపి ప్రకాష్, కౌన్సిలర్ కే.ఎం నాగరాజు, కార్యవర్గ సభ్యులు తిరుమలరావు, యువరాజు, నేతాజీ, డాక్టర్ అరుణ్, సురేష్ తదితరులు ఆమె మృతికి సంతాపాన్ని తెలియజేశారు.

# పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలి

ధర్మవరం:నవంబర్ 3 మనసులో మాట బిజెపి జాతీయ మరియు రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు,మంత్రివర్యులు సత్యకుమార్ యాదవ్ సూచన తో మండల ప్రవాస్ యోజన లో భాగంగా శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం అర్బన్ ప్రవాస్ యోజన పట్టణ అధ్యక్షులు జింకా చంద్రశేఖర్ అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా అర్బన్ ఇంచార్జి,శ్రీ సత్య సాయి జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు గోరంట్ల మోహన్ శేఖర్ హాజరు అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ధర్మవరం పట్టణ పోలింగ్ బూత్ కమిటీలు, శక్తి కేంద్రాలు అదేవిధంగా వివిధ మోర్చాల కమిటీ లు పూర్తి చేయాలని తెలిపారు. భారతీయ జనతా పార్టీ ఒక సిద్ధాంతం కలిగిన పార్టీ అని అన్నారు.ధర్మవరం లో బిజెపి బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి గడపకు చేరే విధంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని అన్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీ అధికారం చేపట్టి 12 సంవత్సరాల అవుతున్న ఇంతవరకు ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా కేంద్రంలో నరేంద్ర మోడీ పరిపాలన చేస్తున్నారని కార్యకర్తలకు తెలియజేశారు. నరేంద్ర మోడీ గారి పిలుపు తో ఆత్మ నిర్భర భారత్ ద్వారా ప్రతి ఒక్కరూ స్వదేశీ ఉత్పత్తులను ఉపయోగించేటట్లు ప్రజలను జాగృత పరచాల్సిన అవసరం ఉందని తెలియజేశారు.రాబోయే ఎన్నికల కు ప్రతి కార్యకర్త సిద్ధంగా




ఉండాలని తెలియచేశారు.వార్డు లలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించాలని తెలియచేశారు. ఈ కార్యక్రమం లో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి సాకే ఓబులేసు జిల్లా కార్యదర్శి డోలా రాజారెడ్డి, సీనియర్ నాయకులు గిర్రాజు నగేష్,శంకర చంద్రశేఖర్, జింకా ప్రవీణ్,గుండా పుల్లయ్య,నాగభూషణ,చంద్రమౌళి, నబి రసూల్, రాధమ్మ, మహాలక్ష్మి,వరలక్ష్మి, విజయలక్ష్మి,శారదమ్మ,మల్లికార్జున ఓం ప్రకాష్,రవికుమార్, చెన్న ఆదినారాయణ బండ్లపల్లి రాజు,గంగులమ్మ,కొండమీద రాయుడు,మహేష్,ఈశ్వర్ నాయక్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పలమనేరు మున్సిపాలిటీ సందర్శించిన



**పలమనేరు నవంబర్ 3( మనసులో మాట) :** ఏపీ రాష్ట్ర స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి, చిత్తూరు జిల్లా పర్యటనలో భాగంగా పలమనేరు మున్సిపాలిటీని సందర్శించడం జరిగింది. గబ్బిళ్ళ కోటూరు కంపోస్టు యార్డును సందర్శించడం జరిగింది. వేస్ట్ నిర్వహణ వ్యర్థాల పునర్వినియోగం తడి చెత్త పొడి చెత్త నిర్వహణ కంపోస్టు ఎరువు తయారీ తదితర వాటిని తనిఖీ చేసి సంతృప్తిని వ్యక్తం చేశారు. పురపాలక సంఘ కార్యాలయం నందు పారిశుద్ధ్య కార్మికులు శా నిటరీ సెకరెటరీలు అన్ని విభాగాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఏపీ రాష్ట్ర స్వచ్ఛ్ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి ఈ సందర్భంగా మాట్లాడుతూ.... ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, అధ్యక్షతన స్వచ్ఛంద పారిశుద్ధ్యంకు కృషి చేస్తున్నారు. జాతీయస్థాయిలో మెరుగైన ర్యాంకులు సాధనకై కృషి చేయాలని సూచించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా ఏపీ రాష్ట్ర ప్రభుత్వం పారిశుద్ధ్య కార్మికులకు యాక్సిస్ బ్యాంకు ద్వారా ఉచిత బీమా సౌకర్యం కల్పిస్తుందని అందరూ పారిశుద్ధ్య కార్మికులు దీనిని వినియోగించుకోవాలని తెలిపారు. పురపాలక సంఘ పారిశు ద్ధ్య కార్మికులతో మాట్లాడి వారికీ అందుతున్న మెడికల్ క్యాంపులో గ్లౌజులు దుస్తులు, షూ లు మొదలైన సౌకర్యాల గురించి అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. వార్డ్ సెక్రటరీ కార్యదర్శులతో మాట్లాడి జరుగుతున్న చెత్త సేకరణ రూట్ మ్యాప్ తడి చెత్తలా పొడి చెత్తలా నిర్వహణ బిర్లాస్ గార్డెనింగ్ వంటి వాటి గురించి ఆరా తీసి ఇంకనూ మెరుగైన సేవలు అందించాలని తెలిపారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి మాట్లాడుతూ.... జరుగుతున్న చెత్త సేకరణ రూట్ మ్యాప్ తడి చెత్త పొడి చెత్త నిర్వహణ టేర్లాస్ గార్డెనింగ్ పురపాలక వనరులు ఆదాయ వేయాల గురించి తెలిపారు. స్వచ్ఛ్ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి సూచనల మేరకు పలమనేరు పురపాలక సంఘం మరింత మెరుగైన ర్యాంకులు సాధించడానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి, చిత్తూరు నగరపాలక మున్సిపల్ కమిషనర్ నరసింహ ప్రసాద్, ఏపీ జి బి సి జోనల్ మేనేజర్ విజయ్ కుమార్, డిపి హెచ్ఈ ఓ పుష్పగిరి నాయక్, తాసిల్దార్ ఇన్బానాదన్,డివై ఈ ఈ సురేష్ బాబు, అసిస్టెంట్ ఇంజనీర్ స్నేహప్రియ, మున్సిపల్ మేనేజర్ ఖాదర్ మోహిద్దీన్, టి పి ఓ ఇందిరా, మెప్మా సీఎం ఎం బాబా, తదితరులు పాల్గొన్నారు.

## టూ టౌన్ ఎస్ఐ గా వెంకటరాముడు



**ధర్మవరం నవంబర్ 3 (మనసులో మాట):** పట్టణంలోని టూ టౌన్ ఎస్ఐ గా వెంకటరాముడు బాధ్యతలను స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వర్తిస్తున్న ఎస్ఐ శ్రీరాములు 6 నెలల కిందట పదవీ విరమణ పొందడంతో, అప్పటినుండి ఎస్ఐ పోస్ట్ అలాగే ఖాళీగా ఉండిపోయింది. దీంతో వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఆవరణలో గల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో ఎస్సైగా విధులు నిర్వర్తిస్తున్న వెంకట రాముడును జిల్లా ఎస్పీ 2 టౌన్ ఎస్ఐ గా బదిలీ వేశారు. దీంతో వారు టూ టౌన్ ఎస్ఐ గా బాధ్యతలు చేపట్టారు. అనంతరం సిఐతోపాటు సిబ్బంది కూడా శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎస్సై వెంకట్ రాముడు మాట్లాడుతూ శాంతి భద్రత కోసం నిరంతరం కృషి చేస్తానని, అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘ ఉంచుతానని తెలిపారు. ప్రజలందరూ కూడా చట్టపరంగా జీవించాలని తెలిపారు. గొడవలకు దూరంగా ఉండాలని, కుటుంబాన్ని దృష్టిలో ఉంచుకొని జీవితాన్ని గడపాలని తెలిపారు. టూ టౌన్ పరిధిలో ప్రజలకు ఏదైనా సమస్యలు వచ్చినచో నేరుగా పోలీస్ స్టేషన్కు రావచ్చునని వారు స్పష్టం చేశారు. టూ టౌన్ ఎస్ఐ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన వెంకటరాముడును పలువురు నాయకులు, స్నేహితులు, బంధువులు, తోటి ఉద్యోగస్తులు కూడా శుభాకాంక్షలు తెలియజేశారు.

# భారీ ఉపగ్రహం సక్సెస్ లో ధర్మవరం వాసి



**ధర్మవరం నవంబర్ 3 (మనసులో మాట)** :ఇస్రో ఆధ్వర్యంలో ఆదివారం ప్రయోగించిన భారీ ఉపగ్రహం సక్సెస్ లో శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం పట్టణానికి చెందిన ఇంజనీర్ అంబటి ప్రవీణ్ కుమార్ పాలుపంచుకున్నారు. వివరాల్లోకి వెళితే ధర్మవరం పట్టణానికి చెందిన అంబటి ప్రవీణ్ కుమార్ గత కొన్ని సంవత్సరాలుగా ఇస్రోలో ఇంజనీర్ గా విధులు నిర్వర్తిస్తున్నారు. ఆదివారం తొలిసారిగా భారతదేశంలో అత్యంత బరువైన స్వదేశీ ఉపగ్రహం సక్సెస్ లో ప్రవీణ్ కుమార్ పాలుపంచుకున్నారు. భారీ ఉపగ్రహం నింగిలోకి వెళ్లి విజయవంతం కావడంతో తోటి ఉద్యోగులు సైతం ప్రవీణ్ కుమార్ అభినందించారు. దీంతో సోమవారం ధర్మవరం పట్టణానికి చెందిన ప్రవీణ్ కుమార్ స్నేహితులు, బంధువులు ప్రవీణ్ కుమార్ కు ఫోన్ చేసి అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వివిధ విభాగాల అధికారులు, స్వచ్ఛంద సేవా సంస్థలు, ఆర్యవైశ్య సంఘం దాని అనుబంధ సంస్థల అసోసియేషన్ వారు కూడా శుభాభినందనలు తెలిపారు

## చేనేత సమస్యలు పై చలో హ్యాండ్లూమ్

ధర్మవరం నవంబర్ 3 (మనసులో మాట) చేనేత సమస్యలపై చలో హ్యాండ్లూమ్ పుట్టపర్తి ధర్నాలు ఈనెల 7వ తేదీన నిర్వహిస్తున్నామని ఆ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని చేనేత సంఘం నాయకులు ఎస్హెచ్ భాష, హరికుమార్, ఖాదర్బాషా, జంగం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూవ్యవసాయం తర్వాత చేనేత ప్రధాన వృత్తిగా ప్రసిద్ధి చెందిన పరిశ్రమ కార్పొరేట్ విధానాల వలన సంక్షోభంలో చిక్కుకున్నది అని, దాని ఫలితంగా చేనేత కార్మికులు ఆకలి చావులు ఆత్మహత్యలకు బలి అవుతున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం చేనేత పై జిఎస్టి వేయడంతో చేనేత రంగం మరింత సంక్షోభలోకి నెట్టబడింది అని వారు దుయ్యబట్టారు. కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తగ్గించాలని చెప్తున్నా చేనేత పై తగ్గించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్రంలో గత ప్రభుత్వం ఇస్తున్నా నేతన్న నేస్తం పథకం కూటమి ప్రభుత్వం అమలు జరపలేదు అని స్పష్టం చేశారు. బడ్జెట్లో చేనేత




కేటాయింపులు కూడా లేవు అని, 200 యూనిట్లు ఉచిత కరెంటు అమలు జరపకపోవడం దారుణమన్నారు. చేనేతలకు 25 వేల రూపాయలు ఇస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించిన అమలకు నోచుకోలేదన్నారు. కనుక చేనేత కార్మికులు సమస్యలు పరిష్కరించాలని చేనేత పరిశ్రమకు రక్షణకు ప్రభుత్వం అండగాఉండాలన్నారు. చేనేత సమస్యలు పరిష్కరించేంతవరకు మా పోరాటాలు ఆపము అని స్పష్టం చేశారు.

## గొట్లురుగ్రామం ప్రజలకు ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లచే ఆరోగ్య, పర్యావరణ పరిరక్షణ పై అవగాహన

**ధర్మవరం నవంబర్ 3 (మనసులో మాట)** :కే.హెచ్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ధర్మవరం ,విద్యార్థులచే గొట్లూరు గ్రామంలో ఎన్.ఎస్.ఎస్. ప్రత్యేక శిబిర కార్యక్రమములో భాగంగా 6వ రోజు గ్రామప్రజలకు ఆరోగ్యం , పరిశుభ్రత , పర్యావరణ పరిరక్షణ పట్ల వాలంటీరులు ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పించారు. గొట్లూరు గ్రామంలోని మెయిన్ రోడ్ దగ్గర ఉన్న ఆర్చ్ దగ్గర నుండి వేణుగోపాల స్వామి ఆలయం వరకూ పుర వీధుల గుండా ర్యాలీ నిర్వహించి, గ్రామంలో 50 మొక్కలను నాటి, ప్రజలకుమొక్కలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. బి. గోపాల్ నాయక్ ఆధ్వర్యంలో విజయవంతం అయింది. ఈ



కార్యక్రమంలో డా.ఎస్.షమీఉల్లా, యం.భువనేశ్వరి, జీ. ఆనంద్, గొట్లూరు ఆరోగ్య శాఖ నుండి వై.అఖిల, బి. సుబ్బలక్ష్మి, సి. లక్ష్మీ కాంతమ్మ , సచివాలయం నుండి పి . గణేష్ కుమార్ పంచాయతీ సెక్రెటరీ,జీ. మంజునాథ్ ,డిజిటల్ అసిస్టెంట్, ఓ. పద్మావతి,వెల్ఫేర్ అసిస్టెంట్, చంద్రన్న ఇంజనీరింగ్ అసిస్టెంట్ తదితర సిబ్బంది తో పాటు ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏపీ రాష్ట్ర మహిళా కమిషన్
## చైర్మన్ రుకియ బేగం ఆకస్మిక తనిఖీ



**పలమనేరు నవంబర్ 3 ( మనసులో మాట):** ఏపీ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ రూకియ బేగం సోమవారం స్థానిక అర్బన్ పోలీస్ స్టేషన్ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆమె తనిఖీలో భాగంగా పోలీస్ స్టేషన్ నందు నమోదైన బాలికల మిక్సింగ్ కేసులు వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాలికలపై జరిగిన ఫోక్సో కేసులు గురించి వివరాలు అడిగి తెలుసుకోవడం జరిగింది. ఆమెకు స్థానిక సీఐ మురళీమోహన్, ఎస్సైలు లోకేష్ రెడ్డి, స్వర్ణ తేజ లు పూల బొకే అందించి ఆహ్వానించారు.

## ఉమ్మడి జిల్లా సిఐటియు ట్రాన్స్పోర్ట్ రంగం అధ్యక్షులు సయ్యద్ హైదర్ వలీ మృతి



**ధర్మవరం నవంబర్ 3 (మనసు లో మాట):** ఉమ్మడి జిల్లా సిఐటియు ట్రాన్స్పోర్ట్ రంగం అధ్యక్షులు సయ్యద్ హైదర్ వలీ తిరుపతిలోని రుయా ఆసుపత్రి నందు నవంబర్ మూడవ తేదీ సోమవారం చికిత్స పొందుతూ మృతి చెందారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడుతూ గత ఆరు రోజులకు క్రితం ప్రమాదానికి గురి అయ్యి తిరుపతిలోని రుయా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం మధ్యాహ్నం మృతి చెందారని తెలిపారు. గత 15 సంవత్సరాలుగా సిపిఎం పార్టీకి, సిఐటియుకి వివిధ సేవలను అందించాడని, వీరి మృతి పార్టీకి తీరని లోటు అని దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ సంతాపంతో నివాళులను అర్పించారు. వీరి అంత్యక్రియలు మంగళవారం నిర్వహించబడుతుందని కుటుంబ సభ్యులు తెలిపారు.

# విద్యార్థులు జ్ఞానం వైపు అడుగు వేయాలి

**ధర్మవరం నవంబర్ 3 (మనసులో మాట):** విద్యార్థులు జ్ఞానం వైపు అడుగు వేయాలని గురువులు విజ్ఞాన సర్వస్వం అవ్వాలని రామగిరి సీఐ వల్లాల శ్రీధర్ రాజు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని రుషి విద్యాలయంలో ఇన్వెస్టర్ సేర్మనీ వేడుకలు కార్యక్రమానికి వారు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. అనంతరం సిఐ చేతుల మీదుగా హౌస్ మాస్టర్స్, మిస్టర్స్, కెప్టెన్, వైస్ కెప్టెన్, హెడ్ బాయ్, హెడ్ గర్ల్స్ కు బ్యాడ్జీలు ,కండువాలను అందజేశారు. అనంతరం సీఐ మాట్లాడుతూ ఐక్యత, సోదర భావం, సంస్కృతిని కాపాడడం ఎంతో ముఖ్యమని తెలిపారు. అంతేకాకుండా మాట్లాడుతూ మాట్లాడుతూ విద్యార్థులకు ఉపాధ్యాయులకు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టడం అందరినీ ఆకట్టుకుంది. అనంతరం డీన్ భాస్కర్ రెడ్డి , ప్రిన్సిపాల్ కరణ్ స్వరూప సింగ్, సిపిఓ రవీంద్ర మాట్లాడుతూ ఎన్నికైన వారందరూ తమ విధులను బాధ్యతతో సక్రమంగా నిర్వర్తించాలని విద్యార్థులకు తెలియజేశారు. ఎన్నికలు ప్రజాస్వామ్యానికి నిదర్శనమని ఓటు ద్వారా మార్పు సాధ్యమవుతుందని తెలిపారు. విద్యార్థి దశ నుండే పిల్లలు రాజకీయ అవగాహన కలిగి సమ సమాజాన్ని స్థాపించేలా ప్రయత్నం చేయాలని తెలిపారు. ప్రతి విద్యార్థి ఒక జ్ఞాన సింధువు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఏఓ. రంగారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ కళ్యాణి, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత మెడికల్ విద్యని,వైద్యాన్ని పేదలకు దూరం చేస్తున్న కూటమి ప్రభుత్వం



**ధర్మవరం నవంబర్ 3 (మనసులో మాట):**వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు ధర్మవరం నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు కేతిరెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకి నిరసనగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమంకి మద్దతుగా వైయస్సార్ విద్యార్థి విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి వేముల అమరనాథ్ రెడ్డి,వై.యస్. ఆర్ విద్యార్థి విభాగం సత్యసాయి జిల్లా అధ్యక్షులు పురుషోత్తం రాయల్ పలు కళాశాలల్లో విద్యార్థులు పిపిపి విధానానికి వ్యతిరేకంగా సంతకాలు చేసి మద్దతు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం కుట్రలతో పేదలకు వైద్య విద్యను,వైద్యాన్ని దూరం చేయాలని ప్రైవేట్ వారికి కట్టబెడుతున్న పద్ధతి రాష్ట్రములో ఏర్పడిందని తెలిపారు. ఈ విషయాన్ని విద్యార్థులు మీ కుటుంబానికి సమాజానికి తెలియజేయాలని ఉద్యమానికి మద్దతుగా నిలవాలని, కూటమి ప్రభుత్వం దిగి వచ్చేవరకు విద్యార్థి ఉద్యమాలు బలంగా చేయాలని వారు పిలుపునిచ్చారు. అలాగే కూటమి ప్రభుత్వం పిపిపి విధానాన్ని రద్దు చేసుకోవాలని లేనిచో ప్రజా ఉద్యమంలో కూటమి ప్రభుత్వం కనుమరుగైపోతుందని ప్రభుత్వానికి వారు హితవు పలికారు.

## చిత్తూరు జిల్లా గాండ్ల ఉద్యోగుల సంక్షేమ సంఘం సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నిక



**పలమనేరు నవంబర్ 3 ( మనసులో మాట):**సినీ నిర్మాత ప్రజల మనిషి చిత్తూరు జిల్లా పుంగనూరు మాజీ శాసన సభ్యులు బగ్గిడి గోపాల్ అఖిల గాండ్ల తెలికుల ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల సంక్షేమ సంఘం (ఏ జి టి యు పి ఎస్ ఎస్ ) రాష్ట్ర గౌరవాధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వాకాటి హరికృష్ణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఆదివారం చిత్తూరు నగరంలో జిల్లా ఏజిటియుపిఎస్ఎస్ అధ్యక్షులు ఎ.ఆర్.కుమార్ అధ్యక్షతన జరిగిన గాండ్ల కులస్తుల "కార్తీక మాసపు ఆత్మీయ అభినందన, సత్కార మహోత్సవం"లో బగ్గిడి గోపాల్ ను ఎన్నుకున్నామన్నారు. ఏ జి టి యు పి ఎస్ ఎస్ రాష్ట్రసంఘానికి రాజకీయ పౌర సంబంధాలకు సంబంధించి రాష్ట్ర గౌరవాధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించామన్నారు. సాధారణ వ్యక్తి స్థాయి నుంచి ఎంతగానో కష్టపడి, ప్రజల సేవలో ఒదిగి జనం మనసెరిగిన వ్యక్తిగా ఎదిగి, ప్రజాభిమానాన్ని సంపాదించిన మంచి నాయకుడు,మాజీ శాసనసభ్యులు,విద్యావేత్త, సినీ నిర్మాత నటుడు ప్రజల మనిషి అయిన వారే కాకుండా ముఖ్యంగా ఆయన గాండ్ల తెలికుల సమాజానికి గర్వకారమని పేర్కొన్నారు. ఆయన విద్య కళలు, రాజకీయాలు సామాజిక సేవ వంటి అనేక రంగాలలో బగ్గిడి గోపాల్ తనదైన ముద్ర వేశారని విద్యారంగంలో విద్యార్థులకు ప్రోత్సాహం కళారంగంలో సాంప్రదాయ సంస్కృతి ఆచారాల అభివృద్ధికి కృషిరాజకీయ రంగంలో ప్రజల అభ్యున్నతి కోసం నిరంతర సేవసామాజిక రంగంలో అందరిని సమానంగా చూడటం ఇవన్నీ ఆయన జీవన విధానంలో భాగమై ఉన్నాయని వాకాటి హరికృష్ణ కొనియాడారు. అలాంటి ఉన్నత వ్యక్తిత్వం కలిగిన ఆయన నాయకత్వం సంఘానికి బలం, మార్గదర్శకమని, ఆయన ప్రేరణతో సంఘం మరింత పురోగతిని సాధిస్తూ గాండ్ల తెలికుల సమాజ అభివృద్ధికి తోడ్పడుతుందని వాకాటి హరికృష్ణ, రాష్ట్ర, జిల్లా సంఘం సభ్యులు ఆశాభావం వ్యక్తం చేశారు. కాగా బగ్గిడి గోపాల్ తన అభిప్రాయాన్ని వెల్లడిస్తూ, "మన గాండ్ల తెలికుల కులం అనాది కాలం నుండి నమ్మకం, నిబద్ధత శ్రద్ధ మంచి సంస్కారాలకు ప్రసిద్ధి చెందింది. గతంలో మన కులం తరపున అనేక మంది ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు, రాజకీయ అధికార హోదాలలో సేవలందించారు. అలాంటి వైభవం మళ్లీ పునరావృతం కావాలంటే నేటి యువత ముందుకు వచ్చి సమాజంలో మన కులానికి ప్రతిష్ట తెచ్చే విధంగా నిలబడాలని కోరుకుంటున్నానుఅని తెలిపారు. అలాగే ప్రస్తుతం రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో పర్యటిస్తూ గాండ్ల తెలికుల ఐక్యతను చాటుతూ వెనుకబడిన కుల ప్రజలకు చైతన్యం కలిగిస్తున్న ఏ జి టి యు పి ఎస్ ఎస్ సంఘం గాండ్ల తెలికుల కులానికి గర్వకారణంగా నిలుస్తోందని ప్రశంసించారు. అలాంటి సంఘానికి రాష్ట్ర గౌరవాధ్యక్షుడిగా ఎన్నిక కావడం సంతోషంగా ఉందని కుల ఉద్యోగులు ఉపాధ్యాయులు ఇచ్చిన ఈ గౌరవాన్ని మరింత సేవలతో నిలబెట్టుకుంటానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఏ జి టి యు పి ఎస్ ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గిరిశ్రీనివాస్, రాష్ట్ర కోశాధికారి ఆర్కాట్ హేమాద్రి, రాష్ట్ర ప్రచార కార్యదర్శి కె. పురుషోత్తమ కుమార్ (కే.పి.కుమార్), చిత్తూరు జిల్లా మీడియా ఇంచార్జీలు ఎన్.లక్ష్మీపతి(చిత్తూరు) ఎస్.లక్ష్మీపతి(కుప్పం)లు ప్రత్యేకంగా అభినందించారు. అలాగేరాష్ట్ర జిల్లా స్థాయి నాయకులు ఉద్యోగులు ఉపాధ్యాయులు పెన్షనర్లు ప్రత్యేకంగా ఉమ్మడి చిత్తూరు జిల్లా గాండ్ల సమాజ ప్రతినిధులు అభినందనలు తెలియజేశారు.

## మండల వనరుల కేంద్రం నందు మండల స్థాయిలో రాజ్యంగ దినోత్సవం పోటీలు



**మునగపాక, నవంబర్ 3, మనసులో మాట:**నవంబర్ 26 న రాష్ట్ర స్థాయిలో జరిగే రాజ్యాంగ దినోత్సవ వేడుకలు లో భాగం గా ఈ రోజు మండల లెవెల్ లో మండల విద్యాశాఖ అధికారులుడివేణుగోపాల రావు, బుద్ధశివ నాయుడు ల ఆద్వర్యం లో మండల వనరుల కేంద్రం నందు రాజ్యంగ దినోత్సవం పై క్విజ్, ఎస్సై రైటింగ్, డెబెట్లు పోటీలను పెట్టడం జరిగింది..ఈ పోటీలలో ముగ్గురు విద్యార్థులు నీ నియోజక వర్గ స్థాయి కి ఎంపిక కాబద్దారు జడ్పీహెచ్ఎస్ గణపర్తి నందవరపుజశ్వంత్ జడ్పిహెచ్ఎస్.మునగపాక ఆడారిభవ్యశ్రీ,ఏపీ ఎంఎస్ పాటిపల్లి బొడ్డేడబద్రీనాథ్ లు ఎంపిక కాబడ్డారు.వీరిని మండల విద్యాశాఖ అధికారులు అభినందించారు , జినూకేష్ , బిఅచ్చుత కృష్ణ ఉపాద్యాయులు పాల్గొన్నారు

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజా దర్బార్

**నక్కపల్లి ,నవంబర్3: మనసులో మాట** :ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా హోంమంత్రి వంగలపూడి అనిత నక్కపల్లి ఎంపీడీవో కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించారు.అర్జీదారులను నేరుగా కలిసి, ప్రతి ఒక్కరినీ పలకరిస్తూ, వారి సమస్యలను, వినతులు స్వీకరించారు. పాయకరావుపేట నియోజకవర్గం నాలుగు మండలాల నుంచి ప్రజలు వచ్చారు. ఈ గ్రీవెన్స్ కార్యక్రమానికి సుమారు 400 కు పైగా అర్జీలు వచ్చాయన్నారు. భూమి సమస్యలు, ఫించన్లు,రేషన్ కార్డులు,హౌసింగ్,మత్స్యశాఖ విభాగాల్లో అధికంగా ఫిర్యాదులు వచ్చాయి.పరిష్కారానికి అవకాశం ఉన్న కొన్ని అంశాలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి అక్కడికక్కడే పరిష్కరించారు.మరికొన్ని సమస్యలను పరిష్కాలంచాలని అధికారులను ఆదేశించారు. అంతకుముందు నక్కపల్లి ఎంపీడీవో కార్యాలయంలో



స్వర్ణాంధ్రఏ2047 నియోజకవర్గ అభివృద్ధి యాక్షన్ ప్లాన్, పి ఫోర్ కేంద్రాన్ని మంత్రి అనిత ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఆర్ నరసింహమూర్తి, ఎంపీడీవో కందుకూరు సీతారామరాజు, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, మండల పార్టీ అధ్యక్షుడు గింజల లక్ష్మణరావు తదితర నాయకులు పాల్గొన్నారు.

## పీజీఆర్ఎస్ అర్జీదారులతో జిల్లా అధికారులే నేరుగా మాట్లాడాలి



**విశాఖపట్టణం(మనసులోమాట) నవంబర్ 03** : ప్రజా సమస్యల పరిష్కారంలో భాగంగా ఫిర్యాదుదారులతో సంబంధిత శాఖల జిల్లాస్థాయి అధికారులే నేరుగా మాట్లాడాలని, దిగువ స్థాయి సిబ్బంది మాట్లాడ్డానికి వీల్లేదని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ తేల్చి చెప్పారు. ఆడిట్ నివేదికల పరిశీలన, ప్రజాభిప్రాయ సేకరణలో ప్రజల నుంచి వచ్చిన స్పందన, సంతృప్తి తదితర నివేదికల సునిశిత పరిశీలన అనంతరం కలెక్టర్ ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు. ఇతర అధికారులతో, సిబ్బందితో ఫోన్లు చేయించి తూతూమంత్రంగా ఎండార్స్మెంట్ ఇవ్వడానికి వీల్లేదని, ప్రతీ ఫిర్యాదుదారుతో అధికారులు తప్పకుండా మాట్లాడాల్సిందేనని ఉద్ఘాటించారు. గతంలో వచ్చిన ఫిర్యాదులు, అధికారులు తీసుకున్న చర్యలు, ఇచ్చిన నివేదికలను క్షుణ్ణంగా పరిశీలించిన ఆయన అధికారులు ఫిర్యాదుల పరిష్కారంలో మరింత చొరవ చూపాలని, కాలయాపన చేయకుండా నిర్ణీత సమయంలో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ మీటింగు హాలులో నిర్వహించిన పీజీఆర్ఎస్ లో జాయింట కలెక్టర్ కె. మయూర్ అశోక్ తో కలిసి ఆయన ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు అంశాలపై మార్గదర్శకాలు జారీ చేశారు. సమస్యపై పూర్తి అవగాహనతో ఉండాలని, నాణ్యమైన పరిష్కారం చూపడం ద్వారా ఫిర్యాదులు పునరావృతం కాకుండా చూడొచ్చన్నారు. ఫిర్యాదు స్థితిగతులపై ప్రజలకు విడమరిచి చెప్పాలన్నారు. వివిధ సమస్యలపై 413 వినతులు పీజీఆర్ఎస్ లో భాగంగా ప్రజలు వివిధ సమస్యలపై 413 వినతులు సమర్పించారు. వాటిలో రెవెన్యూ విభాగానికి చెందినవి 148, జీవీఎంసీకి చెందినవి 126, పోలీస్ శాఖకు సంబంధించి 32, ఇతర శాఖలకు సంబంధించినవి 107 ఫిర్యాదులు ఉన్నాయి. జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, జీవీఎంసీ అదనపు కమిషనర్ వర్మ ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## త్రిలింగేశ్వరస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు



ధర్మవరం నవంబర్ 3 (మనసులో మాట) పట్టణ పేట బసవన్న కట్ట వీధిలో గల శ్రీ త్రిలింగేశ్వరస్వామి దేవాలయంలో సోమవారం ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు రవి శర్మ మాట్లాడుతూ... కార్తిక మాసం రెండో సోమవారం సాయంత్రం లింగేశ్వరుడుకి వివిధ రకాల పూలతో స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి పూజా కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం దేవాలయంలో ప్రాకారోత్సవ కార్యక్రమం ఉంజల సేవ, మహామంగళి హారతి కార్యక్రమం నిర్వహించారు. దేవాలయం ముందర శివ పార్వతుల విగ్రహాలకు ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. త్రిలింగేశ్వర దేవాలయంలో భక్తుల శివనామస్మరణతో మారుమోగాయి. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయంలో ఆవరణంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు

### నూతన శ్రీ రామలింగేశ్వర స్వామి బ్రహ్మసూత్ర లింగ ప్రతిష్టాపన



**కౌతాళం నవంబర్ 3 (మనసులో మాట)** :కౌతాళం మండల కేంద్రం నందు నూతనంగా నిర్మించిన శ్రీ రామలింగేశ్వర స్వామి వారి బ్రహ్మసూత్ర లింగ ప్రారంభోత్సవ కార్యక్రమము ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా వై ప్రదిప్ రెడ్డి పాల్గొని ఆలయం నందు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో కౌతాళం వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ దేశాయి ప్రహ్లాద ఆచారి సర్పంచ్ పాల్ దినకర్,వైస్ ఎంపీపీ బుజ్జి స్వామి ఎమ్మెల్యే పి ఎ వెంకటరామరెడ్డి మాజీ హై స్కూల్ చైర్మన్ వడ్డే రాము ఉమాపతి వైఎస్ఆర్సిపి టి యన్ యు లీడర్ వడ్డే చిన్న హుసేని లింగారెడ్డి నర్సిరెడ్డి పాలు రెడ్డి మదిరి ఎంపీటీసీ మూకన్న మండల నాయకులు రామకృష్ణ వడ్డే అంజి ఎంపీపీ హైస్కూల్ చైర్మన్ఈరన్న వైస్ చైర్మన్ ఎన్టీఆర్ నగర్ బాషా వాలంటరీ రామకృష్ణ సోషల్ మీడియా కన్వీనర్ ఖాదర్ లింగ మరియు ఆలయ కమిటీ సభ్యులు పార్టీ కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

## గోడిచర్ల పాఠశాలలో స్కిల్స్ డే సెలెబ్రేషన్స్



**నక్కపల్లి నవంబర్ 3 మనసులో మాట:**నక్కపల్లి మండలం గొడిచెర్ల గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలోని 9,10 తరగతుల విద్యార్థులకు ఒకేషనల్ ఎద్యు కేషన్లో భాగంగా సోమవారం స్కిల్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా ఎలక్ట్రానిక్స్ మరియు కంప్యూటర్ అభ్యశిస్తున్న విద్యార్థులు వర్కింగ్ మోడల్ ప్రాజెక్ట్స్ తయారుచేసారు,పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు సత్య కుమార్ మాట్లాడుతూ ఒకేషనల్ టెక్నికల్ కోర్సెస్ ద్వారా ఉన్నత ఉద్యోగ, ఉపాధి అవకాశాలు త్వరగా లభిస్తాయన్నారు. వృత్తి విద్య ఉపాధ్యాయులు యం. సాయి చందు, బి. లలిత పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### బల్క్ డ్రగ్ పార్క్ రద్దు చేయాలని హోమ్ మినిస్టర్ కు రాజయ్యపేట గ్రామస్తులు వినతిపత్రం



**నవంబర్ 3 నక్కపల్లి, మనసులో మాట:**సోమవారం నక్కపల్లి ఎంపీడీవో కార్యాలయంలో రాష్ట్ర హోమ్ మినిస్టర్ వంగలపూడి అనిత నిర్వహించిన గ్రీవెన్స్ డే పిజిఆర్ఎస్ కార్యక్రమంలో రాజయ్యపేట మత్స్యకారులు హోమ్ మినిస్టర్ గారికి గంగమ్మను మత్స్యకారుల దూరం చేసే బల్క్ డ్రగ్ పార్క్ రద్దు చేయాలని బల్క్ డ్రగ్ పార్క్ రావడం వలన ప్రత్యక్షంగా పరోక్షంగా పచ్చటి పొలాల్లో నాశనం అవుతాయి , సముద్ర సంపద మొత్తం నాశనమవుతుంది కాబట్టి ఇలాంటి బల్క్ డ్రగ్ పార్క్ రద్దు చేయాలని లేని పక్షంలో ఈ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని మత్స్యకారులు అన్నారు ఈ కార్యక్రమంలో మత్స్యకార నాయకులు బాబ్జి, మహేష్, సోమేశ్, కాశి, సోమేష్,మాధవ, నరేష్, స్వామి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు

## ఇంటి పన్నులు వసూళ్లులో జరిగిన అవి నీతి అక్రమాలపై సమగ్ర ధర్యాప్తు జరిపించాలి

### సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు డి వెంకన్న



**మాడుగుల నవంబర్ 3 (మనసులో మాట):**దేవరాపల్లి పంచాయితీలో ఇంటి పన్నులు వసూళ్లలో జరిగిన అవినీతి అక్రమాలపై సమగ్ర మైన దర్యాప్తు జరిపించి అవినీతికి పాల్పడిన వారిపై.వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తు సోమవారం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి వెంకన్న ఎంపిడివో కార్యాలయంలో జరిగిన పిజిఆర్ఎస్ లో పిర్యాదు చేసిన అనంతరం విలేకరులతో మాట్లాడారు మునగ పాక నుంచి దేవరాపల్లికి బదిలీ పై వచ్చిన బిల్ కలెక్టర్ దేవరాపల్లి గ్రామ ప్రజల కష్టాన్ని అధికార పార్టీ నాయకులు అండ దండలతో ఇంటి పన్నులు రూపంలో వసూళ్ళు చేసుకుని ప్రభుత్వానికి చెల్లించ కుండా స్వాహాచేసారని మండి పడ్డారు ఇందులో ఇతర సిబ్బంది హస్తం ఉన్నట్లుగా స్పష్టంగా అర్ద మౌతుందని తెలిపారు ఈ విషయమై పత్రికల్లో భహటాంగా వార్తలు వచ్చిన అధికార పార్టీ నాయకులు అండ దండలు ఉండడంతో ఈ బాగోతం పై ఎటువంటి విచారణ జరప లేదని తెలిపారు బిల్ కలెక్టర్ రికార్డులు,బీరువా తాళాలను సైతం నేటి వరకు అప్పగించ లేదని అన్నారు వాటిని స్వాధీనం చేసుకు నేందుకు స్థానిక పంచాయతీ ఈవో చేసిన ప్రయత్నాలు ఫలించ లేదన్నారు గత ఎడాది ఇంటి పన్ను సొమ్ము రూ.6 లక్షలే జమ చేసారని దేవరాపల్లి పంచాయతీలో గత ఆర్థిక సంవత్సరం రూ.13 లక్షల మేర ఇంటి పన్ను వసూళ్ళు కావాల్సి ఉండగా గతేడాది అక్టోబర్ నుంచి ఈ ఏడాది మే 25 వ తేదీ వరకు రూ.6 లక్షలు మేర మాత్రమే బ్యాంక్ లో జమ అయ్యాయి మిగిలిన సొమ్ములో ఎంత మేర వసూలు అయ్యిందో సమగ్రమైన దర్యాప్తు జరిపితే తప్ప పూర్తి స్థాయిలో స్పష్టత రాదన్నారు పంచాయతీలో ఇప్పటికే ఇరిగేషన్ భూములకు గ్రామ కంతాలకు ఇంటి నిర్మాణం అనుమతులు పేరిట పెద్ద ఎత్తున కొందరు అన ధికారికంగా వసూళ్లకు పాల్పుడుతున్నారని తెలిపారు గతంలో కూడా బాత్ రూములు కుంభకోణంలో పంచాయతీ ఇ ఓ సస్పెండ్ అయ్యారని ఇలా ఎంతో మంది అధికార పార్టీ నాయకులు చేతుల్లో అధికారులు బలై పోతున్నారనని ఆవేదన వ్యక్తంచేశారు ఈలాంటి పరిస్థితి ల్లో తాజాగా వెలుగులోకి వచ్చిన ఇంటి పన్నులు వసూళ్లు అవినీతి ఆరోపణలతో పంచాయతీలో సర్వత్రా చర్చనీయాంశంగా మారిందనని దీన్ని అన్ని కోణాల్లో సమగ్రంగా దర్యాప్తు చేపడితే అవినీతి అక్రమాలు బైట పడతాయని తెలిపారు విటితో పాటు 2024- 2025 ఆర్థిక సంఘం నిదుల్లో కూడా అవినీతి బట్ట బైలు అవుతుందని అన్నారు దీంతో ఇంటి పన్నులు వసూళ్ల లో జరిగిన.అవినీతి అక్రమాళ్ళు పై అన్ని కోణాల్లో సమగ్ర మైన దర్యాప్తు జరిపి నిగ్గు తేల్చి దోషులను కఠినంగా శిక్షించాలని పిర్యాదు లో వెంకన్న డిమాండ్ చేసారు,

## ప్రమాద స్థలంలో క్షతగాత్రులకు అండగా నిలిచిన హోమ్ మినిస్టర్

**ఎలమంచిలి నవంబర్3 మనసులో మాట:**ఎలమంచిలి జాతీయ రహదారిపై ప్రేమసమాజం ఎదురుగా కొక్కిరాపల్లి గ్రామానికి దగ్గరలో హైవే వద్ద టాటా మాజిక్ అతివేగంగా వెనుక నుండి ఆటోని గుద్దడం వలన ఆటో లో ప్రయాణిస్తున్న 8 మందిలో ఇద్దరు వ్యక్తులు చనిపోయినారు. టాటా మాజిక్ లో ప్రయాణిస్తున్న 10 మంది మరియు ఆటో లో ఉన్న 6 గురిలో తల గాయాలు,చేతి ఎముక విరుగుట, దవడ ఎముక విరగడం వలన చికిత్స నిమిత్తం విశాఖపట్నం కెజిహెచ్ కి ముగ్గురిని అనకాపల్లి ఎన్ టి ఆర్ ఆసుపత్రికి తరలించడం అయినది. ఇద్దరు రోగులకు స్వల్ప గాయాలు మాత్రమే ఉండగా, వారికి ప్రధమ చికిత్స చేసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం యలమంచిలిడిశ్చార్జ్ చేశారు. ప్రమాదం జరిగిన వెంటనే పోలీసు అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని అక్కడ ఉన్నటువంటి పరిస్థితులన్నిటిని సానుకూలపరిచి క్షతగాత్రులను బయటకు తీసారు.ఇదే సమయంలో రాష్ట్ర హోమ్ మినిస్టర్ అదే మార్గం మీదుగా వెళుతుండగా సంఘటన స్థలాన్ని చూసి కాన్వాయ్ ఆపి దిగివచ్చి క్షతగాత్రులను చూసి చలించిపోయిన మంత్రి అనిత మానవతా దృక్పథంతో వాళ్లకు ధైర్యం చెప్పి అండగా ఉండి



ఆమె హోదాను వదిలి తమ కాన్వాయ్ వాహనాల్లో క్షతగాత్రులందరినీ ఎలమంచిలి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించమని ఆదేశాలు జారీ చేశారు. యలమంచిలి ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకున్న హోం మంత్రి అనిత పాటు ఎమ్మెల్యే సుందరపు దగ్గర ఉండి వైద్యసేవలు పర్యవేక్షిస్తూ మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు హోం మంత్రి అనిత మరియు ఎమ్మెల్యే సుందరపు అధికారులకు ఆదేశాలు జారీచేశారు. ఎమ్మెల్యే ఆదేశం.

## రేపు చోడవరం లో మెగా జాబ్ మేళా



**చోడవరం , నవంబర్ ( మనసులో 3):** ఈ నెల 5న బుధవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో తెలిపారు . రాష్ట్ర ప్రభుత్వ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించనున్న జాబ్ మేళా లో 17 కంపెనీలు ఉద్యోగ నియామకాలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు .ఈ మేరకు అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ సోమవారం తమ కార్యాలయంలో జాబ్ మేళా గోడపత్రిక ఆవిష్కరించారని ఎన్ ఎస్ ఎస్ పివో డి.మాల్యాద్రి తెలిపారు. రేపటి జాబ్ మేళా లో పాల్గొనే 17 బహుళజాతి సంస్థలు 1500 మేరకు ఉద్యోగ ఖాళీ లను భర్తీ చేయాలని ఇంటర్వ్యూ లను నిర్వహిస్తున్నాయన్నారు. చోడవరం తో పాటు జిల్లాలో ఉన్న అన్ని ప్రాంతాల్లో పదవ తరగతి, ఐ టి ఐ, డిప్లమా , డిగ్రీ ,పీజీ కోర్సులు పూర్తి చేసిన 18 నుంచి 35 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న నిరుద్యోగ యువత అధిక సంఖ్యలో పాల్గొని ఉద్యోగ నియామకాలు పొందాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు. మేళా కు హాజరు కావాలనే అభ్యర్థులు వెబ్ సైట్ లో తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు . బుధవారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం వరకు నిర్వహించే ఉద్యోగ మేళా కు తమ అర్హత జెరాక్సు ప్రతులతో తమ మొబైల్, రిఫరెన్స్ నంబర్ లతో కూడిన రెజ్యూమె లతో వివిధ కంపెనీలు నిర్వహించే ఇంటర్వ్యూ లకు హాజరుకావాలని కోరారు . మరిన్ని వివరాల కోసం 94947919350 నంబర్ కు కాల్ చేసి తెలుసుకోవచ్చని సూచించారు .


## కూటమి ప్రభుత్వంలో కులవృత్తులకు అధిక ప్రాధాన్యత

**మునగపాక, నవంబర్ 3, మనసులో మాట:**విజయవాడ గొల్లపూడి బీసీ భవనంలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ సవితమ్మ ఆధ్వర్యంలో జరిగిన జరిగిన బీసీ కార్పొరేషన్ చైర్మన్ డైరెక్టర్ల ఆత్మీయ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ముఖ్యంగా రాబోవు ఆదరణ 3 కార్యక్రమం కోసం చర్చించారు. ప్రతి కులానికి వారికి అవసరమైన కుల వృత్తులకు సంబంధించి వారికి కావలసిన రుణాలు కోసం చర్చించడం జరిగింది. రోజుకి 10 కార్పొరేషన్ చైర్మన్ లో డైరెక్టర్ గా సమావేశాలు నిర్వహిస్తున్నామని, ఆ ఆయా కులాల సాధక బాధలు తెలుసుకొని వారికి అనుకూలంగా ఆధరణ 3 లో పొందుపరుస్తామని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు కి ఉప



ముఖ్య మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కి యువ నాయకులు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర గవర వెల్ఫేర్ డవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర ,డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

### ఉపాధి పనులు లేక వలస పోతున్న కూలీలు



**చీడికాడ, నవంబర్ 3, (మనసులో మాట)** :మండలంలో దిబ్బపాలెం గ్రామానికి చెందిన సుమారు 500 మంది కూలీలు ఉపాధి పనులు లేక సోమవారం రాజమండ్రి కాకినాడ పలు ప్రాంతాలకు వలస వెళ్లారు గ్రామంలో పనులు లేకపోవడంతో రాజమండ్రి కాకినాడ అనపర్తి పిఠాపురం తదితర గ్రామాలుకు వలస వెళ్లారు మండలంలో ఉపాధి పనులు లేకపోవడం వల్ల మరి మరికొన్ని గ్రామాల నుండి కూడా కూలీలు వలస పోయే ప్రమాదం ఉందని కూలీలు తెలిపారు

### ప్రభుత్వ వైద్య కళాశాల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ

చీడికాడ, నవంబర్ 3, (మనసులో మాట)మండలంలో తురువోలు గ్రామంలో సర్పంచ్ మట్టా అప్పారావు ఉప సర్పంచ్ పి టి బాబు ఆద్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం సోమవారం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాట్లాడుతూ పేదలకు ఉచిత వైద్యం అందించాలని లక్ష్యంతో, అలాగే పేద విద్యార్థులకు ఉచిత వైద్య విద్య అవకాశాలు కల్పించాలని ఉద్దేశంతో వై యస్ జగన్ మోహన్ రెడ్డి ప్రారంభించిన 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలను కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ చేసే ప్రయత్నాలను వైయస్ఆర్సీపీ బలంగా వ్యతిరేకిస్తుంది అని తెలిపారు ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు చొక్కాకుల వెంకు నాయుడు వైసిపి కార్యకర్తలు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పత్తి కొనుగోళ్లలో సీసీఐ నిబంధనలు మార్చాలి

- కేంద్రమంత్రికి మంత్రి తుమ్మల నాగేశ్వరావు లేఖ

**హైదరాబాద్, నవంబర్ 3 (మనసులో మాట):**

పత్తి కొనుగోళ్లలో సీసీఐ విధించిన నిబంధనలు మార్చాలని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్రాన్ని కోరారు. ఎకరాకు 7 క్వింటాళ్ల పత్తి మాత్రమే కొనుగోలు చేయాలన్న సీసీఐ కొత్త నిబంధన నేపథ్యంలో కేంద్ర జౌళిశాఖ మంత్రి గిరిరాజ్‌సింగ్, సీసీఐ సీఎండీ లలిత్‌కుమార్ గుప్తాకు లేఖ రాశారు. సాధారణంగా ఇప్పటి వరకు ఎకరాకు 12 క్వింటాళ్ల పత్తి కొనుగోలు చేస్తుండగా.. ఎకరాకు 11.74 క్వింటాళ్ల వరకు పత్తి దిగుబడులు ఉన్నట్లు జిల్లా కలెక్టర్ల నివేదిక ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం డిక్లరేషన్ ఇచ్చిందని ఆ లేఖలో ప్రస్తావించారు. ఈ ఏడాది అధిక వర్షాల వల్ల పత్తి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. ఈ నేపథ్యంలో సీసీఐ తీసుకొచ్చిన కొత్త నిబంధన పత్తి రైతులకు నష్టం చేసేలా ఉంది. తేమ శాతం విషయంలో 20శాతం వరకు ఉన్నా సరే పత్తి పంట సీసీఐ కొనుగోలు చేయాలి. కపాస్ కిసాన్ యాప్‌పై అవగాహన లేకపోవడం వల్ల కూడా పత్తి రైతులకు ఇబ్బందులు తలెత్తాయి. రాష్ట్ర రైతాంగ ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకుని 7 క్వింటాళ్ల నిబంధన ఎత్తి వేసి పాత పద్ధతిలో పత్తి కొనుగోళ్లు చేయాలి. జిన్నింగ్ మిల్లర్ల సమస్యలను కూడా వెంటనే పరిష్కరించాలని మంత్రి తుమ్మల కేంద్రానికి రాసిన లేఖలో పేర్కొన్నారు.



ఆర్టీసి బస్సును ఢీకొన్న కంకర టిప్పర్

# మృత్యు శకటం

## రంగారెడ్డి జిల్లా చేవెళ్ల వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

- పులువురికి తీవ్ర గాయాలు
- మృతుల సంఖ్య పెరిగే అవకాశం

## ప్రమాదంలో 19 మంది మృతి



**రంగారెడ్డి, నవంబర్ 3 (మనసులో మాట):**

రంగారెడ్డి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. తాండూరు డిపోనకు చెందిన ఆర్టీసీ బస్సును కంకర లోడుతో వెళ్తున్న లారీ ఢీకొట్టింది. చేవెళ్ల మండలం మీర్జాగూడ సమీపంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో 19 మంది మృతి చెందగా.. 20 మంది తీవ్రంగా గాయడ్డారు. బస్సుపై కంకర లోడు పడిపోవడంతో పలువురు ప్రయాణికులు దానికింద కూరుకుపోయారు. మృతుల్లో 10 మంది మహిళలు, 8 మంది పురుషులు, ఒక చిన్నారి ఉన్నారు. ప్రమాద సమయంలో ప్రయాణికుల ఆర్తనాదాలతో ఆ ప్రాంతం హృదయ విదారకంగా మారింది. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని మూడు జేసీబీల సాయంతో సహాయక చర్యలు చేపట్టారు. కంకరలో కూరుకుపోయిన వారిని బయటకు తీసారు. క్షతగాత్రులను చేవెళ్ల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశముంది. 14 మృతదేహాలకు చేవెళ్ల ప్రభుత్వాసుపత్రిలో పోస్టుమార్టం పూర్తయినట్లు మంత్రి దామోదర రాజనర్సింహ వెల్లడించారు. క్షతగాత్రుల్లో ఐదుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు చెప్పారు. టీఎస్ 34 టీఏ 6354 నంబరు గల ఆర్టీసీ బస్సు తాండూరు నుంచి హైదరాబాద్ వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. తాండూరులో ఉదయం 4.40 గంటలకు బస్సు బయల్దేరింది. అక్కడ 30 మందికి పైగా ఉద్యోగులు, కళాశాలలకు వెళ్లే ఉద్యోగులు ఎక్కారు. మొత్తంపై బస్సులో సుమారు 72 మంది ప్రయాణికులు ఉన్నారు. విద్యార్థులు హైదరాబాద్‌లోని పలు కళాశాలల్లో చదువుతున్నట్లు సమాచారం. ఆదివారం సెలవు కావడంతో ఇళ్లకు వెళ్లి.. తిరిగి నగరానికి వస్తుండగా ఈ ఘటన జరిగింది. రోడ్డు ప్రమాదంతో హైదరాబాద్-బీజాపూర్ హైవేపై భారీగా ట్రాఫిక్‌జామ్ అయింది. ఈ ఘటనతో చేవెళ్ల-వికారాబాద్ మార్గంలో పెద్ద ఎత్తున వాహనాలు నిలిచిపోయాయి. ఘటనాస్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఇప్పటి వరకు 15 మంది ప్రయాణికులతో పాటు బస్సు కండక్టర్ రాధను పోలీసులు రక్షించారు. కండక్టర్‌కు గాయాలు కావడంతో ఆమెను ఆస్పత్రికి తరలించారు. సహాయక చర్యలు జరుగుతున్న సమయంలో చేవెళ్ల సీఐ భూపాల్ శ్రీధర్‌పైకి జేసీబీ ఎక్కడంతో ఆయన ఎడమ కాలికి గాయమైంది. సీఐను చేవెళ్ల ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. ఆర్టీసీ బస్సు, టిప్పర్ ఢీ కొనడంతో బస్సులోకి టిప్పర్ దూసుకెళ్ళింది. ఈ ప్రమాదంజరిగినప్పుడు బస్సులో 70 మంది ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. ప్రమాదం జరగటంతో సీట్లలోనే వీరు ఇరుక్కుపోయారు. టిప్పర్ లోని కంకర బస్సులో పడడంతో ముందు వరుసలో ఉన్న 5 సీట్లు డ్యామేజ్ అయ్యాయి. అయితే ఈ ప్రమాదంలో మృతి చెందిన వారి సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. కాగా ఇప్పటికే ఈ ప్రమాదంలో బస్సులో ఇరుక్కుపోయి.. గాయపడిన 15 మందిని స్థానిక ఆసుపత్రికి తరలించారు. ఇంకా సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ప్రమాదానికి గురైన బస్సు తాండూరు నుండి హైదరాబాద్ వెళ్తుండగా చేవెళ్ల మండలం మిర్జాగూడ దగ్గర రోడ్డు ప్రమాదం జరిగింది. దీంతో చేవెళ్ల-వికారాబాద్ మార్గంలో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఇటీవల జరిగిన కర్నూల్ బస్సు ప్రమాదంలో 19 మంది సజీవ దహనం అయిన ఘటన మరువకముందే.. ఈ ఘటన జరగడం రాష్ట్రంలో విషాదాన్ని నింపింది. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం మిర్జాగూడ సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాద దృశ్యాలు పలు హృదయాలను కలిచివేస్తున్నాయి. వాహనాలు వేగంగా ఒకదానికొకటి ఢీ కొనడంతో మృతదేహాలు చెల్లాచెదురుగా పడ్డాయి. ఈ ప్రమాదంలో ఇప్పటివరకు 20 మంది మృతి చెందారు. మరికొంత మంది తీవ్రంగా గాయపడ్డారు. మృతుల్లో బస్సు, లారీ డ్రైవర్లు సహా 10 మంది పురుషులు, 9 మంది మహిళలు, ఒక చిన్నారి ఉన్నారు. ఘటన సమయంలో ప్రయాణికుల ఆర్తనాదాలు చేయడం గుండెను పిండేసేవిగా ఉన్నాయి. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని మూడు జేసీబీల సాయంతో సహాయక చర్యలు చేపట్టారు.





## ఎల్లయ్యగౌడ్ కుటుంబంలో తీవ్ర విషాదం

### ముగ్గురు అక్కాచెల్లెళ్లు ప్రమాదంలో దుర్మరణం

**రంగారెడ్డి, నవంబర్ 3 (మనసులో మాట):**

రంగారెడ్డి జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదం ఓ కుటుంబంలో అంతులేని విషాదం నింపింది. వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలోని గాంధీనగర్‌కు చెందిన ఎల్లయ్య గౌడ్ ముగ్గురు కుమార్తెలు ఈ ప్రమాదంలో మృతిచెందారు. అక్కాచెల్లెళ్లు తనూష, సాయి ప్రియ, నందిని మృతిచెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. హైదరాబాద్‌లోని కోఠి మహిళా కళాశాలలో చదువుతున్న ముగ్గురూ.. గత నెల 15న జరిగిన ఓ పెళ్లివేడుకలో సందడిగా గడిపారు. తల్లిదండ్రులతో పాటు బంధువులు ఘటనాస్థలికి చేరుకుని కన్నీరుమున్నీరయ్యారు. ఎల్లయ్యగౌడ్ డ్రైవర్‌గా పనిచేస్తూ పిల్లల్ని చదివించారు. ఆయనకు నలుగురు కుమార్తెలు. ఒక కుమార్తెకు వివాహం కాగా.. మిగిలిన ముగ్గురు కుమార్తెలు సోమరవాం జరిగిన రోడ్డు ప్రమాదంలో విగత జీవులుగా మారడంతో ఆ కుటుంబం, బంధువులు శోకసంద్రంలో మునిగిపోయారు. మరోవైపు యాలాల మండలం లక్ష్మీనారాయణపూర్‌కు చెందిన అఖిలరెడ్డి అనే యువతి కూడా ఇదే ప్రమాదంలో చనిపోయారు. ఎంబీఏ చదువుతున్న కుమార్తె మృతితో అఖిల తల్లి, కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు. ఘటనాస్థలానికి వచ్చి బోరున విలపించారు.



## ప్రమాద ఘటనపై ప్రజల ఆగ్రహం

### ఎమ్మెల్యే కాలె యాదయ్యను నిలదీసిన జనం

**రంగారెడ్డి, నవంబర్ 3 (మనసులో మాట):**

చేవెళ్ల మండలంలో భారీ రోడ్డు ప్రమాదం జరిగిన విషయం తెలిసిన వెంటనే స్థానిక ఎమ్మెల్యే కాలయ్య సంఘటనా స్థలానికి చేరుకున్నారు. అయితే ఎమ్మెల్యే కాలె యాదయ్యకు నిరసన సెగ తగిలింది. బస్సు ప్రమాదం జరిగిన చాలా సమయం తరువాత ఎమ్మెల్యే ఘటనా స్థలానికి చేరుకోవడంతో.. ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. రోడ్డు విస్తరణ పనులు ఎందుకు చేపట్టడం లేదని ఎమ్మెల్యేను నిలదీశారు. అనేకసార్లు రోడ్డు విస్తరణ చేయాలని చెప్పినా నిర్లక్ష్యం చేశారని స్థానిక ప్రజలు ఆందోళనకు దిగారు. స్థానికులు నిరసన తెలపడంతో ఘటన స్థలం నుంచి ఎమ్మెల్యే కాలె యాదయ్య వెళ్లిపోయారు. ఈ రోడ్డు ప్రమాదం హృదయాలను కలిచివేస్తుంది. బస్సు, టిప్పర్ వేగంగా ఒకదానికొకటి ఢీ కొనడంతో మృతదేహాలు చెల్లాచెదురుగా పడ్డాయి. ఈ ప్రమాదంలో ఇప్పటివరకు 20 మంది మృతి చెందారు. మరికొంత మంది తీవ్రంగా గాయపడ్డారు. మృతుల్లో బస్సు, లారీ డ్రైవర్లు సహా 10 మంది పురుషులు, 9 మంది మహిళలు, ఒక చిన్నారి ఉన్నారు. ఘటన సమయంలో ప్రయాణికుల ఆర్తనాదాలు చేయడం గుండెను పిండేసేవిగా ఉన్నాయి.

## ప్రమాద ఘటనపై సిఎం రేవంత్ దిగ్భ్రాంతి

### తక్షణ సహాయక చర్యలకు ఆదేశం

**రంగారెడ్డి, నవంబర్ 3 (మనసులో మాట):**

చేవెళ్ల మండలంలో జరిగిన రోడ్డు ప్రమాదంపై సీఎం రేవంత్ రెడ్డి విచారం వ్యక్తం చేశారు. ఘటనపై దిగ్భ్రాంతి చెందారు. అధికారులు వెంటనే అక్కడికి చేరుకొని, అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు ఎప్పటికప్పుడు తెలియజేయాలని రేవంత్ రెడ్డి తెలిపారు. బస్సు ప్రమాదంలో గాయపడిన వారందరినీ వెంటనే హైదరాబాద్‌కు తరలించి మెరుగైన వైద్య చికిత్స అందించేలా ఏర్పాట్లు చేయాలని డీజీపీలను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. అందుబాటులో ఉన్న మంత్రులు వెంటనే ప్రమాద సంఘటనకు చేరుకోవాలని పేర్కొన్నారు. సహాయక చర్యలను ముమ్మరం చేయాలని, అందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కు సీఎం సూచించారు. ప్రమాదంపై టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. చేవెళ్ళలో జరిగిన రోడ్డు ప్రమాదంపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. గాయపడ్డవారికి తగిన వైద్య చికిత్సలు చేయాలని సూచించారు. అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను



ఆదేశించారు. అనంతరం మృతులకు మహేష్ కుమార్ గౌడ్ ప్రగాఢ సంతాపం తెలియజేశారు.

## రోడ్డు ప్రమాదంపై కేసీఆర్ సంతాపం

### దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన కేటీఆర్, కవిత

**రంగారెడ్డి, నవంబర్ 3 (మనసులో మాట):**

రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం మిర్జాగూడ దగ్గర ఆర్టీసీ బస్సు టిప్పర్ ఢీకొన్న ఘోర ప్రమాదంలో 20 మంది దుర్మరణం పాలైన ఘటనపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వారి కుటుంబాలకు సంతాపాన్ని ప్రకటించారు. మరణించిన వారి కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవడంతో పాటు గాయపడిన ప్రయాణికులకు మెరుగైన వైద్య సదుపాయం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. మృతుల కుటుంబాలకు కేసీఆర్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం ఖానాపూర్ స్టేజి వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై కేటీఆర్ తీవ్ర దిగ్భ్రాం÷-రతి వ్యక్తం చేశారు. తాండూర్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు, టిప్పర్ ఢీకొన్న ఈ దుర్ఘటనలో 20 మంది ప్రయాణికులు మృతి చెందడం, పలువురు తీవ్రంగా గాయపడటం పట్ల ఆయన సంతాపం తెలిపారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. గాయపడిన వారికి మెరుగైన వైద్య సాయం అందించాలని, మృతుల కుటుంబాలను, గాయపడిన వారిని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.



చేవెళ్ల ఘోర రోడ్డు ప్రమాదంలో 20 మందికి పైగా మృతి చెందడం తీవ్ర దిగ్భ్రాం÷-రతికి గురి చేసిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని తెలిపారు. ప్రమాదంలో గాయపడిన ప్రయాణికులకు ప్రభుత్వం వెంటనే మెరుగైన వైద్యం అందించాలని.. మృతుల కుటుంబాలను ఆదుకోవాలని కోరారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# దయనీయంగా పత్తిరైతుల పరిస్థితి

## జిల్లా పర్యటనలో కవిత విమర్శలు



**ఆదిలాబాద్,నవంబర్3 (మనసులో మాట):**

రాష్ట్రంలో పత్తి రైతుల పరిస్థితి దయనీయంగా ఉందని.. తేమ పేరిట రైతులను మోసం చేస్తున్నారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో రైతులను ఇబ్బంది పెడుతున్నారని మండిపడ్డారు. వేరే దిక్కు లేక రైతులు ప్రైవేటుకు అమ్ముకుంటున్నారని చెప్పారు. తెలంగాణ జాగృతిబాటలో భాగంగా ఆమె జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ..ఇక్కడ బీజేపీ ఎమ్మెల్యే, ఎంపీలు ఉండి కూడా రైతులకు ప్రయోజనం లేకుండా పోయిందని ఫైర్ అయ్యారు. సీఎం రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ ప్రచారం ఆపేసి రైతుల సమస్యలపై దృష్టి సారించాలన్నారు. తేమతో సంబంధం లేకుండా గిట్టుబాటు ధరకు సీసీఐ పత్తి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కవిత జాగృతి జనం బాట కార్యక్రమం ఆదిలాబాద్‌కు చేరుకుంది. షెడ్యూల్ ప్రకారం ఇవాళ ఆమె ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో పర్యటించారు. ఈ మేరకు కవితకు సంప్రదాయ వాయిద్యాలు, గుస్సాడీ నృత్యాలతో ఆదివాసీలు, తెలంగాణ జాగృతి నాయకులు ఘన స్వాగతం పలికారు. జిల్లా కేంద్రంలో ఆదివాసీల ఆరాధ్య దైవం కొమురం భీం విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె ఆదివాసీల, రైతుల సమస్యలపై మాట్లాడారు.

# బస్సు ప్రమాదంలో పోస్ట్‌మార్టమ్ పూర్తి

## బంధువులకు శవాలు అప్పగింత

**రంగారెడ్డి, నవంబరు 3 (మనసులో మాట):**

రంగారెడ్డి జిల్లా చేవెళ్లలో సోమవారం ఘోర రోడ్డు ప్రమాదం ఘటనలో మృతులకు శవపరీక్ష పూర్తి చేసి బందువులకు అప్పగించారు. ఈ ఘటనలో ఆర్టీసీ బస్సు, టిప్పర్ డ్రైవర్లతో పాటు 19 మంది మృతిచెందగా.. 20 మంది తీవ్రంగా గాయపడ్డారు. మృతుల్లో 10 మంది మహిళలు, 8 మంది పురుషులు, ఒక చిన్నారి ఉన్నారు. ఖానాపూర్ గేట్ దగ్గర ఆర్టీసీ బస్సును టిప్పర్ ఢీకొనడంతోనే ఈ ప్రమాదం జరిగింది. క్షతగాత్రులను చేవెళ్ల ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రులకు తరలించారు. మృతుల్లో ఎక్కువగా తాండూరు వాసులు ఉన్నారు. అయితే, చేవెళ్ల ప్రభుత్వాస్పత్రిలో 18 మంది మృతదేహాలకు పోస్టుమార్టం పూర్తి అయింది. తాండూరు, వికారాబాద్, గాంధీ, ఉస్మానియా వైద్యులు మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహించారు. పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు మృతదేహాలు అప్పగించారు. మృతదేహాలని వారి స్వస్థలాలకి పంపించారు. నాగమణి మృతదేహం కర్ణాటకలోని భానూర్‌కు తరలించారు. అనూష, సాయిప్రియ, నందిని, నజీర్ అహ్మద్, విద్యార్థి అఖిల మృతదేహాలని తాండూరుకు పంపించారు. అలాగే, కల్పన, గుణమ్మ మృతదేహాలు హైదరాబాద్ బోరబండకు.. తారిబాయి మృతదేహం గంగారం తండాకు తరలించారు.

# అంతా క్షణాల్లో జరిగిపోయింది

## బస్సు ప్రమాద ఘటనపై కండక్టర్ రాధ

**రంగారెడ్డి, నవంబరు 3 (మనసులో మాట):**

చేవెళ్ల సమీపంలో జరిగిన ఘోర బస్సు ప్రమాదం అనేక కుటుంబాలను శోకసంద్రంలో ముంచేసింది. ప్రమాదంలో ప్రాణాలతో బయటపడ్డ బస్సు కండక్టర్ రాధ ఆ భయానక ఘటనను కన్నీళ్లతో గుర్తుచేసుకున్నారు. కండక్టర్ రాధ మాట్లాడుతూ.. అంతా క్షణాల్లో జరిగిపోయిందన్నారు. టిప్పర్ చాలా వేగంగా వస్తున్నదని నేను, మా డ్రైవర్ గమనించాము. డ్రైవర్ బస్సును కిందకు తిప్పే ప్రయత్నం చేశాడు.. అలా చేయకపోయి ఉంటే ఇంకా ఎక్కువ మంది ప్రాణాలు కోల్పోయేవారని చెప్పారు. చిట్టేపల్లి దగ్గర ఒక మహిళ బస్సులో ఎక్కింది. వికారాబాద్ దగ్గర ముగ్గురు పోలీసులు ఎక్కారు, తరువాత వారు దిగిపోయారు. అందరూ సంతోషంగా తమ పనులకెళ్లడానికి బయల్దేరారు. ఒక్క క్షణంలోనే అంతా చిద్రం అయిపోయింది. ఆ తర్వాత ఏమైందో గుర్తులేదని అన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే బస్సు లోపల కలిగిన పరిస్థితులను రాధ వర్ణిస్తూ.. డ్రైవర్ వెనుక కూర్చున్న వాళ్లపై చాలా కంకరాళ్లు పడ్డాయి. నేను పక్కకు పడిపోయాను. ఓ వ్యక్తి నన్ను లాగి కాపాడాడు. తల నుంచి రక్తం కారుతుండడంతో నా చున్నీతో నేనే కట్టుకున్నానని వివరించారు. డ్రైవర్ దస్తగిరి చాలా మంచివాడు. డ్రైవింగ్‌లో ఎప్పుడూ జాగ్రత్తగా ఉండేవాడు. నన్ను అక్కా అని పిలిచేవాడు. ఇవాళ మధ్యాహ్నం రమ్మని అడిగితే 'రాలేను అక్కా' అన్నాడు. అంతలోనే ఇంత పెద్ద విషాదం జరగడం చాలా బాధగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదం జరిగిన వెంటనే వెనుక వస్తున్న వాహనాలు, జేసీబీ బృందాలు సహాయ చర్యల్లో పాల్గొన్నాయని, బస్సు, టిప్పర్ వాహనాలను పక్కకు తొలగించి గాయపడిన వారిని బయటకు తీయడం జరిగినట్లు రాధ వివరించారు.

# 15న ప్రత్యేక లోక్ అదాలత్

## జిల్లా జడ్జి రాజగోపాల్

**ఖమ్మం, నవంబర్ 3 (మనసులో మాట):**

ఈ నెల 15న ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు, రాజీ చేసుకోవాలను కునే వారు దీనిని సద్వినియోగం చేసుకొని, కోర్టు కేసుల నుంచి ఉపశమనం పొందాలని జిల్లా జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి. రాజ గోపాల్ అన్నారు. ఖమ్మం జిల్లా కోర్టులోని న్యాయ సేవ సదన్ లో ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహణపై జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ సోమవారం పోలీసు, బ్యాంకర్లు, చిట్ ఫండ్ ప్రతినిధులు, అధికారులతో సోమవారం సాయంత్రం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి. రాజ గోపాల్ మాట్లాడుతూ లీగల్ సర్వీస్ అథారిటీ తరఫున ప్రతి మూడు నెలలకు ఒకసారి జాతీయ లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రాజీ చేసుకోవాలనుకునే క్రిమినల్, ఇతర కేసులకు లోక్ అదాలత్ ఒక వేదికగా నిలుస్తుందని అన్నారు. యాక్సిడెంట్, భార్యాభర్తల వివాదాలు, చెక్ బౌన్స్ వంటి వివిధ కేసులను లోక్ అదాలత్ లో రాజీ చేసుకోవచ్చని అన్నారు. ప్రమాద కేసులు లోక్ అదాలత్ లో రాజీ చేసుకుంటే ఒకేసారి పరిహారం అందించడం జరుగు తుందని ఆయన తెలిపారు. లోక్ అదాలత్ లో పరిష్కారం చేసుకున్న కేసుల్లో మళ్ళీ ఉన్నత కోర్టులకు అప్పీల్ చేసుకునే అవకాశం ఉండదని అన్నారు. లోక్ అదాలత్ పట్ల గ్రామీణ ప్రజలకు విస్తృతంగా ప్రచారం కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. నవంబర్ 15న జిల్లాలోని అన్ని కోర్టులలో ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందని, ప్రజలు దీనిని వినియోగించుకుని కేసులు రాజీ చేసుకోవాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో మొదటి అదనపు జిల్లా జడ్జి ఉమ, జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు టి. వెంకటేశ్వర రావు, నామినేటెడ్ సభ్యులు న్యాయవాదులు శ్రీనివాసరావు, సంధ్యారాణి, పోలీస్, ఎక్సైజ్, బ్యాంక్ అధికారులు, చిట్ ఫండ్, ఇన్సూరెన్స్ కంపెనీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ దురుద్దేశంతోనే ఎస్ఎల్‌బీసీ నిరుపయోగం

- పదేళ్లలో పనులు చేయలేకపోయిన కేసీఆర్
- కమీషన్లు రావనే ప్రాజెక్టుపై అశ్రద్ధ
- ఇప్పుడేమో హరీష్ రావు అవాకులు చవాకులు
- ఎట్టి పరిస్థితుల్లోనూ టన్నెల్ పనులు పూర్తి చేస్తాం
- టన్నెల్ నిర్మాణపనులపై సీఎం రేవంత్ పరిశీలన



**నాగర్‌కర్నూల్, నవంబర్ 3 (మనసులో మాట):**

రాజకీయ దురుద్దేశంతోనే కేసీఆర్ హయాంలో ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టు ను పక్కకు పెట్టారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తప్పులు చేసి.. అప్పులు చేసి దోపిడీ చేశారనే కారణంతోనే ప్రజలు బీఆర్ఎస్‌ని పక్కన బెట్టారని ఆరోపించారు. ఈ ప్రాజెక్టు పూర్తి చేయకపోతే తెలంగాణ ప్రజలు బీఆర్ఎస్ నేతలని క్షమించరని హెచ్చరించారు. ఎట్టి పరిస్థితుల్లోనైనా ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌ని తమ ప్రభుత్వంలో పూర్తి చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఎస్ఎల్‌బీసీ విషయంలో తమ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్‌రావు చిల్లర మాటలు మానుకోవాలని హితవు పలికారు. నాగర్ కర్నూల్ జిల్లాలోని ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రాంతంపై సీఎం రేవంత్‌రెడ్డి జియో ఫిజికల్ సర్వే నిర్వహించారు.ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌ను పూర్తి చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ ప్రాజెక్టు 1983లో మంజూరైందని, ఇప్పటికీ పూర్తికాకపోవడం బాధాకరమని చెప్పారు. నాగర్‌కర్నూల్ జిల్లా మన్నేవారిపల్లెలో పర్యటించిన సీఎం.. హెలీ మాగ్నటిక్ సర్వేకు సిద్ధంగా ఉన్న సర్వే హెలికాప్టర్, అధునాతన పరికరాలను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. టన్నెల్ బోర్ మిషన్‌తో పనులు చేయడం కష్టంగా మారిందని, పనులపై భారత రాష్ట్ర సమితి నాయకులు రాజకీయం చేయడం తగదని అన్నారు. ఎన్ని అవాంతరాలు ఎదురైనా.. టన్నెల్ పనులు పూర్తి చేసి తీరుతామని స్పష్టం చేశారు. ప్రాజెక్టు మంజూరు చేసినప్పుడు టన్నెల్ పనుల అంచనా విలువ రూ.1,968 కోట్లు. రెండు దశాబ్దాలుగా సాగుతున్న టన్నెల్ పనుల్లో ఎన్నో అవాంతరాలు ఎదురయ్యాయి. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడేనాటికి 30 కిలోమీటర్ల టన్నెల్ నిర్మాణం పూర్తయింది. కేసీఆర్ ప్రభుత్వం పదేళ్లలో మిగతా 10కి.మీ టన్నెల్ పూర్తి చేయలేదు. పెద్దగా కమిషన్లు రావని ఈ ప్రాజెక్టును పక్కకు పెట్టారు. ఏపీలో జగన్ ప్రభుత్వం పోతిరెడ్డిపాడును విస్తరిస్తుంటే కేసీఆర్ చూస్తూ ఊరుకున్నారు. రూ.2 వేల కోట్లు ఖర్చు చేసి ఉంటే ఉమ్మడి నల్గొండ జిల్లాలకు నీరు అందేది. ఈ ప్రాజెక్టు పూర్తయితే.. కాంగ్రెస్ ప్రభుత్వానికి మంచిపేరు వస్తుందనే దురుద్దేశంతో పట్టించుకోలేదు. కృష్ణా నది మీద చేపట్టిన అన్ని ప్రాజెక్టులను కేసీఆర్ నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. గత పదేళ్లలో సాగునీటి ప్రాజెక్టు కాంట్రాక్టర్లకు కేసీఆర్ ప్రభుత్వం రూ.1.86 లక్షల కోట్లు చెల్లించింది. ఆ మొత్తంలో కాళేశ్వరం కాంట్రాక్టర్లకే రూ.1.06 లక్షల కోట్లు చెల్లించారు. గత పదేళ్లలో ఏపీ ప్రభుత్వం కృష్ణా నదిపై ఎన్నో ప్రాజెక్టులు చేపట్టి పూర్తి చేసింది. తెలంగాణలో మాత్రం కేసీఆర్ ప్రభుత్వం కృష్ణానదిపై ప్రాజెక్టులు పూర్తి చేయలేదని రేవంత్‌రెడ్డి అన్నారు.గత పదేళ్లలో ఏ ప్రాజెక్టునూ కేసీఆర్ పూర్తి చేయలేదని మండిపడ్డారు. ఇప్పుడు ఆయా ప్రాజెక్టులపై ఏపీ అభ్యంతరం చెబుతోందని పేర్కొన్నారు. కేసీఆర్ నిర్వాకం వల్లే ఆంధ్రప్రదేశ్‌కు అలుసైపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్‌కు చిత్తశుద్ధి ఉండి ఉంటే టన్నెల్ పనులు ఎప్పుడో పూర్తయ్యేవని చెప్పుకొచ్చారు. ఎస్ఎల్‌బీసీని గత కేసీఆర్ ప్రభుత్వం గాలికొదిలేసిందని ధ్వజమెత్తారు. కమిషన్లు రావని మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు ఎస్ఎల్‌బీసీని పట్టించుకోలేదని ఫైర్ అయ్యారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో 10 కిలోమీటర్లు కూడా టన్నెల్ పనులు పూర్తికాలేదని చెప్పుకొచ్చారు. టన్నెల్ పూర్తి చేస్తే కాంగ్రెస్‌కు పేరొస్తుందనే కారణంతోనే గాలికొదిలేశారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 30 టీఎంసీల తరలింపు, 3 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో 1983లో ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టు మంజూరైందని గుర్తుచేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2004లో దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఎస్ఎల్‌బీసీ టన్నెల్-1, టన్నెల్-2 పనులను ప్రారంభించారని చెప్పుకొచ్చారు. రూ.1968 కోట్లతో టెండర్లు పిలిచారని గుర్తుచేశారు. ఈ దేశంలోనే తొలిసారిగా ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌కు టన్నెల్ బోర్ మిషన్‌ని ఉపయోగించారని వివరించారు. 2014 వరకు కిలోమీటరు వరకు టన్నెల్ పనులు పూర్తి అయ్యాయని తెలిపారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత కేసీఆర్ హయాంలోని పదేళ్లలో పది కిలోమీటర్ల వరకు కూడా ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. ఇప్పుడు తమ ప్రభుత్వంలో గ్రావిటీ ద్వారా నల్గొండకు నీళ్లు తీసుకెళ్లాలనుకుంటే అడ్డంకులు సృష్టిస్తున్నారని మండిపడ్డారు. ప్రపంచంలో 40 కిలోమీటర్ల టన్నెల్ ఎక్కడా లేదని చెప్పుకొచ్చారు. ఎస్-ఎల్‌బీసీ ప్రాజెక్టు పూర్తయితే తెలంగాణకు ఆ రికార్డు దక్కుతుందని ఉద్ఘాటించారు. ఆనాడు రూ.2 వేల కోట్ల ఖర్చుతో ఈ ప్రాజెక్టు పూర్తయ్యేదని స్పష్టం చేశారు. ఇప్పుడు పెరిగిన అంచనాలతో రూ.4600 కోట్ల మేర ఖర్చవుతోందని తెలిపారు. కేసీఆర్ హయాంలో ఈ ప్రాజెక్టును పూర్తి చేయకపోవడమే కాదని.. కృష్ణా నదిపై ఏ ఒక్క ప్రాజెక్టును కూడా పూర్తి చేయకుండా నిర్లక్ష్యం చేశారని ధ్వజమెత్తారు. కేసీఆర్ పదేళ్లలో రూ.1.86 లక్షల కోట్లు కాంట్రాక్టర్లకు ఇచ్చారని ఫైర్ అయ్యారు. అందులో రూ.1.5 లక్షల కోట్లు కాళేశ్వరం కోసమే ఖర్చు చేశారని మండిపడ్డారు. కృష్ణాలో తెలంగాణ వాటాని మనం తీసుకోకపోవడం వల్ల ఆ నీటిని ఆంధ్రప్రదేశ్ తరలించుకుపోతోందని చెప్పుకొచ్చారు. 299 టీఎంసీలు చాలని ఆనాడు హరీశ్‌రావు సంతకం పెట్టి వచ్చారని ధ్వజమెత్తారు. తెలంగాణ వాటా మనకు దక్కాల్సిందేనని ట్రిబ్యునల్‌లో ఈ విషయంపై తాము వాదనలు వినిపిస్తూ ఒక కొలిక్కి తీసుకొస్తున్నామని వివరించారు. ఇంత తక్కువ ఖర్చుతో 30 టీఎంసీల నీటిని తీసుకెళ్లే ప్రాజెక్టు దేశంలో ఎక్కడా లేదని స్పష్టం చేశారు. తాము అధికారంలోకి వచ్చాక ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టు పనులు మొదలు పెట్టామని తెలిపారు. అయితే, ఈ పనుల నేపథ్యంలో దురదృష్టవశాత్తూ 8 మంది కార్మికులు చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు బాధ ఉన్నా.. ఆ కుటుంబాలను ఆదుకుని పనులు పూర్తి చేసేందుకు ప్రయత్నం చేస్తున్నామని చెప్పుకొచ్చారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఆర్మీలో ఉన్న పరిచయాలతో ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ముంపునకు గురవుతున్న మర్లపాడు, కేశ్యతండా, నక్కలగండి తండా ప్రజలను ఆదుకుని, డిసెంబర్ 31వ తేదీలోగా సమస్యలని పరిష్కరిస్తామని మాటిచ్చారు. ఇప్పుడు కాకపోతే ఈ ప్రాజెక్టును ఇంకెప్పుడూ పూర్తి చేసుకోలేమని చెప్పుకొచ్చారు. ఎన్ని అడ్డంకులు వచ్చినా పరిష్కరించి ఈ ప్రాజెక్టు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టు పూర్తి చేసుకోకపోతే నల్గొండ, మహబూబ్‌నగర్ జిల్లాల ప్రజలకు తీరని నష్టం కలుగుతుందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# నిబంధనలకు లోబడి పంట కొనుగోళ్లు

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, నవంబర్ 3 (మనసులో మాట):**

రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి వరి ధాన్యం, పత్తి కొనుగోలు చేస్తుందని, అధికారులు రైతులకు లబ్ధి చేకూరేలా నిబంధనల ప్రకారం కొనుగోలు ప్రక్రియ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం తాండూర్ మండల కేంద్రంలో గల మహేశ్వరి కాటన్స్ జిన్నింగ్ మిల్లులో సిసిఐ ద్వారా పత్తి కొనుగోలు ప్రక్రియను జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేఖ, జిల్లా మార్కెటింగ్ అధికారి షాహబోద్దీన్, మండల తహసిల్దార్ జ్యోత్స్న లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 3 జిన్నింగ్ మిల్లులలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని జరిగిందని తెలిపారు. రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం సి సి ఐ ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి పత్తి కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. 2025- 26 సంవత్సరంలో మద్దతు ధర క్రింద సి.సి.ఐ. కు పత్తి విక్రయించేందుకు ప్రభుత్వం ప్రారంభించిన కపాస్ కిసాన్ యాప్ లో రైతులు తమ వివరాలు నమోదు చేసుకుని, పత్తి విక్రయానికి స్లాట్ బుక్ చేసుకునే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. నిబంధనల ప్రకారం పత్తిలో తేమ శాతం, ఇతర అంశాలను




పరిగణలోకి తీసుకుని రైతుల వద్ద నుండి పత్తి కొనుగోలు చేయాలని సూచించారు. ఆధార్ నంబర్ కు అనుసంధానం చేయబడిన బ్యాంకు ఖాతాలో మాత్రమే చెల్లింపులు జరుగుతాయని, ఆధార్ కార్డులో ఫోటో కలిగి ఉన్న రైతు మాత్రమే తక్పట్టిలో ఫోటో దిగవలసి ఉంటుందని తెలిపారు. జిల్లాలో ఇటీవల వర్షాల కారణంగా ఏర్పడిన పరిస్థితులలో పత్తి ఉత్పత్తి తక్కువ అయిందని, సి సి ఐ ద్వారా మద్దతు ధరతో రైతుల వద్ద నుండి తేమ శాతం, ఇతర నిబంధనల ప్రకారం పత్తి కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. క్రాప్ బుకింగ్ లో నమోదు చేసిన రైతుల నుండి కొనుగోలు చేయడం జరుగుతుందని, మండల వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారి, జిల్లా వ్యవసాయ అధికారి సమన్వయంతో రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. దళారులు కొనుగోలు చేసిన పత్తిని కొనుగోలు కేంద్రాలలోనికి అనుమతించకూడదని తెలిపారు. పత్తి కొనుగోలుతో పాటు వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను జిల్లాలో చేపట్టడం జరుగుతుందని, రైతులు నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని తెలిపారు.

# పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠలో ఎంపీ ఈటల

**గజ్వేల్, నవంబర్ 3 (మనసులో మాట):**

గజ్వేల్ నియోజకవర్గం వర్గల్ మండల్ దండుపల్లి గ్రామంలో శ్రీ పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ పాల్గొన్నారు. వారితో పాటు సిద్దిపేట జిల్లా బీజేపీ అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్, వర్గల్ మండల్ అధ్యక్షులు బొల్లిపల్లి తిరుపతి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆ అమ్మవారు ప్రజలందరినీ చక్కగా చూడాలని నల్లపోచమ్మ, ముత్యాలమ్మ విగ్రహాలను ప్రతిష్టించుకొని పూజలు నిర్వహిస్తున్న గ్రామస్థులు అందరికీ శుభాకాంక్షలు తెలిపారు.ప్రతి గ్రామంలో బొడ్రాయిని కూడా సీతాలమ్మ తల్లి అని పూజిస్తాం అని చెప్పారు.భారత సాంప్రదాయం చాలా గొప్పదిని, స్త్రీలను గౌరవించడం మాత్రమే కాదు వారే దేవతలుగా పూజించుకుంటాం అన్నారు. మైసమ్మ, ముత్యాలమ్మ, సీతలమ్మ అందరూ తల్లులే మనలని కాపాడుతారాని చెప్పారు.భుమిని కూడా భూతల్లిగా పూజిస్తాము.అమ్మవారి అనుగ్రహం మనందరి మీదా ఉండాలని కోరుకుంటున్నారాని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, ఎల్కంటి సురేష్, నాయకులు శ్రీకాంత్, శంకర్ గౌడ్, ఉపాధ్యక్షుడు జంగం యాదగిరి, వేలూరి జగన్ బబ్బురి రవీందర్ గౌడ్ చింతల ఆంజనేయులు బూత్ అధ్యక్షుడు రాజు కృష్ణ క్యారా శ్రీనివాస్ దండుపల్లి గ్రామ ప్రజలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# నవీన్ గెలుపు జూబ్లీహిల్స్ అభివృద్ధికి కీలక మలుపు

- పదేళ్లలో జరగని అభివృద్ధి రెండేళ్లలో చేసి చూపిస్తున్నాం
- ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



**వరంగల్, నవంబర్ 3 (మనసులో మాట):**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ నాయకులు తమ అభ్యర్థి విజయం పట్ల ఆశాభావం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని బోరబండ డివిజన్ పరిధిలో గల బంజారా నగర్, స్వరాజ్ నగర్‌లలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, జూబ్లీహిల్స్ ప్రాంత అభివృద్ధి కొత్త దశలోకి అడుగుపెట్టిందని తెలిపారు. ఉప ఎన్నికల్లో నవీన్ యాదవ్ గెలుపు ఈ ప్రాంత అభివృద్ధికి మరింత ఊపు ఇస్తుందని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని చిత్తశుద్ధితో అమలు చేస్తోందని ఎమ్మెల్యే అన్నారు. "గత పదేళ్లలో జరగని అభివృద్ధిని కేవలం రెండేళ్ల కాంగ్రెస్ పాలనలోనే చేసి చూపిస్తున్నాం" అని ఆయన వివరించారు. ప్రజల సంపూర్ణ మద్దతుతో జూబ్లీహిల్స్‌ను రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. రాజేందర్ రెడ్డి ఈ సందర్భంగా బీఆర్ఎస్ మరియు బీజేపీ పార్టీలపై తీవ్ర విమర్శలు గుప్పించారు. "తెలంగాణ అభివృద్ధిని అడ్డుకునే శక్తులుగా బీఆర్ఎస్ మరియు బీజేపీ పార్టీలు వ్యవహరిస్తున్నాయి" అని ఆయన విమర్శించారు. నవంబర్ 11వ తేదీన జరగబోయే ఎన్నికల్లో చేయి గుర్తుకు ఓటు వేసి నవీన్ యాదవ్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన నియోజకవర్గ ప్రజలను కోరారు. ఈ ఇంటింటి ప్రచారంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి ఎర్రబెల్లి స్వర్ణ వరద రాజేశ్వర్ రావు, మాజీ కార్పొరేటర్ బోడ డిన్న, వరంగల్ జిల్లా యూత్ అధ్యక్షులు పరమేష్, నాయకులు సందీప్, కాలేబ్, జగ్జీవన్, సమీర్, సందీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ ఆస్పత్రిని హుజూరాబాద్ కు తరలించాలి

- కేంద్రమంత్రి చొరవతో హాస్పిటల్ లో సమస్యల పరిష్కారం
- రూ. 1.50 కోట్ల విలువైన వైద్య పరికరాల అందజేత
- బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి



**హుజురాబాద్, నవంబర్ 3 (మనసులో మాట):**

హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి ఈ ప్రాంత ప్రజలకు ఎంతో ముఖ్యమైనదని, అయితే దాని అభివృద్ధి విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని కృష్ణారెడ్డి విమర్శించారు.కరీంనగర్ జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని ప్రస్తుతం మెడికల్ కళాశాలకు కేటాయించినందున, ఆ ఆసుపత్రిని వెంటనే హుజురాబాద్‌కు తరలించడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. కరీంనగర్ ఆసుపత్రిని ఇక్కడికి తరలిస్తే హుజురాబాద్ ప్రజలతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల వారికి, నేషనల్ హైవే ప్రయాణికులకు కూడా అత్యవసర వైద్య సేవలు అందించే అవకాశం ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. పేద, మధ్యతరగతి ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి, అలాగే ఆసుపత్రిలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ప్రత్యేక చొరవ తీసుకున్నారని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి తెలిపారు. సోమవారం నాడు హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిని స్థానిక బీజేపీ శ్రేణులతో కలిసి కృష్ణారెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గతంలో బీజేపీ ఆధ్వర్యంలో ఆసుపత్రిని సందర్శించినప్పుడు వైద్యులు తెలియజేసిన సమస్యలను బండి సంజయ్ దృష్టికి తీసుకువెళ్లగా, ఆయన సానుకూలంగా స్పందించారని తెలిపారు. కేంద్ర మంత్రి రూ. 1 కోటి 50 లక్షల సీఎస్ఆర్ (%జూ=%) నిధులతో ఆసుపత్రికి అత్యవసరమైన 15 రకాల వైద్య పరికరాలు మరియు సామాగ్రిని అందించారని కృష్ణారెడ్డి వెల్లడించారు. ఆసుపత్రి ప్రధాన సమస్యలను పరిష్కరించిన కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు హుజురాబాద్ బీజేపీ పక్షాన ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో బీజేపీ హుజురాబాద్ పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు, మాజీ ఫ్లోర్ లీడర్ పైళ్ళ వెంకట్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు గంగిశెట్టి ప్రభాకర్, సీనియర్ నాయకులు యాంసాని శశిధర్, సబ్బని రమేష్, యాళ్ల సంజీవ్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కొండాల్ రెడ్డి, కొలిపాక వెంకటేష్, మహిళా మోర్చా అధ్యక్షురాలు వొడ్నాల చంద్రిక సహా పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైద్య వృత్తి మానవతా సేవకు ప్రతీక

- విద్యార్థులు నిబద్ధతతో సమాజానికి సేవ చేయాలి

జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**కొత్తగూడెం, నవంబర్ 3 (మనసులో మాట):**

వైద్య వృత్తి మానవతా సేవకు ప్రతీక, విద్యార్థులు నిబద్ధతతో సమాజానికి సేవ చేయాలని అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. సోమవారం కొత్తగూడెం ప్రభుత్వ వైద్య కళాశాలలోనూతన వైద్య విద్యార్థులు వైద్య వృత్తిలో అడుగుపెట్టిన సందర్భంగా వైట్ కోట్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..వైద్య వృత్తి మానవతా సేవకు ప్రతీక అని, ఇది కేవలం ఉద్యోగం కాదు ఇది సమాజానికి అంకితమైన పవిత్ర బాధ్యత అన్నారు. వైద్య విద్యార్థులు రోగుల పట్ల కరుణ, సహానుభూతి, అంకితభావం కలిగి పనిచేయాలి అని తెలిపారు. మీ చేతుల్లో సమాజ ఆరోగ్య భవిష్యత్తు ఉంటుందని, అత్యున్నత వైద్య నైతిక ప్రమాణాలను పాటిస్తూ, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం ప్రతి వైద్యుడి ధర్మం అని అన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సేవల విస్తరణలో యువ వైద్యుల పాత్ర ఎంతో కీలకం అన్నారు. మీరు రాబోయే రోజుల్లో దేశ వైద్య రంగానికి మూల స్తంభాలు అని, ఈ దశలోనే మీరు క్రమశిక్షణ, సమయపాలన, మానవతా దృక్పథం, ప్రజల పట్ల బాధ్యత వంటి విలువలను ఆచరించాలి అని నూతన విద్యార్థులకు సూచించారు. వైద్యునిగా సమాజానికి మీరు చేసే సేవే మీ గొప్పతనం. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, రోగులు అందరికీ గౌరవం ఇవ్వండి. ఈ వైట్ కోట్ కేవలం వస్త్రం కాదు ఇది నైతికత, సేవ, నిబద్ధతలకు ప్రతీక అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు వైద్య నైతిక ప్రమాణాల పట్ల నిబద్ధత వ్యక్తం చేస్తూ ప్రతిజ్ఞ చేశారు.అనంతరం 150 మంది నూతన వైద్య విద్యార్థులకు కలెక్టర్ చేతులు మీదుగా తెల్లకోటును అందజేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీహరి రావు, కొత్తగూడెం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ సూపర్డెంట్ డాక్టర్ రాధామోహన్, వైద్య కళాశాల అధ్యాపకులు, సిబ్బంది మరియు విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.


# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**వరంగల్ నవంబర్ 3 (మనసులో మాట):**

దళారి వ్యవస్థ నిర్మూలించి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని లక్ష్యంతోనే ప్రభుత్వం అన్ని గ్రామాల్లో వరి దాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, అకాల వర్షాల పట్ల రైతులు ఆందోళన చెందకుండా అప్రమత్తము కావాలని డిఆర్డిఏ, డిఆర్డిఓ, జెడ్పి సీఈఓ రామ్ రెడ్డి అన్నారు. సోమవారం పర్వతగిరి మండలంలో అన్నారం రావూరు కల్లెడ పర్వతగిరి మాల్యా తండా గ్రామాల్లో గ్రామైక్య సంఘాల మహిళల చేత నిర్వహించబడుతున్న ఐకెపి (సెర్ప్) వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని తాసిల్దార్ వెంకటస్వామి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఆర్డిఓ రామిరెడ్డి మాట్లాడుతూ... బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో జిల్లాలో పడుతున్న వర్షాలకు రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. హార్వెస్టర్ ఉపయోగించినప్పుడు తాలు మట్టి మొదలగునవి రాకుండా ఆర్పిఎం 18, 20 ఉండేలా ప్రతి రైతు చూసుకోవాలని తెలిపారు. s

## మాజీ మంత్రి హరీష్ తండ్రి చిత్రపటానికి వైఎస్సార్సీపీ నేత నివాళి



**నేరేడ్మెట్, నవంబర్ 3 (మనసులో మాట):**

మాజీ మంత్రి, సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు తండ్రి సత్యనారాయణరావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, ఆయనకు వైఎస్సార్సీపీ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు, ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షుడు తడక జగదీశ్వర్ గుప్తా, మల్కాజిగిరి సీనియర్ నాయకుడు పంజా హరినాథ్ గౌడ్ పరామర్శించారు. ఈ సందర్భంగా సత్యనారాయణరావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం హరీష్‌రావు కుటుంబ సభ్యులకు ఆత్మీయ పరామర్శలు తెలిపారు.

## గంజాయి ముఠా పట్టివేత

### ద్విచక్రవాహనాలు తనిఖీలో పట్టుబడ్డ ముఠా

**మహబూబ్‌నగర్, నవంబర్ 3 (మనసులో మాట):**

దాడులు చేస్తున్నా గంజాయి తరలింపు ఆగడం లేదు. వరుసగా పలు జిల్లాల్లో గంజాయి రవాణా సాగుతూనే ఉంది. తాజాగా నారాయణపేట జిల్లాలో అంతరాష్ట్ర గంజాయి ముఠా పట్టుబడింది. ఈ ముఠాను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు నారాయణపేట జిల్లా ఎస్పీ వెల్లడించారు. కేసుకు సంబంధించిన వివరాలను ఎస్పీ వినీత్ మీడియాకువివరించారు. కృష్ణ మండల పోలీసులు కున్సి వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా రెండు ద్విచక్రవాహనాలపై అనుమానాస్పదంగా వెళ్తున్న వారిని తనిఖీ చేశారు. వారి వద్ద నుంచి 2 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. వారిని ఇచ్చిన సమాచారంతో కృష్ణ మండలం రైల్వేస్టేషన్‌లో మరో 10 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. గంజాయి సరఫరా చేస్తున్న వారితో పాటు ఓ మహిళ, మరో తొమ్మిది మందిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు. అరెస్టు అయిన వారిలో గంజాయి విక్రయిస్తున్న వారు, సేవిస్తున్న వారు ఉన్నారన్నారు. వారందరూ తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్రకు చెందిన వారిగా గుర్తించినట్లు చెప్పారు. ఎక్కడైనా గంజాయి అమ్ముతున్నట్లు, తీసుకున్నట్లు తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్పీ సూచించారు. గంజాయి వాడినా, రవాణా చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.


## జాతీయ సమైక్యతా దినోత్సవం సందర్భంగా డ్రాయింగ్ పోటీలు



**కరీంనగర్, నవంబర్ 3 (మనసులో మాట):**

జాతీయ సమైక్యతా దినోత్సవం సందర్భంగా కరీంనగర్ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో లయన్స్ క్లబ్ కరీంనగర్ ఆధ్వర్యంలో డ్రాయింగ్ పోటీలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులకు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా పాల్గొన్న సత్తు మల్లేష్ మాట్లాడుతూ %-% "ఇలాంటి సృజనాత్మక కార్యక్రమాలు విద్యార్థుల్లో జాతీయ ఐక్యత,సామాజిక అవగాహన, దేశభక్తి భావాలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. యువతలో సృజనాత్మకతను ప్రోత్సహించే లయన్స్ క్లబ్ నిర్వాహకులకు అభినందనలు తెలియజేస్తున్నాను, అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కరీంనగర్ అధ్యక్షులు లయన్ ముక్క శరత్ కృష్ణ, సెక్రటరీ లయన్ మేడం కృష్ణ కాంత్, ట్రెజరర్ లయన్ బట్టు వినోద్, ప్రోగ్రామ్ చైర్మన్ లయన్ సింగరాజు, జిల్లా గ్రంథాలయ సెక్రటరీ సరిత తదితరులు పాల్గొన్నారు.

## వెయిట్ లిఫ్టింగ్ పోటీలో జమ్మికుంట విద్యార్థికి రాష్ట్రస్థాయిలో రెండో స్థానం



**కరీంనగర్ నవంబర్ 3 (మనసులో మాట):**

ఇటీవల ఎస్.జి.ఎఫ్. క్రీడలు మహబూబాబాద్ జిల్లాలోని డోర్నకల్ లో నిర్వహించిన క్రీడా పోటీలలో జమ్మికుంట (బాలురు) ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి కె. సాయి శ్రీనిత్ (తొమ్మిదవ తరగతి) విద్యార్థికి వెయిట్ లిఫ్టింగ్ పోటీలో రెండవ స్థానంలో బహుమతి అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జమ్మికుంట (బాలురు) ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాదం సురేష్ బాబు మాట్లాడుతూ జమ్మికుంట ప్రభుత్వ (బాలురు) ఉన్నత పాఠశాలలో నాణ్యమైన విద్యతో పాటు ఆటలకు నిలయంగా మారాయి. పాఠశాలలో క్రీడా నైపుణ్యాలు ఆరోగ్యానికి ఎంతో మేలు కలిగిస్తాయని పేర్కొన్నారు. కృత్యాలు,ప్రయోగాలు, అన్వేషణల ద్వారా నేర్చుకోవడమే విద్య. క్రీడా విద్య ద్వారా విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించి వారి ఉజ్వల భవిష్యత్తుకు పునాదులు వేసే దిశగా పిడి (ఫిజికల్ డైరెక్టర్) ఎం. ప్రేమలత కృషి చేశారు. స్పోర్ట్స్ కోటాలో కూడా విద్యార్థినీ, విద్యార్థులు ఉద్యోగ అవకాశాలు పొందవచ్చు అని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# ఆదిలాబాద్ లో 6 మద్యం దుకాణాలకు లక్కీడ్రా



**ఆదిలాబాద్, నవంబర్ 3 (మనసులో మాట):**

ఆదిలాబాద్ జిల్లాలో మిగిలిన మద్యం దుకాణాల కేటాయింపునకు లక్కీ డ్రా సోమవారం జడ్పీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ రాజార్షి షా ఆధ్వర్యంలో నిర్వహించారు. మొత్తం ఆరు దుకాణాల కేటాయింపులు ఈ కార్యక్రమంలో పూర్తయ్యాయి. ఎక్సైజ్ పాలసీ%-2025-%27 ప్రకారం మిగిలిన 6 షాపులకు టోకెన్ నంబర్లు కేటాయించి, దరఖాస్తుదారుల సమక్షంలో కలెక్టర్ స్వయంగా లక్కీ డ్రా నిర్వహించారు. ప్రక్రియ మొత్తం ఫోటో, వీడియో రికార్డింగ్‌తో పూర్తి పారదర్శకంగా సాగిందని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో ఎటువంటి అవాంతరాలు లేకుండా కొనసాగిందన్నారు. డ్రాలో ఎంపికైన వారికి లైసెన్స్ ఫీజు చెల్లింపు సదుపాయాలను వేదికపైనే కల్పించినట్లు చెప్పారు. కార్యక్రమం సజావుగా సాగేందుకు అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేయగా, తగిన పోలీసు బందోబస్తు కూడా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ కే. రఘు రామ్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ హిమశ్రీ, జిల్లా అధికారులు, మద్యం దుకాణాల దరఖాస్తుదారులు పాల్గొన్నారు.

# అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి

## కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్, నవంబర్ 3 (మనసులో మాట):**

ప్రజావాణిలో వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాజార్షి షా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల ప్రజల నుండి ఇందిరమ్మ ఇళ్లు, పెన్షన్లు, ఉపాధి, భూ భారతి వంటి విభాగాలకు చెందిన దరఖాస్తులను కలెక్టర్ స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో దరఖాస్తులను సమీక్షించి సకాలంలో పరిష్కరించాలని సూచించారు. మండల ప్రత్యేక అధికారులు ప్రభుత్వ పాఠశాలలను పర్యవేక్షించి, విద్యార్థులకు కలిపిస్తున్న వసతులను పరిశీలించాలని, ఉత్తీర్ణత శాతం పెంచేందుకు నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. అలాగే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతిని పరిశీలిస్తూ, లబ్ధిదారులకు యాప్ ద్వారా మార్కౌట్, ఫోటో అప్‌లోడ్, చెల్లింపుల వివరాలపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ఆర్డీఓ స్రవంతి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సజావుగా సోయాబీన్ కొనుగోళ్లు

## నిర్మల్ కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్, నవంబర్ 3 (మనసులో మాట):**

జిల్లాలో సోయాబీన్ కొనుగోలు ప్రక్రియ సజావుగా కొనసాగుతోందని నిర్మల్ కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. సోమవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. రైతులకు టోకెన్లు జారీ చేయడం ఉదయం 6 గంటల నుంచే ప్రారంభమైందని, అన్ని కొనుగోలు కేంద్రాల్లో ఎటువంటి అంతరాయం లేకుండా కార్యక్రమం కొనసాగుతున్నదని వివరించారు. ప్రస్తుతం జిల్లాలో ఏఎంసీ ముధోల్, బోరేగావ్ (ముధోల్ మండలం), బాసర ఈ మూడు కేంద్రాల ద్వారా ఇప్పటివరకు 1,400 మందికి పైగా రైతులకు టోకెన్లు జారీ చేసినట్లు తెలిపారు. మార్కెటింగ్, వ్యవసాయ, రెవెన్యూ, పోలీసు శాఖల సమన్వయంతో కొనుగోలు ఏర్పాట్లు సమర్థవంతంగా నిర్వహించబడుతున్నాయని పేర్కొన్నారు. రైతులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా, క్రమబద్ధంగా టోకెన్లు పొందుతున్నారని కలెక్టర్ తెలిపారు. రైతుల సౌకర్యార్థం, కొనుగోలు కేంద్రాల వద్ద తాగునీరు, నీడ వసతులు, విశ్రాంతి ఏర్పాట్లు కూడా కల్పించామని తెలిపారు. జిల్లా యంత్రాంగం సమన్వయంతో సోయాబీన్ కొనుగోలు నిరంతరంగా కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు.

# ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేయాలి

## ఇంటర్ నోడల్ అధికారిని కల్పన



**మంథని, నవంబర్ 3 (మనసులో మాట):**

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉత్తమ ఫలితాలు సాధనకు అధ్యాపకులు, విద్యార్థులు సమిష్టిగా కృషి చేయాలని పెద్దపెల్లి జిల్లా నోడల్ అధికారిని కల్పన సూచించారు. సోమవారం మంథని పట్టణంలోని బాలుర,బాలికల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు, అధ్యాపకులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి ఫలితాలపై చర్చించారు. త్వరగా సిలబస్ పూర్తి చేసి రివిజన్ కు ఎక్కువ సమయం కేటాయించాలన్నారు. వార్షిక పరీక్షల టైం టేబుల్ విడుదలైన నేపథ్యంలో పరీక్షల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. విద్యార్థులకు ముఖ గుర్తింపు ద్వారా హాజరు శాతాన్ని పరిశీలించడం జరుగుతుందన్నారు .కళాశాలకు హాజరు కాకపోతే పరీక్ష ఫీజు చెల్లింపు సమయంలో ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి పరీక్షల్లో విజయం సాధించేలా అధ్యాపకులు కృషి చేయాలన్నారు. విద్యార్థులకు ఈ సమయం ఎంతో కీలకంగా ఉంటుందని, సద్వినియోగం చేసుకుంటే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చన్నారు. కళాశాలలో జరుగుతున్న అభివృద్ధి పనులను పర్యవేక్షించిన అనంతరం రికార్డులను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆమె వెంట కళాశాల ప్రిన్సిపాల్ సయ్యద్ సలీం, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# 12న ఆదిలాబాద్ లో రన్ ఫర్ యూనిటీ

- ఆదిలాబాద్ ఎంపీ నగేశ్




**ఆదిలాబాద్, నవంబర్ 3 (మనసులో మాట):**

దేశ ఐక్యత కోసం మాజీ హోంమంత్రి సర్దార్ వల్లభభాయ్ పటేల్ చేసిన సేవలు చిరస్మరణీయమని ఎంపీ నగేశ్ తెలిపారు. సోమవారం స్థానిక ఎంపీ క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ, దేశ ఐక్యతకు సర్దార్ పటేల్ చేసిన కృషి అపారమైనదని, ఆయన దూరదృష్టి, ధైర్యసాహసాల వల్లే భారత దేశం ఏకతా బంధంతో కట్టుబడి నిలిచిందని పేర్కొన్నారు. వల్లభభాయ్ పటేల్ జయంతి సందర్భంగా ఈ నెల 12న జిల్లా కేంద్రంలో 'రన్ ఫర్ యూనిటీ' కార్యక్రమం, ఐక్యత ర్యాలీ నిర్వహించనున్నట్లు ఎంపీ తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, స్ఫూర్తి యువతలో అవగాహన కలిగించడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు. యువత పెద్ద సంఖ్యలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేయాలని ఎంపీ పిలుపునిచ్చారు. సర్దార్ వల్లభభాయ్ పటేల్ జీవితం, సేవలను తెలుసుకోవడం నేటి తరం బాధ్యతగా భావించాలని ఆయన పేర్కొన్నారు. ఈ మీడియా సమావేశంలో ఎన్‌వైకే యూత్ అధికారి శైలి బెలాల్, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల రక్షణే షీ టీమ్స్ ప్రధాన లక్ష్యం

- అన్యాయానికి గురైతే నిర్భయంగా ఫిర్యాదు చేయండి
- చట్టపరంగా కఠిన చర్యలు తప్పవు
- సీపీ గౌస్ ఆలం



**కరీంనగర్, నవంబర్ 3 (మనసులో మాట):**

మహిళలు, యువతులు మరియు బాలికల రక్షణకు పోలీసులు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని జిల్లా పోలీస్ కమిషనర్ (సీపీ) గౌస్ ఆలం స్పష్టం చేశారు. ఆకతాయిల వేధింపుల నుంచి ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారు ఏ మాత్రం భయం లేకుండా పోలీసులను సంప్రదించాలని ఆయన సూచించారు. జిల్లాలో మహిళల భద్రత కోసం షీ టీమ్స్‌తో పాటు యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ టీంలు నిరంతరం పనిచేస్తున్నాయని సీపీ ఈ సందర్భంగా విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.

### ఫిర్యాదు చేస్తే సత్వర న్యాయం

విద్యార్థినులు లేదా మహిళలు ఎవరైనా అన్యాయానికి గురైనప్పుడు భయపడకుండా, ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని సీపీ హామీ ఇచ్చారు. కళాశాలలు, పాఠశాలల్లో ర్యాగింగ్, ఈవ్ టీజింగ్‌లకు గురైనా, పని చేసే ప్రదేశాలలో వేధింపులు ఎదురైనా, లేదా బాలికలపై ఎవరైనా లైంగిక వేధింపులకు పాల్పడినా వెంటనే షీ టీమ్ పోలీసులను ఆశ్రయించాలని, వారికి సత్వర న్యాయం చేకూరుస్తామని ఆయన పేర్కొన్నారు.

### అవగాహన కార్యక్రమాలు, నిఘా

షీ టీమ్స్ అక్టోబర్ నెలలో జిల్లా వ్యాప్తంగా 42 అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేశాయి. కరీంనగర్ పోలీస్ హెడ్ క్వార్టర్స్ మరియు హుజురాబాద్ సబ్ డివిజన్లలో షీ టీమ్ స్టాల్స్‌ను ఏర్పాటు చేసి, వీడియోల ద్వారా షీ టీమ్ మరియు 'టి సేఫ్' యాప్ గురించి విద్యార్థులకు మరింత చేరువయ్యేలా అవగాహన కల్పించారు. ఫేస్‌బుక్, వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సామాజిక మాధ్యమాల వినియోగంలో మహిళలు తప్పనిసరిగా వ్యక్తిగత భద్రతకు సంబంధించిన జాగ్రత్తలు పాటించాలని సీపీ సూచించారు.

### అందిన ఫిర్యాదులు, తీసుకున్న చర్యలు

అక్టోబర్ మాసంలో అందిన ఫిర్యాదుల మేరకు పోలీసులు 8 క్రిమినల్ కేసులు, 2 పెట్టీ కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా 13 మంది వ్యక్తులకు వారి కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించారు. అంతేకాక, 70 హాట్‌స్పాట్‌లలో నిఘా ఉంచి, 38 మంది పోకిరీలను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకొని, వారి కుటుంబ సభ్యుల ముందు కౌన్సిలింగ్ నిర్వహించారు.

### సంప్రదించవలసిన మార్గాలు

నేరుగా పోలీసులను సంప్రదించలేని వారు తమ వివరాలు గోప్యంగా ఉంచబడేలా డయల్ 100 కు లేదా 8712670759 ఫోన్ నంబర్‌కు సమాచారం అందించవచ్చని సీపీ తెలిపారు. ఒంటరిగా ప్రయాణిస్తున్న వారు భద్రత కోసం 'టి సేఫ్' యాప్‌ను తప్పక వినియోగించుకోవాలని సీపీ సూచించారు. అమ్మాయిలను ఎలాంటి ఇబ్బందికి గురి చేసినా కఠిన చర్యలు తప్పవని సీపీ గౌస్ ఆలం హెచ్చరించారు.

# గింజ కటింగ్ లేకుండా ధాన్యం కొనుగోళ్లు

- 48 గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు జమ
- పంట నష్టపోయిన రైతులను ఆదుకుంటాం
- కాంగ్రెస్ ప్రభుత్వంలోనే రైతులకు మేలు
- అన్నదాతలకు అండగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు



**కాల్వశ్రీరాంపూర్, నవంబర్ 3 (మనసులో మాట):**

కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ మరియు కూనారం గ్రామాల్లో ఐకేపీ మరియు సింగిల్ విండో ఆధ్వర్యంలో సోమవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్థానిక నాయకులతో మరియు అధికారులతో కలిసి పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణారావు ప్రారంభించారు. అనంతరం కాల్వశ్రీరాంపూర్ మండలంలోని పలు గ్రామాలకు చెందిన 51 మంది లబ్ధిదారులకు రూ. 59,00,000/- లక్షల రూపాయల విలువ గల కల్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే విజయరమణ రావు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ-రమణ రావు మాట్లాడుతూ... రైతులు దళారీల చేతుల్లో మోసపోకుండా సింగిల్ విండో మరియు ఐకేపీ కొనుగోలు కేంద్రాల ద్వారా వరి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని ఎప్పుడు రైతుల మేలు కోరుతుందన్నారు. మొక్కజొన్నలు, పత్తి ,వరి, మిర్చి, పొద్దు తిరుగుడు రైతులు ఏ పంట పెట్టిన ఆ పంటకు ప్రభుత్వం మద్దతు ఇచ్చి రైతులను పంట నష్టపోకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కాపాడుతుంది అన్నారు. మాజీ మంత్రి హరీష్ రావు కాంగ్రెస్ ప్రభుత్వము ఈ రాష్ట్రంలో 22 నెలల కాలంలో చేస్తున్న అభివృద్ధి చూసి ఓర్వలేక తప్పుడు ఆరోపణలు చేస్తున్నాడు అన్నారు. బిఆర్ఎస్ నాయకులు ఎన్ని తప్పుడు ఆరోపణలు చేసిన ఈ తెలంగాణ ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎన్నో సంక్షేమ పథకాలతో ముందుకు సాగుతుందని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పుడు 24 గంటలు రైతులకు కరెంటు ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమే అన్నారు. ఇప్పటికే 200 యూనిట్ల కరెంటు మాఫీ, రైతు రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు, రేషన్ కార్డులు, 10 లక్షల ఆరోగ్యశ్రీ, మహిళలకు జీరో వడ్డీకి రుణాలు ఎన్నో పథకాలతో ముందుకు పోతుంది అన్నారు. వ్యవసాయం చేయడంలో రైతును మించిన అనుభవజ్ఞుడు ఎవరు లేరు అన్నారు. ఈ భూమిలో ఏ పంట పెడితే పండుతుందో రైతు ఆ మట్టిని బట్టి చెప్పుతాడు అన్నారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి గింజ కటింగ్ లేకుండా వారి ధాన్యం కొనడం జరుగుతుంది అన్నారు. సీఎం రేవంత్ రెడ్డితో పాటు స్వయాన రైతు అయిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రతినిత్యం రైతుల కోసమే ఆలోచన చేస్తూ వారి సంక్షేమం కోసం ఎన్నో గొప్ప గొప్ప మార్పులు తీసుకొస్తున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ మరియు సింగిల్ విండో చైర్మన్లు మరియు మండల పార్టీ అధ్యక్షులు మరియు మహిళలు మరియు కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు మరియు రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



### మండల స్థాయి రైతు సదస్సు లో పాల్గొన్న ఎమ్మెల్యే

కాల్వ శ్రీరాంపూర్ మండలం, కూనారం గ్రామంలో రైత-ువేదిక ప్రాంగణంలో సోమవారం శ్రీ. కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయ కృషి విజ్ఞాన కేంద్రం రామగిరి ఖిల్లా పెద్దపల్లి జిల్లా వారి ఆధ్వర్యంలో కాల్వ శ్రీరాంపూర్ మండల స్థాయి రైతు సదస్సుకు ముఖ్యఅతిధిగా పాల్గొన్న పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు... ముందుగా కూనారం గ్రామంలో కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆర్.వో వాటర్ ప్లాంట్ ను శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సిలర్ డా.దండ రాజిరెడ్డి మరియు కోరమాండల్ ప్రతినిధులతో కలిసి పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు ప్రారంభించారు. ముందుగా ఉద్యాన విశ్వవిద్యాలయ కృషి విజ్జన కేంద్రం వారి రైతు సదస్సు లో ఏర్పాటు చేసిన పలు స్టాళ్లను రాజి రెడ్డి, సుబ్బా రెడ్డి, భాస్కర్ రెడ్డి లతో కలిసి ప్రారంభించిన తదుపరి పలు స్టాళ్లల్లో ప్రదర్శించిన వరి ధాన్యం, పిండివంటలు, పంట పిచికారీ మందులను పరిశీలించిన ఎమ్మెల్యే విజయరమణ రావు, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కోరమాండల్ వైస్ ప్రెసిడెంట్ జి.వి. సుబ్బారెడ్డి, కోరమాండల్ సీనియర్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ పి. భాస్కర్ రెడ్డి మరియు మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతి రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు గజవేన సదయ్య మరియు మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన సుహాస్ మెమోరియల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్




**హైదరాబాద్, నవంబర్ 3 (మనసులో మాట):**

సికింద్రాబాద్ ఆర్.ఆర్.సి. ఇండోర్ బ్యాడ్మింటన్ అకాడమీలో గత నాలుగు రోజులుగా జరిగిన "సుహాస్ మెమోరియల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్%-%2025" క్రీడా ఉత్సాహం నిండుగా సాగింది. రాష్ట్రంలోని ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారులు వారి సత్తా చాటారు. ఈ టోర్నమెంట్‌కు దస్పల్లా హోటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ జి. వెంకటకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు ట్రోఫీలు, మెమెంటోలు అందజేశారు. క్రీడా ప్రోత్సాహకుడు జగదీప్ అతిథి గౌరవం స్వీకరించారు. టోర్నమెంట్‌ను బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పి.సి.ఎస్.రావు సమన్వయంతో విజయవంతంగా నిర్వహించారు. పురుషుల సింగిల్స్, డబుల్స్, మిక్స్‌డ్ డబుల్స్ విభాగాల్లో క్రీడాకారుల మధ్య ఉత్కంఠభరిత పోటీలు జరిగాయి. ఆటగాళ్ల స్మాష్‌లు, నెట్ డ్రాప్‌లు, రిటర్న్ షాట్లతో ప్రేక్షకులను అలరించారు. ప్రతి మ్యాచ్‌లో స్కోర్లు సమానంగా సాగడంతో ఉత్కంఠ తారస్థాయికి చేరింది. సుహాస్ స్మారకార్థంగా నిర్వహించిన ఈ టోర్నమెంట్ షటిల్ అభిమానుల్లో విశేష స్పందన రేపగా, యువ క్రీడాకారుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. బ్యాడ్మింటన్ వేదిక మరోసారి ప్రతిభావంతులైన ఆటగాళ్లకు వేదికగా నిలిచింది. అంతకుముందు బ్యాట్ సభ్యులు అంతకుముందు బ్యాట్ సభ్యులు లక్ష్మణ్, యు వి ఎన్ బాబు, వంశీ శ్రీనివాసరావు, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్‌లో 'షాహీన్-స్మార్ట్' స్కాలర్‌షిప్ టెస్ట్

- ఉత్సాహంగా పాల్గొన్న 200 మంది విద్యార్థులు
- ప్రతిభావంతులకు 100% ఫీజు స్కాలర్‌షిప్‌లు
- పాల్గొనని వారికి నవంబర్ 9న మరోసారి టెస్ట్



**కరీంనగర్, నవంబర్ 3 (మనసులో మాట)**

కరీంనగర్‌లోని అత్యంత ప్రతిష్టాత్మక విద్యాసంస్థల్లో ఒకటైన షాహీన్ కరీంనగర్ లో "స్మార్ట్ స్కాలర్‌షిప్ టెస్ట్-2025" ను ఘనంగా నిర్వహించింది. ఈ పరీక్షలో 200 మందికి పైగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. తమ విద్యా సామర్థ్యాలను, సంకల్పాన్ని, పోటీతత్వాన్ని ఈ సందర్భంగా ప్రదర్శించారు. ప్రతిభావంతులైన, కష్టపడి చదివే విద్యార్థులను గుర్తించి, వారి ప్రతిభ ఆధారంగా ఫీజు స్కాలర్‌షిప్‌లు అందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. కాగా, టాప్ 20 ర్యాంకర్లు వంద శాతం ఉచిత స్కాలర్‌షిప్‌లను అందుకోనున్నారు. ఇతర విద్యార్థులకు కూడా వారి మెరిట్ ఆధారంగా స్కాలర్‌షిప్‌లు, రాయితీలు మంజూరు చేయనున్నారు. ఈ ప్రోత్సాహం విద్యార్థులు మరింత ఉత్సాహంతో, ఆత్మవిశ్వాసంతో తమ విద్యను కొనసాగించడానికి దోహదపడుతుందని విద్యావేత్తలు చెబుతున్నారు. ఈ పరీక్ష అత్యంత క్రమశిక్షణతో, చక్కటి సమన్వయంతో నిర్వహించారు. మొదటి రౌండ్‌కు హాజరు కాలేకపోయిన విద్యార్థుల కోసం, రెండో రౌండ్ స్మార్ట్ టెస్ట్ నవంబర్ 9న నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

**ఉన్నత ప్రమాణాలు, అద్భుత ఫలితాలు: ఎజాజ్ అహ్మద్**

ఈ సందర్భంగా షాహీన్ కరీంనగర్ చైర్మన్ సయ్యద్ ఎజాజ్ అహ్మద్ మాట్లాడుతూ తమ సంస్థ సాధించిన విజయాలపై గర్వంగా ఉందని తెలియజేశారు. "చాలా తక్కువ సమయంలోనే షాహీన్ కరీంనగర్ అత్యుత్తమ అకడమిక్ కీర్తిని సాధించడం మాకెంతో గర్వకారణం. మా విద్యార్థులు ఎంపీసీలో 470కి 468 మార్కులు, బైపీసీలో 440కి 437 మార్కులు సాధించి అద్భుతమైన ఫలితాలు చూపారు. ఈ ఏడాది మా తొమ్మిది మంది విద్యార్థులు వివిధ వైద్య కళాశాలల్లో (మెడికల్ కాలేజీలు) సీట్లు సాధించారు. రాబోయే సంవత్సరాల్లో కూడా మరింత గొప్ప విజయాల కోసం మేము నిరంతరం కృషి చేస్తూనే ఉంటాం" అని పేర్కొన్నారు.

# ప్రజల అర్జీలు త్వరగా పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్ నగర్, నవంబర్ 3 (మనసులో మాట):**

దరఖాస్తులను పెండింగ్ లో ఉంచకుండా త్వరగా పరిష్కరించడం అన్ని శాఖల బాధ్యత అని కలెక్టర్ విజయేందిరబోయి అన్నారు. సోమవారం ఐడిఓసీ(కలెక్టరేట్) కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి పాల్గొన్నారు. ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత దగ్గర చేయడం, సమస్యలను నేరుగా విని వెంటనే పరిష్కారం చూపించడం లక్ష్యంగా ప్రతి సోమవారం ప్రజావాణి నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజావాణికి వచ్చిన 73 మంది దరఖాస్తుదారులతో కలెక్టర్ మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని దరఖాస్తు పరిష్కారం నిమిత్తం సంబంధిత అధికారులకు ఎండార్స్మెంట్ చేశారు. ప్రతి ఫిర్యాదును జాగ్రత్తగా నమోదు చేసి, పరిష్కారం వరకు అధికారులు పర్యవేక్షించాలని, అవసరమైతే ఫీల్డ్ పరిశీలనలు కూడా చేయాలని సూచించారు. అనంతరం జిల్లా అధికారుల సమన్వయ సమావేశం లో కలెక్టర్ పలు అంశాలపై సూచనలు చేశారు.ఆయా శాఖల జిల్లా అధికారులు వారికి కేటాయించిన సంక్షేమ వసతి గృహాలు,గురుకుల పాఠశాలలు, కె. జి.బి.వి లను నెల మొదటి వారం లో తనిఖీ చేసి విద్యా ఐ అప్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. వానాకాలం పంట కొనుగోలుకు సంబంధించి ఐ కె.పి,పి. ఏ .సి ఎస్ ల ద్వారా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కనీస సౌకర్యాలను,కొనుగోలు కేంద్రాలలో కావలసిన సదు-పాయాలు ప్లెక్సీ ఏర్పాటు చేసి ప్రారంభించాలని సూచించారు.ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణంపై మండల ప్రత్యేక అధికారులు పంచాయతీ కార్యదర్శులతో సమావేశం ఏర్పాటు చేసి ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేసుకొనని లబ్ధిదారులను రద్దు చేసి వారి స్థానంలో స్థానిక శాసన సభ్యులతో ఇందిరమ్మ కమిటీ సభ్యులతో చర్చించి కొత్త గా ప్రతిపాదనలను పంపేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్,వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

# పాఠశాల్లో మౌళిక వసతుల కల్పన పనులు పూర్తి చేయాలి

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ

**ఖమ్మం, నవంబర్ 3 (మనసులో మాట):**



పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పన పనులు పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం విద్యా శాఖపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ లతో, మున్సిపల్ కమీషనర్ లతో, విద్యా శాఖ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ జిల్లాలో ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ చేపట్టామని, ఇందులో భాగంగా పాఠశాల ప్రాంగణాన్ని కూడా శుభ్రం చేసుకోవాలని అన్నారు. పీఎం శ్రీ స్కూల్స్ మంజూరైన నిధులతో ప్రణాళిక ప్రకారం అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యుత్ సరఫరా, టాయిలెట్స్, త్రాగునీటి సరఫరా వంటి మౌళిక వసతుల కల్పన పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో సిఎంఓ ప్రవీణ్, మున్సిపల్ కమీషనర్ లు, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన

**నిజామాబాద్, నవంబర్ 3 (మనసులో మాట):**

మాక్లూర్ మండల కేంద్రంలో సహకార సంఘం ఆధ్వర్యంలో నెలకొల్పిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్ తో కలిసి అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ పరిశీలించారు. రైతుల నుండి ఇప్పటివరకు సేకరించిన ధాన్యం నిల్వల గురించి కేంద్రాల నిర్వాహకులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతుల సౌకర్యార్థం కేంద్రంలో అందుబాటులో ఉంచిన సదుపాయాలను పరిశీలించారు. కేంద్రానికి ధాన్యం తీసుకువచ్చిన రైతులను పలకరించి, కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? అని ఆరా తీశారు. ఇటీవల కురిసిన వర్షానికి తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. తడిసిన ధాన్యం విషయమై ఆందోళనకు గురి కావద్దని, ప్రభుత్వపరంగా మద్దతు ధర చెల్లిస్తూ కొనుగోలు చేయడం జరుగుతుందని భరోసా కల్పించారు. తడిసిన ధాన్యాన్ని బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకున్నామని అదనపు కలెక్టర్ తెలిపారు. అకాల వర్షాలకు ధాన్యం తడిసిపోకుండా ఎక్కువ సంఖ్యలో టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి స్థాయి లక్ష్యానికి అనుగుణంగా సాఫీగా సాగేలా కృషి చేయాలని అన్నారు. రైతులు ధాన్యం తెచ్చిన వెంటనే తూకం వేయించి, లారీలలో లోడ్ చేసి నిర్దేశిత రైస్ మిల్లులకు పంపించాలని, మిల్లుల వద్ద ధాన్యం అన్ లోడింగ్ వెంటదివెంట జరిగేలా, ట్యాబ్ ఎంట్రీలు సకాలంలో చేసేలా పర్యవేక్షణ జరపాలన్నారు. కాగా, రైతుల్లో నమ్మకాన్ని పెంపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించడంతో తాము క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ధాన్యం కొనుగోలు ప్రక్రియను పర్యవేక్షిస్తున్నామని వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్ అన్నారు.

# పర్వతగిరి పాఠశాలలో ఉపాధ్యాయుల శ్రమదానం

- పరిశుభ్రతకు ప్రాధాన్యత
- శ్రమ విలువను పెంపొందించేందుకు ప్రధానోపాధ్యాయుడి కృషి



**వరంగల్, నవంబర్ 3 (మనసులో మాట):**

పర్వతగిరిలోని స్థానిక ఎంపీపీఎస్ పాఠశాలలో సోమవారం ఉపాధ్యాయులు శ్రమదానం నిర్వహించారు. ఉపాధ్యాయులందరూ కలిసి పాఠశాల ప్రాంగణంలో ఉన్న కలుపు మొక్కలను పీకివేసి, పరిసరాలను పూర్తిగా శుభ్రం చేసుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటరమణారెడ్డి పాల్గొని మాట్లాడుతూ.. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల విద్యార్థులకు శ్రమ యొక్క విలువ మరియు పని పట్ల గౌరవం కలుగుతాయని, అలాగే పాఠశాలలు పరిశుభ్రంగా మారుతాయని తెలిపారు. ఈ శ్రమదానంలో ప్రధానోపాధ్యాయుడితో పాటు ఏఏపీసీ చైర్ పర్సన్ జ్యోతి, ఉపాధ్యాయులు లలితా దేవి, రామస్వామి, నవీన్, ప్రసాద్, కిషన్ పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు తేజస్ విద్యార్థులు ఎంపిక

- జిల్లా స్థాయిలో అదరగొట్టిన ప్రేమ్ కుమార్, గంగాధర్, చరణ్‌లకు బంగారు పతకాలు



**కరీంనగర్, నవంబర్ 3 (మనసులో మాట):**

కరీంనగర్ స్పోర్ట్స్ స్కూల్ వేదికగా జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ %ఖ%/19 పోటీలలో తేజస్ జూనియర్ కళాశాల విద్యార్థులు అద్భుత ప్రతిభను ప్రదర్శించారు. ద్వితీయ సంవత్సరం విద్యార్థి అయిన ఎ. ప్రేమ్ కుమార్ షార్ట్ పుట్ మరియు డిస్కస్ త్రో విభాగాలలో ఏకంగా రెండు బంగారు పతకాలు సాధించి రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యాడు. ఇదే కాకుండా, గంగాధర్ 6 కి.మీ. క్రాస్ కంట్రీ పరుగులో బంగారు పతకం గెలుచుకోగా, బి. చరణ్ 1600 మీటర్ల పరుగు పందెంలో బంగారు పతకం సాధించాడు. ఈ విద్యార్థుల విజయాలను కళాశాల చైర్మన్ సతీష్ రావు అభినందించారు. రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ విజయకేతనం ఎగురవేయాలని ఆయన ఆకాంక్షించారు.

# సిద్ధార్థ విద్యా సంస్థల్లో సంబరాలు

- మహిళల వరల్డ్ కప్ విజయం చారిత్రక ఘట్టం
- విద్యార్థినులకు గొప్ప ప్రేరణ
- చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి



**కరీంనగర్, నవంబర్ 3 (మనసులో మాట):**

మహిళల క్రికెట్ వరల్డ్ కప్‌లో భారత మహిళా క్రికెట్ జట్టు సాధించిన ఘన విజయాన్ని పురస్కరించుకుని, స్థానిక కరీంనగర్‌లోని సిద్ధార్థ విద్యాసంస్థలలో ప్రత్యేక సంబరాలను నిర్వహించారు. పాఠశాల ప్రాంగణం మొత్తం విద్యార్థుల విజయ నినాదాలతో ఉల్లాసంగా, ఉత్సవ వాతావరణంలో కళకళలాడింది. ఈ సంబరాలలో పాఠశాల చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఆయన భారత జట్టు విజయాన్ని "చారిత్రక ఘట్టం"గా అభివర్ణించారు. భారత మహిళా క్రీడాకారిణుల ధైర్యసాహసాలు ప్రతి విద్యార్థికి, ముఖ్యంగా అమ్మాయిలకు గొప్ప ప్రేరణగా నిలుస్తాయని ఆయన పేర్కొన్నారు. ఈ విజయం కేవలం క్రికెట్‌లో మాత్రమే కాకుండా, అన్ని రంగాలలో అమ్మాయిలు ముందుకు రావడానికి స్ఫూర్తిని ఇస్తుందని చైర్మన్ అన్నారు. విద్యార్థులు చదువులోనే కాకుండా క్రీడల్లో కూడా రాణించాలని సూచించారు. క్రీడల యొక్క ప్రాముఖ్యతను ఆయన విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు భారత జెండాలు, క్రికెట్ జట్టు సభ్యుల ఫోటోలు, ప్లకార్డులు ధరించి ఈ వేడుకలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. పాఠశాల చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి క్రీడాకారిణుల గౌరవార్థం ప్రత్యేకంగా కేక్ కట్ చేసి తమ సంతోషాన్ని పంచుకున్నారు.

# నెల జీతానికి సెలవు.. గిగ్ ఎకానమీ వైపు పరుగు

## ప్రముఖ ఆర్థిక నిపుణుడు సౌరభ్ ముఖర్జియా సంచలన హెచ్చరిక




**బిజినెస్ బ్యూరో, నవంబర్ 3 (మనసులో మాట):**

భారతదేశంలో స్థిరమైన, నెలవారీ జీతం పొందే సాంప్రదాయ వైట్ కాలర్ ఉద్యోగాలు చరిత్రలో కలిసిపోయే సమయం ఆసన్నమైందని మార్సెల్లస్ ఇన్వెస్ట్‌మెంట్ మేనేజర్స్ వ్యవస్థాపకుడు, చీఫ్ ఇన్వెస్ట్ మెంట్ ఆఫీసర్ సౌరభ్ ముఖర్జియా తీవ్ర హెచ్చరిక జారీ చేశారు. ఆయన ప్రకారం, "భారతీయ వైట్ కాలర్ ఉపాధిని అందించే యంత్రం పూర్తిగా ఆగిపోయే దశకు చేరుకుంది." మరో మాటలో చెప్పాలంటే, "భారతీయ యువతకు నెల జీతం ఆధారిత ఉపాధి యుగం ముగింపుకు వస్తోంది."

### ఉద్యోగాల పెరుగుదల స్తంభన: ఆటోమేషన్ ప్రభావం

ఒక తాజా పాడ్‌కాస్ట్ లో ముఖర్జియా మాట్లాడుతూ, ఉపాధి రంగంలో వృద్ధి ప్రధానంగా స్తంభించిపోయిందని, ఈ పరిస్థితి కేవలం తాత్కాలికమే కాదని, కోలుకోలేని స్థితికి చేరుకుందని అభిప్రాయపడ్డారు. గడిచిన ఐదేళ్లలో వైట్ కాలర్ ఉద్యోగాల పెరుగుదల నామమాత్రంగానే ఉందని, ఇకపై వాటి పునరుద్ధరణ "దాదాపు అసాధ్యం" అని ఆయన నిశ్చయంగా చెప్పారు.

### ప్రధాన కారణాలు:

హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, టైటాన్, బజాజ్ ఫైనాన్స్, ఏషియన్ పెయింట్స్ వంటి అగ్రశ్రేణి కంపెనీలు ప్రస్తుతం సిబ్బంది సంఖ్యను పెంచకుండానే తమ వ్యాపారాన్ని విస్తరించగలుగుతున్నాయి. ఆటోమేషన్ కారణంగా, తక్కువ మంది ఉద్యోగులతోనే కంపెనీలు వృద్ధి సాధించడం సాధ్యమవుతోంది. అందువల్ల, ఈ సంస్థలు కొత్తగా పెద్ద సంఖ్యలో ఉద్యోగాలు సృష్టించే అవకాశం చాలా తక్కువ.

### గిగ్ ఎకానమీ దిశగా ప్రయాణం

ప్రతి సంవత్సరం సుమారు 80 లక్షల మంది కొత్త గ్రాడ్యుయేట్లు భారత శ్రామిక శక్తిలోకి అడుగుపెడుతున్నప్పటికీ, వారికి తగిన జీవనోపాధి లభించడం పెద్ద సవాలుగా మారిందని ముఖర్జియా తెలిపారు. "అధికారిక కార్పొరేట్ ఉద్యోగ నిర్మాణం లేకుండా ఈ కొత్త యువతకు జీవనోపాధి కల్పించడం దేశం ముందున్న అతిపెద్ద ప్రశ్న" అని ఆయన అన్నారు. రాబోయే సంవత్సరాలలో భారతదేశంలో పని విధానంలో సమూల మార్పులు సంభవిస్తాయని ఆయన జోస్యం చెప్పారు. సాంప్రదాయ వేతన ఆధారిత ఉపాధి స్థానంలో గిగ్ ఎకానమీ (స్వయం ఉపాధి, కాంట్రాక్ట్ ఆధారిత పనులు) శరవేగంగా విస్తరిస్తుందని ముఖర్జియా అంచనా వేశారు. డ్రైవర్లు, కోడర్లు, ఆర్థిక సలహాదారులు, పాడ్‌కాస్టర్లు వంటి అన్ని వృత్తుల్లోని నిపుణులు స్వయం ఉపాధి వైపు మళ్లుతున్నారని ఆయన పేర్కొన్నారు. "మనం గిగ్ కార్మికుల ప్రపంచంలోకి అడుగుపెడుతున్నాంబీ జీతం ఆధారిత ఉపాధి యుగం ఒక చరిత్రగా మిగిలిపోతోంది." అయితే, ఈ మార్పు భారత్‌కు మేలు చేకూరుస్తుందని ముఖర్జియా ఆశాభావం వ్యక్తం చేశారు. 29 సంవత్సరాల సగటు వయస్సు ఉన్న యువ జనాభా, ప్రపంచంలోనే చౌకైన మొబైల్ బ్రాడ్‌బ్యాండ్ లభ్యత, మరియు ఆధార్–యూపీఐ వంటి పటిష్టమైన డిజిటల్ వ్యవస్థలు గిగ్ ఎకానమీ యుగంలో భారతదేశాన్ని బలంగా నిలబెడతాయి అని ఆయన నమ్మకం వ్యక్తం చేశారు. "సాంప్రదాయ వైట్ కాలర్ ఉద్యోగాలు తీవ్ర సవాళ్లను ఎదుర్కొంటాయి. మన జీవితంలో ఎక్కువ కాలం గిగ్ కార్మికులుగా గడపాల్సిన భవిష్యత్తు కోసం మన పిల్లలు మరియు మనం సిద్ధంగా ఉండాలి" అని ఆయన గట్టిగా సూచించారు.

# అనిల్ అంబానీ ఆస్తుల జప్తు



- రూ.3,084 కోట్ల విలువైన ప్రాపర్టీలను అటాచ్ చేసిన ఈడీ
- మనీలాండరింగ్ ఆరోపణలు, రూ.17,000 కోట్ల నిధుల తరలింపుపై కేసు నమోదు


**బిజినెస్ బ్యూరో, నవంబర్ 3 (మనసులో మాట):**

మనీలాండరింగ్ ఆరోపణలు ఎదుర్కొంటున్న రిలయన్స్ గ్రూప్ ఛైర్మన్ అనిల్ అంబానీపై ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) చర్యలు చేపట్టింది. దర్యాప్తులో భాగంగా అనిల్ అంబానీకి సంబంధించిన రూ.3,084 కోట్లకు పైగా విలువైన ఆస్తులను ఈడీ అటాచ్ చేసింది. ఈ అటాచ్ చేసిన ఆస్తుల జాబితాలో ఆయన నివాసంతో పాటు పలు కమర్షియల్ ప్రాపర్టీలు ఉన్నాయి. ముఖ్యంగా ముంబయిలోని పాలి హిల్ ప్రాంతంలో గల అనిల్ అంబానీ నివాసం, ఢిల్లీలోని రిలయన్స్ సెంటర్‌కు చెందిన కొంత భూమిని ఈడీ అటాచ్ చేసింది. వీటితో పాటు ఢిల్లీ, నోయిడా, గాజియాబాద్, ముంబయి, పుణె, థాణె, హైదరాబాద్, చెన్నై, తూర్పుగోదావరిలో అనిల్ అంబానీ కంపెనీలకు చెందిన పలు నివాస, వాణిజ్య ఆస్తులు ఈ జాబితాలో ఉన్నాయి. అనిల్ గ్రూప్ కంపెనీలు కోట్ల రూపాయల బ్యాంకు రుణాల మోసానికి పాల్పడినట్లు ఆరోపణలు రావడంతో సీబీఐ దర్యాప్తు చేపట్టింది. కేంద్ర దర్యాప్తు సంస్థ ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ దీనిపై మనీలాండరింగ్ కేసు నమోదు చేసింది. రిలయన్స్ ఇన్‌ఫ్రా సహా అనిల్ అంబానీకి చెందిన పలు కంపెనీలు రూ.17,000 కోట్లకు పైగా నిధులను అక్రమంగా తరలించినట్లు ఆరోపణలున్నాయి. ఈ క్రమంలోనే ఈ ఏడాది జులైలో రిలయన్స్ గ్రూప్‌లోని 50 కంపెనీలకు చెందిన 35 ప్రాంతాల్లో ఈడీ సోదాలు నిర్వహించింది, అలాగే ఆగస్టులో అనిల్ అంబానీ సహా కంపెనీకి చెందిన పలువురు ఎగ్జిక్యూటివ్ అధికారులను విచారించింది.




# ఏఐ మనిషిలా ఆలోచించలేదు

- కృత్రిమ మేధకు సొంత తెలివి అవసరమే లేదు
- ప్రాజెక్టులను ఆపేస్తేనే మనకు మంచిది
- మైక్రోసాఫ్ట్ ఏఐ సీఈఓ ముస్తఫా సులేమాన్ కీలక సూచన
- పరిశోధకులను తప్పుబట్టిన సులేమాన్



**బిజినెస్ బ్యూరో, నవంబర్ 3 (మనసులో మాట):**

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పరిశోధనలు ఇప్పుడు ఒక కొత్త మలుపు తీసుకున్నాయి. గూగుల్, ఓపెన్‌ఏఐ వంటి దిగ్గజాలు కోట్లాది రూపాయలు ఖర్చు చేసి అధునాతన మోడళ్లను ఆవిష్కరిస్తున్న వేళ, మైక్రోసాఫ్ట్ ఏఐ సీఈఓ ముస్తఫా సులేమాన్ ఒక కీలకమైన సూచన చేశారు. మనిషిలా స్వతంత్రంగా ఆలోచించే 'స్పృహ'ను తీసుకురావడానికి చేస్తున్న ప్రాజెక్టులను తక్షణమే ఆపివేయాలని ఆయన పిలుపునిచ్చారు.

### భావోద్వేగాలు అసాధ్యం: ఎమోషన్ మనిషి సొంతం

సీఎన్‌బీసీ నిర్వహించిన ఆఫ్రోటెక్ సదస్సులో మాట్లాడిన సులేమాన్, పరిశోధకులు మరియు డెవలపర్ల ప్రయత్నాలను తప్పుబట్టారు. నిజమైన ఎమోషన్లు, భావోద్వేగాలు మనిషికి మాత్రమే ఉంటాయని, అవి అనుభవించడం అసాధ్యమని ఆయన స్పష్టం చేశారు. "ఏఐకి అటువంటి భావోద్వేగాలు కలిగించాలని ప్రయత్నించినా, అది వాస్తవంగా వాటిని అనుభవించదు. ఒకవేళ తప్పు ప్రశ్న అడిగితే.. తప్పుడు సమాధానమే వస్తుంది. కాబట్టి, అసలు ఆ ప్రశ్న అడగడమే తప్పు." అని పేర్కొన్నారు.

### మానవ సహాయకారిగానే..

ప్రస్తుతం ఏఐ మోడళ్లు మనుషులు చేసే అనేక పనులను చేస్తున్నప్పటికీ, వాటికి ఇంకా సొంతంగా ఆలోచించే తెలివితేటలు లేవన్నది వాస్తవం. పరిశోధకులు తమ సమయాన్ని వృథా చేసుకోకుండా, మనిషికి సహాయకారిగా ఉండే కృత్రిమ మేధస్సు ప్రాజెక్టులపై దృష్టి పెట్టాలని సులేమాన్ సూచించారు. ఏఐ ఎంత వేగంగా అభివృద్ధి చెందుతున్నా, మనిషికి కలిగే నిజమైన బాధ, భయం వంటి భావోద్వేగ స్పందనలు మరియు ఏఐకి కలిగే స్పందనల మధ్య సన్నని గీత ఉంటుందని ఆయన అన్నారు. సులేమాన్ ప్రకారం, ఈ తరహా పరిశోధనలపై సమయం వెచ్చించేవారికి 'స్పృహ' అంటే ఏమిటో సరైన అవగాహన లేకపోవడమే ప్రధాన సమస్య. అందువల్ల, మానవాళికి ఉపయోగపడే సాధనంగా మాత్రమే చూడాలని ఆయన గట్టిగా చెప్పారు.

## టాటా గ్రూప్‌లో మళ్లీ

# అంతర్గత విభేదాలు

### రతన్ టాటా సన్నిహితుడి న్యాయపోరాటం




**బిజినెస్ బ్యూరో, నవంబర్ 3 (మనసులో మాట):**

ట్రస్టీగా పునర్నియామకం తిరస్కరణపై మెహ్లీ మిస్త్రీ ముంబయి ఛారిటీ కమిషనర్‌ను ఆశ్రయించారు. దివంగత పారిశ్రామికవేత్త రతన్ టాటాకు అత్యంత సన్నిహితులలో ఒకరైన మెహ్లీ మిస్త్రీ విషయంలో టాటా గ్రూప్‌లో అంతర్గత విభేదాలు మరోసారి ముదురుతున్నట్లు కనిపిస్తోంది. ఇటీవల టాటా ట్రస్ట్‌లో మెహ్లీ మిస్త్రీని జీవితకాల ట్రస్టీగా పునర్నియమించే ప్రతిపాదనకు ఆమోదం లభించకపోవడంతో, ఆయన ఈ నిర్ణయాన్ని న్యాయస్థానంలో సవాల్ చేశారు.

### ఛారిటీ కమిషనర్ ముందు సవాల్

టాటా ట్రస్ట్ తీసుకున్న ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ మెహ్లీ మిస్త్రీ తాజాగా ముంబయి ఛారిటీ కమిషనర్ ఎదుట న్యాయపోరాటం మొదలుపెట్టినట్లు సమాచారం. ఈ వ్యవహారంపై ఆయన కేవియెట్ దాఖలు చేసినట్లు పలు ఆంగ్ల మీడియా కథనాలు వెల్లడించాయి. టాటా ట్రస్ట్ లోని ట్రస్టీల జాబితాలో మార్పులు ఆమోదించడానికి ముందు, తన వాదనను వినాలని మెహ్లీ మిస్త్రీ తన పిటిషన్‌లో కోరినట్లు తెలుస్తోంది. గతేడాది అక్టోబరులో టాటా ట్రస్ట్ బోర్డు ఒక తీర్మానాన్ని ఆమోదించింది. దాని ప్రకారం, ట్రస్టీలందరికీ జీవితకాల నియామకం కల్పించాలని నిర్ణయించారు. ఈ విషయాన్ని ఆయన కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. మహారాష్ట్ర పబ్లిక్ ట్రస్ట్ చట్టం ప్రకారం, ట్రస్ట్‌లు తమ ట్రస్టీల జాబితాలో మార్పులు చేస్తే ఆ వివరాలను 90 రోజుల్లోగా కమిషనర్ ఆఫీసుకు తెలియజేయాల్సి ఉంటుంది. టాటా ట్రస్ట్ ఈ వివరాలను ఇంకా వెల్లడించలేదని సమాచారం.

### పునర్నియామకాన్ని వ్యతిరేకించిన కీలక ట్రస్టీలు

మెహ్లీ మిస్త్రీ ప్రస్తుతం సర్ రతన్ టాటా ట్రస్ట్, సర్ దొరాబ్జీ టాటా ట్రస్ట్, బాయి హీరాబాయి జంషెడ్జీ టాటా నవ్సారి ఛారిటబుల్ ఇన్‌స్టిట్యూషన్‌కు ట్రస్టీగా ఉన్నారు. ఆయన పదవీకాలం 2022లో ప్రారంభమై అక్టోబరు 28తో ముగిసింది. ఆయనను పునర్నియమించడానికి అనుమతిని కోరుతూ టాటా ట్రస్ట్ సీఈఓ ఇటీవల ఒక సర్క్యులర్‌ను ఇతర ట్రస్టీలకు పంపారు. అయితే, ఈ ప్రతిపాదనను ట్రస్టీలైన నోయల్ టాటా, వేణు శ్రీనివాసన్, విజయ్ సింగ్ వంటి కీలక వ్యక్తులు వ్యతిరేకించారు. ట్రస్ట్ లో మెజార్టీ దక్కకపోవడంతో మెహ్లీ మిస్త్రీ పునర్నియామకానికి ఆమోదం లభించలేదు.



# హస్తకళలను పరిరక్షించాలి

### మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**హైదరాబాద్, నవంబర్ 3 (మనసులో మాట):**

భారతదేశ సంస్కృతి, సాంప్రదాయాలను అద్భుతంగా ప్రతిబింబించే హ్యాండీక్రాఫ్ట్ ఎగ్జిబిషన్లు ప్రజలను విశేషంగా ఆకట్టుకుంటాయని వ్యవసాయ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. సోమవారం నాడు తెలంగాణ హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ లిమిటెడ్ మరియు భారత ప్రభుత్వ వస్త్ర మంత్రిత్వ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో హెచ్.ఎం.డి.ఏ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన 'గాంధీ శిల్ప బజార్' ఎగ్జిబిషన్‌ను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ, అంతరించిపోతున్న హస్తకళలను తప్పనిసరిగా పరిరక్షించాలని ఉద్ఘాటించారు. కేంద్ర ప్రభుత్వం సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం హస్తకళాకారులకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎంతో ప్రత్యేకత కలిగిన ఈ హ్యాండీక్రాఫ్ట్ ఎగ్జిబిషన్లు, చేనేత ఉత్పత్తులను పుణ్యక్షేత్రాలు, విమానాశ్రయాలు (ఎయిర్ పోర్టులు), రైల్వే స్టేషన్లు వంటి ముఖ్యమైన ప్రాంతాలలో ఏర్పాటు చేసి, విస్తృతంగా ప్రమోట్ చేయాలని మంత్రి అధికారులకు సూచించారు. ఈ ఎగ్జిబిషన్‌లో దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల నుంచి సుమారు 150 హస్తకళల మరియు చేనేత ఉత్పత్తుల స్టాళ్లను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా, 2024–25 సంవత్సరానికి గాను ఉత్తమ ప్రతిభ కనబరిచిన 11 మంది హస్తకళాకారులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రాష్ట్ర స్థాయి అవార్డులతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, హ్యాండ్‌లూమ్ అండ్ టెక్స్‌టైల్స్ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీమతి శైలజ రామయ్యర్, మరియు అసిస్టెంట్ డైరెక్టర్ సువార్చల రాణి తదితరులు పాల్గొన్నారు.

# ఉమెన్ ఇండియా క్రికెటర్స్‌కు బీసీసీఐ భారీ నజరానా




## గేమ్‌ఛేంజర్ దీప్తి శర్మ

భారత మహిళా క్రికెట్ జట్టు చిరకాల స్వప్నం సాకారమైంది. ఆల్‌రౌండర్ దీప్తి శర్మ అద్భుత ప్రదర్శనతో భారత్ తొలిసారిగా మహిళల ప్రపంచకప్ కిరీటాన్ని కైవసం చేసుకుంది. ఆదివారం నవీ ముంబయిలో జరిగిన ఫైనల్లో భారత్, దక్షిణాఫ్రికాను ఓడించి సరికొత్త చరిత్ర లిఖించింది.? ఫైనల్‌లో ఆల్?రౌండర్ ఆటతీరుతో రాణించిన దీప్తి శర్మ ఆటను ఎంత మెచ్చుకున్నా తక్కువే అవుతుంది. టోర్నీ మొత్తంలో అద్భుతమైన ప్రదర్శన కనబర్చి గేమ్ ఛేంజర్‌గా నిలిచింది. దీప్తి టోర్నమెంట్ మొత్తంలో 215 పరుగులు చేసి, 22 వికెట్లు పడగొట్టింది. ఈ అసాధారణ ప్రదర్శనకు గాను ఆమెకు 'ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్' పురస్కారం లభించింది. ఈ క్రమంలోనే ఆల్ రౌండర్ ప్రదర్శనతో దీప్తి కొన్ని అరుదైన రికార్డులను సొంతం చేసుకుంది. పురుషుల వరల్డ్ కప్‌లోనూ సాధ్యం కాని రికార్డును దీప్తి శర్మ సాధించి ప్రపంచ క్రికెట్ యవనికపై కొత్త చరిత్రను లిఖించింది.దీప్తి శర్మ పురుషులు, మహిళల ప్రపంచ కప్‌ల చరిత్రలో ఒకే ఎడిషన్‌లో 200కు పైగా పరుగులు, 20కిపైగా వికెట్లు సాధించిన మొట్టమొదటి క్రీడాకారిణిగా నిలిచింది. దీంతో ప్రపంచ క్రికెట్‌లో సరికొత్త బెంచ్‌మార్క్‌ను సెట్ చేసింది. బౌలింగ్‌లో దీప్తి ప్రత్యర్థులను ఓ ఆటాడేసింది. కీలకమైన ఫైనల్?లో దక్షిణాఫ్రికా బ్యాటింగ్ ఆర్డర్‌ను కూల్చింది. ఏకంగా 5/39 గణాంకాలతో అదరగొట్టింది.దీంతో ప్రపంచ కప్ ఫైనల్లో ఐదు వికెట్లు తీసిన భారత తొలి మహిళగా రికార్డు సృష్టించింది. ఈ టోర్నమెంట్‌లో దీప్తి 22 వికెట్లు తీసి, ప్రపంచకప్ సింగిల్ ఎడిషన్?లో అత్యధిక వికెట్లు తీసిన భారత బౌలర్?గా రికార్డు కొట్టింది. ఈ క్రమంలోనే శుభాంగి కులకర్ణి, నీతూ డేవిడ్ (20 వికెట్లు) రికార్డును బద్దలు కొట్టింది. అలాగే, ఓవరాల్‌గా భారత తరపున ప్రపంచ కప్‌లో అత్యధిక వికెట్లు తీసిన వారిలో జులన్ గోస్వామి (43) తర్వాత 36 వికెట్లతో రెండో స్థానంలో నిలిచింది.ఫైనల్‌లో భారత జట్టు విశ్వవిజేత కావడంలో దీప్తి శర్మ కీలక పాత్ర పోషించింది. ఫైనల్ మ్యాచ్‌లో ఎలాంటి ఒత్తిడి లేకుండా ఒకవైపు స్కోర్‌బోర్డ్‌ను పరిగెట్టిస్తూ మరోవైపు భాగస్వామ్యాలను నిర్మిస్తూ తమ మైండ్‌తో గేమ్ ఆడింది. బ్యాటింగ్‌లో జట్టు కష్టాల్లో ఉన్నప్పుడు జట్టుకు అండగా నిలిచి, 58 పరుగులు చేసి స్కోరు బోర్డును పటిష్టం చేసింది. టోర్నీ మొత్తంలో 215 పరుగులు చేసింది. అందులో మూడు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ముఖ్యంగా ఫైనల్లో ఒత్తిడిని తట్టుకొని ఆమె చేసిన 58 పరుగులు ఎంతో అమూల్యమైనవి.టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన భారత జట్టులో స్మృతి మంధాన (45), షఫాలీ వర్మ (87) శుభారంభం ఇచ్చారు. ఆ తర్వాత, దీప్తి శర్మ (58), రిచా ఘోష్ (34) మెరుపు ఇన్నింగ్స్‌లతో భారత్ 298/7 భారీ స్కోరు సాధించింది. అనంతరం 299 పరుగుల లక్ష్య ఛేదనలో దక్షిణాఫ్రికా కెప్టెన్ లారా వోల్వార్ట్ (101) అద్భుత సెంచరీతో పోరాడింది. సెమీఫైనల్లో 169 పరుగులు చేసిన వోల్వార్ట్, ఇక్కడ కూడా అదే ఫామ్‌ను కొనసాగించింది. అయితే, ఆమె సెంచరీ సాధించిన వెంటనే దీప్తి శర్మ తన 'గేమ్ ఛేంజింగ్' స్పెల్‌తో వోల్వార్ట్‌ను, ఆనర్ డెర్క్‌సెన్ (37)ను అవుట్ చేసింది. ఈ దెబ్బతో దక్షిణాఫ్రికా 246 పరుగులకే ఆలౌట్ అయింది. ఫలితంగా, భారత జట్టు తమ క్రీడా చరిత్రలో సరికొత్త అధ్యాయాన్ని లిఖించి, తొలి మహిళల ప్రపంచ కప్ ట్రోఫీని గెలుచుకుంది. ఈ విజయంలో దీప్తి శర్మ ప్రదర్శన చిరస్మరణీయంగా నిలిచింది.

మహిళ క్రికెట్ లో విశ్వ విజేతగా నిలిచిన క్రికెట్ టీమ్‌కు రూ. 51 కోట్ల రూపాయలు ప్రైజ్ మనీ ఇవ్వబోతోంది. ఇంతటి మొత్తాన్ని పురుషుల జట్లకు కూడా ఇప్పటివరకూ బీసీసీఐ ఇవ్వలేదు. అటు, గత ఎడిషన్‌తో పోలిస్తే ఈసారి ఐసీసీ కూడా ప్రైజ్ మనీని దాదాపు మూడు రెట్లు పెంచింది. దీంతో మన మహిళా క్రికెటర్లు పండుగ చేసుకోబోతున్నారు. ఇదే కాదు, భారత మహిళల విజయానికి ఇంకా ఎన్నో సంస్థలు భారీగా క్యాష్ రివార్డులు అందించేందుకు ముందుకు వస్తున్నాయి. ఈ టోర్నీలో విజేత, రన్నరప్, ఇతర జట్ల కోసం మొత్తంగా ఐసీసీ 13.88 మిలియన్ డాలర్లు (రూ.123 కోట్లు) ప్రైజ్ మనీ పూల్‌ను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. అంతకుముందు, వరల్డ్ కప్ టోర్నీతో పోలిస్తే ఇది 297 శాతం ఎక్కువ. ఇక విజేతకు ఇచ్చే ప్రైజ్ మనీ కూడా గతంతో పోలిస్తే 239 శాతం మేర పెరిగింది. 2023 వరల్డ్ కప్ విజేతగా నిలిచిన పురుష జట్టుకు ఇచ్చిన ప్రైజ్ మనీ కంటే ఇది అధికం. ఇక ఐసీసీ మహిళల ప్రపంచకప్ ఫైనల్‌లో భారత జట్టు చరిత్ర సృష్టించింది. శఫాలీ వర్మ అద్భుత ఆల్‌రౌండ్ ప్రదర్శనతో భారత్‌కు తొలి వరల్డ్‌కప్ టైటిల్ అందించింది. నాకౌట్ దశకు ముందు జట్టులోకి చివరి వేళ చేర్చబడిన శఫాలీ, ఫైనల్‌లో 87 పరుగులు సాధించి, తర్వాత కీలక వికెట్లు తీసి మ్యాచ్‌ను భారత్ వైపు తిప్పింది. ఆమెతో పాటు దీప్తి శర్మ కూడా అద్భుత ఆల్‌రౌండ్ ప్రదర్శన కనబర్చింది.ఫలితంగా భారత్ దీర్ఘ కాలంగా ఎదురుచూస్తున్న తొలి ప్రపంచకప్ ట్రోఫీని గెలుచుకుంది. లారా వోల్వార్డ్ శతకంతో పోరాడిన దక్షిణాఫ్రికా మరోసారి రన్నరప్‌గా ముగిసింది. భారత్ తొలి బ్యాటింగ్‌లో 7 వికెట్ల నష్టానికి 298 పరుగులు చేసింది. శతకం లేకుండా జట్టు సాధించిన మూడవ అతిపెద్ద స్కోరు ఇది. ఓపెనర్ స్మృతి మంధాన హిస్టరీ క్రియేట్ చేసింది. ఫైనల్‌లో చేసిన 45 పరుగులతో మరో అరుదైన మైలురాయిని చేరుకుంది. ఒక వరల్డ్ కప్ ఎడిషన్‌లో అత్యధిక పరుగులు చేసిన భారత బ్యాటర్‌గా రికార్డు సృష్టించింది. ఆమె ఈ సీజన్‌లో 434 పరుగులు చేసింది. ఇంతకుముందు ఈ రికార్డు లెజెండరీ బ్యాటర్ మిథాలీ రాజ్ పేరిట ఉండేది. 2017 ఎడిషన్‌లో మిథాలీ 409 పరుగులు చేసింది.



## ప్రపంచ విజేతలపై ప్రశంసల వర్షం

భారత్ ప్రపంచ ఛాంపియన్?గా నిలిచింది. ఫైనల్?లో సౌతాఫ్రికాను ఓడించి సగర్వంగా కప్పును ముద్దాడంది. దీంతో ప్రపంచ కప్ గెలిచిన భారత మహిళాల జట్టుపై ప్రశంసల జల్లు కురుస్తుంది. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ టీమ్?ఇండియాకు అభినందనలు తెలిపారు. మహిళల జట్టు అసమాన ప్రతిభ, అద్వితీయ ప్రదర్శనకు తగిన ఫలితం లభించిందని మోదీ అన్నారు. విశ్వవిజేతగా నిలిచిన భారత జట్టుకు అభినందనలు తెలిపిన రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము భారత అమ్మాయిలు చరిత్ర సృష్టించారని ఎక్స్ వేదికగా కొనియాడారు. 'మహిళల అసమాన ప్రతిభ, అద్వితీయ ప్రదర్శనకు తగిన ఫలితం లభించింది. ఈ గెలుపు మహిళల క్రికెట్‌ను మరింత ఉన్నతస్థాయికి తీసుకెళుతుంది. ఫైనల్‌లో గొప్ప నైపుణ్యం, ఆత్మవిశ్వాసంతో ప్రదర్శన చేశారు. ప్లేయర్లందరికీ శుభాకాంక్షలు. ఈ చరిత్రాత్మక విజయం భవిష్యత్ తరాలను క్రీడలవైపు మళ్లిస్తుంది' అని మోదీ ట్వీట్ చేశారు. 'టోర్నీ ఆసాంతం ఆటగాళ్లు అసాధారణ సమష్టి కృషి, పట్టుదలను ప్రదర్శించారని మెచ్చుకున్నారు. ఈ చారిత్రాత్మక విజయం భవిష్యత్తు ఛాంపియన్లకు స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. భారత జట్టుకు శుభాకాంక్షలు' తెలిపిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా. "ఈ విజయం లక్షలాది మంది అమ్మాయిలకు స్ఫూర్తిదాయక మార్గాన్ని సుగమం చేస్తుందన్నారు. ఉమెన్ ఇన్ బ్లూ చరిత్ర సృష్టించింది"- లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. 'అమ్మాయిల తెగువ, పోరాటం భారత్‌కు కీర్తిని తెచ్చిపెట్టాయని, వారు కేవలం ట్రోఫీని మాత్రమే పొందలేదని జాతీయ స్ఫూర్తిని రగిల్చారని ప్రశంసించారు. అమ్మాయిలు కేవలం కప్పును గెలుచుకోవడమే కాదు ప్రతి భారతీయుడి హృదయాన్ని గెలుచుకున్నారని' కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కొనియాడారు. భారత మహిళా క్రికెట్ ప్రయాణంలో ఇదోక అద్భుతమైన క్షణమని క్రికెట్ దిగ్గజం సచిన్ తెందుల్కర్ అన్నాడు.దేశంలోని యు-వతులకు ఈ విజయం ప్రేరణగా నిలుస్తుందన్నారు. నిర్భయంగా, నమ్మకంతో ఆడిన ఆట ప్రతి భారతీ-యుడిని గర్వపడేలా చేసిందని స్టార్ ఆటగాడు విరాట్ కోహ్లీ అన్నాడు. ప్రశంసలకు వారంతా పూర్తి అర్హులు అని ఈ విజయం రాబోయే తరాలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందన్నారు. రెండు దశాబ్దాల కలను హర్మన్‌ప్రీత్ బృందం నిజం చేసిందని భారత మహిళ క్రికెట్ దిగ్గజం మిథాలీ రాజ్ అన్నారు. చారిత్రాత్మక విజయం సాధించిన భారత జట్టుకు ఐసీసీ ఛైర్మన్ జై షా అభినందనలు తెలిపారు. భారత మహిళల క్రికెట్ ప్రయాణం అద్భుతంగా సాగుతోందన్నారు. విజేతగా నిలిచిన భారత జట్టుకు గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్ అభినందనలు తెలిపారు. హర్మన్ బృందం భారత మహిళ క్రికెట్‌లో సరికొత్త అధ్యాయాన్ని లిఖించిందని మైక్రోసాఫ్ట్ సత్య నాదేళ్ల కొనియాడారు. మ్యాచ్‌ను ఆస్ట్రేలియాలో సిరీస్ ఆడుతున్న భారత పురుషుల జట్టు చాలా ఆసక్తికరంగా వీక్షించింది. కోచ్ గౌతమ్ గంభీర్, పేసర్ బుమ్రా, రింకు సింగ్ తదితరులు మ్యాచ్ చూస్తున్న దృశ్యాన్ని బీసీసీఐ షేర్ చేసుకున్నారు.




## షెఫాలీ వర్మ అరుదైన రికార్డులు

మహిళల వన్డే ప్రపంచ కప్ 2025 ఫైనల్లో అరుదైన రికార్డును టీమిండియా ఓపెనర్ షఫాలీ వర్మ చేజార్చుకుంది. నవంబర్ 2న నవీ ముంబైలోని డివై పాటిల్ స్పోర్ట్స్ అకాడమీలో దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచులో ఇండియా స్టార్ ఓపెనర్ షెఫాలీ వర్మ ఫైనల్‌లో సెంచరీ చేయడంలో విఫలమైంది. అయితే షఫాలీ 87 పరుగులు చేసి మహిళల వన్డే ప్రపంచ కప్ ఫైనల్‌లో అత్యధిక వ్యక్తిగత స్కోరు రికార్డు తన ఖాతాలో వేసుకుంది. ఫైనల్‌లో సెంచరీ చేసింటే ఈ ఘనత సాధించిన తొలి భారతీయ క్రికెటర్ రికార్డు ఆమె ఖాతాలో చేరేది. ఉత్కంఠ భరితంగా సాగిన ఫైనల్లో దక్షిణాఫ్రికాపై 52 పరుగుల తేడాతో భారత్ విజయం సాధించింది. 2017 వన్డే వరల్డ్ కప్ ఫైనల్లో భారత ఓపెనర్ పూనం రౌత్ చేసిన 86 పరుగులే ఇప్పటివరకూ అత్యధికం. తాజాగా షఫాలీ వర్మ 87 పరుగులతో వన్డే వరల్డ్ కప్ ఫైనల్లో అత్యధిక వ్యక్తిగత పరుగులు చేసిన భారత బ్యాటర్‌గా నిలిచింది. ఈ మ్యాచులో షఫాలీ వర్మ బంతితోనూ అద్భుతం చేసింది. కీలక సమయంలో బౌలింగ్ చేసి రెండు వికెట్లు పడగొట్టింది. వరల్డ్ కప్ ఫైనల్లో రెండో వేగవంతమైన హాఫ్ సెంచరీ చేసింది. వన్డే వరల్డ్ కప్ ఫైనల్లో హాఫ్ సెంచరీ చేసిన యంగెస్ట్ ఉమెన్ బ్యాటర్‌గా షఫాలీ వర్మ రికార్డులు క్రియేట్ చేసింది.భారత విధ్వంసకర ఓపెనర్ షెఫాలీ వర్మ దక్షిణాఫ్రికాతో జరిగిన ప్రపంచ కప్ ఫైనల్ మ్యాచ్‌లో 78 బంతుల్లోనే 7 ఫోర్లు, 2 సిక్సర్లతో 87 పరుగులు చేసింది. షెఫాలీ దూకుడుగా ఆడుతూ ఇండియాకు మంచి ఆరంభం ఇచ్చింది. మరో ఓపెనర్ స్మృతి మంధానాతో కలిసి మొదటి వికెట్‌కు 104 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పింది. షెఫాలీ తన దూకుడైన బ్యాటింగ్‌తో దక్షిణాఫ్రికాను ఒత్తిడిలోకి నెట్టింది. ఈ క్రమంలో షఫాలీ.. అయాబోంగా ఖాకా బౌలింగ్‌లో సునే లూస్‌కు క్యాచ్ ఇచ్చి ఔటైంది.

## భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిగా నిలిచారు

**ట్వీట్ చేసిన టీమిండియా క్రికెటర్ కోహ్లీ**



మహిళల వన్డే ప్రపంచకప్ 2025లో విజేతగా నిలిచిన భారత మహిళల జట్టుపై టీమిండియా మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ ప్రశంసల జల్లు కురిపించాడు. ఈ విజయంతో ఎన్నో తరాలకు స్ఫూర్తిగా నిలిచారని కొనియాడాడు. ఈ గెలుపుతో ప్రతీ భారతీయుడు గర్వ పడుతున్నాడని, ఈ విజయానికి భారత అమ్మాయిలు పూర్తి అర్హులని పేర్కొన్నాడు. ఈ మేరకు కోహ్లీ సోషల్ మీడియా వేదికగా ఓ పోస్ట్‌ను షేర్ చేశాడు. ప్రపంచకప్‌తో ఉన్న మహిళల జట్టు ఫొటోను కూడా పంచుకున్నాడు.'భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిగా నిలిచారు. మీ ఫియర్‌లెస్ క్రికెట్, ఆత్వ విశ్వాసంతో ప్రతి భారతీ-యుడి గర్వించేలా చేశారు. మీరు అన్ని ప్రశంసలకు అర్హులు.ఈ క్షణాన్ని పూర్తి స్థాయి-ంలో ఆస్వాదించండి. హర్మన్ సేన అద్భుత ప్రదర్శన కనబర్చింది. జై హింద్.'అని విరాట్ కోహ్లీ ట్వీట్ చేశాడు. విరాట్ కోహ్లీతో పాటు క్రీడా, సినీ, రాజకీయ ప్రముఖులు కూడా భారత విజయాన్ని సోషల్ మీడియా వేదికగా కొనియాడారు.'1983 సంవత్సరం ఒక తరాన్ని పెద్ద కలలు కనడానికి, వాటిని నెరవేర్చుకునేందుకు స్ఫూర్తినిచ్చింది. నేడు మన మహిళల క్రికెట్ అద్భుతమైన విజయాన్ని అందుకుంది. దేశవ్యాప్తంగా ఉన్న యువతులు బ్యాట్, బాల్ పట్టి మైదానంలో అడుగుపెట్టడానికి, తాము కూడా ఒక రోజు ట్రోఫీని గెలవగలమనే నమ్మకం కలిగిలే ఈ విజయం స్ఫూర్తినిచ్చింది. భారత మహిళల క్రికెట్ ప్రయాణంలో ఇది ఒక చారిత్రాత్మక ఘట్టం. టీమిండియా చాలా బాగా ఆడింది. దేశం మొత్తం గర్వపడేలా చేసింది.'అని సచిన్ ట్వీట్ చేశాడు. భారత మహిళల జట్టు కేవలం చరిత్ర సృష్టించలేదని, భవిష్యత్తులో ఆడపిల్లలకు స్ఫూర్తినిచ్చే ఒక మహత్తర వారసత్వాన్ని నెలకొల్పారని టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నాడు. 'భారత క్రికెట్‌కు ఇదో చారిత్రక ఘట్టం. మన మహిళల జట్టు పట్టుదల, ఓర్పు, విశ్వాసంతో ఏదైనా సాధిస్తుందని ప్రపంచానికి చూపించారు. వారికి నా అభినందనలు'అని టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ట్వీట్ చేశాడు. 'ఈ జట్టు చూపిన అసాధారణ ధైర్యం, విశ్వాసం అద్భుతం. మీరు దేశం మొత్తాన్ని గర్వపడేలా చేశారు. ఛాంపియన్స్, మీకు హృదయపూర్వక అభినందనలు'అని టీమిండియా వన్డే, టెస్ట్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ పేర్కొన్నాడు.

## యువరాజ్ సింగ్ నా ఆరాధ్య క్రికెటర్

**లెఫ్టార్మ్ స్పిన్నర్ నల్లపురెడ్డి శ్రీచరణి**




దిగ్గజ ఆల్‌రౌండర్ యువరాజ్ సింగ్ తన ఆరాధ్య క్రికెటర్ అని టీమిండియా మహిళల జట్టు లెఫ్టార్మ్ స్పిన్నర్ నల్లపురెడ్డి శ్రీచరణి తెలిపింది. యువరాజ్ సింగ్ కొట్టిన 6 బంతుల్లో 6 సిక్స్‌ల వీడియోను లెక్కలేనన్ని సార్లు చూశానని చెప్పింది. యువరాజ్ సింగ్‌లా సిక్స్‌లు కొట్టడం తన కోరిక అని ఈ కడప అమ్మాయి తన మనసులోని మాటను బయట పెట్టింది. మహిళల వన్డే ప్రపంచకప్ 2025 గెలిచిన హర్మన్‌ప్రీత్ కౌర్ సారథ్యంలోని భారత జట్టులో నల్లపు రెడ్డి శ్రీచరణి కీలక సభ్యురాలు. ఈ లెఫ్టార్మ్ స్పిన్నర్ అద్వితీయమైన ప్రదర్శనతో భారత విజయంలో కీలక పాత్ర పోషించింది. 9 మ్యాచ్‌ల్లో 4.96 ఎకానమీతో 14 వికెట్లు పడగొట్టింది. అత్యుత్తమ ప్రదర్శన(3/41). దీప్తి శర్మ(19) తర్వాత భారత తరపున సెకండ్ హయ్యెస్ట్ వికెట్ టేకర్‌గా నిలిచింది.ప్రత్యర్థికి పరుగులివ్వకుండా కట్టడి చేయడం శ్రీచరణి ప్రత్యేకత. ఫైనల్లో కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ పూర్తిగా శ్రీచరణిపైనే ఆధారపడింది. ఒక ఎండ్‌లో శ్రీ చరణితో కట్టడిగా బౌలింగ్ చేయించి.. మరో ఎండ్‌లో వికెట్ల కోసం హర్మన్ ప్రయత్నించింది. సౌతాఫ్రికా బ్యాటర్ బోష్‌ను శ్రీ చరణి డకౌట్‌గా పెవిలియన్ చేర్చిన తీరు అద్భుతం. 21 ఏళ్ల వయ-సులోనే ఎలాంటి ఒత్తిడి లేకుండా సరైన లైన్ అండ్ లెంగ్త్‌లో బౌలింగ్ చేసిన శ్రీ చరణి అందర్నీ ఆశ్చర్యపరిచింది.ఈ టోర్నీ ప్రారంభానికి ముందు ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో శ్రీ చరణి తన ఆరాధ్య క్రికెటర్ ఎవరో చెప్పింది. యువరాజ్ సింగ్‌తో పాటు స్మృతి మంధాన, హర్మన్‌ప్రీత్ కౌర్, జెమీమా తన ఫేవరేట్ క్రికెటర్లని తెలిపింది. 'క్రికెట్‌లో యువరాజ్ సింగ్, స్మృతి మంధాన, హర్మన్, జెమీమా అంటే నాకు చాలా ఇష్టం. యువరాజ్ సింగ్ ఆరు బంతుల్లో ఆరు సిక్సులు కొట్టిన వీడియో అయితే ఇప్పటివరకు ఓ లక్ష సార్లు చూడొచ్చు. ఎప్పటికైనా యువరాజ్ సింగ్‌లా సిక్సర్లు కొట్టాలనేది నా కోరిక. ప్రస్తుతానికైతే బౌలింగ్ పైనే ఫోక్స పెట్టాను. జట్టు అవసరానికి తగ్గట్టు బ్యాటింగ్‌లోనూ సత్తా చాటడానికి ప్రయత్నిస్తాను.'అని చెప్పుకొచ్చింది. ఆంధ్రప్రదేశ్, కడప జిల్లాలోని యర్రంపల్లి గ్రామానికి చెందిన శ్రీచరణి అనూహ్యంగా క్రికెట్‌వైపు అడుగులు వేసింది. ఆమె జీవిత ప్రయాణం గురించి వింటే ప్రపంచకప్ గెలిపించడానికే ఆమె క్రికెట్‌ను కెరీర్‌గా ఎంచుకుందా అనిపిస్తోంది. శ్రీ చరణి తొలుత ఖోఖోలో జాతీయస్థాయిలో రాణించింది. అథ్లెటిక్స్‌లోనూ అవకాశం అందుకుంది. కానీ పదోతరగతి చదువుతున్న సమయంలో క్రికెట్‌పై ఉన్న మక్కువతో ఈ ఆటను కెరీర్‌గా ఎంచుకుంది. ముందుగా తన నిర్ణయాన్ని తండ్రి చంద్రశేఖర రెడ్డి, తల్లి రేణుక వ్యతిరేకించారు. కానీ కూతురు పట్టుదల చూసి ఆ దిశగా ప్రోత్సహించారు.



# మనశంకర వరప్రసాద్ బిజీ



సంక్రాంతి బరిలో 'మన శంకరవరప్రసాద్ గారు'గా సందడి చేయనున్నారు కథానాయకుడు చిరంజీవి. ఈ మూవీ షూటింగ్ శరవేగంగా సాగుతోంది. ఇప్పటికే చాలా పార్ట్ పూర్తయ్యింది. పాటలు కూడా మంచి రెస్పాన్స్ క్రియేట్ చేస్తున్నాయి. ఆయన టైటిల్ పాత్ర పోషిస్తున్న ఈ సినిమాని అనిల్ రావిపూడి తెరకెక్కిస్తున్నారు. సాహు గారపాటి, సుస్మిత కొణిదెల నిర్మిస్తున్నారు. నయనతార కథానాయిక. ముగింపు దశలో ఉన్న ఈ సినిమా ఆదివారం నుంచి హైదరాబాద్‌లో క్లైమాక్స్ యాక్షన్ సీక్వెన్స్‌ను ప్రారంభించుకుంది. చిరుతో పాటు ఫైటర్స్ బృందంపై తెరకెక్కిస్తున్న ఈ భారీ పోరాట ఘట్టానికి యాక్షన్ కొరియోగ్రాఫర్ వెంకట్ నేతృత్వం వహిస్తున్నారు. ఈ క్లైమాక్స్ యాక్షన్ సీక్వెన్స్ ప్రేక్షకులకు మరిచిపోలేని అనుభూతిని అందిస్తుందని చిత్ర వర్గాలు తెలిపాయి. ఆద్యంతం వినోదాత్మకంగా సాగే ఈ ఫ్యామిలీ యాక్షన్ డ్రామాలో హీరో వెంకటేశ్ ఓ కీలక పాత్ర పోషిస్తున్నారు.

# మహేశ్‌బాబు యవ్వన రహస్యం ఏమిటో: రష్మిక



మహేశ్‌బాబు యవ్వన రహస్యం ఏమిటో తెలుసుకోవాలని ఉందని నటి రష్మిక ఆసక్తిని వ్యక్తం చేసింది. రష్మిక కథానాయికగా రూపొందిన తాజా చిత్రం 'ది గర్ల్‌ఫ్రెండ్' రాహుల్ రవీంద్రన్ దర్శకత్వం వహిస్తున్నారు. ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి నిర్మాతలు. అల్లు అరవింద్ సమర్పకులు. దీక్షిత్‌శెట్టి కీలక పాత్ర పోషిస్తున్నారు. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ నవంబరు 7న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా రష్మిక సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా అభిమానులతో ముచ్చటించారు. వారు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానమిచ్చారు. ప్రస్తుతం పాన్ ఇండియా ఫిల్మ్స్ చేస్తున్నా. నేరుగా తమిళ మూవీ చేయడానికి కొంత సమయం పడుతుంది. ప్రస్తుతం చాలా వరకూ చర్చల దశలోనే ఉన్నాయి. త్వరలోనే ఇది కార్యరూపం దాల్చుతుందని భావిస్తున్నా. నాకంటూ కొంతమంది బెస్టీస్ ఉన్నారు. పబ్లిక్‌లో వాళ్ల పేరు చెబితే నన్ను చంపేస్తారని అంటూ సరదాగా కామెంట్ చేశారు. మహేశ్‌బాబులో మీకు నచ్చేది ఏదని అడిగితే.. సర్‌కి ఎప్పటికీ వయసు అయిపోవడం లేదు. పైగా నానాటికీ వయసు తగ్గుతోంది. అది నాకు బాగా ఇష్టం. అదెలా సాధ్యమో నాకు తెలుసుకోవాలని ఉందని చిలిపిగా చెప్పింది. ది గర్ల్‌ఫ్రెండ్, థామా వీటిల్లో ఏ సినిమా చేయటం మీకు అత్యంత కష్టంగా అనిపించిందని అడగ్గా ది గర్ల్‌ఫ్రెండ్ మూవీయే అంటూ తెలిపింది.






# అవార్డుల కన్నా ప్రశంసలే మిన్న

**నటుడు పరేశ్ రావెల్ వెల్లడి**

నటీనటులకు అవార్డుల కంటే దర్శకనిర్మాతల ప్రశంసలు గొప్పవని నటుడు పరేశ్ రావల్ చెప్పారు. సినీ పురస్కారాల విషయంలో తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. ఎన్నో ప్రతిష్ఠాత్మకమైన అవార్డుల విషయంలో లాబీయింగ్‌కు ఆస్కారం ఉందన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఇవే పద్ధతులు ఉన్నాయన్నారు. నాకు అవార్డుల గురించి అంతగా తెలియదు. కానీ, నేషనల్ అవార్డుల విషయంలో లాబీయింగ్‌కు ఆస్కారం ఉంటుంది. ఇతర పురస్కారాలతో పోలిస్తే జాతీయ పురస్కారాల విషయంలో లాబీయింగ్ ప్రయత్నాలు ఎక్కువగా ఉంటాయి. ఆస్కార్ అవార్డుల్లోనూ దీనికి ఆస్కారం ఉంది. చిత్రబృందం నెట్‌వర్క్, కొన్ని పార్టీల ద్వారా ప్రయత్నాలు జరుగుతాయి. చిత్రనిర్మాతలు జ్యూరీ సభ్యులను ఆకర్షించడానికి ప్రయత్నిస్తారు. 'ఇది ఫలనా దర్శకుడి సినిమా' అని ఒక్కోసారి ప్రత్యేక శ్రద్ధ చూపిస్తుంటారు' అంటూ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. తనకు అవార్డుల కంటే 'నటన బాగుందని' ప్రశంసలు వస్తే ఎంతో ఆనందంగా ఉంటుందన్నారు. బిరుదులు, ట్రోఫీల కంటే దర్శకనిర్మాతల ప్రశంసలే ఎక్కువ విలువైనవని తెలిపారు. ఇక 'వో ఛోకరీ', 'సర్' సినిమాల్లో ఉత్తమ నటనకు గాను పరేశ్ 1994లో ఉత్తమ సహాయనటుడిగా జాతీయ అవార్డు అందుకున్నారు.



# నానికి తల్లిగా సోనాలి కులకర్ణి

సోనాలి కులకర్ణికి జాతీయ స్థాయిలో మంచి పేరుంది. మరాఠీ, హిందీ, గుజరాతీ, తమిళ, ఇంగ్లీష్ చిత్రాలలో నటించిన సోనాలీ కులకర్ణి ఏ పాత్ర చేసినా అందులోకి పరకాయ ప్రవేశం చేస్తుంది. నేచురల్ స్టార్ నాని హీరోగా శ్రీకాంత్ ఓదెల తెరకెక్కిస్తున్న 'ది ప్యారడైజ్' మూవీలో సోనాలి కులకర్ణి కీలక పాత్రను పోషిస్తోంది. నవంబర్ 3 సోనాలి కులకర్ణి పుట్టిన రోజు. ఈ సందర్భంగా 'ది ప్యారడైజ్' మేకర్స్ ఆమెకు శుభాకాంక్షలు తెలియచేస్తూ ఓ పోస్టర్ ను విడుదల చేశారు. ఈ సినిమా నుండి వచ్చిన 'రా స్టేట్ మెంట్' గ్లింప్స్ కు సోనాలి కులకర్ణి ఇచ్చిన వాయిస్ నూ ఎవ్వరూ అంత తేలికగా మర్చిపోరు. ఓ పెక్యులర్ మాడ్యుల్ లో సోనాలి కులకర్ణి 'రా' గా చెప్పిన డైలాగ్స్ డైనమేట్ మాదిరి పేలాయి. ఆ గ్లింప్స్ లోని వాయిస్ ను వింటే... నాని తల్లి పాత్రను సోనాలి కులకర్ణి చేస్తోందనే విషయం బోధపడుతుంది. ఇందులో ఆమె పాత్ర కూడా అద్భుతంగా ఉంటుందని మేకర్స్ చెబుతున్నారు. చాలామంది సోనాలి కులకర్ణి నటిస్తున్న తొలి తెలుగు సినిమా 'ది ప్యారడైజ్' అనుకుంటారు కానీ ఆమె చాలా కాలం క్రితమే తెలుగులో మోహన్ కోడా స్వీయ దర్శకత్వంలో నిర్మించిన 'ఎల్లమ్మ' అనే చిత్రంలో నటించింది. ఆ సినిమాలో నాజర్, రేవతి కీలక పాత్రలు పోషించారు. ఇక 'ది ప్యారడైజ్' విషయానికి వస్తే... ఎస్.ఎల్.వి. సినిమాస్ పతాకంపై సుధాకర్ చెరుకూరి ప్రొడ్యూస్ చేస్తున్న ఈ మూవీలో మరో కీలక పాత్రను విలక్షణ నటుడు మోహన్ బాబు చేస్తున్నాడు. అవినాశ్ కొల్లా ప్రొడక్షన్ డిజైనర్ గా వ్యవహరిస్తున్న ఈ సినిమా వచ్చే యేడాది మార్చి 26న తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ, బెంగాలీ, ఇంగ్లీష్, స్పానిష్ భాషల్లో విడుదల కానుంది.

# శివలో మోహన్‌బాబును రిజెక్ట్ చేసిన వర్మ



తెలుగు సినిమా చరిత్రను రాయాల్సి వస్తే, 'శివ'కు ముందు తర్వాత అంటూ పేర్కొంటారు సినీ విశ్లేషకులు. కేవలం తెలుగు మూవీపైనే కాదు, భారతీయ సినిమాలో ఒక ట్రెండ్‌ను సృష్టించింది. రాంగోపాల్‌వర్మ దర్శకత్వంలో నాగార్జున కథానాయకుడిగా నటించిన ఈ చిత్రం కల్ట్ మూవీగా బాక్సాఫీస్ వద్ద ఘన విజయాన్ని అందుకుంది. అత్యాధునిక హంగులతో, 4కె విజువల్స్‌తో నవంబరు 14న ఈ మూవీ మరోసారి ప్రేక్షకులకు ముందుకు రానున్న సందర్భంగా ఈ ఆసక్తికర విషయాలు మీకోసం..'శివ' సినిమాలో నటించిన నాగార్జున, రఘువరన్, అమల ఇలా ఓ నలుగురైదుగురు మినహాయిస్తే, అందరూ కొత్తవారు. ఇందులోని ఓ పాత్ర కోసం విలక్షణ నటుడు మోహన్‌బాబు పేరును చిత్ర బృందం పరిశీలించింది. అటు దర్శకత్వశాఖతో పాటు, ఇతర టెక్నీషియన్స్ కూడా అప్పుడే ఇండస్ట్రీకి వచ్చారు. ఈ సినిమా కథా చర్చలు జరుగుతుండగా, రఘువరన్ దగ్గర రౌడీగా పనిచేసే గణెశిశ్ పాత్రకు ఎవరిని తీసుకోవాలా?అని చర్చిస్తుండగా, నిర్మాత అక్కినేని వెంకట్ మోహన్‌బాబు పేరును సూచించారు. హీరోకు వార్నింగ్ ఇచ్చే స్థాయి ఉండాలంటే అందరికీ తెలిసిన నటుడు అయితే బాగుంటుందని సలహా ఇచ్చారు. పైగా అప్పటికే ఆయన ప్రతినాయకుడిగా పలు పాత్రల్లో నటించి మెప్పించారు. ఆయనతో తనకున్న పరిచయంతో సులభంగా ఒప్పిస్తానని కూడా చెప్పారు. అయితే, ఇందుకు రాంగోపాల్‌వర్మ ససేమిరా అన్నారు. ఆ పాత్రలో మోహన్‌బాబును పెట్టుకుంటే ఆ సీన్ ఎఫెక్ట్‌వ్‌గా ఉండదని అన్నారట. అందుకు కారణం కూడా వర్మ చెప్పారు. 'తెలుగు ప్రేక్షకులకు మోహన్‌బాబు సుపరిచితులు. ఆయన నటన, డైలాగ్ డిక్షన్ ప్రత్యేకంగా ఉంటుంది. అలాంటి వ్యక్తి 'శివ' పాత్రకు వార్నింగ్ ఇస్తుంటే, ఆ పాత్రలో ప్రేక్షకుడికి మోహన్‌బాబు కనపడతారు తప్ప, కరుడుగట్టిన రౌడీ కనిపించదని వర్మ అన్నారట. దీంతో ఆ పాత్రలో విశ్వనాథ్ అనే నటుడుని తీసుకున్నారు. ఇక 'శివ'లో ఎలాంటి డూప్ లేకుండా నాగార్జున ఒక స్టంట్ చేశారు. లారీని పట్టుకుని సైకిల్‌పై వెళ్లడం. తనని చంపడానికి వచ్చిన రౌడీల నుంచి తప్పించుకునే క్రమంలో పాపను సైకిల్‌పై ఎక్కించుకుని నాగార్జున వెళ్తుంటారు. అప్పట్లో అది అంత డేంజరస్ షాట్ అని వర్మకు అనిపించలేదట. సైకిళ్లపై వెళ్లేవాళు చాలా మంది లారీ చైన్‌లు, బస్సులను పట్టుకుని వెళ్లడం గమనించిన ఆయన అలాంటి సన్నివేశాన్నే ఇందులోనూ తీశారు. నాగార్జున కూడా ఎలాంటి భయం లేకుండా ఆ షాట్ చేశారు. ఇక క్లైమాక్స్‌లో భవంతిపై జరిగే ఫైట్ సీన్‌లో గాలి ఎఫెక్ట్ కోసం పెద్ద ప్రొఫెల్లర్‌ను మోసుకుంటూ పది అంతస్తులు ఎక్కింది చిత్ర బృందం. ఈ ÷ట్ సీక్వెన్స్‌లో నాగార్జున, రఘువరన్ ఒకరి మెడను మరొకరు నొక్కుకుంటూ కనిపిస్తారు. ఈ సన్నివేశం తీసే సమయానికి రఘువరన్‌కు డేట్స్ కుదరలేదు. దీంతో నాగార్జున కనిపించే సీన్‌లో డూప్‌ను పెట్టి, హైదరాబాద్‌లో షూట్ చేయగా, రఘువరన్ కనిపించే సీన్‌ను చెన్నైలో తీశారు.